www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి

గురువారం | 18-1-2018 | పేజీలు: 16 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 14 సంచిక: 187 | శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, శుక్లపక్షం; తిథి: పాడ్యమి ఉ. 10.13 తదుపరి విదియ; నక్షత్రం: శ్రవణం రా. 1.02 తదుపరి ధనిష్ఠ, వర్జ్యం: తె. 5.26 మొదలు; దుర్ముహూర్తం: ఉ. 10.35-11.20, మ. 3.02-3.46; అమృతఘడియలు: మ. 1.27-3.14; రాహుకాలం: మ. 1.30-3.00; సూర్యోదయం: 6.53; సూర్యాస్తమయం: 6.00 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai


11

మార్కెట్ మరో చరిత్ర

35000 దాటిన సెన్సెక్స్
నిఫ్టీ స్కోరు 10788


16

ట్రంప్ ఆరోగ్యం భేష్!

గుండె గుండ్రాయిలాగా ఉంది
కొలెస్ట్రాలే కొద్దిగా ఎక్కువ
వైట్‌హౌస్ వైద్యుడి ప్రకటన
అభిజ్ఞాన పరీక్షలూ చేశారు


16

వంద కోట్ల పాత నోట్లు

బిల్డర్ పూర్వీకుల ఇంట్లో
భారీ డంప్ బట్టబయలు
యూపీలో 16 మంది అరెస్టు


5

నేరగాళ్ల సమగ్ర సర్వే నేడే

అవసరాన్నిబట్టి ఒకటి, రెండు రోజులు పొడిగింపు
అధికారులకు ప్రజలు సహకరించాలి: డీజీపీ

పుట్టి మునిగే సాహసం..



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలిపే గద్వాల జిల్లాలోని నాగులదిన్నె వంతెన అది. 2009లో వచ్చిన భారీ వరదలకు కూలిపోయింది. దీంతో వాగు ఉధృతంగా పొంగుతున్నా.. బైక్‌లను పడవలో పెట్టుకొని, ప్రాణాలను అరచేతిలో పట్టుకొని ఇలా పుట్టిలో ప్రయాణిస్తున్నారు జనం. కొత్త వంతెన పనులు సాగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు.

పైసా వసూల్

ఆరోగ్యశ్రీకి అవినీతి రోగం

నిరుపేదకేదీ భరోసా.. తెల్ల కార్డున్నా అందని వైద్యం
దోపిడీకి అడ్డాగా స్కీం.. కార్పొరేట్ ఆస్పత్రుల వసూళ్లు
ఆ వ్యాధులు ప్యాకేజీలో లేవంటూ కుంటి సాకులు
ఒకే రోగానికి రెండేసి సార్లు శస్త్ర చికిత్సలు
ఎమర్జెన్సీలో అందని చికిత్స.. డబ్బులు కడితేనే వైద్యం

తెల్లకార్డుతో ఉచిత వైద్యాన్ని అందించే ఆరోగ్యశ్రీకి అవినీతి జబ్బు పట్టుకుంది. గత రెండేళ్లుగా ఆరోగ్యశ్రీలో జరిగిన అవినీతి తంతు అంతా ఇంతా కాదు. ఆరోగ్యశ్రీలో అవకతవకలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనాలు..

హైదరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాలలో ఆరోగ్యశ్రీ పేరు వింటే చాలు పేదోడి గుండెల నిండా ధైర్యం. ఏ రోగమొచ్చినా తెల్ల కార్డుతో బతుకు తెల్లారదులేనన్న ధీమా. కార్పొరేట్ ఆస్పత్రుల్లో

మిగతా 2వ పేజీలో...

నియోజకవర్గాల్లో త్వరలో యాత్ర



గజ్వేల్‌లో పాత జూనియర్ కాలేజీ ఆవరణలో నిర్మిస్తున్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సీఎం కేసీఆర్, కలెక్టర్ వెంకట్రామిరెడ్డి.

ఎవడేమనుకున్నా.. ప్రజలను వ్యక్తిగతంగా కలిసి మాట్లాడుతా
ప్రజావైద్యంపై నమ్మకం కుదిరింది
వైద్య ఆరోగ్యానికి మరిన్ని నిధులిస్తా
ప్రాజెక్టుల తర్వాత విద్య, వైద్యానికే
ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్లు
అవసరమైతే కళ్లద్దాలు కూడా: సీఎం
గజ్వేల్‌లో సుడిగాలి పర్యటన

బైక్ అంబులెన్స్, 102 వాహనాలు ప్రారంభం

మెదక్/సిద్దిపేట/గజ్వేల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రానున్న కొద్ది రోజుల్లో నియోజకవర్గ యాత్రలను చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. "ఎవడేమనుకున్నా.. ప్రజలను వ్యక్తిగతంగా కలిసేందుకు వస్తాను. గజ్వేల్ నియోజకవర్గంలోనూ రెండు రోజులు పర్యటిస్తాను" అని చెప్పారు. తన ఇలాకా అయిన గజ్వేల్ నియోజకవర్గంలో బుధవారం కేసీఆర్ సుడిగాలి పర్యటన చేశారు. తొలుత మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్‌లో రూ.11 కోట్ల వ్యయంతో నిర్మించిన 50 పడకల ఆస్పత్రిని ప్రారంభించారు. అనంతరం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచగిరి దేవాలయం వద్ద హల్దీ వాగు బ్రిడ్జిపై ఆగిన సీఎం కేసీఆర్.. నాచగిరి ఆలయ మాస్టర్ ప్లాన్‌ను

మిగతా 5వ పేజీలో...



కేంద్రమంత్రి గడ్కరీని కలిసిన మంత్రి ఈటల రాజేందర్, కొప్పుల ఈశ్వర్

బ్యాంకుల్లో నగదు పెంచండి

పంట సాయం కోసం అరుణ్ జైట్లీకి పోచారం, ఈటల విజ్ఞప్తి

మిగులు నీళ్లుంటే అనుసంధానించండి

మాకే 1500 టీఎంసీలు కావాలి.. లిఖిత హామీ ఇచ్చి ముందుకెళ్లండి: హరీశ్

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

కేటీఆర్ వినతి.. టోక్యోలో కంపెనీల ప్రతినిధులతో మంత్రి బృందం భేటీ

6

సమస్యల్లోంచే స్టార్టప్‌లు

వాటితో ఎన్నో ఉద్యోగావకాశాలు

విజయగాథలు వెల్లడించిన విదేశీ ప్రతినిధులు
ఆగ్నేయాసియా దేశాల ప్రతినిధుల సదస్సు

హైదరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రైతుకు గిట్టుబాటు ధర దక్కదు. వినియోగదారుడికి కూరగాయలు, ధాన్యాలు చౌకగా అందుబాటులో ఉండవు. 'ఇద్దరికీ లాభం కలిగేలా చేస్తే?' ..అనే ఆలోచన ఒక స్టార్టప్‌గా మారింది! ప్రయాణికులకు భయం లేకుండా ప్రైవేటు రవాణాను క్రమబద్ధం చేసే ఆలోచన మరో స్టార్టప్‌గా ఆవిష్కృతమైంది. ఇలా.. ఒకటా రెండా.. 23 విజయగాథలు! ఆగ్నేయాసియా దేశాలకు చెందిన విజయవంతమైన స్టార్టప్ కంపెనీల సక్సెస్ స్టోరీలు. కేంద్ర విదేశాంగ శాఖ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ, ఆగ్నేయాసియా దేశాల సంఘం, ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 'ఇండియా హ్యాకథాన్, స్టార్టప్ ఫెస్టివల్' పేరిట గచ్చిబౌలిలోని హయాత్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఈ విజయగాథలు వినిపించాయి. థాయ్‌లాండ్, వియత్నాం,

మిగతా 2వ పేజీలో...



సమస్యలోనుంచే అవకాశాలు..

థాయ్‌లాండ్‌లో పంటలకు లాభాలు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతుండేవారు. తాజా కూరగాయలు లేక వినియోగదారులు ఇబ్బంది పడేవారు. పరిష్కారంగా మేము రైతుల ఉత్పత్తులను నేరుగా వ్యాపారులకే అందించేలా వ్యాపారం ప్రారంభించాం. గతంలో సరైన రవాణా లేకపోవడంతో 30 శాతం కూరగాయలు పాడయ్యేవి. మా సంస్థ రాకతో ఒక్క శాతం కూడా పాడవడం లేదు. రైతులకు మంచి లాభాలు వస్తున్నాయి. విదేశాల్లోనూ ఈ వ్యాపారాన్ని విస్తరించాలనుకుంటున్నాం. *-అరుణ్ గిబ్సన్, డైరెక్టర్, డీఆర్‌వీఆర్, థాయ్‌లాండ్*

ఎన్నికల ముందు ఉప ఎన్నికలు

పంచాయతీ ఖాళీల భర్తీకి ఈసీ నోటిఫికేషన్

20 దాకా నామినేషన్లు.. 28న పోలింగ్
వచ్చే నెల్లో పంచాయతీ ఎన్నికలన్న సీఎం
నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు
ఫలించని దౌత్యం.. నిలిపివేతకు యత్నం

5



ముందస్తు ఎన్నికలను అడ్డుకుంటాం

పంచాయతీలను రద్దు చేస్తే సహించం
సర్పంచ్‌లను ప్రజలే ఎన్నుకోవాలి
ఎకరాకు రూ.4 వేలు గిమ్మిక్కే: ఉత్తమ్
భయంతోనే ఓట్ల తొలగింపు : మర్రి
ప్రత్యక్ష ఎన్నికలే కావాలి: కృష్ణయ్య



నిర్మల్ కొనుగోలు కేంద్రంలో కందులను ఆరబెడుతున్న రైతు

మహారాష్ట్ర కంది.. మన రైతుకు రంధి!

సరిహద్దు ప్రాంతాల నుంచి భారీగా కందుల దిగుమతి

మహారాష్ట్రలో 4 వేలకే లభిస్తున్న క్వింటాలు.. తెలంగాణలో మద్దతు ధర 5,450

ఇదే అదనుగా వ్యాపారుల దందా.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అక్రమ నిల్వలు

మంచిర్యాల/నిర్మల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోకి మహారాష్ట్ర కందులు ముంచెత్తుతున్నాయి. రాష్ట్రంలో కంది రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం భారీగా మద్దతు ధర ప్రకటించడంతో కొందరు వ్యాపారులు మహారాష్ట్ర నుంచి తక్కువ ధరకు కందులను తెచ్చి ఇక్కడి మార్కెట్‌లో విక్రయించే పన్నాగం పన్నారు. మహారాష్ట్రలో కందుల ధర తక్కువగా ఉండడంతో అక్కడినుంచి భారీగా దిగుమతి చేసుకుంటూ అక్రమంగా నిల్వ ఉంచుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ఈ వ్యవహారం ఎక్కువగా సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కందుల మద్దతు ధరను క్వింటాలుకు రూ.5050 ప్రకటించగా.. ఈసారి రూ.5450కి పెంచింది. కాగా ఇదే సమయంలో మహారాష్ట్రలో కందుల ధర క్వింటాలుకు రూ.4 వేలు మాత్రమే ఉంది. మరోవైపు రాష్ట్రంలో కందుల దిగుబడి

మిగతా 6వ పేజీలో...



శబరి ఎంగిలి పండ్లు పెట్టలేదు!



పరంజ్యోతి Paramjyothi

రామాయణంలోని కొన్ని చిన్న పాత్రలు ఆనాటి సామాజిక విలువల్ని సూచిస్తుంటాయి. అలాంటి పాత్రలకు ఒక ఉదాహరణ.. శబరి. ఆమె గిరిజన జాతికి చెందిన స్త్రీ. గురువులు చెప్పిన మాటపై శ్రద్ధ వల్ల మోక్షాన్ని పొందుతుంది. ఈమె మతంగముని ఆశ్రమంలో మునులకు సేవ చేసేది. వాళ్లు చెప్పిన విషయాలను వింటూ యోగాభ్యాసం చేసేది. 'శ్రమణీం ధర్మనిపుణాం' అని ఈమెను వాల్మీకి వర్ణిస్తాడు(శ్రమణి అంటే సన్యాస జీవితంలో ఉన్న స్త్రీ. ధర్మం విషయంలో కూడా ఆమెకు సంపూర్ణ అవగాహన ఉంది). రాముడు అరణ్యానికి వెళ్లిన విషయం అరణ్యాల్లో ఉన్న ఋషులకు వారి తపశ్శక్తి ద్వారా తెలుస్తుంది. అలా తెలుసుకున్న మతంగ ముని శిష్యులు తాము స్వర్గానికి వెళుతూ శబరికి ఆ విషయం చెబుతారు. వనవాసంలో ఉన్న రాముడు ఒకానొక సందర్భంలో ఆశ్రమానికి వస్తాడని, ఆయన దర్శనం తర్వాత శబరి కూడా శరీరాన్ని వదలవచ్చని వివరిస్తారు. అప్పట్నుంచీ.. రాముడి కోసం ఆమె దాదాపు 13 సంవత్సరాలు శ్రద్ధగా నిరీక్షిస్తుంది. గురువులు లేదా శాస్త్రం చెప్పిన మాటపై విశ్వాసమే శ్రద్ధ. ఆధ్యాత్మిక సాధన అనేది ఒక ప్రయాణం అనుకుంటే.. ఆ మార్గంలో దారి ఖర్చులకు అవసరమయ్యే ధనమే శ్రద్ధ. 'శ్రద్ధా విత్తో భూత్వా' అని ఉపనిషత్తు వాక్యం. అలా, గురువులు చెప్పిన మాటను విశ్వసించి శ్రద్ధగా యోగసాధన చేస్తూ రాముడి కోసం నిరీక్షిస్తుంది శబరి. రాముడు ఆశ్రమానికి వచ్చినప్పుడు శబరి ఎంగిలి పండ్లను ఇవ్వడం వాల్మీకి రామాయణంలో లేదు. అడవిలో దొరికిన ఆహారంతోనే ఆమె రామలక్ష్మణులకు ఆతిథ్యం ఇస్తుంది. ఆ తరువాత రాముని అనుమతితో ఆమె తన శరీరాన్ని యోగాగ్నిలో అర్పించుకుని మోక్షాన్ని పొందుతుంది. ఈ కథలో సామాజిక దృష్ట్యా మనం చూడాల్సిన విషయం.. శబరి గిరిజన స్త్రీ. ఆమెకు వేదం తెలియకపోవచ్చు, యజ్ఞయాగాదులు చేసే అధికారం ఆనాడు లేకపోవచ్చు. అయినా యోగసాధనకూ, జ్ఞానానికీ, మోక్షాన్ని పొందడానికీ అందరూ అర్హులే అని నిరూపించే ఘట్టమే రామాయణంలోని శబరి కథ.

-కె.అరవిందరావు

అమెరికాలో తెలుగు టెకీ దుర్మరణం

» సైక్లింగ్ శిక్షణ తీసుకుంటుండగా రోడ్డు ప్రమాదం



నరహరి భరత్‌రెడ్డి (ఫైల్)

కరీంనగర్ క్రైం, జనవరి 17: అమెరికా అథ్లెటిక్స్ పోటీల్లో అత్యంత ప్రతిష్ఠాత్మక 'ఐరన్ మ్యాన్' అవార్డు గెలుచుకోవాలనుకున్నాడు భరత్‌రెడ్డి... దానికోసం పదేళ్లుగా కఠోర సాధన చేశాడు. కానీ, లక్ష్యానికి మరో 3రోజులు ఉండగా మృత్యువు ఒడిలోకి వెళ్లిపోయాడు ఈ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. సౌత్‌ఫ్లోరిడాలోని మియామీలో ఈ నెల 13న జరిగిన రోడ్డుప్రమాదంలో కరీంనగర్ జిల్లాకు చెందిన నరహరి భరత్ రెడ్డి(30) మృతి చెందాడు. మృతుడు కరీంనగర్‌లోని విద్యానగర్‌కు చెందిన పీఆర్‌టీయూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, లక్ష్మి దంపతుల రెండో కుమారుడు. ఈ నెల 13న స్నేహితులతో కలిసి సైక్లింగ్ చేస్తుండగా సైకిళ్లు ఒకదానికొకటి ఢీకొనడంతో చివరలో ఉన్న భరత్‌రెడ్డి రోడ్డు డివైడర్‌ను దాటి రోడ్డుకు ఎడమవైపున కింద పడిపోయాడు. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న ఓ ట్రక్కు అతడిపై నుంచి దూసుకెళ్లింది. ఆస్పత్రికి తరలించినా ప్రాణాలు దక్కలేదు. సమాచారం తెలియగానే ఆస్ట్రేలియాలో ఉంటున్న భరత్‌రెడ్డి సోదరుడు కరీంనగర్‌కు చేరుకున్నారు. అమెరికాలో ఫిబ్రవరిలో జరగనున్న డాల్ఫిన్స్ కేన్సర్ చాలెంజ్ పోటీల్లో పాల్గొనేందుకు భరత్‌రెడ్డి సైక్లింగ్ ప్రాక్టీసు చేశాడు. సౌత్ ఫ్లోరిడాలోని బాపిస్టు హెల్త్‌లో సీనియర్ బిజినెస్ ఇంటెలిజెన్స్ సిస్టం ఇంజనీర్‌గా పని చేస్తున్న భరత్‌రెడ్డికి మూడేళ్ల క్రితం పెళ్లైంది. మంచి అథ్లెట్ అయిన అతడికి అమెరికాలోని ట్రియాథ్లాన్ క్లబ్, గో రన్ రన్నింగ్ క్లబ్‌లో సభ్యత్వం కూడా ఉంది. ఐరన్‌మ్యాన్ అవార్డు ఎలాగైనా గెలుచుకోవాలని 10 ఏళ్లుగా సైక్లింగ్ శిక్షణ తీసుకుంటూ పోటీల్లో పాల్గొంటున్నాడు. కానీ అంతలోనే అందనంత దూరం వెళ్లిపోయాడు. అయితే, భరత్‌రెడ్డి మరణ వార్త అతడి తల్లిదండ్రులకు ఇంకా తెలియదు. ఈ విషయం చెప్పేందుకు బంధువులు, స్నేహితులు సతమతమవుతున్నారు. మృతదేహాన్ని శనివారం కరీంనగర్‌కు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

కాలేజీలో కరెంట్ షాక్.. ఇంటర్ విద్యార్థి మృతి



షేక్ ఖాసీం(ఫైల్)

శంషాబాద్, జనవరి 17: విద్యుదాఘాతంతో ఇంటర్ విద్యార్థి మృతి చెందిన ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికంగా ఉన్న శ్రీ నారాయణ జూనియర్ కళాశాలలో క్రీడలకు సంబంధించిన ఓ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దానికోసం పక్కనే ఉన్న డిగ్రీ కాలేజీ నుంచి ఇనుపరాడ్డును తీసుకువచ్చేందుకు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న షేక్‌ఖాసీం అనే విద్యార్థితో పాటు మరో ఇద్దరు వెళ్లారు. అక్కడ భవనంలోని పై అంతస్థుకు వెళ్లిన షేక్‌ఖాసీం కింద నుంచి ఇనుపరాడ్డును అందుకుంటుండగా పక్కనే ఉన్న విద్యుత్తు వైర్లకు తాకడంతో షాక్ కొట్టి కుప్పకూలిపోయాడు. ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మరో ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి.

టిప్పర్ ఢీకొని బాలుడి మృతి

» ఆగ్రహంతో ఊగిపోయిన గ్రామస్థులు.. టిప్పర్‌కు నిప్పు

చండ్రుగొండ, జనవరి 17: లాలీపాప్ కావాలని మారాం చేశాడు మనుమడు.. కొనిద్దామని ఆ చిన్నారిని తీసుకెళుతుండగా మృత్యువు టిప్పర్ రూపంలో దూసుకొచ్చింది. డివైడర్ దాటుతుండగా వారిద్దరిని ఢీ కొట్టింది. దీంతో ఆ చిన్నారి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండలో జరిగింది. చండ్రుగొండకు చెందిన వజ్రాల గాంధీరెడ్డి మండలకేంద్రానికి శివారులో ఉన్న అయ్యన్నపాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. సంక్రాంతి పండుగ కోసం తన చిన్న కుమార్తె సరిత, ఆమె భర్త జగదీశ్‌రెడ్డిల ఇంటికి వచ్చారు. సరిత, జగదీశ్‌రెడ్డి దంపతులకు అక్షిత్‌రెడ్డి(5) ఒక్కగానొక్క కుమారుడు. బుధవారం ఉదయం అక్షిత్‌రెడ్డి లాలీపాప్ చాక్లెట్ కావాలని మారాం చేయడంతో గాంధీరెడ్డి మనుమడితో కలిసి రోడ్డుకు అవతలి వైపున్న దుకాణానికి వెళుతుండగా కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వైపు వెళ్తున్న బొగ్గు టిప్పర్ వారిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అక్షిత్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, గాంధీరెడ్డి తీవ్ర గాయాలపాలయ్యారు. స్పృహ కోల్పోయిన గాంధీరెడ్డిని స్థానికులు కొత్తగూడెం ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి ఖమ్మం తరలించారు. అయితే, టిప్పర్ల వేగం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చండ్రుగొండలోని జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహించారు. రోడ్డుపై నిలిచిన సుమారు 15 బొగ్గు టిప్పర్ల అద్దాలను పగులగొట్టి, ఒక టిప్పర్‌కు నిప్పంటించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేసి అదుపులోకి తీసుకొచ్చారు.

ఇద్దరు మూగ యువతులపై అత్యాచారం

» మద్యం మత్తులో గొర్రెల కాపరి ఉన్మాదం

పినపాక, జనవరి 17: ఇంట్లో ఒంటరిగా ఉన్న మూగ అక్కాచెల్లెళ్లపై మద్యం మత్తులో దారుణానికి ఒడిగట్టాడో కామాంధుడు. ఈ అమానవీయ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం విప్పలగుంపులో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఓ మహిళ తన భర్త చనిపోయాక కూలి పనులకు వెళ్తూ తను ముగ్గురు కూతుళ్లను సాకుతోంది. పెద్ద బిడ్డ, రెండో బిడ్డ మూగవారు. చిన్న కూతురుకు వివాహం చేయగా భర్త వదిలేయడంతో వీరితోనే ఉంటోంది. బుధవారం ఉదయం యువతుల తల్లి కూలి పనులకు వెళ్లగా, చిన్న కూతురు బంధువుల ఇంటికి వెళ్లింది. మూగ యువతులు గుడిసెలో ఒంటరిగా ఉన్నారు. సాయంత్రం వారి ఇంటివైపు వచ్చిన అదే గ్రామానికి చెందిన గొర్రెల కాపరి ముత్యం చంద్రం మద్యం మత్తులో వారి ఇంట్లోకి ప్రవేశించాడు. ఇంటి తలుపులు బిగించి తొలుత ఓ యువతిపై అత్యాచారం చేశాడు. అతడిని మరో యువతి అడ్డుకోబోయింది. ఫలితం లేకపోవడంతో ఆమె బయవారికి చెప్పేందుకు పరుగెత్తే ప్రయత్నం చేసింది. దీంతో ఆ కామాంధుడు ఆమెను ఇంటి ఆవరణలోని స్నానాల గదిలోకి లాక్కెళ్లి అత్యాచారం చేశాడు. మరో యువతి బయటకు వెళ్లి తన అమ్మమ్మతో సంజ్ఞల ద్వారా విషయాన్ని చెప్పింది. వాళ్లు చంద్రంను పట్టుకునేలోపే పారిపోయాడు. సాయంత్రం కూలి పనుల నుంచి తిరిగొచ్చిన యువతుల తల్లికి విషయం చెప్పారు. దీంతో ఆమె బాధితురాళ్లను తీసుకుని ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు గ్రామ సమీపంలో రాత్రి 10 గంటల సమయంలో నిందితుడిని అరెస్టు చేశారు.

ప్రముఖ సినీ నిర్మాణ సంస్థల్లో ఐటీ సోదాలు

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీ నిర్మాణ సంస్థల్లో ఆదాయపన్ను శాఖ (ఐటీ) అధికారులు సోదాలు నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆదాయపన్ను సంబంధిత వివరాల్ని సమర్పించకపోవడంపై 8 సినీ నిర్మాణ సంస్థల్లో సోదాలు చేశారు. సంక్రాంతికి విడుదలైన జైసింహా, అజ్ఞాతవాసి సినీ నిర్మాణ సంస్థల్లోనూ సోదాలు నిర్వహించారు. సురేశ్ ప్రొడక్షన్స్, హారిక-హాసిని, భవ్య క్రియేషన్స్, డీవీవీ క్రియేషన్స్, నార్త్ స్టార్, సీకే ఎంటర్‌టైన్‌మెంట్ కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేపట్టారు. గత కొంతకాలంగా టీడీఎస్ చెల్లించని కొంతమంది నిర్మాతలకు ఐటీ అధికారులు నోటీసులు ఇచ్చినా స్పందన లేకపోవడంతో ఈ సోదాలు నిర్వహించారు. ఐటీ సినిమా జోన్ అధికారులు సోదాల్లో పాల్గొన్నారు.

సమస్యల్లోంచే స్టార్టప్

(మొదటిపేజీ తరువాయి)

ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, మలేసియా, సింగపూర్, మయన్మార్, కంబోడియా, బ్రూనై దేశాలకు చెందిన విజయవంతమైన స్టార్టప్ కంపెనీల వ్యవస్థాపకులు ఇందులో పాల్గొన్నారు. హైదరాబాద్ సహా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన స్టార్టప్‌ల ప్రతినిధులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. "ఒకవైపు నిరుద్యోగం తాండవిస్తోంది. ప్రపంచానికే సవాల్ విసురుతోంది. కృత్రిమ మేధ, రోబోల విస్తృతితో ప్రపంచవ్యాప్తంగా కొత్త ఉద్యోగాలు తగ్గిపోతుండగా.. ఉన్న ఉద్యోగాల్లోనూ భారీ కోత పడుతోంది. అదేసమయంలో.. ప్రతిభగలవారికి ఊహించనన్ని ఉద్యోగాలు, నూతన అవకాశాలు సిద్ధంగా ఉన్నాయి. వీటిని గుర్తిస్తే ఉపాధికి, ఉద్యోగాలకు ఆకాశమే హద్దు. ఒకవైపు సమస్య.. మరోవైపు పరిష్కారం.. ఈ రెండిటినీ అనుసంధానిస్తే స్టార్టప్‌ల ప్రపంచం ఆవిష్కృతమవుతుంది" అని వారంతా అభిప్రాయపడ్డారు. ఆగ్నేయాసియా దేశాల సంఘం ఏర్పడి ఈ ఏడాదితో 50 సంవత్సరాలు పూర్తవుతుంది. ఈ సందర్భంగా ఆయా దేశాల స్టార్టప్ ప్రతినిధులు హైదరాబాద్, జైపూర్, ఢిల్లీలో పర్యటిస్తూ.. తమ అభిప్రాయాలను ఇక్కడి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పంచుకుంటున్నారని ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ సింగ్ పేర్కొన్నారు. ఒకరి విజయాలను మరొకరితో పంచుకోవడం, ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక వాతావరణం కల్పించడం ఈ పర్యటన ఉద్దేశమని ఆయన వెల్లడించారు. మొదటిరోజు సమావేశంలో పాల్గొన్న 23 స్టార్టప్ కంపెనీల వ్యవస్థాపకులు.. తమ తమ దేశాల్లో స్టార్టప్ సంస్కృతి, ప్రభుత్వ ప్రోత్సాహం, పెట్టుబడుల గురించి తెలిపారు. రెండోరోజు వీరంతా హైదరాబాద్‌లోని ఐఎస్‌బీ, టి-హబ్‌లను సందర్శిస్తారు. సమావేశంలో టిహబ్ సీఈవో జేకృష్ణన్ మాట్లాడుతూ.. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, దాని ఫలితాలు ఇప్పుడిప్పుడే కన్పిస్తున్నాయన్నారు.

ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా..

వియత్నాంలో ప్రైవేటు రవాణా సౌకర్యాలు ఎక్కువేగానీ.. క్యాబ్‌లు, ఇతర వాహనాల డ్రైవర్లపై నమ్మకం లేక భయం భయంగా ప్రయాణించాల్సి వస్తోంది. ఈ మేరకు మేము 'ఆహా మూవ్' స్టార్టప్‌ను ప్రారంభించాం. కారులో డ్రైవర్ ప్రతి కదలికనూ మా పరిజ్ఞానం గుర్తిస్తుంది. అసభ్యంగా ప్రవర్తిస్తే జరిమానాలు వేయిస్తాం. దీంతో ప్రయాణికుల్లో భయం పోయింది.

- ఫామ్ హు ఎన్‌గావ్, సీఈవో, ఆహా మూవ్, వియత్నాం

ఎన్ని ఉద్యోగాలిస్తే అంత రాయితీ

స్టార్టప్‌ల ద్వారానే నిరుద్యోగానికి అడ్డుకట్ట వేయవచ్చని అన్ని దేశాలూ గుర్తిస్తున్నాయి. ఫిలిప్పీన్స్‌లోనూ ఈ వాతావరణం ఇప్పుడిప్పుడే కనిపిస్తోంది. అద్భుతమైన ఆలోచనలున్న యువతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయంతోపాటు రాయితీలను కల్పిస్తోంది. ఎంత ఎక్కువమందికి ఉద్యోగాలు కల్పిస్తే రాయితీ సైతం అంత ఎక్కువగా ఉంటుంది. దీంతోపాటు అనేకమంది పారిశ్రామికవేత్తలు నిధులు అందించేందుకు ముందుకు వస్తున్నారు. అయితే, అనేక స్టార్టప్‌లు ఆదిలోనే ఆగిపోవడం పెద్ద సమస్యగా మారింది. ఇతర దేశాలతో పోలిస్తే సంఖ్య తక్కువే అయినా.. కారణాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

-గోల్డీ యాన్నా, ఐడియా స్పేస్ ఫౌండేషన్, ఫిలిప్పీన్స్

ప్రభుత్వ పాఠశాలల్లో 2డీ పాఠాలు

మయన్మార్‌లో దాదాపు ఆరు దశాబ్దాలపాటు మిలిటరీ పాలన సాగింది. దీంతో విద్యావ్యవస్థ తీవ్రంగా ప్రభావితమైంది. దేశంలో అక్షరాస్యత 89.5 శాతం ఉన్నా పట్టభద్రులు అవుతున్నవారు కేవలం 7 శాతం మాత్రమే. ఈ సమస్యను పరిష్కరించాలన్న లక్ష్యంతో 360 డిగ్రీస్ ఎడ్ సంస్థను ప్రారంభించాం. ఇంగ్లిష్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టులు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ప్రత్యేక వీడియోలను రూపొందించాం. ప్రతి విద్యార్థీ పట్టభద్రుడు కావాలి, నాణ్యమైన చదువు అందించాలన్నదే మా స్టార్టప్ లక్ష్యం. మా ఆశయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఆర్థిక సమస్యలు రాకుండా సహకరిస్తోంది.

- హటూ జానీ, సీఈవో, 360 డిగ్రీస్ ఎడ్, మయన్మార్

పైసా వసూల్

(మొదటి పేజీ తరువాయి)

కాసుల్లేకుండానే కాస్ట్లీ వైద్యం చేయించుకోవచ్చన్న భరోసా ఉండేది. కానీ, ఇప్పుడు ఆరోగ్యశ్రీ ఉన్నా ఉచితంగా చికిత్స చేయించుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో అయితే కార్డు ఉన్నా కచ్చితంగా కాసులు చెల్లించుకోవాల్సిన సందర్భాలు ఎక్కువయ్యాయి. ఆరోగ్యశ్రీ కోసం ఏటా రాష్ట్ర ప్రభుత్వం రూ.700కోట్లు ఖర్చు చేస్తోంది. అన్నేసి వందల కోట్లు రాబడుతున్న ప్రైవేటు ఆస్పత్రులు.. రోగుల నుంచీ వసూలు చేస్తున్నాయి. ప్రస్తుతం ఆరోగ్యశ్రీలో వైద్యం పొందిన రోగులు, పొందుతున్న రోగులూ డబ్బులు చెల్లిస్తున్న మాట వాస్తవం. ఇందుకు సంబంధించి 'ఆంధ్రజ్యోతి' పరిశీలనలో కొన్ని వాస్తవాలు బయటపడ్డాయి.

స్టెంట్ ఒక స్టంట్!

ఆరోగ్యశ్రీ కింద గుండె ఆపరేషన్ చేస్తే నాసిరకం స్టెంట్ వేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. 'ఆరోగ్యశ్రీ కింద అయితే నాసిరకం స్టెంట్ వేయాలి. మీరు కొంచెం ఖర్చు చేసుకుంటే కాస్ట్లీ స్టెంట్ వేస్తాం' అని రోగి బంధువులతో ఆస్పత్రులు చెబుతున్నాయి. సహజంగానే గుండెకు సంబంధించిన అంశం కావడంతో మంచిదే వేయమంటారు. ఆ పేరు చెప్పి ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే డబ్బులతోపాటు అదనంగా నొక్కేస్తున్నాయి. కొంత మంది హృద్రోగులకు నేరుగా బైపాస్ సర్జరీ అవసరం ఉన్నా.. ప్రైవేటు ఆస్పత్రులతోపాటు కొన్ని సర్కారీ దవాఖానల్లో కూడా చేయడం లేదు. తొలుత స్టెంట్ వేస్తున్నారు. ఇందుకు ఆరోగ్యశ్రీ ట్రస్టు నుంచి రూ.80వేలు క్లెయిమ్ చేస్తున్నారు. తర్వాత మళ్లీ 3నెలలకు అదే రోగికి బైపాస్ ఆపరేషన్ చేస్తున్న సందర్భాలు కోకొల్లలు.

తక్కువ ధర ప్యాకేజీలకు చెల్లుచీటీ

ప్రస్తుతం ఆరోగ్యశ్రీలో అమలవుతున్న శస్త్ర చికిత్స ప్యాకేజ్‌లన్నీ ఏళ్ల కిందటివే. వాటి రేట్లు డబుల్ అయ్యాయి. ధరలు పెరిగాయన్న సాకుతో చాలా ఆస్పత్రులు ఎక్కువ రేట్లు ఉన్న శస్త్ర చికిత్సలనే చేస్తున్నాయి. తక్కువ ధరలు ఉన్న ప్యాకేజీలు అసలు ఆరోగ్యశ్రీ కిందకు రావని చెబుతున్నాయి. కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రి ఇటీవల ఓ వ్యక్తికి బోన్ సర్జరీ చేసింది. అది ఆరోగ్యశ్రీ కిందకు రాదని చెప్పింది. ఇందుకు 60వేలు వసూల్ చేసింది. వాస్తవానికి సదరు రోగి, ఆయన చేయించుకున్న ఆపరేషన్ ఆరోగ్యశ్రీ పరిధిలోకి వస్తుంది. ఆరోగ్యశ్రీలో ఏయే జబ్బులకు వైద్యం లభిస్తుందో తెలియక చాలామంది రోగులు జేబులు గుల్లచేసుకుంటున్నారు.

ఆరోగ్యశ్రీలో 'రక్త'కన్నీరు

ఆరోగ్యశ్రీ వర్తించే ప్రతి ఆస్పత్రి సుమారు 10 కిలోమీటర్ల పరిధిలో బ్లడ్ బ్యాంకుతో ఒప్పందం చేసుకొని ఉండాలి. లేదా సొంతంగా ఆస్పత్రి ప్రాంగణంలోనే బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసుకోవాలి. ఆరోగ్యశ్రీ కింద చేరిన రోగికి ఉచితంగా రక్తం అందించాలి. కానీ, ఆస్పత్రి వర్గాలు బయట నుంచి రక్తం తెచ్చుకోవాలని చెబుతున్నాయి. చాలా ఆస్పత్రుల్లో రోగులు సొంత డబ్బులతోనే బ్లడ్‌ను కొనుక్కుంటున్నారు. ఒక్కోసారి దగ్గరలో బ్లడ్ బ్యాంకులు లేకపోతే 40-50 కిలోమీటర్లు కూడా వెళ్లి రక్తాన్ని తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఉంటున్నాయి.

ఎమర్జెన్సీ.. నిలువు దోపిడీ

ఎమర్జెన్సీలో చేరిన రోగులు రెండు రకాలుగా నష్టపోతున్నారు. ఒకటి ఆస్పత్రిలో చేరే టైమ్‌కు వారి దగ్గర తెల్లకార్డు లేకపోతే వారికి 72గంటల సమయాన్ని ఇవ్వాలి. ఆస్పత్రులు అంత టైం ఇవ్వడం లేదు. డబ్బులు చెల్లిస్తేనే చికిత్స చేస్తామని చెబుతున్నాయి.

హెల్త్‌కార్డులు అంగీకరించని ఆస్పత్రుల నియంత్రణ: టీజీఓఏ

ప్రభుత్వం నుంచి బిల్లులు రావడం లేదంటూ ఉద్యోగుల హెల్త్‌కార్డులను తిరస్కరిస్తున్న కార్పొరేట్ ఆస్పత్రులను నియంత్రించాలని ప్రభుత్వానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం(టీజీఓఏ) విజ్ఞప్తి చేసింది. ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో సీఎస్ ఎస్పీ సింగ్‌ను బుధవారం కలిసిన ఉద్యోగ నేతల బృందం ఈ మేరకు ఓ వినతిపత్రాన్ని అందించింది.

ఆరోగ్యశ్రీ సేవల స్వరూపం

- ఏప్రిల్ 2016-ఏప్రిల్ 2017 వరకు లబ్ధిదారుల సంఖ్య- 2,84,000
- ఇందుకు సర్కారు చెల్లించింది-707కోట్లు
- 2017 ఏప్రిల్-డిసెంబరు వరకు లబ్ధిదారులు- 2,54,000
- ఇందుకు చెల్లించింది - రూ.427 కోట్లు
- రోజుకు సగటున వచ్చే వారి సంఖ్య-846

ప్రాణాలు నిలుపుకోవడం కోసం చాలామంది ముందు డబ్బులు చెల్లిస్తున్నారు. రెండోది, ఎమర్జెన్సీలో చేరే రోజు వరుసగా సెలవులు వస్తే.. మళ్లీ పనిదినం వరకు సదరు రోగి డబ్బులు చెల్లించి వైద్యం పొందాల్సిన పరిస్థితులు ఉన్నాయి. దీన్ని సాకుగా చూపి ప్రైవేటు ఆస్పత్రులు రోగిని నిలువుదోపిడీ చేస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా చింతల్‌కు చెందిన ఆకుల శ్రీను 2017 దసరాకు 3రోజుల ముందు ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. 3రోజుల పాటు ఆరోగ్యశ్రీకి సెలవులున్నాయని, డబ్బు కడితేనే చికిత్స అందిస్తామనడంతో గత్యంతరం లేక ఆ మూడు రోజులపాటు తనకు ఆరోగ్యశ్రీ వర్తించినా... రూ.2లక్షలు చెల్లించి వైద్యం చేయించుకున్నాడు.

పరీక్షలకే రూ.80 వేలు

మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం కంకరకు చెందిన సత్తయ్యకు రెండేళ్ల వ్యవధిలో రెండు సార్లు న్యూరో సర్జరీ చేసింది హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రి. రెండేళ్ల కిందట తలలో నరాలు చిట్లిపోయాయని ఒకసారి, మళ్లీ 2నెలల కిందట మరో సర్జరీ చేశారు. రెండుసార్లు ఆపరేషన్ ఉచితంగానే చేశామని చెప్పిన సదరు ఆస్పత్రి.. మందులు, పరీక్షల పేరిట రూ.80వేల వరకు వసూల్ చేసింది. అదేమని అడిగితే.. అన్నీ ఆరోగ్యశ్రీ కిందకు రావు అని చెప్పినట్లు బాధితుడి బంధువు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. అలాగే, ప్రతి నెలా ఆస్పత్రికి చెకప్ కోసం వెళితే పరీక్ష చేసి డబ్బులు వసూల్ చేస్తున్నారని వాపోతున్నారు. వాస్తవానికి, ఆరోగ్యశ్రీ కిందనే రోగికి ఉచితంగా మందులు, వైద్య పరీక్షలు చేయాలి. ఆరోగ్యశ్రీలో ఉన్న 949 జబ్బుల్లో 129 రోగాలకుగానూ రోగికి ఆపరేషన్ తర్వాత ఉచితంగా మందులు అందించాలి. ఏడాదిపాటు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించాలి. ఇందుకు ఆరోగ్యశ్రీ నుంచి నిధులు విడుదలవుతాయి.



350 కిలోల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం

ఈ భారీ ఎన్టీఆర్ విగ్రహం బరువు 350 కిలోలు. ఈ కాంస్య విగ్రహాన్ని గుంటూరు జిల్లా తెనాలి పట్టణానికి చెందిన శిల్పి కాటూరి రవిచంద్ర రూపొందించారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా ధర్మవరంలో ప్రతిష్ఠించేందుకు ఈ విగ్రహాన్ని తయారు చేశారు. రైతును పోలిన ఆకారంలో విగ్రహ తయారీకి రెండు నెలల సమయం పట్టిందని శిల్పి చెప్పారు. బుధవారం విగ్రహాన్ని నిజామాబాద్ జిల్లా తరలించారు.

- తెనాలి అర్బన్

హైదరాబాద్‌లో జిగ్నేశ్ మేవాని

» చంచల్‌గూడ జైల్లో మందకృష్ణకు పరామర్శ

» ప్రజల హక్కులను ప్రభుత్వం కాలరాయొద్దని సూచన



సైదాబాద్/గోల్నాక/హైదరాబాద్ సిటీ, జనవరి 17: గుజరాత్ ఎమ్మెల్యే, దళిత ఉద్యమ నేత జిగ్నేశ్ మేవాని బుధవారం హైదరాబాద్‌కు వచ్చారు. చంచల్‌గూడ జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. హక్కుల కోసం పోరాడే మందకృష్ణను జైల్లో పెట్టడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని, ప్రజల రాజ్యాంగ హక్కులను కాలరాయొద్దని సూచించారు. దళిత ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళ్తామని, మందకృష్ణ జైలు నుంచి విడుదలయ్యాక భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. తెలంగాణ ఎస్సీ గురుకులాల కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్.. జిగ్నేశ్ మేవానితో సమావేశమయ్యారు. అంబర్‌పేటలోని ఓయూ ప్రొఫెసర్ బాబూరావు నివాసంలో జరిగిన ఈ భేటీలో కంచ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. భేటీ అనంతరం జిగ్నేశ్ మీడియాతో మాట్లాడుతూ.. రోహిత్ వేముల తల్లి రాధికను వచ్చే ఎన్నికల్లో లోక్‌సభకు పంపేందుకు కృషి చేస్తానన్నారు.

లోకం తీరు



నేను పశువునా? మానవ రూపమే కదా!



మేధావులు నేను మానవుడిగా మారాలని అంటున్నారు. అంటే నేను పశువునా..వారికి ఎలా కనిపిస్తున్నాను..మనిషి రూపంలో లేనా? సో కాల్డ్ మేధావులు తరచుగా ఇలాగే వ్యాఖ్యానిస్తున్నారంటే వారికేమైనా దృష్టి లోపమా?

-అనంతకుమార్ హెగ్డే, కేంద్రమంత్రి (బెళగావి స్కిల్ ఇండియా సదస్సులో)

ఇంటర్నెట్‌పై నియంత్రణ అవసరం



ఇంటర్నెట్, సోషల్‌మీడియాపై కొన్ని నియంత్రణలు అవసరం. వాంఛనీయం కాకున్నా.. ఉగ్రవాదాన్ని తుదముట్టించడానికి ఇంతకు మించి మార్గం లేదు. దేశ భద్రత కోసం ఇలాంటి చర్యలు తప్పనిసరి. డోక్లాం ఘటన అనంతర పరిస్థితి గురించి బెంగ అక్కర్లేదు. ఎలాంటి అత్యవసర చర్యలకైనా బలగాలు సిద్ధంగా ఉన్నాయి.

- ఆర్మీచీఫ్ జనరల్ బిపిన్ రావత్

ఎన్డీఏ ఆధార్ ఒక నిర్బంధ ఆయుధం



యూపీఏ ఆధార్= ప్రజలకు సాధికారత కల్పించే ఒక స్వచ్ఛంద ఉపకరణం
ఎన్డీఏ ఆధార్= ప్రజల సాధికారతను దెబ్బతీసే ఒక నిర్బంధ ఆయుధం

- ట్విట్టర్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ


నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.75.59	పాత ధర 67.42
కొత్త ధర రూ.75.78	కొత్త ధర 67.63
పెరిగింది : 19 పైసలు	పెరిగింది : 21 పైసలు



పాలిస్తే మధుమేహం ముప్పు తగ్గుతుంది!

లాస్ ఏంజెలిస్, జనవరి 17: తల్లి పాలతో పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెరుగుతుంది, జీర్ణకోశ వ్యాధులు, మలబద్ధక సమస్యలు, ఆస్తమా లాంటివి రావు. అయితే, తల్లిపాలు తాగితే కేవలం పిల్లలకే కాదు.. తల్లులకూ ఆరోగ్యమేనంటున్నారు శాస్త్రవేత్తలు. పిల్లలకు ఆరు నెలలు, అంతకంటే ఎక్కువ రోజులు పాలిస్తే మహిళల్లో టైప్-2 మధుమేహం వచ్చే ముప్పు సగానికి తగ్గుతుందట. పాలివ్వని, పాలిచ్చే మహిళలను పోల్చి చూడగా పాలిచ్చే వారిలో వ్యాధి వచ్చే ప్రమాదం 47శాతం తగ్గుతుందని అమెరికాలోని హెల్త్ కేర్ కంపెనీ కైసర్ పర్మనెంట్ నిపుణులు తెలిపారు. 1971 నుంచి 2000 వరకు 30 ఏళ్ల పాటు 18-30ఏళ్ల వయసున్న 5వేల మందిపై నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైందని వివరించారు. మధుమేహం ఒక్కటే కాదు.. రొమ్ము కేన్సర్, అండాశయ కేన్సర్ వచ్చే ముప్పు కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.



ఉప్పు ఎక్కువగా తింటే చిత్తవైకల్యం

న్యూయార్క్, జనవరి 17: ఆహారంలో ఉప్పు ఎక్కువగా తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని తెలుసు. దాంతోపాటు చిత్తవైకల్యం ఏర్పడే ప్రమాదమూ ఉంది. ఇది అమెరికాలోని వెయిల్ కార్నెల్ మెడిసిన్ శాస్త్రవేత్తల మాట. ఉప్పు ఎక్కువగా తింటే మెదడుకు రక్త సరఫరా తగ్గి జ్ఞాపకశక్తి, ఆలోచనాశక్తి తగ్గిపోతుందని చెబుతున్నారు. ఎలుకలపై చేసిన పరిశోధనల్లో ఈ విషయం వెల్లడైందని తెలిపారు. అంతేకాకుండా, తాజా పరిశోధనతో ఆంత్రానికి, మెదడుకు ఉన్న సంబంధం తొలిసారి తేలిందని వివరించారు. రోజుకు 2,300 మిల్లీగ్రాముల ఉప్పు కంటే ఎక్కువ తీసుకోకూడదని పరిశోధకులు సూచిస్తున్నారు.

నాగోబాకు సంప్రదాయ పూజలు

» మెస్రం కొత్త కోడళ్ల బేటింగ్


నాగోబా దర్శనం కోసం క్యూలో భక్తులు

ఉట్నూర్/ఇంద్రవెల్లి, జనవరి 17: గిరిజనుల ఆరాధ్య దైవం నాగోబా జాతరకు భక్తులు తరలివస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి మెస్రం గిరిజనులు నాగోబాకు మహాపూజ నిర్వహించగా ఆదిలాబాద్ కలెక్టర్ దివ్య, ఎస్పీ విష్ణు ఎస్ వారియర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నాగోబా జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో అధికారులు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేశారు. మెస్రం వంశంలోని 26 మంది కొత్త కోడళ్లు నాగోబా జాతరలో మొదటి బేటింగ్‌కు హాజరయ్యారు. నాగోబా సన్నిధిలో పూజలు నిర్వహించారు. నూతన వధువులు ఇళ్ల నుంచి ఎడ్లబండ్ల వెనుక వెదురు గుల్లలు పట్టుకొని కాలినడకన బయలుదేరి వచ్చారు. పరిచయం కావాల్సిన కోడళ్లను గోండులు బేటింగ్ కోరియాడ్ అని అంటారు. ఇద్దరేసి చొప్పున జతలుగా చేసి ముఖం నిండా తెల్లటి దుస్తులతో ముసుగు వేసి, పూజా సమయంలోనే వీరిని నాగోబా దగ్గరకు తీసుకు వెళ్లి దేవతను చూయించి మొక్కించారు. దీనినే మెస్రం గిరిజనులు నాగోబా బేటింగ్ అంటారు.

మేడారంలో మొదలైన పూజలు



రెండేళ్లకోసారి మాఘశుద్ధ పౌర్ణమిలో నిర్వహించే మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర మొదటి ఘట్టానికి బుధవారం పూజారులు శ్రీకారం చుట్టారు. ఆదివాసీ ఆచార సంప్రదాయాలతో పూజారులు, కులపెద్దలు సమ్మక్కతల్లి గుడిని శుద్ధి చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాజాతర ముందు ఈ పండుగ నిర్వహించడం ఆనవాయితీ. కన్నెపల్లిలో కాక వంశస్థులు, కులపెద్దలు గ్రామంలోని సారలమ్మతల్లి గుడిని శుద్ధిచేసి పూజలు నిర్వహించారు. - తాడ్వాయి

కవ్వాల్ నుంచి బయటకొచ్చేందుకు
2 గ్రామాల సుముఖత

» పునరావాసానికి రూ.14.20కోట్లు

» సీఎస్ అధ్యక్షతన పునరావాస అమలు రాష్ట్ర కమిటీ భేటీ



హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కవ్వాల్ అభయారణ్యం నుంచి స్వచ్ఛందంగా బయటకొచ్చేందుకు నిర్మల్ జిల్లాలోని రాంపూర్, మైసంపేట గ్రామస్థులు సుముఖత వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారికి కల్పించాల్సిన పునరావాసంపై సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ అధ్యక్షతన బుధవారం పునరావస అమలు రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెండు గ్రామాలకు సంబంధించిన పునరావాస పనులకు గానూ రూ.14.20కోట్ల మేర ప్రతిపాదనలకు కమిటీ ఆమోదముద్ర వేసింది. ఈ రెండు గ్రామాల ప్రజలకు అత్యంత మెరుగైన పునరావాస సౌకర్యాలను కల్పించాలని అటవీశాఖను ఎస్పీ సింగ్ ఆదేశించారు. కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతాల కోర్ ఏరియా నుంచి తరలించే వారి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, అడవి నుంచి బయటకు తీసుకొచ్చే క్రమంలో వారి జీవన ప్రమాణాల్లో కచ్చితమైన, మెరుగైన మార్పులు ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పులుల సంరక్షణ జాతీయ అథారిటీ నిబంధనల మేరకు.. గ్రామాల నుంచి బయటకు వచ్చే ఒక్కో కుటుంబానికి ఏకమొత్తంలో రూ.10లక్షల వ్యయంతో అటవీశాఖ ఆధ్వర్యంలో పునరావాసం కల్పించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయని పులుల సంరక్షణ జాతీయ అథారిటీ ఇన్‌స్పెక్టర్ జనరల్(దక్షిణ) పీఎస్ సోమశేఖర్ వెల్లడించారు. ఆ గ్రామాల ప్రజలు ఎటువంటి ప్రత్యామ్నాయాలను కోరుకున్నప్పటికీ వాటినే అమలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. పునరావాసానికి అయ్యే వ్యయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50శాతం చొప్పున భరిస్తాయని తెలిపారు. కాగా, అడవుల్లో ఏర్పాటు చేసిన కెమెరాలకు చిక్కిన పులులు, ఇతర జంతువుల చిత్రాలను ఎస్పీ సింగ్ తిలకించారు.

కదిలిన కారుణ్య నియామకాల ఫైల్

» సింగరేణి నుంచి సీఎంవోకు ప్రతిపాదనలు

» నేడో రేపో సర్క్యులర్ జారీ అవకాశాలు

మంచిర్యాల, జనవరి 18, (ఆంధ్రజ్యోతి): సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ బొగ్గు గని కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు కారుణ్య నియామకాలకు సంబంధించిన ఫైల్ సీఎండీ నుంచి రాష్ట్ర సీఎంవోకు చేరినట్లు సమాచారం. సీఎం కేసీఆర్ ఫైల్‌ను పరిశీలించి, నేడో రేపో ఆమోదం తెలిపే అవకాశం ఉంది. తదనంతరం యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసి మెడికల్ ఇన్వాలిడేషన్(బోర్డు మెడికల్ అన్‌ఫిట్) ద్వారా దీనిని అమలు చేసే అవకాశం ఉంది. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా కోర్టు ఆదేశాల పరిధిలోనే కారుణ్య నియామకాలను అమలు చేయడం కోసం ఇన్ని నెలలుగా యాజమాన్యం కసరత్తు చేసింది. ఈమేరకు కొన్ని ప్రతిపాదనలను సీఎంవోకు పంపించింది. దీని ప్రకారం కారుణ్య నియామకాలు జరిగే అవకాశం ఉంది. అయితే ఇందుకు సంబంధించి మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే, వాటిని సరి చేసి అనంతరం యాజమాన్యం దీనిని అమలు చేయడానికి సర్క్యులర్ జారీ చేస్తుంది. మెడికల్ బోర్డును కూడా ఏర్పాటు చేసే ప్రక్రియను దాదాపు యాజమాన్యం పూర్తి చేసినట్లు సమాచారం. కారుణ్య నియామకాల ఆదేశాలు ఆలస్యం కావడంతో గడిచిన నాలుగు నెలల్లో దాదాపు 1,200 మంది కార్మికులు తమ పిల్లలకు ఉద్యోగం పెట్టించే అవకాశం కోల్పోయారు.

కార్పొరేట్లకు 'డబుల్' ఇళ్లు

కాంట్రాక్టర్లకు రాయితీలు » ప్రజా ప్రతినిధులకు భాగస్వామ్యం » సొంత జిల్లాలో గృహ నిర్మాణ మంత్రి ప్రయోగం

నిర్మల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మూడేళ్ల నుంచి రాష్ట్ర సర్కారుకు ప్రాణ సంకటంగా మారిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల్లో ఇక కదలిక రాబోతుంది. గృహనిర్మాణ శాఖకు బాధ్యత వహిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సొంత జిల్లాలోనే ఈ పథకం అభాసు పాలవుతుండడంతో మంత్రి రంగంలోకి దిగారు. బుధవారం నిర్మల్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించి పథకం అమలులో చేపట్టాల్సిన సంస్కరణలు ప్రకటించారు. కొన్ని ఎంపిక చేసిన ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ బాధ్యతలు జిల్లాలో వివిధ రకాల ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్న కార్పొరేట్ కాంట్రాక్ట్ సంస్థలకు అప్పగించాలని నిర్ణయించారు. అలాగే ఇప్పటి వరకు దీనికి సంబంధించిన ఇన్వాయిస్ కలెక్టర్‌లకు వచ్చేది. ఇక నుంచి ఇళ్లు నిర్మించే కాంట్రాక్టర్‌లకే ఇన్వాయిస్ రానుంది. అలాగే నిర్మాణం కోసం ఉపయోగించే స్టీల్‌పై రాయితీ కూడా ఇచ్చే విషయం సర్కారు యోచిస్తోంది. దీనికి తోడుగా డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించేందుకు ముందుకు వచ్చే ప్రజాప్రతినిధులకు ఆ నిర్మాణాల ద్వారా నష్టం వస్తే వారికి రూ. 5లక్షల విలువైన కాంట్రాక్ట్ పనిని నామినేషన్‌పై కేటాయించాలని నిర్ణయించారు. దీనికి తోడుగా ఇందిరమ్మ ఇళ్ల బకాయిల చెల్లింపుపై కూడా యాక్షన్ ప్లాన్‌ను రూపొందించారు. నిర్మల్ జిల్లాలో 3,360 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు సైతం స్వీకరించారు. ప్రాణహిత-చేవెళ్ల హైలెవల్ కెనాల్‌ను నిర్మిస్తున్న సుశీ ఇన్‌ఫ్రా కంపెనీకి నిర్మల్, సారంగాపూర్ మండలాల్లో నిర్మించే బాధ్యతలను అప్పగించారు. మామడ మండలం, నిర్మల్‌లో నిర్మాణ బాధ్యతలను, సదర్‌మాట్ బాధ్యతలను సిరి ఇన్‌ఫ్రా కంపెనీకి అప్పగించారు. కుభీర్ మండలంలో ఇళ్ల నిర్మాణ బాధ్యతలను భవాని కన్‌స్ట్రక్షన్ కంపెనీకి, నిర్మల్ పట్టణంలోని సిద్దాపూర్‌లో నిర్మాణ బాధ్యతలను స్థానిక స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ లక్కడి జగన్‌మోహన్‌రెడ్డికి అప్పగించారు. మొత్తానికి మూడేళ్ల నుంచి మూలుగుతున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పథకం మంత్రి చొరవతో ఇక వేగం పుంజుకోనుంది.


ఎల్లపెల్లి గ్రామంలో పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులు

రెవెన్యూ సంస్కరణలు చరిత్రాత్మకం: తుమ్మల



సత్తుపల్లి, జనవరి 17: భూ రికార్డుల ప్రక్షాళన, కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకాల జారీ ఏకకాలంలో అమలు చేయటంద్వారా రెవెన్యూలో చరిత్రాత్మక సంస్కరణలను సీఎం కేసీఆర్ చేపట్టారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో రైతుల భూముల రికార్డులను ప్రక్షాళన చేయటంతోపాటు, 71.42లక్షల ఎకరాలకు సంబంధించి రైతులకు ఒకేరోజు మార్చి 11న కొత్త పాస్‌పుస్తకాలను జారీ చేయాలని నిర్ణయించారన్నారు. తద్వారా రైతులకు భూ హక్కులు పక్కాగా కల్పించటమే కాకుండా వారి భూములకు భద్రత, భరోసా ఇచ్చారన్నారు. గతంలో ఉన్న పాస్‌పుస్తకాలకంటే ఎక్కువ ఫీచర్లతో కొత్త పాస్‌పుస్తకాలను ఇస్తున్నామన్నారు. ఇది దేశంలోనే సాహసోపేతమైన, చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఇంతవరకూ దేశంలో ఏ ఒక్క రాష్ట్రం రెవెన్యూ రికార్డులను సరిచేసే సాహసం చేయలేదన్నారు. భూ రికార్డుల ప్రక్షాళన కూడా 93శాతం పూర్తి అయిందని, 7శాతం భూములకు సంబంధించి కోర్టు తదితర వివాదాలు, అసైన్‌మెంట్, అటవీ భూములున్నాయని, వీటిని కూడా త్వరలో పరిష్కరించి నూరుశాతం ప్రక్షాళన పూర్తిచేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు.

మజ్లిస్ చేతిలో టీఆర్ఎస్ కీలుబొమ్మ : బీజేఎల్పీ నేత కిషన్‌రెడ్డి

కామారెడ్డి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మాఫియాకు కేరాఫ్‌గా టీఆర్ఎస్ ప్రభుత్వం మారిందని బీజేపీ శాసనసభ పక్షనేత కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇసుక, ల్యాండ్, లిక్కర్, కాంట్రాక్టుల మాఫియాలను ప్రేరేపిస్తూ.. నిలదీసిన వారిని హత్యలు చేయిస్తున్నారంటూ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా పిట్లంలో అక్రమ ఇసుక దందాకు అడ్డువస్తున్నాడని వీఆర్ఏను ఇసుక మాఫియాతో హత్య చేయించారని విమర్శించారు. కామారెడ్డి కలెక్టరేట్ ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములను అధికార పార్టీ నేతల అండతో ల్యాండ్ మాఫియా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు. హైదరాబాద్, మియాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో ల్యాండ్ మాఫియా వేలాది ఎకరాల్లో ప్రభుత్వ భూములను కబ్జా చేసి అమ్ముకుంటుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మజ్లిస్ చేతిలో కీలుబొమ్మగా మారి పాలన సాగిస్తుందన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలు గుర్తుకు రాని సీఎం కేసీఆర్, ఇప్పుడు పంచాయతీ ఎన్నికల దృష్ట్యా కొత్త వాగ్దానాలు చేస్తున్నారని వెల్లడించారు. అనంతరం కలెక్టరేట్ ముట్టడికి వెళ్లిన బీజేపీ కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, ఇతర నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.


కిషన్‌రెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు

అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య


నర్సింహ (ఫైల్)

దిలావర్‌పూర్/ఆమనగల్లు, జనవరి 17: అప్పుల బాధతో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం సాంగ్వి గ్రామానికి చెందిన కొండ్రు రాజారెడ్డి అలియాస్ రాజు(36) తన మూడు ఎకరాలతో పాటు మరో తొమ్మిది ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేశాడు. ఓ వైపు పంట దిగుబడి రాకపోవడం.. మరోవైపు రూ.4లక్షల మేర అప్పులు కావడంతో.. బుధవారం ఉరేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన వల్లభుదాసు నర్సింహ(50) ఐదెకరాలు కౌలు తీసుకొని పత్తి పంట సాగు చేశాడు. పెట్టుబడికి రూ.2 లక్షల వరకు అప్పులు చేశాడు. పంట చేతికి రాకపోవడంతో ఈనెల 11న పొలం వద్ద పురుగు మందు తాగాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు.

సీఎం హామీల అమలు కోసం..
14న సింగరేణిలో సమ్మె

» జాతీయ కార్మిక సంఘాల నిర్ణయం


జీఎం కార్యాలయం ముందు కార్మికుల ధర్నా

మంచిర్యాల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 14న ఒక్కరోజు టోకెన్ సమ్మె చేయాలని జాతీయ కార్మిక సంఘాలు నిర్ణయించినట్టు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య విలేకరులకు తెలిపారు. ఐఎన్‌టీయూసీ, బీఎంఎస్, ఏఐటీయూసీ ముఖ్య నేతలు బుధవారం సమావేశమై సమ్మె నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని, కార్మికుల గృహ నిర్మాణం కోసం వడ్డీ లేని రూ. 10 లక్షలు రుణాలివ్వాలని, మారుపేర్లను మారుస్తామన్న హామీని నెరవేర్చాలని, కొత్త బొగ్గు బావులను ప్రారంభించాలని తాము డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 25న సింగరేణి వ్యాప్తంగా సామూహిక నిరాహార దీక్షలను కూడా చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. కాగా, సీఎం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి వ్యాప్తంగా 11 జీఎం కార్యాలయాల ఎదుట బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనల్లో కార్మికులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న సబ్సిడీ గొర్రెల పట్టివేత

» ఆసిఫాబాద్‌లో 92, వికారాబాద్ జిల్లాలో 57 గొర్రెలు స్వాధీనం

» లబ్ధిదారులపై కేసు నమోదు.. వాహనాల సీజ్

సిర్పూర్(టి), ధారూరు జనవరి 17: గొల్ల, కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చిన గొర్రెలను లబ్ధిదారులు అక్రమంగా అమ్ముకుంటున్నారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న 92 గొర్రెలను ఎస్సై ప్రవీణ్‌కుమార్ బుధవారం పట్టుకున్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన వ్యాన్‌లో తరలిస్తున్నారన్న సమాచారం మేరకు అంతర్రాష్ట్ర బ్రిడ్జి వద్ద మాటు వేసి పట్టుకున్నారు. ఇదే దారిలో వెళుతున్న సిర్పూర్ ఎమ్మెల్యే కోనప్ప స్పందించి కలెక్టర్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. గొర్రెలను స్వాధీనం చేసుకొని, వ్యాన్ సీజ్‌ను చేసినట్టు ఎస్సై తెలిపారు. మరోవైపు మరోవైపు వికారాబాద్ జిల్లా ధారూరు మండలం అంపల్లి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున లారీలో తరలిస్తున్న 57 గొర్రెలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లారీని సీజ్ చేసిన పోలీసులు గొర్రెలను విక్రయించిన లబ్ధిదారులపై కేసు నమోదు చేశారు.

సాగర్‌లో రివర్స్ పంపింగ్ ట్రయల్ రన్


టర్బైన్ వద్ద పూజ చేస్తున్న జెన్‌కో సీఎండీ

నాగార్జునసాగర్, జనవరి 17: నాగార్జునసాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో రివర్స్ పంపింగ్ ట్రయల్ రన్ ప్రారంభమైంది. దీంతో మన అవసరం మేరకు విద్యుత్ ఉత్పత్తికి మరో మార్గం ఏర్పడింది. బుధవారం జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో ట్రయల్ రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాత్రి వేళల్లో విద్యుత్ అవసరం తక్కువగా ఉంటుందని అప్పుడు రివర్సబుల్ పంపింగ్ చేసి, పగటి సమయంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తామని వెల్లడించారు.

నేరెళ్ల బాధితుల ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం

తంగళ్లపల్లి, జనవరి 17: నేరెళ్ల బాధితుల్లో ఇద్దరు నిలబడలేని స్థితిలో ఉన్నారని వైద్య నిపుణులు తెలిపారు. జేఏసీ, కమ్యూనిస్టులు పాదయాత్ర చేసినప్పుడు బాధితులకు వైద్య నిపుణులచే చికిత్సలు చేయిస్తామని ఇచ్చిన హామీ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరెళ్లలో హైదరాబాద్ నుంచి వచ్చిన వైద్య నిపుణులు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పెంట బాణయ్య, కోల హరీశ్‌లు దెబ్బలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని, వెన్నుపూస దెబ్బతో వారు నిలబడ లేని స్థితిలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. బాధితులకు దీర్ఘకాలిక చికిత్స అందాల్సి ఉంటుందని తెలిపారు.


వివరాలను తెలుపుతున్న వైద్యులు

కాన్పు చేసే డాక్టర్లు వస్తలేరు

» మానుకోట ఆస్పత్రిలో గర్భిణుల ఇక్కట్లు.. ఉన్నతాధికారులకు జిల్లా కోఆర్డినేటర్ నివేదిక?


ఆస్పత్రికి వచ్చిన గర్భిణులు

మహబూబాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో గైనకాలజిస్టులు విధులకు హాజరు కాకపోవడంతో సంక్రాంతి పండుగ రోజులతో పాటు బుధవారం కూడ గర్భిణులు ఇబ్బందులకు గురయ్యారు. ఆస్పత్రిలోని గైనిక్ విభాగంలో వెంకట్రాములు, మాలతి, ఆశాదేవి రెగ్యులర్ డాక్టర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. కేసీఆర్ కిట్ల ప్రభావంతో ప్రసవాలకు వచ్చేవారి సంఖ్య పెరిగి, రాష్ట్ర స్థాయిలోనే ఈ ఆస్పత్రి తృతీయ స్థాయికి చేరుకుంది. దీంతో కలెక్టర్ ప్రీతిమీనా ప్రత్యేక శ్రద్ధ చూపి గూడూరు క్లస్టర్ హెల్త్‌సెంటర్‌కు బదిలీ అయిన వీరన్నతో పాటు తొర్రూరు పీహెచ్‌సీలో పనిచేస్తున్న కవితలను డిప్యూటేషన్‌పై మహబూబాబాద్ ఆస్పత్రిలో గైనకాలజిస్టుగా నియమించారు. దీంతో గైనకాలజిస్టుల సంఖ్య ఐదుకు చేరింది. కాగా, ఈ నెల 1 నుంచి మాలతి విధులకు హాజరవడం లేదు. 13 నుంచి వెంకట్రాములు, 14 నుంచి కవిత రావడం లేదు. పండుగ రోజుల్లో గర్భిణులు పెద్ద సంఖ్యలో ఆస్పత్రికి రావడంతో ఇద్దరు గైనకాలజిస్టులే పరీక్షలు నిర్వహించారు. ముగ్గురు వైద్యులు గైర్హాజరుకు వివిధ కారణాలు చూపుతున్నప్పటికీ జిల్లా కో ఆర్డినేటర్ భీమ్‌సాగర్ వైద్య విధాన పరిషత్ కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నివేదిక పంపినట్లు తెలిసింది. బుధవారం మరో గైనకాలజిస్ట్ ఆశాదేవి సెలవుపై వెళ్లారు.

ఆంధ్రజ్యోతి | గురువారం 18 జనవరి 2018

రాయితీ రద్దు

హజ్ యాత్రికులకు ఇచ్చే సబ్సిడీని ఎత్తివేయాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయం మైనారిటీలకు ఆశ్చర్యాన్నే తప్ప ఆగ్రహం కలిగించకపోవచ్చు. సబ్సిడీ ఎత్తివేయమంటూ సుప్రీంకోర్టు ఆరేళ్ళక్రితమే పదేళ్ళగడువు నిర్దేశించివున్నందున మరో నాలుగేళ్ళలో అటకెక్కబోయే ఈ విధానాన్ని మోదీ ప్రభుత్వం ముందుగానే వద్దనుకుంది. హజ్ సబ్సిడీ 'మైనారిటీ బుజ్జగింపు' విమర్శను ఎదుర్కొంటూ, బీజేపీ మెజారిటీ రాజకీయానికి అస్త్రంగా ఉపకరిస్తున్నందున ఈ బాధ ముందుగానే వదిలిపోయినందుకు కూడా కొందరు సంతోషించవచ్చు. ఇంతకాలం హజ్ సబ్సిడీని ఆడిపోసుకున్న అధికారపక్షం నాయకులే రద్దు నిర్ణయం సందర్భంగా ఇది ముస్లింలకు లబ్ధి చేకూర్చడం లేదనీ, దళారులు మాత్రమే బాగుపడుతున్నారని చెప్పడం విశేషం.

భారతదేశంనుంచి ఈ ఏడాది హజ్‌కు అనుమతించే యాత్రికుల సంఖ్యను సౌదీ అరేబియా మరో యాభైవేలు పెంచిన నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం వెలువడింది కనుక లక్షా డెబ్బయ్‌వేల మంది సబ్సిడీ లేకుండా యాత్ర చేయబోతున్నారు. నక్వీ మాదిరిగానే కొందరు మతపెద్దలు కూడా ఇంతకాలం ఇచ్చిన సబ్సిడీ అర్థంలేనిదేనంటున్నారు. హజ్ సబ్సిడీ పేరిట ప్రభుత్వాలు ముస్లింలను మోసం చేస్తూ వచ్చాయనీ, ఈ సబ్సీడీ ఎయిర్ ఇండియాను బతికించడానికి తప్ప సామాన్యులకు ఉపకరించలేదన్న వాదన కొత్తదేమీ కాదు. సాధారణ రోజుల్లో భారతదేశంనుంచి సౌదీ అరేబియాకు ఉండే ముప్పైవేల రూపాయల టిక్కెట్టు ధర యాత్ర సందర్భంలో రెండింతలు మూడింతలకు పెరిగిపోతున్నదన్న వాదన నాలుగేళ్ళక్రితం సుప్రీం కోర్టులోనే సాగింది. ఈ కారణంగానే, ప్రైవేటు ఆపరేటర్లను ఈ మార్గంలో అనుమతించాలన్న ఆదేశాలను జారీ చేస్తూ, ఇతరత్రా ప్రాతిపదికలతో సబ్సిడీని కూడా ఎత్తివేయమన్నది కోర్టు. ఎయిర్ ఇండియా, సౌదీ ఎయిర్‌లైన్ గుత్తాధిపత్యం ఉన్నందున ఈ మార్గంలో ప్రైవేటు ఆపరేటర్లకు అవకాశం లేకపోయింది. వెళ్ళిన విమానం ఖాళీగా వెనక్కు రావడం, సౌదీ ప్రభుత్వానికి అదనంగా చెల్లించవలసిన కొన్ని మొత్తాలను విమానం ధరలు పెంచడానికి కారణాలంటూ అప్పట్లో ప్రభుత్వం వాదించింది. ప్రభుత్వం కుడిచేత్తో సబ్సిడీ ఇచ్చి ఎడమచేత్తో ఇలా లాగేసుకుంటున్నదన్న వాదనలో వాస్తవం ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఈ యాత్రకోసం పెద్దమొత్తంలోనే ఖర్చు చేస్తున్నమాట కూడా నిజం. ఆరేళ్ళక్రితం ఆరువందల కోట్లున్న సబ్సిడీ ఇప్పుడు బాగా తగ్గినప్పటికీ, యాత్రకు పోతున్నవారు సర్కారు చేయూతతోనే దానిని పూర్తిచేయగలుగుతున్న మాటా నిజమే. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపుతూ, ఖురాన్‌ను కూడా ఉటంకిస్తూ సబ్సిడీని దశలవారీగా రద్దుచేయమని ఆదేశించింది. ఇప్పుడు ఎయిర్ ఇండియాలో వాటాలు విక్రయించాలని నిర్ణయించుకున్న ప్రభుత్వానికి అందులో భాగంగా ఈ సబ్సిడీ ఎత్తివేయడం కూడా అతి ముఖ్యంగా కనిపించివుంటుంది. 1995 వరకూ సముద్రమార్గంలోనూ హజ్ యాత్ర సాగింది. సుప్రీంకోర్టు తీర్పు తరువాత ప్రయాణం ఖర్చును బాగా తగ్గించే సముద్రమార్గంమీదకు కూడా దృష్టిమళ్ళింది. ఈ విషయంలో గత ప్రభుత్వాలు పెద్దగా శ్రద్ధపెట్టినట్లు లేదుకానీ, సబ్సిడీ రద్దు ప్రకటనకు వారం ముందే సముద్రమార్గంలో హజ్‌యాత్రకు సౌదీతో ఒప్పందం కుదిరిందని నక్వీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక ముస్లిం మహిళలు ఒంటిరిగా హజ్‌యాత్ర చేయకూడదన్న నిబంధన అమానవీయమైనదనీ, డెబ్బయ్యేళ్ళ స్వాతంత్ర్యం తరువాత కూడా ఈ వివక్ష ఏమిటని ప్రశ్నిస్తూ, ఇకపై సంరక్షకుడు లేకుండానే వారిని యాత్రకు అనుమతిస్తున్నట్టు డిసెంబరు 31న ప్రధాని ఓ ప్రకటన చేశారు. సౌదీ ప్రభుత్వం ఎప్పుడో ఈ నిబంధనను ఎత్తివేసిందనీ, భారత ప్రభుత్వమే మూడేళ్ళు ఆలస్యంగా తన నిబంధనలు సవరించుకున్నదని కొందరి వాదన.

నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ముంబై–జెడ్డా మార్గంలో, స్వల్ప మొత్తంతో కొద్దిమందితో ఆరంభమైన హజ్‌సబ్సిడీ అనంతరకాలంలో అనేక మార్గాలకు విస్తరించింది. యాత్ర ఖర్చు భరించలేని నిరుపేద ముస్లింలకు చేయూతనివ్వాలన్న ఆదర్శం క్రమేపీ నీరుగారి ధనికులు కూడా అడ్డదారుల్లో లబ్ధిపొందుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ప్రతి ముస్లిం జీవితకాలంలో ఒకసారైనా హజ్‌యాత్ర చేసి రావాలని కోరుకుంటాడు. ఖురాన్ దీనిని నిర్దేశిస్తూనే, అందుకు కొన్ని అర్హతలను కూడా విధించింది. కుటుంబ బాధ్యతలను పరిపూర్ణం చేసి, వారసులకు ఆస్తిపాస్తులను పంచి ఇచ్చి, మిగతా జీవితావసరాలకు సరిపడేంత మొత్తం మిగుల్చుకొన్న తరువాతనే యాత్ర జరపాలని హితవు చెప్పింది. యాత్రకోసం అప్పు చేయకూడదనీ, పూర్తి సొంతఖర్చుతో దానిని ముగించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు తన తీర్పులో ఈ విషయాన్నే గుర్తుచేసింది. సబ్సిడీతో యాత్ర మతపరంగా కూడా సరికాదన్నది అటుంచితే, ప్రభుత్వ నిర్ణయం పేదలకు ఉన్న ఆ పాటి అవకాశాన్ని కూడా దెబ్బతీస్తుందన్న మాట నిజం. హజ్ సబ్సిడీ రద్దు నేపథ్యంలో హిందువులు జరిపే యాత్రలకోసం ప్రభుత్వాలు చేస్తున్న ఖర్చులు, ప్రకటిస్తున్న సబ్సిడీలను కూడా రద్దుచేయాలన్న డిమాండ్ ముందుకు రావడం సహజం. సెక్యులర్ దేశంలో సర్కారు సొమ్ము విద్య వైద్యం ఇత్యాది రంగాల్లోకి పోవాలి కావాలి కానీ, తీర్థయాత్రలపై కాదన్నదీ నిజమే.

ఆదివాసీల డిమాండ్ న్యాయబద్ధం!

ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలలోని ఆదివాసులు నలభై ఏళ్లుగా మానసికంగా తమలోతాము మథనపడి, ఇక వశంకాని పరిస్థితుల్లో 'ధర్మ యుద్ధానికి' పూనుకున్నారు. ఇపుడు కూడా వాళ్లు లంబాడాలను ద్వేషించి, వారుకు వారుగా దాడులేమి చేయడం లేదు. ప్రభుత్వంతోనే మా 'లడాయి' అని చెపుతున్నారు. 'వలస లంబాడాలను షెడ్యూల్డ్ ట్రైబ్ రిజర్వేషన్ నుండి తొలగించమని' ఆదివాసులు స్పష్టంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 1976లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం శాస్త్రీయత లేకుండా లంబాడాలకు షెడ్యూల్డ్ ట్రైబ్ రిజర్వేషన్ కల్పించాలని సంకల్పించింది. ఆ రిజర్వేషన్ (జివో.149) కేవలం విద్యారంగానికి మాత్రమే పరిమితం. మిగతా ప్రయోజనాలన్నీ అప్పటికి వారు అనుభవిస్తున్న బి.సి(ఎ) రిజర్వేషన్ నుంచి పొందవచ్చని నిర్ణయించింది. అయితే, ఎమర్జెన్సీ కారణంగా చట్ట సభలలో ఈ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదు. ఆ తరువాత సవరణ పేరుతో, లంబాడాలకు ఎస్.టి రిజర్వేషన్ ప్రభుత్వం కల్పించిందనే సాకుతో ఎటువంటి ఉత్తర్వులు లేకుండానే షెడ్యూల్డ్ ట్రైబ్ రిజర్వేషన్‌ను అన్ని రంగాలకీ అన్వయింపచేశారు. ప్రపంచంలోనే ఇంత కంటే పెద్ద మోసం ఏదీ లేదేమో! 1977లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఎస్.ఆర్. శంకరన్ ఈ విషయం పసిగట్టి 'లంబాడా రిజర్వేషన్ అక్రమం' అని సర్క్యులర్ జారీ చేశారు. రాజకీయ బలంతో దాన్ని తొక్కిపెట్టారు.

1976లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం శాస్త్రీయత లేకుండా లంబాడాలకు షెడ్యూల్డ్ ట్రైబ్ రిజర్వేషన్ కల్పించాలని సంకల్పించింది. ఆ రిజర్వేషన్ (జీవో.149) కేవలం విద్యా రంగానికి మాత్రమే పరిమితం. మిగతా ప్రయోజనాలన్నీ అప్పటికి వారు అనుభవిస్తున్న బి.సి(ఎ) రిజర్వేషన్ నుండి పొందవచ్చని నిర్ణయించింది. అయితే, ఎమర్జెన్సీ కారణంగా చట్ట సభల్లో ఈ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదు. తరువాత సవరణ పేరుతో, లంబాడాలకు ఎస్.టి రిజర్వేషన్ ప్రభుత్వం కల్పించిందనే సాకుతో ఎటువంటి ఉత్తర్వులు లేకుండా షెడ్యూల్డ్ ట్రైబ్ రిజర్వేషన్‌ను అన్ని రంగాలకీ అన్వయింప చేశారు.

నలభై ఏళ్లుగా అక్రమ వలసలతో తమ జనాభాను 24 లక్షలకు పెంచుకున్న లంబాడాలు, విచిత్రంగా తాము అక్రమ వలసకు వ్యతిరేకం అంటున్నారు. 1976లో ఎస్.టి రిజర్వేషన్ పొందిననాటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో లంబాడాల జనాభా 1,32,000 ఉంటే, 1981నాటికి ఏకంగా 11,58,342కు చేరింది. కాగా, ఆదివాసీ జనాభా నాటి నుంచి నేటికీ రెండు శాతం కూడా పెరగలేదు. మరణాల రేటును అధిగమించి 1976 నుంచి నేటి వరకు లంబాడాల జనాభా మహా అయితే మూడు లక్షల నుంచి ఐదు లక్షలకు పెరుగుతారేమో. లంబాడాలు ఈ నలభై ఏళ్లలో విద్యా ఉద్యోగావకాశాలలో 99 శాతం రిజర్వేషన్‌ను ఉపయోగించుకున్నారని గణాంకాలు చెపుతున్నాయి. అయితే, అంతర్గత సమస్యలను పక్కనపెట్టి, గిరిజన రిజర్వేషన్ 10 శాతానికి పెంచమని ప్రభుత్వంపై ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దామంటున్న లంబాడాలు షెడ్యూల్డ్ ట్రైబ్ రిజర్వేషన్‌ను రద్దు చేసుకొని వారి జనాభా ఆధారంగా రిజర్వేషన్ కోటాను ఎందుకు డిమాండ్ చేయరు? ఓట్ల వలలో చిక్కుకున్న పార్టీలు సత్యం, ధర్మం ఏమిటో చెప్పడానికి వెనుకడుగు వేస్తున్నాయి. ఆదివాసులు–లంబాడాల మధ్య వైరుధ్యాన్ని బయటి మేధో సమాజం కూడా పూర్తిగా అవగాహన చేసుకోలేకపోతున్నది. భారతదేశంలో మరెక్కడా గిరిజనులుకాని లంబాడాలు తెలుగు రాష్ట్రాలలో ఎలా గిరిజనులవుతారన్నది ఆదివాసుల ప్రశ్న. ఉత్తర భారతదేశ మూలాలు కల్గిన లంబాడాలకు, ఆదివాసులకు మధ్య సాంస్కృతిక సారూప్యత లేనేలేదు. వారి మధ్య ఐక్యత ఏనాడూ లేదు. ఆదివాసుల సహజసిద్ధ హక్కులకు భంగంకలిగి ఐక్యత సాధించడం అసాధ్యం. గత ఉద్యమాల కంటే భిన్నంగా ఆదివాసులు ఈ ఉద్యమంతో మమేకమయ్యారు. మైదాన ప్రాంతవాసులకున్న 'ఎస్.టి అంటే లంబాడాలే' అన్న అపోహను పూర్తిగా పోగట్టారు. రాజ్యాంగంలోని 342(2) క్లాజు ప్రకారం లంబాడాలు 'గిరిజన లక్షణాలు కలిగి లేరని' నిరూపించారు. షెడ్యూల్డ్ తెగల నుండి లంబాడాలను తొలగించే వరకు ఆదివాసులు ఉద్యమాన్ని విడిచిపెట్టరు. ఆదివాసులు ఒక విషయాన్ని నమ్మితే దానికి జీవితాంతం కట్టుబడి ఉంటారు. కాబట్టి ప్రభుత్వాలు ఆదివాసీ మనస్తత్వాన్ని గ్రహించి వారి డిమాండ్‌ను నెరవేర్చాలి.

ఆదివాసీ ప్రాంతాలను చుట్టుకొని ఉన్న తెలంగాణ రాష్ట్రం వాస్తవానికి సంపద్వంత ప్రాంతం. 'ది లాండ్ ఆఫ్ కోయతూర్'గా ఉన్న తెలంగాణలో కోయతూర్ జాతులైన గోండులు, కోయ, ప్రధాన్, తొటి, కొలాంలాంటి ప్రిమిటివ్ ట్రైబ్‌లే కాకుండా అంధ్, నాయక్ పోడు, చెంచు లాంటి ఆదివాసీ జాతులూ నివసిస్తున్నాయి. ఏజెన్సీలో మైదాన ప్రాంత ప్రజలకు, మైదాన ప్రాంత గిరిజనులకు మధ్య తేడా ఏమీ లేదు. ఇద్దరూ బయటివారే. మైదాన ప్రాంతాల నుంచి షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో వచ్చి చేరుతున్న తెగల వల్ల ఏజెన్సీ చట్టాలు, ఆదివాసీ చట్టాలు అమలుకావడం లేదు. మైదాన ప్రాంత గిరిజనుల వల్ల ఆదివాసులు సాంస్కృతికంగా, ఆర్థికంగా, రాజకీయంగా నష్టపోతూ, విద్యా ఉద్యోగావకాశాలను, విలువైన వనరులను, భూములను కోల్పోతున్నారు. కావున ప్రభుత్వం నలభై ఏళ్లుగా ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాన్ని అర్థం చేసుకొని తక్షణం వారి డిమాండ్‌ను నెరవేర్చాలి.

■ బి. వేణుగోపాల్ రెడ్డి, కుర్మం చిత్రు

ఆదిలాబాద్ జిల్లా అధ్యయన వేదిక

న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని పరిరక్షించుకోవాలి

దేశ సర్వోన్నత న్యాయస్థానంలోని సీనియర్ న్యాయమూర్తులు అసాధారణంగా విలేకర్ల సమావేశం నిర్వహించి ప్రధాన న్యాయమూర్తికి పంపిన 7 పేజీల లేఖని విడుదల చేసిన సందర్భంగా దేశ ప్రజలు భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు.

ప్రతి సామాన్యుడు తమకి ఏ అవసరం వచ్చినా, రాజకీయ కార్య నిర్వాహక వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయకపోయినా, కావాల్సిన విధంగా స్పందించకపోయినా న్యాయవ్యవస్థని ఆశ్రయించవచ్చునని భావిస్తున్నారు. న్యాయవ్యవస్థ వెలువరించే ప్రతి తీర్పు, ప్రతి సూచన చరిత్ర పుటల్లో నిక్షిప్తమై ఉంటుంది. దాని ఆధారంగానే శాసనాలు తయారు చేసే పరిస్థితి కూడా ఉంటుంది. ఇటీవలి పరిణామాలను బేరీజు వేసుకొని అత్యున్నతమైన న్యాయస్థానం పటిష్ఠతను, విశ్వసనీయతను నిలబెట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన తక్షణావసరం ఉంది. ఇది భారత దేశపు పునాది అయినటువంటి ప్రజాస్వామ్య పటిష్టతకు అత్యంత ఆవశ్యకమైన అంశం. ఈ పరిణామాలపట్ల ఉదాసీనంగా వ్యవహరించటం గాక భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు ఏర్పడకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు. ఎటువంటి అసమానతలకు తావు లేకుండా భారత న్యాయ వ్యవస్థను రూపొందించడం జరిగింది. అటువంటి వ్యవస్థలోకి లోతుగా వెళ్లి అనుమానాలు వచ్చే విధంగా వ్యవహరించటం సరికాదు. న్యాయ వ్యవస్థపై ప్రజలకు ఉన్న అపారమైన గౌరవాన్ని పెంపొందించే దిశగా పయనించాలి.

భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యున్నతమైనది, ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయమైనది. క్లిష్టమైన సందర్భాల్లో కష్ట సమయాల్లో ప్రజాస్వామ్య పునాదుల్ని పటిష్టపరచటంలో మన న్యాయ వ్యవస్థ పాత్ర గణనీయమైనది. సర్వోన్నత న్యాయస్థానం మనుగడ కోసం ఏకాభిప్రాయాన్ని సాధించటం అనేది అత్యంత ఆవశ్యం. ఈ క్రమంలో నలుగురు న్యాయమూర్తులు చలమేశ్వర్, రంజన్ గోగోయి, మదన్ బి లోకుర్, కురియన్ జోసెఫ్‌లు తమ వంతు బాధ్యతగా వ్యక్తీకరించిన టువంటి విషయాలను వ్యవస్థకు ఆపాదించకుండా ఆ అంశాలకే పరిమితం చేయాల్సిన అవసరం న్యాయ వ్యవస్థ మనుగడ దృష్ట్యా ఉన్నది. అనవసరమైన అపార్థాలను, అపోహలను సృష్టించకుండా, గందరగోళ పరిస్థితులు ఏర్పడకుండా తక్షణం ఈ సమస్య పరిష్కారం కావాలని ప్రతి భారతీయుడు కోరుకుంటున్నాడు. సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. అధునాతన యుగంలో కూడా సామాన్యుడు న్యాయ వ్యవస్థను విశిష్టంగా గౌరవిస్తున్నాడు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో న్యాయ వ్యవస్థపై గురుతర బాధ్యత ఉందన్న విషయాన్ని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారు. భారత న్యాయవ్యవస్థకు అంతర్జాతీయంగా ఉన్న పేరు ప్రఖ్యాతులు భవిష్యత్తులో మరింత ఇనుమడించాలని ప్రతి ఒక్కరి ఆకాంక్ష.

– గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్

సీనియర్ న్యాయవాది

తలకిందుల చదువును సరిచేసేదెవరు?



ఇప్పుడు ప్రభుత్వం ఏ ఎరువులు వాడాలో, ఏ పురుగుల మందు ఎంత మోతాదులో వెయ్యాలో రైతులకు చెప్పటానికి ప్రతి గ్రామంలోనూ నిపుణుల్ని నియమిస్తానంటున్నది. వాళ్ళకు ఏ ఆరు నెలలో శిక్షణ ఇచ్చి నియమిస్తారు. మరి ఈ నిపుణులకు ఆరు నెలల్లో ఇవ్వగలిగిన పరిజ్ఞానాన్ని ఆ రైతులే విద్యార్థులుగా ఉన్నప్పుడు పదేళ్ళ చదువులో ఎందుకు ఇవ్వలేకపోయారు? లోతైన క్లిష్టమైన థియరీ అంతా పాఠశాల ఇంటర్ స్థాయిల్లో పెట్టి, నిత్య జీవితంలో అన్వయించుకోగల విద్యను మాత్రం పైస్థాయి కోర్సుల్లో బోధించే తలకిందుల చదువు వల్ల ఏం ప్రయోజనం?

మెకాలే విద్యావిధానాన్ని నిర్మూలించాలని కనీసం అరవయ్యేళ్ళుగా నినదిస్తున్నాం. కాని ఎలా మార్చాలో, దాని స్థానంలో ఏం ప్రవేశపెట్టాలో ఎవరూ చెప్పటం లేదు. శాస్త్రీయ విద్యావిధానం అన్న నినాదాన్నీ దశాబ్దాలుగా వింటున్నాం. అది కూడా ఎవరికీ అర్థం కాలేదు. కానీ కౌమారంలోని పిల్లలు వందల సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకొనే దయనీయమైన, వికృతమైన వ్యవస్థను మాత్రం తయారుచేశాం. ముక్కుపచ్చలారని పిల్లలు గుంపులుగా ప్రాణాలు తీసుకుని రాలిపోతుంటే ఏమిటిదన్న ధర్మాగ్రహం కూడా ప్రదర్శించలేని స్థితప్రజ్ఞతకు పౌరసమాజం చేరుకుంది.

ఈ విషయంపై ప్రొ.హరగోపాల్, "చదువు అంటే ఒక ఆనందమైన అనుభూతి కదా! జ్ఞానార్జన ఒక గొప్ప జీవితానుభవం కదా" అని రాశారు. నిజమే. కాని చదువు అంటే ఒక ఆనందమైన అనుభూతి అని భావించే ఒక్క విద్యార్థినైనా మన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎవరైనా చూపించగలరా? బస్సుల్లో వెళ్ళే ఎల్‌కెజి, యుకెజి, ఒకటి రెండు తరగతుల పిల్లలు కూడా ఉదయం 7–8 గంటల మధ్య బయలుదేరి సాయంత్రం 6–7 గంటలకు ఇంటికి చేరుతున్నారు. ఇంటి దగ్గర మళ్ళీ ఒకటి రెండు గంటలు హోంవర్క్!

పాఠశాల స్థాయి పిల్లల ఆనందాన్ని కబళించే ప్రధాన శత్రువు అధిక చదువు. ఒకటవ తరగతి విద్యార్థికి మూడు భాషలు నేర్పాలన్న నిర్ణయం తీసుకున్నప్పుడే మన పాలకులకు విద్యావ్యవస్థపై ఎంత తక్కువ అవగాహన ఉన్నదో అర్థం అవుతుంది. ఒకటి రెండు తరగతుల విద్యార్థులకు మూడు భాషలు నేర్పడం ప్రపంచంలో ఇంకెక్కడా జరగదు. ప్రాథమిక విద్యార్థులకు మాతృభాష మాత్రమే నేర్పుతారు. ఇతర భాషలు నేర్చుకోవాలనుకొనేవారు డిగ్రీ స్థాయిలో వారికి ఇష్టమైన భాషలు నేర్చుకుంటారు.

ఒక భాషను నేర్చుకుంటున్నామంటే అందులో కనీసం మాట్లాడటం రాయడం రావాలి కదా! మరి ఇందులో ఎంతవరకు విజయం సాధించాం. ఒకటవ తరగతి నుంచి డిగ్రీ రెండవ సంవత్సరం వరకు ఇంగ్లీషును ఒక సబ్జెక్టుగా 14 సంవత్సరాలు చదివిస్తున్నాం, పరీక్షలు పెడుతున్నాం. అన్నేళ్ళ చదువు తరువాత ఆ భాషలో ఒక వాక్యం సొంతంగా రాయడం కాని, మాట్లాడటం కాని చెయ్యలేకపోతున్నారు. మరి ఈ పద్నాలుగేళ్ళ సమయం ఎందుకు వ్యర్థం చేసినట్లు? పరాయి భాష తమకు రాకపోయినా–విపరీతమైన క్షోభకు గురై పరీక్షలు రాసిందెందుకు? స్వాతంత్ర్యం వచ్చిన ఈ డెబ్బై ఏళ్ళలో కేవలం ఇంగ్లీషు పరీక్ష పాసు కాలేక చదువులు మానేసిన వాళ్ళు ఎన్ని లక్షలమంది? పాసైన వాళ్ళకైనా వచ్చిన ఇంగ్లీషు ఎంత? అసలు భాష నేర్చుకోవటంలోని ప్రాథమిక లక్ష్యమైన అభివ్యక్తీకరణ రానప్పుడు దాన్నెందుకు చదివిస్తున్నాం? తల్లిదండ్రులు ఇంగ్లీషు మీడియం పాఠశాలల వైపు ఆకర్షితులవటానికి ప్రధాన కారణం ఇంగ్లీషులో మాట్లాడగలగటమే కదా. ఆ పని తెలుగు మీడియంలో కూడా చెయ్యగలిగితే పిల్లలు ఒకటో తరగతి నుండే పరాయి భాషలో అర్థం అయ్యి అవకుండా బట్టీలు పట్టే క్షోభ ఉండేది కాదు. సంభాషించేలా భాష నేర్పటం మనకు రాదు. మనది పరీక్ష ఆధారిత విద్యా వ్యవస్థ. పరీక్షలలో ప్రశ్న, జవాబులు, వ్యాకరణ ప్రశ్నలు అడగగలరు. స్కూల్లో అవే నేర్పుతున్నారు. గ్రామరు నేర్పడం ద్వారా భాష నేర్పలేమని ఇన్నాళ్ళకీ తెలుసుకోలేకపోతున్నాం.

హిందీ పరిస్థితి కూడా ఇంతే. 2వ తరగతి నుంచి (ప్రవేటు స్కూళ్ళలో ఒకటి నుంచి) 10వ తరగతి వరకు తొమ్మిదేళ్ళు చదివిన తరువాత కూడా ఎవ్వరూ హిందీలో మాట్లాడలేకపోతున్నారు. పెద్దయిన తరువాత నాలుగైదు నెలల్లో నేర్చుకోగలిగిన భాషను చిన్న పిల్లలకు పదేళ్ళ పాటు బోధించి హింసించటమెందుకు? అసలు చిన్న పిల్లలకు మూడు భాషలు నేర్పడమేమిటి? వీటిలో రెండు భాషలు తగ్గినట్లయితే పిల్లలపై ఎంత బరువు తగ్గేదో ఆలోచించండి. దశాబ్దాల పాటు ప్రయోజనమేమీ కలగజేయని ఈ భాషా విధానాన్ని వెంటనే మార్చెయ్యాలి, హిందీని కనీసం 8వ తరగతి వరకైనా తీసెయ్యాలి. ఇంగ్లీషును ప్రాథమిక స్థాయి వరకూ సిలబస్ నుంచి, పరీక్షల చట్రం నుండి తప్పించి కేవలం సంభాషణా భాషగా ఉంచాలి.

ఇక మిగతా సబ్జెక్టులలో ఏమి బోధిస్తున్నామో చూస్తే మన చదువులు ఎలా తల్లకిందులుగా ఉన్నాయో తెలుస్తుంది. జీవశాస్త్రాన్ని (బయాలజీ) హైస్కూలు నుంచి ఇంటర్ వరకు తీసుకుంటే ఇందులో జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం ముఖ్యంగా ఉంటాయి. జంతురాజ్యంలో వెన్నెముక కల జీవులు(కార్డేటా), లేని జీవులు, ఏక కణజీవుల, బహు కణజీవులు, ఇతర లక్షణాల ఆధారంగా వాటి వర్గీకరణ, ప్రోటోజోవా, పొరిఫెరా, ఆర్థోపొడా, ఏకైనోడర్మేటా వంటి ఫైలాల నుండి సబ్‌ఫైలాలు, ఫ్యామిలీలు చివరికి స్పీషీస్ వరకు వందలాది నామాలు, వాటి సాధారణ లక్షణాలు, బాక్టీరియా, వైరస్, జెనెటిక్స్, జెనెటిక్ కోడులు, కణాలు, వాటి నిర్మాణం, కణ విభజన, వివిధ వ్యవస్థల నిర్మాణం, పనితీరు ఇలాంటి ఉన్నతస్థాయి జీవశాస్త్రం అంతా చదివేస్తారు. ఇందులో ఏ జీవి మనకు బయట కనిపించదు. ఎక్కువ భాగం మైక్రోస్కోపులో చూడవలసి ఉంటుంది. జీవులను కాని, అంతర్గత వ్యవస్థలను కానీ, కేవలం ఊహించుకొనవలసి రావటం వలన అవి పెద్దగా అర్థం కావు. మనకు నిత్యజీవితంలో ఉపయోగపడవు. కాబట్టి ఆసక్తి కలగదు. క్లిష్టమైన లాటిన్‌పేర్లు గుర్తుండవు.

ఇవన్నీ ఇంత విశదంగా చదివి, బట్టీ పట్టి ఇంటర్ చదివి వ్యవసాయం చెయ్యదలుచుకున్న విద్యార్థికి పశువులను ఎలా పెంచాలో తెలియదు. వాటికి వచ్చే జబ్బులు ఏమిటో, రాకుండా ఏమి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియదు. గేదెలకు ఏమి పెడితే ఎక్కువ పాలిస్తాయో, గొర్రెలను ఎలా కాపాడుకోవాలో, చేపల పెంపకం, పట్టు పురుగులు, ఏమీ తెలియదు. ఇవన్నీ వెటర్నరీ డాక్టరు కోర్సులో ఉంటాయి. మరి మనం పైన చెప్పుకున్న జంతు శాస్త్రమంతా దేని కొరకు చదివినట్లు?

లోతైన క్లిష్టమైన థియరీ అంతా పాఠశాల, ఇంటర్ స్థాయిలో పెట్టి, నిత్య జీవితంలో అన్వయించుకోగల (అప్లికేషన్) విద్యను మాత్రం పైకోర్సులో పెట్టారన్నమాట. నిజానికి అప్లికేషన్ కింది స్థాయిలో బోధించినట్లయితే–రోజూ చూసే జీవుల విషయం కాబట్టి విద్యార్థులు ఆసక్తితో చదువుతారు. 10వ తరగతిలో చదువు మానేసినా అప్పటి వరకూ చదివిన చదువు నిత్య జీవితంలో ఉపయోగపడుతుంది. ఆసక్తివున్నవారు పైచదువులకు వెళ్ళి లోతుగా చదువుకుంటారు. ఇక్కడ చదవవలసింది అక్కడ, అక్కడ చదవవలసింది ఇక్కడ! ఇదీ మన తలకిందుల చదువు.

వృక్ష శాస్త్రంలో కూడా ఇంతే. వృక్ష రాజ్యం వర్గీకరణ నుంచి–క్సైలమ్, ఫ్లోయమ్, పారన్‌ఖైమా, కొలెన్‌కైమా, స్లెరెన్‌కైమా, ఇలా రకరకాల టిస్యూలు, ఆకు అడ్డుకోత, వేరు నిలువుకోత వంటి మైక్రోస్కోపిక్ స్లైడులు స్టడీ చేస్తారు. ఫోటోసింథసిస్ (కిరణజన్య సంయోగ క్రియ) ద్వారా ఆహారం ఎలా తయారవుతుంది, క్రెబ్స్ సైకిల్ వంటి క్లిష్టమైన రియాక్షన్లు ద్వారా శక్తి ఎలా విడుదల అవుతుంది వగైరాలు చదువుకుంటారు. కాని వాళ్ళలో ఎవ్వరికీ వరి ఎన్ని రోజుల పంటో, నారుమడి చల్లి నాట్లు ఎందుకు వేస్తారో, వరికి వచ్చే రోగాలేమిటో, ఎలా అరికట్టాలో తెలీదు. ఇతర పంటలు, పండ్లు, పూల తోటల పెంపకం, అంట్లు కట్టటం వంటి నిజజీవితంలో ఎంతో ఉపయోగపడే విజ్ఞానం వారికి బోధపడదు. ఏవిధంగా ఉపయోగపడని కష్టతరమైన నాలెడ్జిని, ఎందుకు చదువుతున్నామో తెలియకుండా పళ్ళ బిగువున రుబ్బి పరీక్షల్లో రాసి, తరువాత దానితో ఏ ఉపయోగంలేక మర్చిపోతున్నారు.

ఈ నిత్య జీవితంలో పనికివచ్చే విషయాలన్నీ ప్రాథమిక స్థాయిలోగాక, ఎప్పుడో పైచదువులకువెళ్ళి అగ్రికల్చరల్ బిఎస్సీలో చదువుకుంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఏ ఎరువులు వాడాలో, ఏ పురుగుల మందు ఎంత మోతాదులో వెయ్యాలో రైతులకు తెలియజెప్పటానికి ప్రతి గ్రామంలోనో నిపుణులను నియమిస్తానంటున్నది. వాళ్ళకు ఏ ఆరు నెలలో శిక్షణ ఇచ్చి నియమిస్తారు. మరి ఈ నిపుణులకు ఆరు నెలల్లో ఇవ్వగలిగిన పరిజ్ఞానాన్ని ఆ రైతులే విద్యార్థులుగా ఉన్నప్పుడు పదేళ్ళ చదువులో ఎందుకు ఇవ్వలేకపోయారు?

పై విధమైన ఉదాహరణల్ని ఫిజిక్సు, కెమిస్ట్రీలలో కూడా ఎన్నో చూపించవచ్చు. విద్యుచ్ఛక్తిలో ఎలక్ట్రాన్ ప్రవాహం దగ్గర నుండి, పొటెన్షియల్ బేధం, ఓమ్స్‌లా, ఫారడేలా... ఇలా ఎన్నో థియరీలు చదువుతారు. ఇంట్లో ఫ్యూజు పోతే వెయ్యలేరు. పొలంలో మోటారు కాని, ఇంట్లో ఏ పరికరమైనా కానీ పాడైతే బాగుచెయ్యలేరు. కైనెటిక్ థియరీ ఆఫ్ గాసెస్ బాగా చదువుతారు కాని ఫ్రిజ్ ఎలా పనిచేస్తుందో చెప్పలేరు. కెమిస్ట్రీలో నూట పది మూలకాల పేర్లు, వాటి పరమాణు నిర్మాణం చదువుకుంటారు. నిజజీవితంలో ఏ రసాయనాన్ని గుర్తించలేరు. మెషిన్లు, ఆటోమొబైలు, ఎలక్ట్రానిక్స్, నీటి పారుదల, మెటలర్జీ ఇలా ఎన్నో రంగాలలో వాస్తవిక, అవసరాలతో సంబంధం లేకుండా చాల విజ్ఞానాన్ని విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే బోధిస్తున్నాం. నిజజీవిత అవసరాలను మాత్రం ఇంజనీరింగు, పాలిటెక్నిక్ వంటి పైస్థాయిల్లో నేర్పుతున్నాము. లోతైన థియరీల్ని స్కూలు స్థాయిలోనూ, పిల్లల్లో జిజ్ఞాస మేల్కొలిపి నిత్యజీవితంలో పనికివచ్చే విషయాల్ని మాత్రం పైచదువుల్లోనూ నేర్పించటమే మన తలకిందుల చదువుల ప్రత్యేకత.

లెక్కల విషయం మరీ దారుణం. సాధారణంగా నిజజీవితంలో ఉపయోగపడేవి అంకగణితంలోని (ఎరిథ్‌మెటిక్) వడ్డీ లెక్కలు, సరాసరి, పని కాలము, దూరము వంటివి. 20 ఏళ్ళ క్రితం వరకూ అంక గణితం ప్రతి తరగతిలో సగం సిలబస్‌గా ఉండేది. కాని ఇప్పుడు ఈ మొత్తాన్ని ఒకే సంవత్సరంలో ఒక చాప్టర్‌లోకి కుదించారు. ఇక మిగతా సిలబస్‌లో వాస్తవ సంఖ్యలు, కారణాంకాలు, వర్గసమీకరణాలు, సమితులు, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి, త్రికోణమితి మొదలైనవి ఎన్నో. చదువయ్యాక నిత్య జీవితంలో వీటిని ఎప్పుడైనా ఉపయోగించిన మనిషి నాకింతవరకు కనిపించలేదు. ఇవన్నీ పనికి రావని కాదు. ఇవి కేవలం ఎకడమిక్‌గా కాని, ఇంజనీరింగ్ వంటి కోర్సులలో కాని ఉపయోగపడుతున్నాయి. టెన్త్‌తోనో, ఇంటర్‌తోనో, డిగ్రీతోనో చదువు ఆపే విద్యార్థి వీటిని ఎక్కడ ఉపయోగించుకోవాలి? దేశంలోని పిల్లలందరూ కనీసం 10వ తరగతి వరకైనా చదువుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. నిర్బంధ సార్వత్రికవిద్య పేరుతో పిల్లలందరినీ స్కూళ్ళలో పెట్టి వారికి అర్థంకాని, లాభంలేని చదువును పది పదిహేనేళ్ళపాటు బలవంతంగా చదివించి వారి సమయాన్ని వృథా చేస్తున్నాం.

చదువుపై మన దృక్పథం మారాలి. సిలబస్‌లను సమూలంగా మార్చాలి. చదువంటే నిజంగా ఒక అందమైన ఆనందమైన అనుభూతిగా చెయ్యవచ్చు. ఈ సాహసం ఎవరు చేస్తారు? ఈ తలకిందుల చదువును ఎవరు తిరిగి సరిగా నిలబెడతారు?


■ లక్కినేని ప్రసాద్

కోరేగావ్: కొన్ని చరిత్ర కోణాలు

మహారాష్ట్ర భీమా కోరేగావ్‌లో ప్రతి ఏడూ జనవరి ఒకటిన పెద్ద మేళా జరుగుతుంది. మిలటరీ ఆస్తి అయిన 11 ఎకరాల 'శౌర్య భూమి'లో లక్ష మంది ప్రజలు 1851లో నిర్మించిన సైనిక స్మారక స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తారు. ఈ ఏడాది కోరేగావ్ ఘటనకు 200 ఏళ్ళయిన సందర్భంలో, స్మృతి దివస్ నిర్వహణకు దళిత సంఘాల పిలుపు నేపథ్యంలో, ఏటా జరిగే మేళాకు భిన్నంగా ఉద్రిక్తతలు తలెత్తాయి. జాతీయ రాజకీయాల్లో భిన్న రాజకీయ ఎజెండాల మధ్య జరుగుతున్న ఘర్షణకు కోరేగావ్ వేదికయింది.

పీష్వాలు శివాజీ స్థిరపరిచిన మరాఠా సామ్రాజ్య వారసులు. తర్వాత తరంలో ఇంగ్లీషు వారి చేతిలో ఓడిపోయారు. ఇంగ్లీషు వారి పాలనను స్థిరపరిచిన యుద్ధాన్ని, వారు స్థాపించిన విజయస్తంభాన్ని గౌరవిస్తూ ఈ మేళా ఏమిటనే వాదనలూ ఉన్నాయి. భారత రాజకీయ, సామాజిక వైరుధ్యాల చరిత్ర ఇదంతా. "సాంప్రదాయిక హిందువులు సాగించిన పీడన, అణచివేత నుంచి విమోచన నిచ్చిన బ్రిటీషువారిని అణగారిన వర్గాలు స్వాగతించాయి. హిందూ, ముస్లిం, సిక్కు రాచరికాలకు వ్యతిరేకంగా బ్రిటీషు వారు సాగించిన సమరాల్లో పోరాడి, దళితులు బ్రిటిషు సామ్రాజ్యాన్ని గెలిపించారు" అంటూ రెండో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ (1930–31) సమావేశాల్లో అంబేడ్కర్ దళిత కులాల సైనికుల పాత్రను ప్రస్తావించారు. దీనికి ప్రతిగా దళితులకు బ్రిటిష్ అధికార వ్యవస్థలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

1857 ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటంలో గెలిచి బ్రిటన్ తన పాలనను సుస్థిరం చేసుకున్నది. ఝాన్సీ రాణి, టిప్పు తదితర రాజరికాలను ఓడించి, ఈ దేశంలోని కుల మత ఫ్యూడల్ వైరుధ్యాలను ప్రయోగించి, సామదాన భేద దండోపాయాలతో బ్రిటిష్ పాలకులు గెలిచారు. ఈ యుద్ధాల పరంపరలో బీహారు దుసధ్‌లను, పంజాబు దళిత సిక్కులను, మద్రాసు 'పరయ్యా'లను, మహారాష్ట్ర మహర్‌లను, ఉత్తరాది చమార్ రామదాసీయులను, మెహతర్‌లను, తెలుగు మాల వంటి వివిధ దళిత కులాల వారిని బ్రిటిష్ సైన్యంలోకి సమీకరించారు. అంబేడ్కర్ ప్రస్తావించింది ఈ విషయాన్నే. అంబేడ్కర్ బ్రిటీష్‌వారికి అనుకూలంగా వ్యవహరించారని చేసే విమర్శల్లో ఇదొకటి. వర్తమాన రాజకీయ ప్రయోజనాలతో, చరిత్ర ఘట్టాలను ఉదహరించి చేసుకొనే పరస్పర నిందల్లో ఇదొక భాగం. నిజానికి మూడు మతాల రాజులను, జమీందార్లను నయానా భయానా లొంగదీసుకొని, వారి మధ్య ఉన్న వైరుధ్యాలను వాడుకొని బ్రిటిష్‌వారు తమ పాలనను సుస్థిరం చేసుకున్నారు. ఇక్కడి ఫ్యూడల్ పాలకుల మైత్రి పునాదుల మీదనే బ్రిటిష్ సామ్రాజ్యం నిర్మించబడింది. ఇందులో ఇటు కులీన వర్గాలను, అటు క్రింది కులాల సైనికులను సమిధలుగా వాడుకున్నారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీ బ్రిటిషువారి వ్యూహంలోనూ, లిబరల్ సంస్కరణవాద ఎత్తుగడల్లో భాగంగా ఏర్పడిన సంగతి తెలిసిందే.



మహర్‌లను అంతకు ముందే శివాజీ పెద్ద ఎత్తున తన సైన్యాల్లో సమీకరించాడు. పీష్వాలు శివాజీ వారసులైన మరాఠా పాలకుల్లో ఒక శాఖ. కోరేగావ్ యుద్ధంలో పీష్వాలతో పాటు, వారి లాంఛన రాజైన ఛత్రపతి ప్రతాప్ సింగ్ (సతారా) కూడా ఉన్నారు. పీష్వాల సైన్యంలోనూ దళితులు, ముస్లింలు సైనికులుగానే కాక సేనాపతులుగానూ ఉన్నారు. ఇక, ఆయా సిద్ధాంతకారులు కొందరు చెప్తున్నట్టు నాటి బ్రాహ్మణ వర్గాలు, హిందుత్వ వాదులు అంతా అంబేడ్కర్ వాదనను వ్యతిరేకించారా అంటే అదీ నిజం కాదు. వీర సావర్కర్ ఈ విషయంలో అంబేద్కర్‌ని బాహాటంగా బలపరిచారు, వైస్రాయికి లేఖ రాశారు. పోనీ, బ్రిటీషు వారు తమ లిబరలిజంతో నిలకడగా దళితుల పక్షాన నిలిచారా అంటే అదీ లేదు. 1818లో, 1857లో దళితులను వాడుకున్న బ్రిటీష్‌వారు 1892లో వారిని సైన్యంలోకి వద్దని, ఉన్న దళాలను రద్దు చేసి, 'యుద్ధ నైపుణ్యం గల జాతుల' (మార్షల్ రేసెస్) సిద్ధాంతంతో మరి కొందరిని (సిక్కులు, జాట్‌లు, గూర్ఖాల వంటి) ప్రోత్సహించారు. ఈ సిద్ధాంతాన్ని, ఉత్తర్వులను కాంగ్రెస్ వారూ, గోఖలే తదితరులు వ్యతిరేకించారు. 'మా విధేయతకు ద్రోహం ఇది' అని మహర్ ప్రతినిధులు వ్యాఖ్యానించారు. మొదటి ప్రపంచ యుద్ధం రావటంతో బ్రిటిష్ వారికి భారీగా సైన్యాలు అవసరపడి మళ్లీ దళితులను తీసుకున్నారు. ఈ కాలంలోనే వైస్రాయి విజ్ఞప్తి మేరకు గాంధీ తదితర కాంగ్రెసు పెద్దలు పర్యటనలు జరిపి, భారతీయులను బ్రిటిషు వారి సైన్యంలో నచ్చజెప్పి మరీ చేర్పించారు. 111 వ నెంబర్ మహర్ బెటాలియన్ అటువంటిదే. 1925 తర్వాత తమ అవసరం తీరిపోయి బ్రిటిష్‌వారు మహర్ దళాలను డీ మొబిలైజ్ చేసినప్పుడు అంబేద్కర్ వంటి వారు వ్యతిరేకించారు. రెండో ప్రపంచ యుద్ధం సమీపిస్తుండడంతో బ్రిటీష్‌వారు మళ్లీ దళితులతో సహా అందరినీ సైన్యంలోకి ఆహ్వానించారు. 1941 జూలైలో (క్విట్ ఇండియాకు ఏడాది ముందు) అంబేద్కర్‌ని బ్రిటిష్ వారు 'డిఫెన్సు అడ్వయిజరీ కమిటీ' లోకి తీసుకున్నారు. బ్రిటిష్ సైన్యంలో పెద్ద ఎత్తున చేరాల్సిందిగా మహర్‌లకు అంబేద్కర్ పిలుపునిచ్చిన క్రమంలోనే 'మహర్ రెజిమెంట్' మరింత బలంగా పునరుద్ధరించబడి, ఇప్పటికీ విడిగా కొనసాగుతున్నది (దీనర్థం మిగతా రెజిమెంట్లలో దళితులు లేరని కాదు). వలస సామ్రాజ్య పాలనావసరాలను బట్టి బ్రిటిష్ వారి విధానాలు మారుతూ వచ్చాయి. వారి 'లిబరలిజం' అవకాశవాదంతో కూడినది. 'విభజించు–పాలించు' మాత్రమే వారి నిలకడైన విధానం.

యుద్ధంలో సైనికులయ్యాక అంటరానితనం అసాధ్యం. ఒక కులంలో పుడితే కులవృత్తి తప్పనిసరి అన్నది సామాజిక నియమమే కానీ రాజులు తలచుకున్నప్పుడు అన్నీ సర్దుకుంటాయి. "పాలకులకు ప్రజలు ఓట్లు వేసే పశువులుగానూ, ఫిరంగులకు మేతగానూ చక్కగా ఉపయోగపడ్డారు" అంటాడు ఏంగెల్స్ ఒక సందర్భంలో. కోరేగావ్ చారిత్రక నేపథ్యాన్నీ, నేటి వర్తమాన రాజకీయ ఘర్షణను చూసినప్పుడు ఇది నాటికీ నేటికీ అక్షర సత్యమని బోధపడుతుంది.

పైన పేర్కొన్న విషయాలు చాలామందికి తెల్సును, కానీ 'మౌనం' పాటిస్తారు. మన తెలుగు మేధావులకు వాస్తవాలు తెల్సినా, వర్తమాన ప్రయోజనాల ఆధారంగానే సిద్ధాంత పోరాటాలు చేస్తుంటారు. నిజానికి దళితులను సైన్యాల్లోకి తీసుకోవటం బ్రిటీష్ వారితోనో, శివాజీతోనే ప్రారంభం కాలేదు. కాకతీయ సామ్రాజ్య విస్తరణలో మాల, తదితర దళిత సైనికుల పాత్ర ముఖ్యమైనదే. అప్పట్లో అలాంటి మాలవారిని మొహరీలనే వారు. మహర్, మాల తదితర దళితులు సైనికులుగా పని చేశారని, ఓడి పతనమైపోయిన రాజ్యాలతో వారి హోదా కూడా దెబ్బతిన్నదని కొందరు పరిశోధకులు పేర్కొంటున్నారు. పల్నాటి యుద్ధంలో (1170–80) ఇరు పక్షాల్లోనూ దళితులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వీర శైవం, వీర వైష్ణవం పేరిట పాలక వర్గాల రాజకీయ, సామాజిక, సాంస్కృతిక యుద్ధాలు సాగినాయి. 'చాపకూడు' సిద్ధాంతంగానే కాదు, ఆచరణగా కూడా ఉండేది. కన్నమ దాసు అప్పటి (దళిత) సేనానుల్లో ఒకడు. యుద్ధంలో సైనికులయ్యాక అంటరానితనం అసాధ్యం. ఒక కులంలో పుడితే కులవృత్తి తప్పనిసరి అన్నది సామాజిక నియమమే కానీ రాజులు తలచుకున్నప్పుడు అన్నీ సర్దుకుంటాయి, సర్దుకున్నాయి. బ్రాహ్మణులు పీష్వాలై రాజ్యం చేశారు. అన్ని కులాల్లోనూ రాజులుండేవారని కులాల చరిత్రలు చెప్తున్నాయి. రాజు తలచుకుంటే మనువు ఏం చేయగలడు? శివాజీ, అతని కొడుకు శంభాజీలు తమ శత్రువులైన బ్రాహ్మణులను చంపారు, ముస్లింసేనానులను సమీకరించారు. రాజుని ఎవరు శిక్షిస్తారు? 'మనువు'లను కూడా రాజులే పోషించారు. వారి రాజ్యాల్లో ఏ కులం వారైనా యుద్ధంలో పోరాడి చచ్చేవారు కావాల్సిందే. "పాలకులకు ప్రజలు ఓట్లు వేసే పశువులుగానూ, ఫిరంగులకు మేతగానూ చక్కగా ఉపయోగపడ్డారు" అంటాడు ఏంగెల్స్ ఒక సందర్భంలో. కోరేగావ్ చారిత్రక నేపథ్యాన్నీ, నేటి వర్తమాన రాజకీయ ఘర్షణను చూసినప్పుడు ఇది నాటికి నేటికి అక్షర సత్యమని బోధపడుతుంది.

■ ఎం. కృష్ణ ఆదిత్య



కాకతీయ రాజులు సమైక్య సంధాతలు

టీఎస్సార్ 'కళావైభవం'లో గవర్నర్ విద్యాసాగర రావు

హైదరాబాద్, జనవరి 17: 'విడిపోయి చెల్లాచెదురైన తెలుగు వాళ్లను సమైక్యంగా ఉంచడం కోసం ప్రయత్నం చేసిన సమైక్య సంధాతలు కాకతీయ రాజులు. తెలుగంటే... తెలంగాణ, కోస్తా, రాయలసీమల సమాహారం. భాషలో కొన్ని కొన్ని మార్పులుండొచ్చుగానీ తెలుగు వారంతా ఒక్కటే" అని మహారాష్ట్ర గవర్నర్ సీహెచ్ విద్యాసాగరరావు అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన టీఎస్సార్ 'కాకతీయ కళావైభవ మహోత్సవం' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నటుడు మోహన్‌బాబును 'విశ్వ నట సార్వభౌమ' బిరుదుతో సత్కరించారు. అలాగే, స్వర్గీయ నటుడు కాంతారావు కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చెక్‌ను అందజేశారు టీఎస్సార్. అనంతరం టి.సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ కాకతీయుల పేరుపై ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నటుడు నందమూరి బాలకృష్ణ, మండలి చైర్మన్ స్వామిగౌడ్ పాల్గొన్నారు.

నిబంధనల మేరకే 'డెస్కుల' తయారీ

ఫర్నిచర్ అమ్మకాలతో 3.21 కోట్ల ఆదాయం: జైళ్లశాఖ

హైదరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి డ్యూయల్ డెస్కులను నిబంధనల మేరకే తయారు చేస్తున్నట్లు జైళ్లశాఖ తెలిపింది. ప్రభుత్వ సంస్థలకు వస్తువుల సరఫరాకు సంబంధించి టెండర్లు లేకుండా ఆర్డర్లు పొందే అవకాశం జైళ్లశాఖతోపాటు కేంద్రీయ బండారు, ఎన్ఐవోఎస్‌కు ఉందని ఖైదీల వ్యవసాయ క్షేత్ర పర్యవేక్షణాధికారి అర్జునరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గడచిన రెండేళ్లలో ఫర్నిచర్ అమ్మకాల ద్వారా జైళ్లశాఖకు రూ.3.21 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. ఖైదీలకు వేతనాల రూపంలో రూ.30 లక్షలు చెల్లించినట్లు వివరించారు. అయితే ఏడాదికి ఎన్ని డ్యూయల్ డెస్కులు తయారు చేసే సామర్థ్యం జైళ్లశాఖకు ఉందన్న విషయాన్ని మాత్రం ప్రకటనలో వెల్లడించకపోవడం గమనార్హం.

ఇసుకను అమ్ముతున్నారా?

ఏపీ, తెలంగాణలను అఫిడవిట్లు కోరిన ఎన్జీటీ

న్యూఢిల్లీ, జనవరి 17(ఆంధ్రజ్యోతి): పూడికతీత పేరుతో వెలికితీస్తున్న ఇసుకను అమ్మకానికి వాడుతున్నారా లేక ప్రభుత్వ పనులకు వినియోగిస్తున్నారా తెలియజేస్తూ అఫిడవిట్లు సమర్పించాలని ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలను జాతీయ హరిత ధర్మాసనం(ఎన్జీటీ) ఆదేశించింది. స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని జస్టిస్ యూడీ సాల్వీ, సభ్యుడు నాగిన్ నందాలతో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు కేంద్ర కాలుష్య నియత్రణ మండలి నివేదిక సమర్పించింది. పూడికతీత అవసరమేనని, అలా తీస్తున్న ఇసుకను అమ్ముతున్నారో.. ప్రభుత్వ అవసరాలకు వాడుతున్నారో తేలాలని పేర్కొంది. ఈమేరకు ఇసుక వినియోగంపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాలను ధర్మాసనం ఆదేశించింది.

వంటేరుకు న్యాయ సాయం అందించండి

రమణకు చంద్రబాబు సూచన

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి) : టీడీపీ రైతు విభాగం అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డికి తక్షణ న్యాయ సాయం అందించాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు రాష్ట్ర అధ్యక్షుడు రమణకు సూచించారు. విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును రమణ బుధవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం నుంచి ప్రారంభం కానున్న పల్లెపల్లెకు తెలుగుదేశం సన్నాహక వివరాలను చంద్రబాబుకు ఆయన వివరించారు. అలాగే ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చేపట్టనున్న సేవా కార్యక్రమాలను తెలిపారు.

ఆ అధికారం హెచ్ఎంలకే ఉండాలి: పీఆర్టీయూ

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సెలవులు మంజూరు చేసే అధికారాన్ని ప్రధానోపాధ్యాయులకే ఇవ్వాలని పీఆర్టీయూ టీఎస్ కోరింది. ఎంఈవోలకు అప్పగించిన ఈ అధికారాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు సరోత్తంరెడ్డి, ప్రధానకార్యదర్శి చెన్నకేశవరెడ్డి, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి మంత్రి కడియం శ్రీహరిని కలిసి వినతిపత్రం అందించారు.

నేటి నుంచి డిగ్రీ విద్యార్థులకు జిజ్ఞాస' పోటీలు

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు జిజ్ఞాస పేరుతో కళాశాల విద్యాశాఖ పోటీలు నిర్వహిస్తోంది. ఈ నెల 18 నుంచి 26వరకు జరగనున్న ఈ పోటీలను కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిత్తల్ ప్రారంభించనున్నారు. ఈ పోటీల్లో దాదాపు 2,700 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. పోటీల్లో గెలిచిన విద్యార్థి బృందాలకు రూ.25వేలు, రూ. 18వేల చొప్పున నగదు అందించనున్నారు.

పది పరీక్షలకు 5.04 లక్షల మంది విద్యార్థులు

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో పదో తరగతి వార్షిక పరీక్షలకు సుమారు 5,04,545 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 35,864 మంది సప్లిమెంటరీ విద్యార్థులు ఉండగా 19,986 మంది ఒకేషనల్ విద్యార్థులున్నారు. మార్చి 15 నుంచి జరగనున్న పరీక్షలకు 2,500కు పైగా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

జయశంకర్ వర్సిటీలో 109 పోస్టుల భర్తీ

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 109 జూనియర్ అసిస్టెంట్ కమ్ టైపిస్టు పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతినిచ్చింది. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయాలని సూచించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రసాద్

హైదరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మీసాల ప్రసాద్, కార్యదర్శిగా ఎల్.అయ్యప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని ఏబీవీపీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్నికల అధికారి రెంజర్ల నరేష్ ఎన్నిక నిర్వహించారు. ఈనెల 19 నుంచి 21 వరకు నల్లగొండలో జరిగే ఏబీవీపీ 36వ రాష్ట్ర మహాసభల్లో వీరు బాధ్యతలు చేపడతారు.

వెటర్నరీ, గిరిజన వర్సిటీలను పూర్తిచేయండి

అధికారులకు మంత్రి కడియం ఆదేశం.. పనులపై సమీక్ష

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): గిరిజన యూనివర్సిటీ, వెటర్నరీ కళాశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, 2018-19లో అడ్మిషన్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ఆదేశించారు. ఈ మేరకు సచివాలయంలో బుధవారం ఆయా శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన వర్సిటీ కోసం ప్రభుత్వం సేకరించిన భూమిని ఫిబ్రవరిలో కేంద్ర బృందం పరిశీలించనుందని తెలిపారు. పనుల్లో వేగం పెంచేందుకు ప్రత్యేకాధికారిని నియమించాలని ఆదేశించారు.

జర్నలిస్టుల కుటుంబాలు దరఖాస్తు చేసుకోండి

హైదరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : జర్నలిస్టు సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సాయం కోరుకునే జర్నలిస్టులు, వారి కుటుంబాలు జనవరి 22లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలు, జర్నలిజం వృత్తిలో ఉంటూ అనారోగ్యం బారినపడి వారు ఇందుకు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 040-23298672, 23298674లో సంప్రదించవచ్చన్నారు. నమూనా దరఖాస్తులను www.ipr.tg.nic.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

ఎక్స్‌సర్వీస్‌మెన్ కుటుంబాలకు విరాళం

ఒక రోజు వేతనం ఇవ్వాలని టీజీఓఏ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఎక్స్ సర్వీస్‌మెన్ కుటుంబాలు, సైనికుల సంక్షేమానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం(టీజీఓఏ) తమ ఒక రోజు వేతనాన్ని విరాళంగా అందించాలని నిర్ణయించింది. సంఘం అధ్యక్షుడు, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ బుధవారంఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. టీజీఓఏలో మొత్తం 45 వేల మంది సభ్యులుండగా, ఒక రోజు వేతనం రూ.17 కోట్లను జనవరి వేతనాల నుంచి మినహాయించుకోవాలని ప్రభుత్వానికి టీజీఓఏ విజ్ఞప్తి చేసింది.

ముందస్తు ఎన్నికలను అడ్డుకుంటాం

ఎకరాకు 4 వేలు టీఆర్ఎస్ జిమ్మిక్కే: ఉత్తమ్



హుజూర్‌నగర్/నేరేడుచర్ల/బర్కత్‌పుర/హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి) : పంచాయతీ ఎన్నికలను ప్రభుత్వం ముందస్తుగా నిర్వహించాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ తరపున అడ్డుకుంటామని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డలో బుధవారం రాత్రి గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వంపై ఉత్తమ్ ఘాటు విమర్శలు చేశారు. ఇంకా 8 నెలల సమయం ఉండగానే పంచాయతీలను రద్దు చేసి ఎన్నికలు నిర్వహించాలని చూస్తే సహించేది లేదన్నారు. సర్పంచ్‌లను ప్రజలే ప్రత్యక్షంగా ఎన్నుకోవాలని, పరోక్ష ఎన్నికలను అంగీకరించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పంచాయతీరాజ్ చట్టాన్ని కేసీఆర్ తన స్వార్థ రాజకీయాల కోసం వాడుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. బంగారు తెలంగాణ పేరుతో కేసీఆర్ కుటుంబం బాగుపడిందన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.4వేలు అందిస్తామని చెప్పడం ఎన్నికల జిమ్మిక్కేనని నేరేడుచర్లలో మాట్లాడుతూ ఉత్తమ్ ఆరోపించారు. సుమారు 2 లక్షల ఉద్యోగ ఖాళీలుండగా, నాలుగేళ్లలో పది వేల ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.2లక్షలు రుణ మాఫీ చేసి, కౌలు రైతులకు సమాన హక్కులు కల్పించేలా పాలసీ రూపొందిస్తామన్నారు. కేసీఆర్ విధానాల వల్ల రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని టీపీసీసీ కిసాన్ సెల్ చైర్మన్ కోదండరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని రాజకీయం చేస్తోందని దుయ్యబట్టారు. కాగా, పంచాయతీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఓటరు జాబితా నుంచి లక్షలాది మంది పేర్లను అధికార పార్టీ తొలగిస్తోందని కాంగ్రెస్ నేత మర్రి శశిధర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి అనూప్‌సింగ్‌ను సచివాలయంలో కలిసిన అనంతరం మర్రి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇంకా ఓటరు జాబితా ప్రకటించక ముందే వచ్చే నెలలో ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కాగా, సర్పంచ్ పదవులకు ప్రత్యక్ష ఎన్నికలే ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎమ్మెల్యే కృష్ణయ్య డిమాండ్ చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టానికి తూట్లు పొడిచేలా ప్రభుత్వం పరోక్ష ఎన్నికలను ప్రోత్సహిస్తోందని ధ్వజమెత్తారు. రెవెన్యూ, పంచాయతీ వ్యవస్థల్లో మార్పులపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఓ ప్రకటనలో కోరారు.

నేటి నుంచి జాతీయ పుస్తక ప్రదర్శన

ఎన్టీఆర్ స్టేడియంలో 11 రోజుల పాటు నిర్వహణ

హైదరాబాద్ సిటీ, జనవరి17(ఆంధ్రజ్యోతి): పుస్తక ప్రియులకు ఇక పండుగే! హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం నుంచి జాతీయ పుస్తక ప్రదర్శన జరగనుంది. తెలంగాణ భాషా, సంస్కృతిక, పర్యాటక శాఖల సహకారంతో 11 రోజుల పాటు జరిగే ఈ బుక్‌ఫెయిర్‌లో మొత్తంగా 333 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఇందులో బాలల సాహిత్యానికి సంబంధించి ప్రత్యేకంగా 50 స్టాళ్లను కేటాయించారు. ఈ మేరకు పుస్తక ప్రదర్శన సంఘం అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ వెల్లడించారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. శని, ఆదివారాల్లో మధ్యాహ్నం 12.30 నుంచి రాత్రి 8.30 వరకు బుక్‌ఫెయిర్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రదర్శనను తిలకించడానికి వచ్చే వారి నుంచి రూ.5 ప్రవేశ రుసుముగా వసూలు చేస్తామన్నారు. ఈసారి పుస్తక ప్రదర్శనకు 12 లక్షల మంది దాకా వస్తారని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను రాష్ట్ర పర్యాటక కార్యదర్శి బుర్రా వెంకటేశం, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ పరిశీలించారు.

సీఏ తుది ఫలితాలు విడుదల

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): సీఏ ఫైనల్, సీపీటీ ఫలితాలను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) బుధవారం ప్రకటించింది. ఈ ఫలితాల్లో 9,479 మంది అర్హత సాధించారు. మొత్తంగా 22.76శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. గ్రూపు-1 విభాగంలో 38,328 మంది హాజరుకాగా, 6,257 మంది ఉత్తీర్ణులయ్యారు. గ్రూపు-2 విభాగంలో 39,753మంది కాగా 6,006మంది ఉత్తీర్ణులయ్యారు. రెండు గ్రూపుల్లో 30,054 మంది విద్యార్థులు హాజరు కాగా 6841 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాల్లో ఆలిండియా మొదటి ర్యాంకును హరియాణాకు చెందిన మోహిత్ గుప్తా సాధించాడు. ఇతనికి 800 మార్కులకు గాను 587 మార్కులు వచ్చాయి. ఢిల్లీకి చెందిన ప్రశాంత్, ఆదిత్య మిట్టల్ వరుసగా రెండు, మూడు ర్యాంకుల్లో నిలిచారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి రాఘవర్ధన్ 25వ ర్యాంకు, బి. బాబు 36వ ర్యాంకు, వైష్ణవి 45వ ర్యాంకు సాధించారు. కాగా, సీపీటీ ఫలితాలను కూడా ఐసీఏఐ వెల్లడించింది. 63 వేలకుపైగా అభ్యర్థులు సీపీటీ పరీక్షలు రాయగా 23,034 మంది ఉత్తీర్ణులయ్యారు.

అసంతృప్తుల వైపు కోదండ చూపు

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పావులు.. నమ్మకస్థులకు బాధ్యతలు

ఇప్పటికే సంప్రదింపులు ప్రారంభం.. పార్టీ పెట్టొద్దు: వీహెచ్ ఒత్తిడి

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): త్వరలో ఏర్పాటు చేయబోతున్న పార్టీని బలోపేతం చేసే దిశగా టీజేఏసీ చైర్మన్ కోదండరాం ముందస్తుగా పావులు కదుపుతున్నారు. వ్యవసాయం, నిరుద్యోగంతోపాటు పలు రంగాల్లోని సమస్యలపై దృష్టి సారిస్తూనే పార్టీ బలోపేతంపై నజర్ వేశారు. ఇందులో భాగంగానే ప్రధాన రాజకీయ పార్టీల్లోని అసంతృప్త నేతలను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారని తెలిసింది. వారితో సంప్రదింపులు జరిపేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారని ఆయన సన్నిహితుడు ఒకరు తెలిపారు. తనకు అత్యంత నమ్మకస్థులైన ఐదుగురు ముఖ్యనేతలకు కోదండరాం ఈ బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. ముందుగా వివిధ జిల్లాల నుంచి అసంతృప్తుల జాబితాను సేకరించిన నేతలు కొద్దిరోజులుగా వారితో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇదిలా ఉండగా కొత్త పార్టీ ఏర్పాటు చేయవద్దని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు కోదండరాంపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. కొత్తగా పార్టీ పెడితే సీఎం కేసీఆర్‌కే ఎక్కువ లబ్ధి చేకూరుతుందని, ఆయనను ఎదుర్కోవాలంటే సామాజిక, లౌకిక శక్తులన్నింటినీ ఏకం చేసి ఒకే తాటి మీదకు రావాలని సూచించినట్లు వినికిడి. ఇదే విషయంపై కాంగ్రెస్ పార్టీలో చర్చిస్తానని, తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దని కోదండకు సూచించినట్లు తెలిసింది. వీహెచ్, కోదండరాం ఇటీవల భేటీ అయ్యారని, అయితే వారి భేటీలో ఇలాంటి చర్చ జరిగినట్టు సమాచారం లేదని టీజేఏసీ కీలక నేత 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు.

ఎన్నికలెప్పుడొచ్చినా మేం సిద్ధమే

ఫిబ్రవరిలో మోదీ, అమిత్‌షా పర్యటన : లక్ష్మణ్

హైదరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గడువు ముగియక ముందే పంచాయతీ ఎన్నికలు నిర్వహించి రాజకీయంగా లబ్ధి పొందాలని టీఆర్ఎస్ ప్రభుత్వం భావిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఆరోపించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు బీజేపీ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ చట్టంపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం ఎవరితో చర్చించిందో భగవంతుడికే తెలియాలన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. లక్ష్మణ్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం సహకరించడంలేదని కడియం శ్రీహరి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర మంత్రి ప్రకాశ్ జావడేకర్ మెచ్చుకున్నది గురుకుల విధానాన్నే తప్ప, ప్రభుత్వ తీరును కాదన్నారు. మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి బీజేపీని వీడుతారన్నది వార్త మాత్రమే అని, ఆయన పార్టీ మారబోరని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి రాజీనామాను పార్టీ ఇంకా ఆమోదించలేదన్నారు. స్థానిక సంస్థలకు ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో తమ పార్టీ చాలాచోట్ల టీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చిందని గుర్తు చేశారు. వచ్చే నెలలో ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా తెలంగాణలో పర్యటిస్తారని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై ఈ నెలలోనే బీసీ సంగ్రామాలు, దళిత అదాలత్‌లు, రైతుపోరు సభలు నిర్వహిస్తామని తెలిపారు.

నియోజకవర్గాల్లో త్వరలో యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించారు. దానికి త్వరలోనే ఆమోదం తెలపాలని కలెక్టర్ వెంకట్రాంరెడ్డికి సూచించారు. గజ్వేల్‌లో పాత జూనియర్ కళాశాల, బస్టాండ్ ఆవరణలో నిర్మిస్తున్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను పరిశీలించారు. డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్మించిన వంద పడకల ఆస్పత్రిని పరిశీలించారు. బస్సులోనే ఆడిటోరియం పనులను పరిశీలించిన సీఎం.. ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద కాసేపు ఆగి, నిర్మాణాన్ని పరిశీలించారు. దేశసేవలో ఎక్కువగా ఉన్నందున తూప్రాన్‌కు రాలేకపోయానని, త్వరలో చేపట్టనున్న నియోజకవర్గ యాత్ర సందర్భంగా మళ్లీ తూప్రాన్ వచ్చి అందరితో కలిసి భోజనం చేస్తానని హామీ ఇచ్చారు. తూప్రాన్ పట్టణంతోపాటు నియోజకవర్గానికి పలు వరాలు ప్రకటించారు. గజ్వేల్‌లో వంద పడకల ఆస్పత్రిని గాంధీ ఆస్పత్రి తరహాలో అన్ని రకాల సేవలు లభించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని కూల్చివేసి అధునాతన హంగులతో 150 పడకల మాతా, శిశు సంరక్షణ ఆస్పత్రితోపాటు క్వార్టర్స్ నిర్మించాలని సూచించారు. అనంతరం సంగాపూర్ రోడ్డులో వెళుతూ బాల, బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లను బస్సులో నుంచే పరిశీలించి, అధికారుల నుంచి ఆరా తీశారు. సంగాపూర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డబుల్ బెడ్‌రూం ఇంటిపైకి ఎక్కి... అందులో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఇండ్ల నిర్మాణం జీ ప్లస్ వన్ పద్ధతిలో అద్భుతంగా జరుగుతోందని, ఎలివేషన్ సైతం బాగుందని కలెక్టర్ వెంకట్రాంరెడ్డి, అధికారులను సీఎం అభినందించారు. అక్కడి నుంచి నేరుగా తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. ఇక, గజ్వేల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు సీఎం కాన్వాయ్‌కు అడ్డ తగిలే ప్రయత్నం చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. కాగా, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ తల్లి దశదిన కర్మ సందర్భంగా హెలికాప్టర్‌లో నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం చెరుకుపల్లి వెళ్లిన సీఎం కేసీఆర్ విద్యాసాగర్ కుటుంబాన్ని పరామర్శించారు.

నేరగాళ్ల సమగ్ర సర్వే నేడే

- హోంగార్డు నుంచి డీజీపీ వరకు సర్వేలో భాగస్వామ్యం
- పోలీస్ రికార్డుల్లో ఉన్న వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన
- డేటాబేస్ ద్వారా టీఎస్ కాప్ యాప్‌కు అనుసంధానం
- జియో ట్యాగింగ్‌తో నేరస్థుడిపై నిరంతర నిఘా : డీజీపీ



హైదరాబాద్/జగిత్యాల/ సిరిసిల్ల, జనవరి17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణను సురక్షిత రాష్ట్రంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర పోలీస్‌శాఖ సరికొత్త కార్యక్రమం చేపట్టింది. మెరుగైన పోలీసింగ్, సమాజ భద్రత కోసం టెక్నాలజీ వాడకాన్ని పెంచడంతోపాటు పాతనేరస్థుల్ని కట్టడి చేయడం, వారి కదలికలపై నిరంతర నిఘా ఉంచేందుకు 'సకల నేరస్థుల సమగ్ర సర్వే'ను చేపట్టింది. గురువారం ఉదయం ఈ సర్వే ప్రారంభమవుతుంది. రోజంతా జరిపే ఈ సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ రికార్డుల్లో ఉన్న నేరస్థులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు? ఏం చేస్తున్నారనే వివరాలను అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించనున్నారు. హోంగార్డు నుంచి డీజీపీ వరకు ఈ సర్వేలో భాగస్వాములవుతారు. గతంలో జరిగిన సమగ్ర కుటుంబ సర్వే, సమగ్ర భూ సర్వే తరహాలోనే సకల నేరస్థుల సమగ్ర సర్వేను పోలీస్‌శాఖ చేపట్టింది. పోలీస్‌స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సర్వే జరుపుతారు. నేరస్థుల పూర్తి వివరాలను బిగ్ డేటాబేస్‌లో పొందుపరుస్తారు. నేరస్థుల ఫొటోలు, వేలిముద్రలు తీసుకోవడం వంటి వేర్వేరు విధానాలతో డేటా సేకరిస్తారు. సర్వేలో సేకరించిన మొత్తం వివరాలను క్రైం డేటా ఎనాలసిస్ యూనిట్ ద్వారా టీఎస్ కాప్ యాప్‌కు అనుసంధానం చేస్తారు. ఏదైనా నేరం జరిగినప్పుడు, పాత కేసుల్లో నిందితుల్ని గుర్తించేందుకు ఈ సర్వే ఎంతో కీలకంగా మారనుంది. కీలక నేరస్థుల ఇళ్లను జియో ట్యాగింగ్‌తో అనుసంధానం చేస్తారు. దీంతో గస్తీలో ఉండే సిబ్బంది నిరంతరం సదరు నేరస్థుడిపై నిఘా ఉంచుతారు. గురువారం ఒక్కరోజులో సర్వే పూర్తికాకపోతే ప్రతి ఒక్క నేరస్థుణ్ని గుర్తించేందుకు అవసరాన్ని బట్టి ఒకటి, రెండు రోజులు గడువు పెంచనున్నారు. కాగా ఈ సర్వేలో పాల్గొంటున్న పోలీస్ అధికారులకు స్థానిక ప్రజలు సహకారం అందించాలని డీజీపీ మహేందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

త్వరలో 18 వేల పోస్టుల భర్తీ..

రాష్ట్రంలోని పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 18 వేల పోస్టులను త్వరలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీజీపీ మహేందర్‌రెడ్డి తెలిపారు. సిరిసిల్ల, జగిత్యాల జిల్లా కేంద్రాల్లో చేపట్టిన జిల్లా పోలీస్ కార్యాలయాల భవన నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసు వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు.

ఆ విద్యార్థులు అప్'సెట్'

- ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్‌కు మమ్మల్ని పరిగణించరా?
- ఎంసీఏ, ఇతర కంప్యూటర్ కోర్సు విద్యార్థుల ఆందోళన
- టీఎస్ సెట్ పత్రాల వెరిఫికేషన్‌లో గందరగోళం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 17: తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష (టీఎస్ సెట్)-2017 పత్రాల వెరిఫికేషన్ సందర్భంగా బుధవారం తీవ్ర గందరగోళం నెలకొంది. ఎమ్మెస్సీ సైన్స్ అండ్ అప్లికేషన్ సబ్జెక్టులో అర్హతకు ఎంసీఏ, ఇతర కంప్యూటర్ సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ చేసిన విద్యార్థులను పరిగణించలేదు. దీంతో ఆ అభ్యర్థులు.. సెట్ వెరిఫికేషన్ కార్యాలయంలో అధికారులతో వాగ్వాదానికి దిగారు. గతంలో ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులతో పాటు ఎంసీఏ విద్యార్థులకు కూడా ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్‌లో అర్హత సాధించినట్టు సర్టిఫికెట్ ఇచ్చేవారు. అయితే టీఎస్ సెట్ -17 నోటిఫికేషన్‌లో పేర్కొన్న మేరకు ఎమ్మెస్సీ కంప్యూటర్స్ సైన్స్ విద్యార్థులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని సెట్ అధికారులు చెప్పడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా సెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ న్యాయం చేస్తామని సెట్ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ యాదగిరి తెలిపారు. సెట్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్‌లో భాగంగా కంప్యూటర్ సైన్స్ చదివిన ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశారని, వాస్తవానికి గతంలో సెట్‌లో అర్హత సాధించిన ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఎంసీఏ విద్యార్థులందరినీ ఒకే విధంగా పరిగణనలోకి తీసుకున్నామని, ఇప్పుడు కూడా అదే పద్ధతిని పాటిస్తామన్నారు. ఇతర కంప్యూటర్ సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ చేసి అర్హత సాధించినవాళ్లను యూజీసీ నిబంధనల ప్రకారం పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. కాగా తెలంగాణ టీఎస్ సెట్-2017లో అర్హత సాధించిన అభ్యర్థులు సుమారు 620 మంది బుధవారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు.

కొత్త పంచాయతీలకు 4,529 ప్రతిపాదనలు

మరిన్ని పెరగనున్న విజ్ఞాపనలు

హైదరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొత్త పంచాయతీల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వానికి ఇప్పటికే 4,529 ప్రతిపాదనలు అందాయి. మరిన్ని ప్రతిపాదనలు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో 8,684 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా అందిన ప్రతిపాదనల్లో సగం వరకూ తండాలు, గూడేలున్నాయి. అదనంగా మరో 4వేల వరకూ కొత్త పంచాయతీలు రావొచ్చని కలెక్టర్ల సమావేశంలో సీఎం కేసీఆర్ చూచాయగా తెలియజేశారు. ఇప్పటికే కొత్త పంచాయతీల సరిహద్దులను నిర్దేశించే ప్రక్రియ మొదలైంది. 500కు పైగా జనాభా ఉండి, ప్రధాన పంచాయతీ కేంద్రానికి 1.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న తండాలు, గూడేలను ప్రధానంగా పంచాయతీలుగా గుర్తించబోతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల వంటి జిల్లాల్లో ఇప్పుడున్న పంచాయతీల కంటే కొత్త ప్రతిపాదనలే ఎక్కువున్నాయి. కొత్త పంచాయతీల వివరాలు ఈ నెల 25న ప్రభుత్వానికి అందనున్నా, అధికారికంగా వెల్లడవ్వడానికి సమయం పట్టే అవకాశం ఉంది.

జిల్లా పేరు	ప్రస్తుత పంచాయతీలు	కొత్తగా అందిన ప్రతిపాదనలు
మెదక్	320	150
సంగారెడ్డి	475	206
సిద్దిపేట	399	72
నిజామాబాద్	393	174
కామారెడ్డి	323	116
కరీంనగర్	276	72
పెద్దపల్లి	208	59
సిరిసిల్ల	211	55
జగిత్యాల	327	66
మంచిర్యాల	207	210
ఆదిలాబాద్	243	245
కుమ్రంభీం	176	161
నిర్మల్	240	167
మహబూబ్‌నగర్	468	252
వనపర్తి	185	102
గద్వాల	195	77
నాగర్‌కర్నూలు	301	156
రంగారెడ్డి	409	229
వికారాబాద్	374	297
మేడ్చల్	72	10
వరంగల్ అర్బన్	107	6
వరంగల్ రూరల్	270	133
జనగామ	209	86
మహబూబాబాద్	231	107
భూపాలపల్లి	274	169
ఖమ్మం	427	173
భద్రాద్రి కొత్తగూడెం	205	307
నల్గొండ	502	337
యాదాద్రి భువనగిరి	334	174
సూర్యాపేట	323	161
మొత్తం	8684	4529

పీఐసీలుగా అధికారులేనా!

- పీఏసీఎస్‌ల పర్సన్ ఇన్‌చార్జులపై ఉత్కంఠ
- పాలకవర్గాల వైపు మొగ్గుచూపని ప్రభుత్వం
- ముఖ్యమంత్రి వద్ద ఫైలు.. వారంలో నిర్ణయం

హైదరాబాద్/నల్లగొండ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పీఏసీఎస్‌ల) కు ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు లేకపోవడంతో.. వాటికి పర్సన్ ఇన్‌చార్జ్(పీఐసీ)లుగా ఎవరిని నియమిస్తారనే ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతమున్న పాలకవర్గాలనే పీఐసీలుగా నియమిస్తారా? లేక అధికారులను నియమిస్తారా? అని సహకారవర్గాలతోపాటు రైతులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరో వారం రోజుల్లో సం దిగ్ధం వీడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ అంశం సీఎం వద్ద ఉంది. ఈ రెండు ప్రతిపాదనల్లో ఒకదానికి ఆమోదముద్ర వేయాల్సి ఉంది. రాష్ట్ర సహకార బ్యాంకు, జిల్లా మార్కెటింగ్ సొసైటీలు, పీఏసీఎస్‌లకు ప్రస్తుతమున్న పాలకవర్గాల పదవీకాలం ఫిబ్రవరితో ముగియనుంది. ఒకవేళ వీటికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయిస్తే.. గత ఏడాది జూలైలోనే సంబంధిత ప్రక్రియ మొదలు కావాల్సి ఉంది. కానీ, అది జరగలేదు. పైగా వచ్చే ఏడాది జరగనున్న సాధారణ ఎన్నికలకు కొంచెం ముందుగా సహకార ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అప్పటివరకు వ్యవస్థను నడిపించేందుకు తప్పనిసరిగా పర్సన్ ఇన్‌చార్జులను నియమించాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికే న్యాయశాఖ నుంచి అభిప్రాయాన్ని ప్రభుత్వం తీసుకుంది. అయితే సహకార అధికారులనే పీఏసీఎస్‌లకు పీఐసీలుగా నియమించాలని సర్కారు భావిస్తున్నట్లు సమాచారం. నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలు లేని పాలకవర్గాలను కొనసాగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

ఎన్నికల ముందు ఉప ఎన్నికలు

- పంచాయతీ ఖాళీల భర్తీకి ఈసీ నోటిఫికేషన్
- 20 వరకు నామినేషన్లు.. 28న పోలింగ్
- నిలిపివేతకు ఫలించని దౌత్యం.. మళ్లీ యత్నాలు

హైదరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్లు సీఎం కేసీఆర్ మంగళవారం ప్రకటించారు. కానీ, జనవరి నెలాఖరులోనే రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 22 సర్పంచ్, 166 వార్డు సభ్యుల పదవులకు ఉప ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. నామినేషన్ల దాఖలుకు ఈనెల 20వ తేదీ వరకు గడువు ఉంది. ఈనెల 28న వీటికి ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే, ఎన్నికల ముందు ఉప ఎన్నికలపై అయోమయం నెలకొంది. పంచాయతీ ఎన్నికలను ఊళ్లలో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటారు. ఒకవేళ, కష్టపడి ఎన్నికలను ఎదుర్కొన్నా.. వారు పదవిలో జూలై నెలాఖరు వరకు మాత్రమే. అప్పుడు మళ్లీ ఉప ఎన్నిక తప్పనిసరి. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికలు అవసరమా అనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇదే విషయాన్ని కొందరు నేతలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘంతో సంప్రదింపులు జరిగినట్లు తెలుస్తోంది. చట్టప్రకారం ఖాళీలను భర్తీ చే యాల్సిందేనని, నోటిఫికేషన్ జారీ అయిందని, ఈ దశలో ఎన్నికల ప్రక్రియను నిలిపివేయలేమని ఈసీ స్పష్టం చేసినట్లు తెలిసింది. దాంతో, ప్రభుత్వ దౌత్యం ఫలించలేదని సమాచారం. ఎన్నికలు జరిగేది పంచాయతీలకే అయినా పార్టీలపరంగా స్థానిక ఎమ్మెల్యేల పైనే భారం ఉంటుంది. దాంతో వారు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఎన్నికలకు తాము వ్యతిరేకం కాదని, ఈ దశలో జరపడంపైనే తమ అభ్యంతరమని చెబుతున్నారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘంతో మరో దఫా సంప్రదింపులు మొదలైనట్లు సమాచారం.



అమెరికాలోని డెట్రాయిట్, ఆగ్నేయ మిషిగన్ ప్రాంతాల్లో ఆకాశం ఒక్కసారిగా కాంతులీనింది. మంగళవారం రాత్రి 8.15 సమయంలో ఓ పెద్ద అగ్నిగోళం కనిపించడంతో పాటు భారీ శబ్దం వినిపించిందని స్థానికులు తెలిపారు. భవనాలు కూడా ఊగిసలాడాయని చెప్పారు. అయితే ఇది ఉల్కాపాతం కావొచ్చని చెబుతున్నారు.

తమిళనాట డీఎంకే హవా!

▸▸ **ఎన్నికలు జరిగితే కూటమికి 130.. రజనీకి 33 సీట్లు ?**

న్యూఢిల్లీ, జనవరి 17: తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు ఇప్పటికిప్పుడు జరిగితే డీఎంకే నేతృత్వంలోని కూటమి అతికష్టం మీద అధికారం సాధిస్తుందని ఇండియాటుడే-కార్వీ సంస్థల తాజా సర్వే తేల్చింది. ప్రస్తుత అధికార పక్షం సగానికి సగం తగ్గి 68 సీట్లకు పరిమితమవుతుందని అంచనా వేసింది. 2016లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జయలలిత నేతృత్వంలోని అన్నాడీఎంకే 135 సీట్లతో జయకేతనం ఎగరేసింది. ఇప్పుడు జయ లేని పార్టీ బేలగా మారింది. తాజా సర్వే ప్రకారం డీఎంకే, కాంగ్రెస్, ముస్లింలీగ్‌ల కూటమి 34% ఓట్లు, 130 సీట్లతో అధికారాన్ని చేజిక్కించుకుంటుంది. గత ఎన్నికల్లో డీఎంకేకు 88 సీట్లే వచ్చాయి. కొత్తగా రాజకీయాల్లోకి వస్తున్న రజనీకాంత్ నేతృత్వంలోని పార్టీకి 33 సీట్లు వస్తాయి. జయ మరణంతో రాజకీయ శూన్యత ఆవహించిందని 65% మంది అభిప్రాయపడ్డారు. అన్నాడీఎంకే చరిత్ర పుటల్లో కలిసిపోతుందని సగం మంది అన్నారు. గతంలో అన్నాడీఎంకేకు ఓటేసిన ప్రతీ ముగ్గురిలో ఒకరు ఈసారి ఆ పార్టీకి ఓటేసే ప్రసక్తే లేదన్నారు. అన్నాడీఎంకేపై విరక్తి పెంచుకున్న వారిలో 60% మంది రజనీకాంత్‌కు, 26% మంది డీఎంకేకు మళ్లారు. పార్టీ పెట్టకముందే రజనీకాంత్‌కు 16% మంది ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారు. రజనీకాంత్‌పై తమిళేతరుడనే ముద్ర వేస్తారనే అనుమానం సర్వేలో వ్యక్తమైంది. స్టాలిన్ ముఖ్యమంత్రి అయితే మంచిదని ఎక్కువ మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

సీజీహెచ్ఎస్ రిఫరల్ విధానం సరళతరం

న్యూఢిల్లీ, జనవరి 17: కేంద్రప్రభుత్వ ఆరోగ్య సేవల పథకం కింద రిఫరల్ విధానాన్ని కేంద్ర ఆరోగ్య శాఖ సరళతరం చేసింది. కొత్తవిధానం ప్రకారం.. సీజీహెచ్ఎస్ లబ్ధిదారులు తగిన సిఫారసు మేరకు.. జాబితాలో ఉన్న ప్రైవేటు ఆస్పత్రుల్లోని స్పెషలిస్టుల వద్ద ఔట్‌పేషెంట్‌గా చికిత్స పొందవచ్చు. అక్కడి వైద్యులను సంప్రదించిన తరువాత.. వారిచ్చిన మందు లచీటిని, సూచించిన వైద్యపరీక్షల జాబితాను సంబంధిత వెల్‌నెస్ సెంటర్‌లో వైద్యాధికారికి లేదా ప్రధాన వైద్యాధికారికి చూపించాలి. వారు లబ్ధిదారుల సమస్యను బట్టి ఆ పరీక్షలు, మందులు అవసరమో కాదో చూసి ఆమోద ముద్ర వేస్తారు. సీజీహెచ్ఎస్ జాబితాలో లేని వైద్యపరీక్షలు/చికిత్సలను వైద్యులు సిఫారసు చేస్తే.. లబ్ధిదారు పెన్షనర్ అయితే సీఎంవో ఇన్‌చార్జి ఆ ప్రిస్క్రిప్షన్‌ను కంపీటెంట్ అథారిటీకి పంపుతారు. లబ్ధిదారు ఉద్యోగి అయితే సంబంధిత విభాగానికి అందజేసి అనుమతి పొందాల్సి ఉంటుంది. ఇక, ప్రైవేటు ఆస్పత్రిలో స్పెషలిస్టు రాసిన మందులను సీజీహెచ్ఎస్సే సంబంధిత వెల్‌నెస్ సెంటర్ ద్వారా సరఫరా చేస్తుంది. వైద్యుడు రాసిన బ్రాండు మందు ఉంటే ఆ మందు, లేకపోతే సదరు మందు జనరిక్ పేరు ప్రకారం వేరే బ్రాండుకు చెందిన మందు ఇస్తారు. రెండూ లేని పక్షంలో వైద్యులు రాసిన బ్రాండు మందులనే ఆర్డర్ చేసి తెప్పిస్తారు. సీజీహెచ్ఎస్ జాబితాలో ఉన్న చికిత్సలకైతే కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ స్పెషలిస్టు/సీజీహెచ్ఎస్ వైద్యాధికారి సలహాకు మూడునెలల చెల్లుబాటు ఉంటుంది. హీమో డయాలసిస్‌కు సంబంధించి.. ఆ చెల్లుబాటు ఆరు నెలలు ఉంటుంది. కేన్సర్ చికిత్సలైన రేడియో థెరపీ, కీమోథెరపీ విషయానికి వస్తే.. చికిత్సాకాలం మొత్తానికీ వర్తిస్తుంది.

కేంద్రంలో ఖాళీగా 4 లక్షల ఉద్యోగాలు!

న్యూఢిల్లీ, జనవరి 17: కేంద్ర ప్రభుత్వంలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా పడి ఉన్నాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం 2016 మార్చి 1 నాటికే 4 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. 2013 మార్చి 1 నాటికి కేంద్రంలో ఖాళీల సంఖ్య 6 లక్షలు ఉంటే 2014 మార్చి 1 నాటికి అది 4.21 లక్షలకు తగ్గిందని ఆ నివేదిక పేర్కొంది. 2016 మార్చి 1 నాటికి గ్రూప్-ఎలో 15,284, గ్రూప్-బి (గెజిటెడ్)లో 26,310, గ్రూప్-బి (నాన్ గెజిటెడ్)లో 49,740, గ్రూప్-సిలో 21,418 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే 36,33,935 పోస్టుల భర్తీకి అనుమతి లభించినప్పటికీ ప్రభుత్వం 32,21,183 మందినే ఎంపిక చేసింది. ఇంకా 4,12,752 పోస్టులు ఖాళీగానే ఉన్నాయని ఆర్థిక శాఖ నివేదిక వెల్లడించింది.

ముందురోజే జయ మృతి: శశికళ సోదరుడు



చెన్నై, జనవరి 17(ఆంధ్రజ్యోతి): తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణంపై ఆమె నెచ్చెలి శశికళ సోదరుడు దివాకరన్ సంచలన ప్రకటన చేశారు. బుధవారం మన్నార్గుడిలో ఎంజీఆర్ జయంతి సభలో ఆయన ప్రసంగిస్తూ.. అందరూ అనుకున్నట్లు 2016 డిసెంబరు 5న ఆమె మరణించలేదని, డిసెంబరు 4వ తేదీ సాయంత్రం 5.15 గంటలకే ఆమె గుండెపోటు తో ప్రాణాలు విడిచారన్నారు. అపోలో ఆస్పత్రి యాజమాన్యం ఒకరోజు ఆలస్యంగా ఆమె మరణంపై ప్రకటన జారీ చేసిందన్నారు. జయ మృతిని ఎందుకు ప్రకటించలేదని డిసెంబరు నాలుగో తేదీ సాయంత్రమే తాము అపోలో ఆస్పత్రి 'రెడ్డి'ని ప్రశ్నిస్తే రాష్ట్రంలోని తమ ఆస్పత్రి శాఖలన్నింటికీ గట్టి భద్రత కల్పించినట్లు భరోసా లభించాకే ప్రకటిస్తామన్నారని దివాకరన్ చెప్పారు. జయ మృతిపై ఇప్పటికే పలు అనుమానాలు వెలువడడంతో రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ ఆర్ముగస్వామి కమిషన్‌తో దర్యాప్తు చేయిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు దివాకరన్ ప్రకటనతో తమిళనాట ప్రకంపనలు రేగుతున్నాయి. దివాకరన్ వ్యాఖ్యలపై అపోలో ఆస్పత్రి యాజమాన్యం సమాధానం చెప్పాలని ఆర్కే నగర్ ఎమ్మెల్యే టీటీవీ దినకరన్ డిమాండ్ చేశారు. డిసెంబరు 4వ తేదీన జయకు గుండెపోటు రావడంతో 'ఎక్మో' పరికరం పెట్టారని, ఈ వ్యవహారంపై విచారణ సంఘం ద్వారా వాస్తవాలు వెలుగు చూస్తాయన్నారు. పోయెస్‌గార్డెన్‌లో ఉన్న వేద నిలయాన్ని స్మారకమందిరంగా మార్చడంపై తనకెలాంటి అభ్యంతరం లేదన్నారు. అయితే జయ మృతిపై అవాస్తవాలు ప్రచారం చేయడం దురదృష్టకరమని చెన్నై అపోలో ఆస్పత్రి పేర్కొంది. ఆస్పత్రి లెటర్‌హెడ్‌పై ఎవరి సంతకమూ లేకుండానే బుధవారం ఈ ప్రకటన వెలువడింది. జయ మృతి తేదీ, సమ యం గురించి అయోమయం కలిగించే రీతిలో అసత్యాలను ప్రచారం చేయ డం గర్హనీయమని పేర్కొంది. వైద్య చికిత్స నియమ నిబంధనల మేరకు జయ 2016 డిసెంబరు 5న మృతి చెందినట్లు ప్రకటించామని తెలిపింది.



తెల్లని ధోతీ, పట్టు అంగీ, కండువా ధరించి సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతున్నది ఎవరో తెలుసా? కెనడా ప్రధాని ప్రధాని జస్టిన్ ట్రుడూ! కెనడా తమిళులతో కలిసి ఆయన పొంగల్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా తమిళ సంప్రదాయ వంటకం పొంగల్‌నూ వండారు. ఈ కార్యక్రమంలో టొరంటో మేయర్ జాన్ టోరీతో పాటు తమిళులు పాలుపంచుకున్నారు. అన్నట్టు కెనడా ప్రధాని స్వయంగా ఈ ఫొటోలను ట్విటర్‌లో షేర్‌చేయడం విశేషం.

మేడారం జాతరకు రండి

▸▸ **సీఎం, గవర్నర్‌లకు ఆహ్వానం**

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరకు రావాలని సీఎం కేసీఆర్, గవర్నర్ నరసింహన్‌లకు ఆహ్వానం అందింది. ఆలయ ట్రస్టు ఛైర్మన్ లింగయ్య, ప్రధాన పూజారి జగ్గారావు, ఇతర పూజారులతో కలిసి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, గిరిజన శాఖ మంత్రి చందూలాల్ బుధవారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా మేడారం జాతర పోస్టర్, సీడీని కేసీఆర్ ఆవిష్కరించారు. జాతరకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఇబ్బంది తలెత్తకుండా ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించాలని మంత్రులకు సూచించారు. ఏర్పాట్లను సీఎంకు కడియం, చందూలాల్ వివరించారు. ఈ జాతరకు సీఎం కేసీఆర్ 2016లో రూ.140 కోట్లు, ఈ సారి రూ.80 కోట్లు మంజూరు చేశారని కడియం తెలిపారు. ఈ సారి మూడు ప్రధాన రహదారులను డబుల్ లేన్ రోడ్లుగా మార్చామని, టాయ్‌లెట్లు, బట్టలు మార్చుకునే గదులను శాశ్వత ప్రాతిపదికన నిర్మించామన్నారు. కొత్తగా హరిత హోటల్‌ను నిర్మించామని, సమ్మక్క సారలమ్మ జాతరతో పాటు ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబించే మ్యూజియంను ఏర్పాటు చేశామన్నారు. కాగా, మేడారం జాతరకు రావాలని గవర్నర్‌ను దేవాదాయశాఖ కమిషనర్ శివశంకర్ ఆహ్వానించారు. శివశంకర్‌తోపాటు ట్రస్ట్ బోర్డు సభ్యులు బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఆహ్వానపత్రం అందజేశారు.



మేడారం జాతరకు హాజరు కావాలని కోరుతూ సీఎం కేసీఆర్‌ను ఆహ్వానిస్తున్న డిప్యూటీ సీఎం కడియం, మంత్రి చందూలాల్



హైదరాబాద్ నెక్లెస్‌రోడ్ పీపుల్స్ ప్లాజాలో సీఎం కేసీఆర్ ప్రారంభించిన 102 అంబులెన్స్ సర్వీసులు

ప్రజావైద్యంపై నమ్మకం కుదిరింది

▸▸ **పరిస్థితి మరింత మెరుగుపడాలి: సీఎం**

▸▸ **బైక్ అంబులెన్స్‌లు, 102 వాహనాలు ప్రారంభం**

హైదరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ కిట్ అమలు; ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరచడంతో ప్రజలకు ప్రజా వైద్యంపై ఎంతో నమ్మకం కుదిరిందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలే కాకుండా వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా అంచనాకు వచ్చి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. 2018-19 బడ్జెట్‌లో వైద్య ఆరోగ్య శాఖకు ఎక్కువ నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. "ప్రస్తుతం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఎక్కువ నిధులు కేటాయిస్తున్నాం. ప్రాజెక్టులు పూర్తయ్యాక, పేదలకు అత్యవసరమైన వైద్యం, విద్య కోసమే అధిక నిధులు కేటాయిస్తాం" అని ప్రకటించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం నెక్లెస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన 102 వాహనాలు, బైక్ అంబులెన్స్‌లు, ఏఎన్ఎంలకు ద్విచక్ర వాహనాల పంపిణీ కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గతంలో ప్రజా వైద్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. పేదవారికి ప్రభుత్వ ఆస్పత్రులే దిక్కు. వారిని దృష్టిలో పెట్టుకుని, మెరుగైన సేవలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. సదుపాయాలు పెంచింది. 108, 102, 104 సర్వీసులను ఎంతో మెరుగుపరిచింది. కేసీఆర్ కిట్ వంటి గొప్ప పథకాలు అమలవుతున్నాయి. ప్రభుత్వ చిత్తశుద్ధికి తోడు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పని చేస్తున్నారు. ఫలితంగా, ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెరిగింది" అని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా వైద్య ఆరోగ్య శాఖ భవిష్యత్ కార్యాచరణ ఉండాలని నిర్దేశించారు. "ఇప్పటికన్నా పరిస్థితి మరింత మెరుగుపడాలి. తప్ప తగ్గొద్దు. ప్రజా వైద్యాన్ని మెరుగు పరచడానికి అవసరమైన నిధుల కేటాయింపునకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని తెలిపారు. ఆస్పత్రుల నిర్వహణను వికేంద్రీకరిస్తే మంచి ఫలితాలు వస్తున్నాయని, ఆయా ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లకే నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని, వారికే నిధులు ఖర్చు పెట్టే అవకాశం ఇవ్వాలని చెప్పారు.

108కి, బైక్ అంబులెన్స్‌కి తేడా ఏంటి!?

'ఘటనా స్థలానికి బైక్ అంబులెన్స్‌లు ఎంత టైంలో వెళతాయి? 108కి, వీటికి తేడా ఏంటి? బైక్ అంబులెన్స్ బాక్స్‌లో ఏమేమి ఉన్నాయ్?" అంటూ సీఎం కేసీఆర్ బైక్ అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌ను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న అధికారులను వివిధ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఎంతమందికి చేశారని ఎంఎన్‌జే కేన్సర్ డైరెక్టర్ జయలతను అడిగారు. వాటిలో బ్రెస్ట్ కేన్సర్ ఎన్ని? సర్వైకల్ కేన్సర్ ఎన్ని గుర్తించారని సీఎం అడిగారు. '270 బ్రెస్ట్ కేన్సర్, 1000 సర్వైకల్ కేన్సర్ కేసులు పాజిటివ్ వచ్చాయి' అని ఆమె తెలిపారు. దాంతో, కేవలం 270 బ్రెస్ట్ కేన్సర్స్ అయితే పర్వాలేదులే అని సీఎం వ్యాఖ్యానించినట్టు తెలిసింది. అలాగే, కంటి ఫొటోలను చూస్తూ రాష్ట్రంలో అంధత్వ నివారణకు అందరికీ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగానే ఆపరేషన్ చేయాలని, కంటి అద్దాలు అందించాలని, ఈ విషయాన్ని నోట్ చేసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి శాంతకుమారికి సూచించారు.

ఎక్కువ గ్రామాల్లో సేవలందిస్తాం: సుజాన్, ఏఎన్ఎం

మాది కుందుర్గు పీహెచ్‌సీ. ఆటోలను నమ్ముకోవాలి. రోజూ ఓ ఊళ్లో తిరిగేసరికే సమయం అయిపోతోంది. మాకు బైక్ ఇవ్వడం వల్ల సమయం కలసివస్తుంది. రోజూ 4-5 గ్రామాలు తిరుగుతాం. ఉదయం 9లోపు వెళితేనే మహిళలు పొలం వెళ్లకుండా ఉంటారు. గర్భిణిలు, బాలింతలు, శిశువులకు పరీక్షలు చేయవచ్చు. సరైన టైంలో వెళ్లి మందులు అందించేందుకు వీలుగా ఈ స్కూటీలు ఉన్నాయి. ప్రభుత్వం రూ.15 వేల సబ్సిడీ ఇస్తే.. మిగిలినది మేం ఈఎంఐల్లో చెల్లిస్తాం. మాకు ద్విచక్ర వాహనాలు ఇచ్చిన ప్రభుత్వానికి ధన్యవాదాలు.

మహారాష్ట్ర కంది.. మన రైతుకు రంధి!

(మొదటి పేజీ తరువాయి)

గత ఏడాది కన్నా తక్కువగా ఉంది. దీంతో వ్యాపారులు అక్కడ రూ.4 వేలకు క్వింటాలు చొప్పున కొనుగోలు చేసి.. ఇక్కడ రూ.5450కి అమ్మేందుకు వ్యూహం రచించారు. మహారాష్ట్రలోని సిరొంచ ప్రాంతంలో 15 - 20 గ్రామాల్లో కందుల దిగుబడి ఈసారి భారీగా వచ్చింది. దీంతో భైంసా, నిర్మల్ తదితర ప్రాంతాలవారు సిరొంచ నుంచి 4 వేల క్వింటాళ్ల వరకు కందులను క్వింటాలుకు రూ.3800-రూ.3900 చెల్లించి తెచ్చినట్లు సమాచారం. భైంసా, ముథోల్ కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు మహారాష్ట్రలోని బోకర్, నాందేడ్, ధర్మాబాద్‌లలో.. నిర్మల్, సారంగాపూర్ కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు మహారాష్ట్రలోని శివిని, అప్పారావుపేట్, ఇస్లాంపూర్‌లలో కందుల డంపులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అయితే కందుల కొనుగోలుకు అధికారులు రైతుల గుర్తింపు కార్డులు, ఆధార్, పట్టాదార్ పాస్ పుస్తకాలు తప్పనిసరి చేయడంతో దళారుల సహకారంతో వ్యాపారులు బినామీ రైతుల పేరిట విక్రయించేందుకు ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. వీరికి కొందరు మార్క్‌ఫెడ్ అధికారులు కూడా సహకరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. బినామీ రైతులపై ఉన్నతాధికారులు నిఘా పెట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

త్వరలో కొనుగోలు కేంద్రాలు..

కందుల కొనుగోలు కేంద్రాలు ఈ నెల చివరి వారంలోగానీ, ఫిబ్రవరి మొదటి వారంలోగానీ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి, లక్సెట్టిపేటలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. కుమ్రం భీం జిల్లాలోని ఆసిఫాబాద్, జైనూర్, సిర్పూర్(యూ) ప్రాంతాల్లో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారు. ఈ జిల్లాలో లక్ష క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉంది. అయితే ఇక్కడ దిగుబడి మాత్రం 35 వేల క్వింటాళ్ల కన్నా ఎక్కువ లేదు. ఇక నిర్మల్‌లో 75 వేల మెట్రిక్ టన్నుల వరకు దిగుబడి వస్తుందని భావిస్తుండగా ఆదిలాబాద్‌లో 25 వేల మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉంది. 4 జిల్లాల్లో కలిపి 1.50 లక్షల మెట్రిక్ టన్నులలోపే కందుల దిగుబడి రానుంది. కొనుగోలు మాత్రం 2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా జరిగే అవకాశం ఉండడంతో మహారాష్ట్ర నుంచి దిగుమతి ఎక్కువగా జరుగుతున్నట్లు, ఉమ్మడి జిల్లా అంతటా పెద్ద ఎత్తున నిల్వ ఉంచినట్లు తెలుస్తోంది. అయితే తాము అసలైన రైతుల నుంచే కంది కొనుగోలు చేస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యాపారుల వద్ద కొనుగోలు చేయబోమని మార్క్‌ఫెడ్ సంస్థ నిర్మల్ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు అన్నారు. మహారాష్ట్ర నుంచి తరలివచ్చే కందులపై నిఘా పెడతామన్నారు.

లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన

వైద్య శాఖలో నియామకాలు వేగవంతం చేయాలి

అధికారులను ఆదేశించిన మంత్రి లక్ష్మారెడ్డి



హైదరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కీలకమైన వచ్చే ఏడాది వైద్య, ఆరోగ్య శాఖ లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన చేయాలని ఉన్నతాధికారులను మంత్రి లక్ష్మారెడ్డి ఆదేశించారు. సీఎం కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత ఆయన బుధవారం వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రస్తుత పథకాలు, కొత్తగా చేపట్టే కార్యక్రమాలకు అవసరమయ్యే నిధుల అంచనాలతో బడ్జెట్ రూపకల్పన చేయాలన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ పనితీరుపై సీఎం సంతోషంగా ఉన్నారని, ఇంకా మెరుగైన సేవలందించేందుకు పథకాలు రూపొందించాల్సిన అవసరముందన్నారు. మరోవైపు నియామకాల ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా చేపట్టిన నియామకాలు త్వరగా భర్తీ అయ్యేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశానికి వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మిగులు నీళ్లుంటే అనుసంధానించండి

▸▸ **రాష్ట్ర అవసరాలకే 1500 టీఎంసీలు కావాలి**

▸▸ **లిఖిత పూర్వక హామీ ఇచ్చి ముందుకెళ్లండి**

▸▸ **గోదావరి-కావేరి అనుసంధాన భేటీలో హరీశ్**

▸▸ **కాళేశ్వరంపై కేసీఆర్‌కు గడ్కరీ ప్రశంస**

▸▸ **ప్రాజెక్టును చూసేందుకు రావాలన్న హరీశ్**



న్యూఢిల్లీ, జనవరి 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అవసరాలకు అవసరమైన 1500 టీఎంసీల నీటిని ఇస్తామంటూ లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని కేంద్రానికి రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఆ తర్వాత మిగిలిన నీటిని అనుసంధానం పేరుతో తీసుకెళ్లినా అభ్యంతరం లేదన్నారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నేతృత్వంలో బుధవారం నాడిక్కడ జరిగిన నేషనల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సమావేశంలో హరీశ్ మాట్లాడుతూ..ప్రధానంగా నీళ్ల కోసమే ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రంలో స్థానికప్రయోజనాలు దెబ్బతినకుండా ఎలాంటి నిర్ణయం తీసుకున్నా సహకరిస్తామన్నారు. దేశవ్యాప్తంగా నదులఅనుసంధానంలో భాగంగా మహానది-కావేరి నదులను అనుసంధానించాలని కేంద్రం ప్రతిపాదించింది. తొలి దశలో గోదావరి-కావేరి నదులను అనుసంధానించాలని, రెండో దశలో మహానది-గోదావరి నదులను అనుసంధానించాలని గడ్కరీ ప్రతిపాదించారు. గోదావరిపై అకినేపల్లి వద్ద ప్రాజెక్టును నిర్మించి 170 టీఎంసీల మిగులు జలాలను నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్‌కు అనుసంధానించాలని ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ సుముఖంగా ఉందని, తెలంగాణ అభిప్రాయాన్ని గడ్కరీ కోరారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ.. దేశ ప్రయోజనాల కోసం చేసే ప్రతి పనికి తెలంగాణ ముందుంటుందంటూనే కొన్ని సందేహాలు వెలిబుచ్చారు. కాళేశ్వరం, కంతానపల్లి వంటి ప్రాజెక్టుకు అనుమతులిచ్చే సమయంలో కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) మిగులు జలాలను 40ఏళ్ల సరాసరి(సిరీస్)ని తీసుకుని అనుమతి ఇచ్చిందని, అకినేపల్లిలో మాత్రం మిగులు జలాలు ఉన్నాయంటూ 110 ఏళ్ల సరాసరి తీసుకున్నారని వివరించారు. సీడబ్ల్యూసీ, కేంద్ర జలవనరుల శాఖ, తెలంగాణ ఇంజనీర్లతో టెక్నికల్ కమిటీ వేసి మిగులు జలాలను తేల్చాలన్నారు. అక్కడ మిగులు జలాలు లేకపోవడమే కాదు.. లోటుకూడా ఉందని రాష్ట్ర ఇంజనీరింగ్ విభాగం తేల్చిందన్నారు. ఈ సమయంలో సాంకేతిక కమిటీ ఆధారంగా నిర్ణయం తీసుకోవచ్చన్నారు. మరోవైపు ఆ ప్రాజెక్టు వల్ల 35 వేల ఎకరాలు, 45 గ్రామాలు నీటమునుగుతున్నాయని, కాలువలు తవ్వినందుకు మరో 12 వేల ఎకరాలు నీట మునుగుతాయని, మొత్తంగా 55 వేల మందిపై ప్రత్యక్ష ప్రభావం ఉంటుందన్నా రు. అకినేపల్లి నిర్మాణం జరిగితే సీతారామ ప్రాజెక్టుకు నష్టం వాటిల్లుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ మిగులు జలాలు ఉన్నాయో లేదో తేల్చడంతోపాటు రాష్ట్రావసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రత్యామ్నాయంగా మహానది-గోదావరిని తొలి దశలో పూర్తి చేసి మిగిలిన జలాలను అనుసంధానిస్తే అభ్యంతరం లేదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ తీరుపై గడ్కరీ ప్రశంసల జల్లు కురిపించారు. పనులు చాలా వేగంగా జరుగుతున్నాయంటూ సీఎం కేసీఆర్ పట్టుదలను మెచ్చుకున్నారు. ప్రాజెక్టును చూసేందుకు రావాలన్న హరీశ్ ఆహ్వానాన్ని అంగీకరించిన గడ్కరీ తప్పక వస్తానన్నారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

టోక్యోలో కంపెనీల ప్రతినిధులతో కేటీఆర్ బృందం భేటీ

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్ బుధవారం జపాన్‌లో హల్‌చల్ చేశారు. దక్షిణ కొరియా నుంచి జపాన్ వెళ్లిన మంత్రి బృందం టోక్యోలో 12 పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైంది. తెలంగాణలో ఉన్న విస్తృత అవకాశాలను కేటీఆర్ వివరించారు. పారిశ్రామిక రంగం, వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర రంగాల్లో జపాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఆదర్శంగా తీసుకుంటామన్నారు. జపాన్ - తెలంగాణల మధ్య మరింత బలమైన ఆర్థిక, వ్యాపార భాగస్వామ్యానికి సహకారం అందించాలని జపాన్ రాయబారి సుజన్ చినోయ్‌ను కోరారు. తెలంగాణలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు జైకా వంటి జపాన్ ఆర్థిక సంస్థలు ఇప్పటికే రుణ సాయం అందించాయని గుర్తు చేశారు. తొలుత టకుమా కంపెనీ ప్రతినిధులతో సమావేశమైన మంత్రి తెలంగాణలో సగం వరకు పట్టణ ప్రాంతమని వేస్ట్ మేనేజ్‌మెంట్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులో భాగస్వామ్యమయ్యేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తమ ప్రభుత్వం వేస్ట్ మేనేజ్‌మెంట్ రంగానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రముఖ ఇంజనీరింగ్ కంపెనీలు జెఎఫ్ఈకి చెందిన ఇజుమి సుగిబయాషితోనూ, మినెబియాతోనూ మంత్రి భేటీ అయ్యారు. ప్రపంచవ్యాప్తంగా 59 కేంద్రాల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న మినెబియా కంపెనీ విస్తరణలో తెలంగాణ రాష్ట్రాన్ని పరిశీలించాలని కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో తెలంగాణలో ఉన్న అవకాశాలను వివరించిన కేటీఆర్ పెట్టుబడులు పెట్టాలని ఈఎ్‌ఎఈ ఫుడ్స్ ఛైర్మన్ హికోనో బుఐసెను కోరారు. మేయిజీ షిఈకా ఫార్మా కంపెనీ ప్రతినిధులతోనూ సమావేశమైన మంత్రి వ్యవసాయం, వెటర్నరీ మందుల తయారీ కోసం తెలంగాణకు ఆహ్వానించారు. సుమిటోమో ఫారెస్ట్రీ కంపెనీ, టోరే ఇండస్ట్రీస్ వంటి పలు ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులతోనూ సమావేశమయ్యారు. అనంతరం జపాన్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ బృందంతో సమావేశమయ్యారు. జపాన్ కంపెనీలు, ప్రపంచ ఇన్నోవేషన్ కమ్యూనిటీలను ఈ నెట్‌వర్క్ కలుపుతోంది. ఈ సమావేశంలో టీ హబ్, టీ ఫైబర్ వంటి అంశాలు చర్చకొచ్చాయి. ఈ రెండు కార్యక్రమాల పట్ల నెట్‌వర్క్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు రెండో దశ పనుల్లో ఆర్థిక భాగస్వామ్యం కావాలని జపాన్‌కు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలను కోరారు.



జపాన్ పారిశ్రామికవేత్త యుజి మోటోకు మెమోంటో అందజేస్తున్న కేటీఆర్

బ్యాంకుల్లో నగదు నిల్వలు పెంచండి

▸▸ **అరుణ్ జైట్లీకి పోచారం, ఈటల విజ్ఞప్తి**

న్యూఢిల్లీ/హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి) : రైతులకు పంటకు పెట్టుబడి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న రూ.4 వేలకు ఇబ్బంది రాకుండా బ్యాంకుల్లో నగదు నిల్వలు పెంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీని రాష్ట్ర మంత్రులు ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాస్, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ కోరారు. నార్త్‌బ్లాక్‌లోని కేంద్ర ఆర్థిక శాఖ కార్యాలయంలో బుధవారం జైట్లీతో భేటీ అయిన మంత్రులు నగదు నిల్వల అవసరాన్ని వివరించారు. రాష్ట్ర పథకంలో భాగంగా పెట్టుబడిగా ఎకరాకు ఏడాదికి రూ.8 వేలు ఇస్తామని, తొలి విడతగా ఇచ్చే రూ.4 వేల కోసం మే నెలలో రూ.6వేల కోట్లను ప్రభుత్వం చెక్కుల రూపంలో ఇస్తుందన్నారు. దానివల్ల బ్యాంకుల్లో నగదు కొరత ఏర్పడొచ్చని వివరించారు. పెట్రో ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకొస్తే అంగీకరించేది లేదన్నారు. జీఎస్టీ వల్ల ఇప్పటికే రాష్ట్ర ఆదాయం తగ్గిందని, పన్ను కూడా తగ్గితే సంక్షేమ పథకాలకు ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌కు ముందు జైట్లీ అధ్యక్షతన గురువారం జరిగే అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో తాను పాల్గొంటానన్నారు. ఈ సమావేశంలో 2018-19 బడ్జెట్‌పై స్పష్టత వస్తుందన్నారు. ఇదే సమయంలో ప్రధానంగా సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ వంటి తాగునీటి ప్రాజెక్టులకు నిధులు కోరతామన్నారు. సూక్ష్మ బిందు సేద్య పరికరాలపై జీఎస్టీ భారాన్ని తగ్గించాలని కోరామని పోచారం తెలిపారు. అనంతరం కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన మంత్రులు ధర్మపురి టౌన్‌లో 11 కిలోమీటర్ల జాతీయ రహదారిని నాలుగు లైన్లకు విస్తరించాలని కోరారు. తుమ్మెనాల-రాయపట్నం జాతీయ రహదారి మార్గంలో ఈ పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలన్నారు. గోదావరి ప్రక్షాళనకు రూ.36 కోట్ల ప్రతిపాదనలు అందించిన మంత్రులు గతంలో ఉమాభారతి ఇచ్చిన హామీని గుర్తు చేశారు.



కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీని కలిసిన ఈటల రాజేందర్

ఆ చెక్కులపై డిజిటల్ సంతకాలు!

వ్యవసాయ పెట్టుబడి సాయం సమయంలో క్షేత్రస్థాయి ఒతిళ్లు, అవినీతిని నివారించేందుకు రైతులకు చెక్కులను డిజిటల్ సంతకాల ద్వారా జారీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మంగళవారం నాటి కలెక్టర్ల కాన్ఫరెన్సులో దీనిపైనా చర్చ జరిగింది. చెక్కులను జారీ చేసే అధికారం ఏడీఏలు, ఎమ్మార్వోలకు ఇవ్వాలా లేక ఏవోలు, ఎమ్మార్వోలకు సంయుక్తంగా ఇవ్వాలా అన్న చర్చ కూడా జరిగింది. దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.


ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం
గురువారం • 18 జనవరి 2018 7

మిలా మిలా ముత్యాలు!

నగధగ

ముత్యాల నగలు ధరించటానికి వెనకాడతాం! ఆధునిక వస్త్రధారణకు ముత్యాల నగలు నప్పవని, అవి కేవలం సంప్రదాయ వస్త్రధారణకే మ్యాచ్ అవుతాయని మన నమ్మకం. కానీ ఆధునిక డిజైన్లలో తయారైన పర్ల్ జ్యువెలరీ మోడర్న్ డ్రస్‌లకూ ఇట్టే మ్యాచ్ అవుతుంది. ట్రై చేసి చూడండి!





పర్ల్ బ్రేస్‌లెట్: లావుపాటి ముత్యాలు, బంగారు గొలుసులు...రెండూ కలిపి తయారుచేసిన పర్ల్ బ్రేస్‌లెట్ మణికట్టుకు చుట్టుకుంటే స్టయిల్‌తోపాటు బోల్డ్ లుక్ సొంతమవుతుంది. ఈ బ్రేస్‌లెట్‌ను లాంగ్ లెంగ్త్ గౌన్లు ధరించినప్పుడు చేతికి వేసుకోవాలి.

మిక్స్‌డ్ బీడ్స్: లాంగ్ లెంగ్త్ కుర్తా, జీన్స్ వేసుకున్నప్పుడు వేర్వేరు రంగులతో తయారైన పొడవాటి పర్ల్ చైన్‌లను మెడలో వేసుకోవాలి. ఇవన్నీ ఒకే పొడవుతో కాకుండా కొన్ని పొట్టిగా, మరికొన్ని పొడవుగా ఉండాలి.

ఇయర్ జాకెట్స్: చెవి తమ్మెకు రెండు వైపులా రెండు ముత్యాలు అతికించినట్టుగా ఉండే పర్ల్ ఇయర్ జాకెట్స్ ఉద్యోగినులు డైలీ వేర్ జ్యువెలరీగా వాడుకోవచ్చు. సింపుల్‌గా ఉండటంతోపాటు ముఖానికి నిండుదనాన్నిచ్చే ఈ ఇయర్ జాకెట్స్ నలుగురిలో ప్రత్యేకంగా కనిపించేలా చేస్తాయి.

పర్ల్ చోకర్: మెడకు దగ్గరగా పర్ల్ చోకర్‌నూ ధరించవచ్చు. మిడీ, ఫార్మల్ వేర్‌ల మీదకు ఈ రకం చోకర్ నప్పుతుంది. బంగారంతో తయారైన చోకర్‌లో పొదిగిన లావుపాటి ముత్యాలు లేటెస్ట్ ట్రెండ్.

శ్రీ శక్తి

అభి'రుచి'!



బల్ల గుద్ది వాదనలు వినిపించిన న్యాయ వాది బేకింగ్‌తో బిజీగా మారింది. అప్పుడప్పుడూ గరిట తిప్పిన అమ్మాయి ఇప్పుడు ఏకంగా నోరూరించే కుకీస్‌ను నోటికందిస్తోంది. లా పట్టా కోర్టు మెట్లు ఎక్కించినా... అభి'రుచి' ఆమెను బిజీ బేకర్‌ను చేసింది. ఇరవై ఐదేళ్ల కృతి గెల్లీ రుచికరమైన 'ఐస్‌క్రీమ్ శాండ్‌విచ్'లను హైదరాబాద్ వాసులకు సరికొత్తగా పరిచయం చేస్తోంది. ట్రక్కులో వచ్చి హైటెక్ సిటీ వీధుల్లో చల చల్లగా సర్వ్ చేస్తోంది. సిటీలో ఈ తరహా ట్రెండ్‌కు శ్రీకారం చుట్టిన తొలి అమ్మాయి కృతీనే!

ఖాళీ దొరికితే చాటింగ్... లేదంటే పిచ్చాపాటి మీటింగ్... కాలక్షేపంతో కాలం గడిపే కుర్రకారుకు భిన్నం కృతి. తన కాళ్లపై తాను నిలబడాలన్న పట్టుదల. నచ్చిన రంగంలో స్థిరపడాలన్న కల. హైదరాబాద్‌లో పుట్టిపెరిగిన ఆమె ఇంటర్ ఎంఈసీ చదివింది. ఆ తరువాత 2015లో ఐదేళ్ల లా పట్టా పొంది... హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు చేసింది. రకరకాల కేసులు వాదించింది. అంతా బానే ఉంది. కానీ... ఓ మూల అసంతృప్తి. ఇది కాదు జీవితం... ఇంకేదో చేయాలన్న తపన. ఆ సమయంలోనే చిన్నప్పటి నుంచీ కోరుకున్న ఆహార వ్యాపారం మదిలో తట్టింది. కానీ... నగరంలో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ ప్లాజాలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. మరి కొత్తగా తానేం చేయాలి? ఆ ఆలోచనల్లో నుంచి పుట్టిందే 'మైక్రీమ్ చిప్'. ఇదో విభిన్నమైన ఐస్‌క్రీమ్ శాండ్‌విచ్.

అనుకున్నదే తడవుగా ఆచరణలో పెట్టింది కృతి. న్యాయవాద వృత్తికి బ్రేక్ ఇచ్చి... కుకీస్ బేకింగ్‌లోకి దిగింది. తన పాకెట్ మనీతో ఐదు నెలల కిందట మైక్రీమ్ చిప్‌ను ప్రారంభించింది. అయితే ఇంత పెద్ద నగరంలో ఏదో ఒక ప్రాంతంలో పార్లల్ పెట్టే కంటే తానే కస్టమర్ల వద్దకు వెళ్లి అందిస్తే ఆదరణ ఉంటుందని భావించింది. అందుకు ఓ వ్యాన్ తీసుకుని... దానిపై తన ప్రొడక్ట్‌తో అందంగా స్వయంగా పెయింటింగ్ చేసింది. రోజూ నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఆ ఫుడ్ ట్రక్‌తో తిరుగుతూ సిటీజనులకు వివిధ ఫ్లేవర్లలో శాండ్‌విచ్ ఐస్‌క్రీమ్స్ అందిస్తోంది. "హృదయానికి దగ్గరగా ఉన్నది ఎంచుకోవడంలోనే సంతృప్తి ఉంటుంది. మా ఫ్రెండ్ డిజైన్ ఇచ్చారు. సమయం లేకపోవడంతో నేనే ఆ డిజైన్‌ను ట్రక్కుపై పెయింటింగ్ చేశాను. మరో ఫ్రెండ్ ఈ ట్రక్కు లోపల భాగాన్ని తీర్చిదిద్దింది' అంటూ చెప్పుకొచ్చింది హైదరాబాదీ.

◆ చెఫ్ లేకుండానే...

ఇష్టపడి కష్టపడితే ఎంతటి పనైనా నెరవేరుతుంది. బేకింగ్‌లో ఇంతకుముందు అనుభవం లేకపోయినా... ఐస్‌క్రీమ్ శాండ్‌విచ్‌కు ప్రధానమైన కుకీస్‌ను కృతీయే తయారు చేస్తుంది. యూట్యూబ్‌లు, పుస్తకాలు చదివి కుకీస్ తయారీ నేర్చుకుంది. "ఐస్‌క్రీమ్ శాండ్‌విచ్‌ని ఓ ఐస్‌క్రీమ్ బ్రాండ్‌లో చాలా కాలం కిందట చూశాను. అన్నింటితో పాటు అదీ ఒక వెరైటీగా ఉండేదంతే. బిజినెస్ స్టార్ట్ చేద్దామనుకోగానే అదే గుర్తుకు వచ్చింది. అందులోనే విభిన్నమైన ఫ్లేవర్స్ అందిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన వచ్చింది. అది వర్కవుట్ అయింది. ఇప్పుడు నా ఫుడ్ ట్రక్‌లో చినామన్ క్రీమ్‌చిప్ విత్ చాక్‌లెట్, రెడ్ వెల్వెట్ విత్ వెనీలా, పీనట్ బటర్ విత్ బనానా కారమెల్ వంటి విభిన్నమైన ఫ్లేవర్స్ సర్వ్ చేస్తున్నాం. మొదట్లో చెఫ్‌ను పెట్టుకుందామనుకున్నా. అయితే అతను చివరి నిమిషంలో రాకపోవడం, సమయం పాటించకపోవడం వంటి సమస్యలెదురవుతాయి. అందుకే కుకీస్ కూడా నేనే చేసుకొంటున్నా. రోజుకు వందల సంఖ్యలో కుకీస్ రెడీ చేయాల్సి వస్తుంది" వివరించింది కృతి.



◆ అన్నీ తానై...

ఒక అమ్మాయి వీధుల్లో తిరుగుతూ మొబైల్ బేకరీ నడపడమంటే నగరంలో అంత సులువు కాదు. ఎన్నో ప్రయాసలుంటాయి... సవాళ్లు ఎదురవుతాయి. రోడ్డు ఎక్కింది మొదలు ట్రాఫిక్ జామ్‌లు, బండి సడన్‌గా మొరాయించడం వంటి చికాకులకు తోడు కొత్త కొత్త ప్రదేశాలు... మనుషులు... వీటన్నింటినీ దాటుకుంటూ ముందుకు సాగాలి. అదీ రోజూ రాత్రి 8 నుంచి 12 గంటల వరకు గచ్చిబౌలి గూగుల్ ఆఫీసు సమీపంలో కృతి ఫుడ్‌ట్రక్ ఉంటుంది. ఏ బేకరీనో పెట్టుకోకుండా ఇలా ఫుడ్ ట్రక్‌లో ఎందుకంటే... "ఒకేసారి నలుగురి కంటే నలభై మందికి తెలిస్తే ప్రొడక్ట్‌కు ప్రచారం వస్తుంది కదా" అని ఠక్కున చెబుతుంది కృతి. తాను సర్వ్ చేసే కుకీస్‌కు ఎంతో మంది లవర్స్ ఉన్నారంటోంది. 'ఎప్పుడన్నా ఆలస్యమైనా వాళ్లు వెయిట్ చేస్తుంటారు. నేను చేసిన కుకీస్ తింటున్నప్పుడు వాళ్లిచ్చే ఎక్స్‌ప్రెషన్స్ చూస్తుంటే భలే మజాగా ఉంటుంది. వివిధ ప్రాంతాల్లో పర్మిషన్లను బట్టి గంట, రెండు గంటల చొప్పున ఫుడ్ ట్రక్ పెడుతుంటా. ఇవి కాకుండా అమెజాన్ వంటి సంస్థలు, కాలేజీలు, స్కూళ్ల ఈవెంట్స్ ఉంటూనే ఉంటాయి. ఐస్‌క్రీమ్ శాండ్‌విచ్‌ల కోసం ఎక్కువగా యువత, ఫ్యామిలీతో వచ్చే చిన్న పిల్లలు ఉంటారు. అందరూ నా పట్టుదల చూసి అభినందిస్తుంటారు. అది నాకెంతో ప్రోత్సాహాన్నిస్తుంది" అని చెప్పింది కృతి. ఒకవేళ వ్యాన్ డ్రైవర్ రాకపోయినా తానే స్వయంగా డ్రైవ్ చేసుకోగలదీ నవతరం అమ్మాయి.

◆ అనాథలకు ఆసరా...

కృతి ఎంచుకున్నది పూల బాట కాదు. దాని వెనుక ఎంతో శ్రమ, ఒత్తిడి ఉన్నాయి. "ఫుడ్ ట్రక్ అంటే మొదట్లో అమ్మా నాన్న వద్దన్నారు. తరువాత నాలోని పట్టుదల చూసి ఓకే చెప్పారు. ఇప్పుడు వాళ్లు హ్యాపీ. సమస్యలు, సవాళ్లు... ఏవైనా నేనే పరిష్కరించుకోగలుగుతున్నా. నాతో పాటు మరో నలుగురికి ఎంతో కొంత ఉపాధి కల్పిస్తున్నా" అని ఆమె చెప్పింది. రోజుకు ఆరేడు గంటలు కుకింగ్... దానికి ముందు కావల్సినవన్నీ చూసుకోవడం... ఆ తరువాత వ్యాన్‌లో బయలుదేరి చిప్స్ సర్వ్ చేయడం... ఇన్ని పనులూ ఉన్న ఒకరిద్దరు హెల్పర్లతో కృతి చకచకా చేసేసుకుంటూ పోతుంటుంది. ఒకవేళ సిబ్బంది రాకపోతే నైట్‌అవుట్ చేసి మరీ సిద్ధం చేసుకుంటుంది. అంతే కాదు... తనకున్న దాంట్లోనే ఏ ఆధారమూ లేని వారికి ఎంతో కొంత ఉపాధి కల్పించాలన్నది ఆమె సంకల్పం. దానికి తగ్గట్టుగానే 'రెయిన్‌బో హోమ్'లోని ఇద్దరు అనాథ బాలికలను తనకు హెల్పర్స్‌గా పెట్టుకుంది. నెల నెలా జీతమిస్తోంది. "ఆ అమ్మాయిలకు కుకీస్ మేకింగ్ గురించి అసలేమీ తెలియదు. అందుకే అడిగినప్పుడు రామన్నారు. చిన్నపాటి ఉపాధి కల్పిస్తే వాళ్లకి కొంత హోప్ ఇచ్చినట్టవుతుంది కదా! ఆ ఉద్దేశంతోనే వాళ్లని మోటివేట్ చేశాను. కుకీస్ బేకింగ్ విధానమంతా నేర్పించాను. ఇప్పుడు వాళ్లు చక్కగా వండుతున్నారు. నాతో కలిపి మా సిబ్బంది ఐదుగురం" అని చెబుతున్న కృతి లక్ష్యం ఓ మంచి ఫుడ్ కోర్టు పెట్టాలని..! మరింత మందికి చేయూతనివ్వాలని! వచ్చే ఏడాది ఆరంభంలోనే దానికి శ్రీకారం చుట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ అమ్మాయి ఉత్సాహం ఎంతో మంది ఔత్సాహికులకు స్ఫూర్తి కదూ!

• హనుమా

కుక్కలతో సంభాషించొచ్చు!

కుక్కల అరుపులకు అర్థాలు తెలిస్తే వాటిని పెంచటం తేలికవుతుంది. ఇలాంటి వెసులుబాటు త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ఆధారంగా కుక్కల అరుపులు, వాటి ముఖ కవళికలను బట్టి ఆ భాషను ఇంగ్లీషులోకి అనువదించే లాంగ్వేజ్ ట్రాన్స్‌లేటర్‌ను రూపొందించే పనిలో ఉన్నారు శాస్త్రవేత్తలు. జంతువుల ప్రవర్తనలో అనుభవజ్ఞుడు కాన్ స్లొకోబోడ్చికాఫ్ శాస్త్రవేత్తల బృందంలో ఒకరు. మరో పదేళ్లలో అందరికీ అంబాటులోకి తేబోయే తన ట్రాన్స్‌లేటర్ సహాయంతో కుక్కలు, మనుషుల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని అంటున్నాడీయన. ఎలాంటి ఇబ్బందీ లేకుండా కుక్కలు, మనుషులు సంభాషించుకునేందుకు వీలుండే ట్రాన్స్‌లేటర్ తయారీ కోసం నార్తర్న్ ఆరిజోనాకు చెందిన ఈ శాస్త్రవేత్త కుక్కల ఏడుపులు, అరుపులు, ఊళలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ సహాయంతో విశ్లేషించి అవి సంభాషించుకునే విధానాన్ని అధ్యయనం చేశాడు. ఇలా తాను తయారు చేయబోయే పరికరం వల్ల కుక్కలు తోక ఊపినా, మొరిగినా అసలు అర్థాన్ని తేలికగా కనిపెట్టే వీలుందంటున్నాడు.



నందమూరి తారకరామారావు... ఆచంద్రతారార్కం తెలుగు ప్రజల గుండెల్లో విరాజిల్లే ఆరాధ్యమూర్తి...

వెండితెర చరిత్రలో అజరామరమైన ఆయన నటనా ప్రస్థానం మనందరికీ తెలుసు. ఆ యుగపురుషుడి రాజకీయ జీవితం అందరికీ ఎరుకే. కానీ ఎన్టీఆర్ స్వయంగా ఓ పెళ్లికి పౌరోహిత్యం వహించారన్న సంగతి అతి తక్కువమందికి మాత్రమే తెలిసిన విషయం. అదీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న సమయంలో పెళ్లి పెద్దగా వ్యవహరించడం విశేషం. ఆయన పౌరహిత్యంలో ఒక్కటైన అనాటి వధూవరులు నాగభైరవ వీరబాబు, పద్మజ దంపతులు. నేడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అరుదైన ఆ సంఘటన గురించిన విశేషాలివి..!

పురోహిత రాముడు



జ్ఞాపకం



జూలై 7, 1988... ఉదయం 6గంటల 40 నిమిషాలకు వివాహ ముహూర్తం... ఒంగోలు పట్టణం రాంనగర్‌లోని టొబాకో సంస్థ ప్రాంగణంలో కళ్యాణ వేదిక. ఆ ప్రదేశమంతా పది వేల మంది జనాభాతో కిక్కిరిసిపోయి ఉంది. ఆ క్షణం అందరి కళ్లు ఓ వ్యక్తి కోసం ఎదురుచూస్తున్నాయి. వారంతా వధూవరుల బంధుమిత్రులు కారు. ఆ పెళ్లికి అతిథిగా హాజరవుతున్న తమ ప్రియతమ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావును కనులారా చూసిపోదామని అక్కడికి విచ్చేసిన జనవాహిని. ముహూర్తం సమయం ఆసన్నమైంది. అన్నగారు వివాహ మండపంలోకి అడుగుపెట్టారు. వధూవరులను ఆశీర్వదించడానికి హాజరైన ఎన్టీఆర్ "కవి గారూ" అంటూ నాగభైరవ కోటేశ్వరరావు (పెళ్లికొడుకు తండ్రి)ని దగ్గరకు పిలిచి చెవిలో ఏదో చెప్పారు.

అంతే... అక్కడ సీన్ మొత్తం మారింది...

అప్పటిదాకా వేదికపై ఉన్న పురోహితుడు వేదిక దిగాడు. ఆయన స్థానంలో ఎన్టీఆర్ ఆశీనులయ్యారు. అక్కడున్నవారంతా ఒక్కసారిగా షాకయ్యారు. సర్వత్రా ఏం జరగబోతోందనే ఉత్కంఠ. ఎన్టీఆర్ మైక్ అందుకున్నారు. "సంస్కృతంలో ఉన్న వివాహ మంత్రాల అర్థం వీరికి తెలీదు. భార్యాభర్తల అన్యోన్యత, దాంపత్యం గురించి వివరించే ఆ మంత్రాల పరమార్థాన్ని మనకు అర్థమైన తెలుగులో చెప్పి ఈ పెళ్లి నేనే జరిపిస్తాను" అన్నారు.

కవిరాజు 'వివాహ విధి'

త్రిపురనేని రామస్వామి చౌదరి రచించిన 'వివాహ విధి' గ్రంథం ఆధారంగా ఎన్టీఆర్ వివాహ మంత్రాల అర్థాన్ని వివరిస్తూ, విపులీకరిస్తూ వధూవరులతో ప్రమాణాలు చేయించారు. సప్తపది, జీలుకర బెల్లం, మంగళసూత్రధారణ పవిత్రను, పరమార్థాన్ని వివరించి పెళ్లితంతు జరిపారు. అనంతరం వేదిక కింద ఉన్న అతిథులంతా అక్షితలను వధూవరులపైకి విసురుతున్నారు. అప్పుడు "మనమంతా అక్షింతలు అంటాం. కానీ అక్షితలు అనాలి. వాటిని వధూవరులపై దయచేసి అలా విసరకండి. ఒక్కొక్కరుగా వచ్చి నిండు మనస్సుతో నవ దంపతులను ఆశీర్వదించండి.!" అని సూచించారు. ఎన్టీఆర్ 45 నిమిషాల పాటు మండపంపై ఆశీనులై కళ్యాణ క్రతువులోని ప్రతి ఘట్టాన్ని, దానివెనుకున్న పరమార్థాన్ని వివరిస్తూ పౌరహిత్యం చేశారు.

ఆ సమయంలో 'ఆంధ్రజ్యోతి' ఒంగోలు పాత్రికేయుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఏవీఎస్ (తర్వాత హాస్యనటుడుగా గుర్తింపు పొందారు)ఆ వార్తను రాశారు.

ఆ తర్వాత ఎన్టీఆర్‌ని ఆయన సన్నిహితులు చాలా మంది పెళ్లి పెద్దగా హాజరవ్వాల్సిందిగా విన్నవిస్తే "కవిగారిపై నాకున్న అభిమానంతో వారి కుమారుడి వివాహానికి పౌరోహిత్యం చేశాను. ఆ అవకాశం వారికి మాత్రమే సొంతం" అని అన్నట్లు 'నందమూరితో నా అనుభవాలు' పుస్తకంలో నాగభైరవ కోటేశ్వరరావు రాశారు.

• కె. వెంకటేశ్

ఆ గంట ఏం జరిగిందో గుర్తులేదు..!

ఎన్టీఆర్ తన వివాహానికి స్వయంగా పౌరహిత్యం చేసి 30 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఆ విశేషాలను నాగభైరవ వీరబాబు గుర్తుచేసుకున్నారు. "మా నాన్న నాగభైరవ కోటేశ్వరరావు 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' సినిమాకు మాటల రచయితగా పనిచేశారు. ఆ సమయంలో ఎన్టీఆర్‌తో 60 రోజులు కలిసి ఉన్నారు కూడా. సాహిత్యాభిలాషి, తెలుగు భాషా ప్రేమికుడైన ఎన్టీఆర్ మా నాన్నను ప్రేమగా 'కవిగారు' అని పిలిచేవారు. ఆయనపై ఉన్న ఆత్మీయతతో ఆహ్వానించగానే నా పెళ్లికి విచ్చేశారు. అప్పుడు మా జిల్లా కలెక్టరుగా డా. జయప్రకాశ్ నారాయణ ఉన్నారు. ఎన్టీఆర్‌ను దగ్గరి నుంచి చూస్తే చాలనుకునేవాళ్లం. అలాంటిది ఆయనే స్వయంగా నా పెళ్లి జరిపిస్తుండటంతో ఆ సమయంలో ఏదో తెలియని భావన నాలో కలిగింది. ఆ తన్మయత్వంలో గంటసేపు ఏం జరిగిందో కూడా గుర్తులేదు (నవ్వులు..)" అన్నారాయన. ఆ రోజు సంఘటనను వీరబాబు సతీమణి పద్మజ గుర్తు చేసుకుంటూ "అప్పుడు నాకు 19 ఏళ్లు. కళ్యాణ మంటపం మీద మేమిద్దరం, తాతయ్య, ఎన్టీఆర్... అంతే. ఇంకెవ్వరినీ అనుమతించలేదు. వివాహవ్యవస్థ ఔన్నత్యాన్ని, సప్తపది, తాళి పరమార్థాన్ని అచ్చమైన తెలుగులో వివరించారాయన. మా చేత పెళ్లి ప్రమాణాలు చేయించారు. 'ఆ! మేలగాళ్లు కానివ్వండి.!" అంటూ ఆయనే స్వయంగా బాజాభజంత్రీలను పురమాయించారు. ఎన్టీఆర్ గారు పెళ్లి మంత్రాలన్నింటినీ కంఠతా ఆలపించడం విశేషం. ఆయన పురోహితుడుగా వ్యవహరించిన తొలి, తుది పెళ్లి మాదే కావడం మాకు దక్కిన అదృష్టం" అన్నారామె.



బ్యూటీ కేర్

చలిలో అందం... ఆనందం!

చలికాలంలోనే చర్మం అధికంగా తేమను కోల్పోతుంది. ఏకంగా అది 25 శాతం వరకూ ఉంటుందని నిపుణులు అంటున్నారు. మరి చర్మాన్ని ఎలా కాపాడుకోవాలి...

మోయిస్చరైజర్ తప్పనిసరి!

మేలైన మోయిస్చరైజర్ కొంచెం ఖరీదుగా ఉండచ్చు. అందుకే సహజమైన వాటిని వాడుకోవచ్చు. వెన్న, ఆలివ్ నూనె, కొబ్బరి నూనె, పాలు, తేనె వంటి వి ఉపయోగించాలి.


సహజత్వమే అందం!

ఈ కాలంలో స్క్రబ్ చేస్తే చర్మం మరింత ఇరిటేట్ అవుతుంది. వాటిని ఇంట్లోనే తయారు చేసుకోండి. అరటిపండు గుజ్జులో రెండు స్పూన్ల తేనె, ఓట్స్ కలిపి మొహానికి రాసుకోండి.

కనువిందు చేసే ప్రకృతి సంపద, ఆహ్లాదపరిచే నగరాలు, అబ్బురపరిచే చారిత్రక కట్టడాలు... కలకాలం మరపురాని యాత్రానుభవాన్ని కలిగించే విదేశీ గమ్యాల్లో ఐరోపా దేశాల ప్రత్యేకతే వేరు. ఒకప్పుడు సంపన్నులు మాత్రమే ఆలోచించగలిగే యూరప్ ట్రిప్స్ విమానయాన, ఆతిథ్య రంగాలు అందిస్తున్న రాయితీలతో ఇప్పుడు సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చేశాయి. కేవలం లక్ష రూపాయల కన్నా తక్కువ ఖర్చుతో ఒక వ్యక్తి యూరప్‌లోని ఆకర్షణీయమైన ప్రదేశాల్ని సందర్శించే విధంగా ప్యాకేజీల్ని కూడా వివిధ సంస్థలు ఆఫర్ చేస్తున్నాయి. రానున్న వేసవిలో, ఆ తరువాత మీరు ప్లాన్ చేసుకోవడానికి అనువైన కొన్ని ప్యాకేజీల వివరాలు మీ కోసం...

బడ్జెట్ టూర్

లక్షలో... యూరప్ చలో!



సింప్లీ ప్యారిస్

ఎప్పుడు?: ఇది పర్సనలైజ్డ్ టూర్. ప్రయాణ తేదీల్ని మీరు నిర్ణయించుకోవచ్చు

ఎక్కడి నుంచి?: ముంబయి, ఢిల్లీ, బెంగళూరు

ఎప్పుడు?: ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకూ

ఎన్ని రోజులు?: అయిదు రాత్రులు, ఆరు పగళ్ళు (ప్యారిస్‌లో)

ప్యాకేజీ: రూ. 91,308

ఆఫర్ చేస్తున్న సంస్థ: థామస్ కుక్

(ఇది వ్యక్తిగతంగా నిర్ణయించుకొనే టూర్ కాబట్టి ప్యాకేజీల్లో మార్పుచేర్పులను బట్టి ఛార్జీలు ఉంటాయి)

స్పానిష్ డిలైట్ 2018



ఎక్కడికి?: స్పెయిన్

ఎక్కడి నుంచి?: న్యూఢిల్లీ (ఇతర ప్రాంతాల నుంచి ప్రయాణాలకు ధరల్లో మార్పు ఉంటుంది)

ఎప్పుడు?: ఈ ఏడాది మే నుంచి సెప్టెంబర్ వరకూ

ఎన్ని రోజులు?: ఏడు రాత్రులు, ఎనిమిది పగళ్ళు (మ్యాడ్రిడ్ రెండు రాత్రులు, వాలెన్సియా ఒక రాత్రి, బార్సిలోనా మూడు రాత్రులు, జరగోజా ఒక రాత్రి)

ప్యాకేజీ: రూ. 84,990 (ట్విన్ షేరింగ్ బేసిస్ మీద) (ఇది గ్రూప్ టూర్)

ఆఫర్ చేస్తున్న సంస్థ: మేక్ మైట్రిప్ డాట్‌కామ్

ఇదే ప్యాకేజీని ఈ ఏడాది మార్చి వరకూ స్పానిష్ డిలైట్ 2017 పేరిట రూ. 82,990కి ఈ సంస్థ అందిస్తోంది.

తూర్పు యూరప్ ధమాకా



సందర్శించే దేశాలు: ఆస్ట్రియా, హంగేరీ, చెక్ రిపబ్లిక్

ఎన్ని రోజులు?: ఆరు రాత్రులు, ఏడు పగళ్ళు (వియన్నా, బుడాపెస్ట్, పెరుగ్వేలలో తలో రెండు రోజులు)

ఎప్పుడు?: వివరాలు ట్రావెల్ సంస్థ ద్వారా తెలుసుకోవచ్చు.

ఎక్కడి నుంచి?: ముంబయి, ఢిల్లీ

ప్యాకేజీ: రూ. 83,378 (ఇది గ్రూప్ ప్యాకేజీ)

ఆఫర్ చేస్తున్న సంస్థ: థామస్ కుక్

ఈ టూర్లు ముంబయి, ఢిల్లీతో పాటు, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, కోల్‌కతా, కొచ్చిన్‌ల నుంచి కూడా బయలుదేరుతాయి.

జ్యూయల్స్ ఆఫ్ ఈస్ట్రన్ యూరప్

ఎక్కడికి?: స్లొవేకియా, హంగేరీ, చెక్ రిపబ్లిక్, ఆస్ట్రియా

ఎక్కడి నుంచి?: ఢిల్లీ (ఇతర ప్రాంతాల నుంచి ప్రయాణాలకు ధరల్లో మార్పు ఉంటుంది)

ఎప్పుడు?: వివరాలు ట్రావెల్ సంస్థ ద్వారా తెలుసుకోవచ్చు.

ఎన్ని రోజులు?: ఏడు రాత్రులు, ఎనిమిది పగళ్ళు (బ్రాటిస్లావా ఒక రాత్రి, బుడాపెస్ట్ రెండు రాత్రులు, పెరుగ్వే రెండు రాత్రులు, వియన్నా రెండు రాత్రులు)

ప్యాకేజీ: రూ. 92,990 (ట్విన్ షేరింగ్ బేసిస్ మీద) (ఇది గ్రూప్ టూర్)

ఆఫర్ చేస్తున్న సంస్థ: మేక్ మైట్రిప్ డాట్‌కామ్



బాల్టిక్ క్యాపిటల్స్



ఎప్పుడు?: ఏప్రిల్ నుంచి ఆగస్ట్ వరకూ

ఎక్కడికి?: ట్యాలిన్ (ఎస్టోనియా), రీగా (లాట్వియా), విల్నియస్ (లిథువేనియా)

ఎన్ని రోజులు?: ఆరు రాత్రులు (ఒక్కో నగరంలో తలో రెండు రోజులు), ఏడు పగళ్ళు

ఎక్కడి నుంచి?: ఢిల్లీ

ప్యాకేజీ: రూ. 92,990 (ఇది గ్రూప్ టూర్)

ఆఫర్ చేస్తున్న సంస్థ: యాత్ర డాట్‌కామ్

స్విస్ ప్యారిస్ డిలైట్ 2018



ఎక్కడికి?: ఫ్రాన్స్, స్విట్జర్లాండ్

ఎక్కడి నుంచి?: ఢిల్లీ (ఇతర ప్రాంతాల నుంచి ప్రయాణాలకు ధరల్లో మార్పు ఉంటుంది)

ఎప్పుడు?: వివరాలు ట్రావెల్ సంస్థ ద్వారా తెలుసుకోవచ్చు.

ఎన్ని రోజులు?: ఆరు రాత్రులు, ఏడు పగళ్ళు (ప్యారిస్‌లో మూడు రాత్రులు, అడెల్‌బొడెన్‌లో రెండు రాత్రులు, జ్యూరిచ్‌లో ఒక రాత్రి)

ప్యాకేజీ: రూ. 94,990 (ట్విన్ షేరింగ్ బేసిస్ మీద) (ఇది గ్రూప్ టూర్)

ఆఫర్ చేస్తున్న సంస్థ: మేక్ మైట్రిప్ డాట్‌కామ్

విమాన ఛార్జీలు కలిపి ఉన్న కొన్ని ప్యాకేజీలు ఇవి. ఇవన్నీ స్టాండర్డ్ కేటగిరీ ప్యాకేజీలు. వసతి, భోజనం, వెళ్ళే ప్రాంతాల్లో లోకల్ సైట్ సీయింగ్ తదితరాలకు అయ్యే ఖర్చుల్లాంటివి ప్యాకేజీలు, సంస్థలను బట్టి మారుతూ ఉంటాయి. గ్రూప్ టూర్ల తేదీలు ముందే నిర్ణయించి ఉంటాయి. పైన పేర్కొన్నవే కాకుండా ఇంకా పలు సంస్థలు కూడా తక్కువ బడ్జెట్‌లో విదేశీ ప్యాకేజీలు అందిస్తున్నాయి. ఛార్జీల్లో, సందర్శించే ప్రదేశాల్లో మార్పులు చోటుచేసుకోవచ్చు.

ట్రావెల్ గైడ్



బుక్స్.. మ్యూజిక్.. అండ్ ఫన్

జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్, రాజస్థాన్

ఎక్కడ?: రాజస్థాన్‌లోని జైపూర్‌లో

ఎప్పుడు?: ఈనెల 24 నుంచి 29 వరకూ

ఎలా వెళ్ళాలి?: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాల నుంచి జైపూర్‌కు రైలు సౌకర్యం ఉంది. జైపూర్‌లో విమానాశ్రయం ఉంది.

ప్రత్యేకతలేమిటి?: భూమి మీద అతి పెద్ద ఉచిత సాహిత్య వేడుకగా గుర్తింపు పొందిన జైపూర్ బుక్ ఫెస్టివల్‌ను ప్రతి సంవత్సరం కనీసం లక్ష మంది వరకూ సందర్శిస్తారు. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి, ముఖ్యంగా ఈశాన్య ఆసియా నుంచి రచయితలు, రచనారంగ మేధావులు, ప్రచురణకర్తలు, సాహిత్యాభిమానులు ఎంతగానో ఎదురుచూసే ఉత్సవం ఇది. నోబెల్ బహుమతి గ్రహీతల నుంచీ వర్ధమాన రచయితల వరకూ ఎలాంటి భేషజాలూ లేకుండా కలిసిపోతారు. సాహితీ ప్రసంగాలు, చర్చలు, రచనా పఠనాలు ఉత్సాహంగా, ఆలోచనలు రేకెత్తించేలా సాగుతాయి.

కొత్తది గురూ!

ఫాలో ఫాలో యు!

రోబో కార్ల గురించి మీరు వినే ఉంటారు. అది ఇప్పుడు లేటెస్ట్ ట్రెండ్ అని మీ ఫీలింగ్ అయితే వెంటనే మీ మనసులోంచి తుడిచేయండి. ఎందుకంటే ఈ ఏడాదిలోనే రోబో సూట్‌కేసులు కూడా వచ్చేస్తున్నాయి. 'ఐ వాంటు... ఫాలో ఫాలో ఫాలో యూ' అంటూ మీ వెనకే తిరిగేస్తూ ఉంటాయి. ఆశ్చర్యపోతున్నారా? అయితే క్యాలిఫోర్నియాకు చెందిన ట్రావెల్ మేట్, చైనాకు చెందిన ఫార్వార్డ్ అనే సంస్థలు రూపొందించిన ఈ రోబో సూట్‌కేసుల గురించి మీకు తెలియాల్సిందే! అమెరికాలోని లాస్‌వెగాస్‌లో ఇటీవల జరిగిన ఓ ఎలక్ట్రానిక్స్ షోలో వీటిని ప్రదర్శించారు సదరు సంస్థలు ప్రతినిధులు. ఇంతకీ, ఈ రోబో సూట్‌కేసులో ప్రత్యేకతలు ఏముంటాయనుకుంటున్నారా? మొదటగా స్మార్ట్‌ఫోన్‌లోని యాప్‌తో దీన్ని ఈ సూట్‌కేసును కనెక్ట్ చేయాలి. ఆ తర్వాత అది కుక్కపిల్లలా మీ వెన్నంటే నడుస్తుంది. దీని గరిష్ఠ వేగం 11 కి.మీ. ఇక 'ఫార్వార్డ్ ఎక్స్' అనే మరో సంస్థ అయితే మరో అడుగు ముందుకు వేసి స్మార్ట్‌ఫోన్ అవసరమే లేని సూట్‌కేసును తయారు చేసింది. ఫేషియల్ రికగ్నిషన్ ఉంటే సరిపోతుంది. కొద్ది నెలల్లోనే మన ముందుకు రానున్న ఈ రోబో సూట్‌కేసుల ధర సుమారు 1100 డాలర్లు ఉండచ్చని సంస్థ ప్రతినిధుల అంచనా వేస్తున్నారు.



డైలీ సుడోకు - 80

		3	8				9	
			3	4				7
					6	3		
1						5	7	2
	3	2				9	8	
7	9	5						6
		1	2					
5				6	1			
	6				5	1		


ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్ళు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 79 సమాధానం



వెండితెరపై తారకరాముని జీవితగాథ



నేడు యన్టీఆర్ 22వ వర్ధంతి

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, అనితరసాధ్యమైన రాజకీయచరిత్ర సృష్టించిన ఘనుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు. ఆయన జీవితగాథ ఆధారంగా త్వరలో ఓ చిత్రం రానుందన్న విషయం అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. యన్టీఆర్ పాత్రను ఆయన నటవారసుడు, నటసింహ బాలకృష్ణ ధరించనుండడంతో ఆ ఆసక్తి ఒకటికి రెండింతలైంది. జనం మనిషైన యన్టీఆర్ జీవితం తెలుగువారికి తెరచిన పుస్తకం. అందులోని ప్రతి అధ్యాయం స్మరణీయమే. కోట్లాది ప్రజలకు ఆరాధ్యదైవంగా వెలిగిన ఒక సమకాలీన సుప్రసిద్ధుడి జీవిత గాథ ఎప్పుడైనా కత్తి మీద సామే! ఈ కత్తి మీద సాముకు సిద్ధమైనవారి సాహసం అభినందించాల్సిన విషయం!

నటునిగా ఎవరెస్ట్

నటునిగా యన్టీఆర్ ఓ ఎవరెస్ట్ శిఖరం. సినిమా గాథల్లోని అన్ని అంశాలనూ ఆయన అభినయం స్పృశించింది. పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘికాల్లో యన్టీఆర్ అభినయవైభవానికి సరితూగగల నటజీవితం మరొకరికి లేదనే చెప్పాలి. ఏటా పది సినిమాల నిర్మాణం జరుపుకొనే స్థాయి నుంచి సగటున వంద చిత్రాల నిర్మాణ స్థాయికి ఎదిగే క్రమంలో తెలుగు సినిమా పరిశ్రమకు ఒక మూలస్తంభంగా నిలిచిన నటుడు, నిర్మాత, దర్శకుడు, స్టూడియో అధినేత యన్టీఆర్. ఆయన కన్నా ముందు, ఆ తరువాత కూడా ఎంతమంది అభినయమూర్తులు పురాణ పాత్రలు పోషించినా, అవి ఆయన స్థాయిలో అలరించలేకపోయాయి. పలు చారిత్రక పాత్రలకు సైతం నందమూరి తన నటనతో ప్రాణం పోసిన తీరు అనితర సాధ్యం. సాంఘికాల్లో ఆయన ప్రాణం పోసిన పాత్రలూ జనం మదిలో నేటికీ కదం తొక్కుతూనే ఉంటాయి.

రాజకీయ సంచలనం


యన్.టి.ఆర్. అన్న మూడక్షరాలు తెలుగువారి మదిలో శిలాక్షరాలు. ఆ మూడక్షరాల్లో ఏదో ప్రత్యేకమైన ఆకర్షణ. ఆ మూడక్షరాలే తెలుగు రాజకీయ చిత్ర పటాన్ని మార్చివేశాయి. ఆ మూడక్షరాలే జాతీయ రాజకీయాల్లోనూ సంచలనం సృష్టించాయి. అందుకే, యన్టీఆర్ రాజకీయ జీవితంలోని ఏ యే కోణాలు తెరపై ఆవిష్కృతమవుతాయి అన్న ఆసక్తి సైతం సర్వత్రా నెలకొంది. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని నినదించి, దానిని ఆచరించి చూపిన ఆధునిక సంస్కర్త యన్టీఆర్. పేదవాడి మండే కడుపుకు పట్టెడన్నం పెట్టడం కోసం ఆయన నెలకొల్పిన రెండు రూపాయలకు కిలోబియ్యం పథకం పేదవాడి ఆకలి తీర్చింది. ఆ పథకాన్ని యన్టీఆర్ ప్రకటించిన రోజుల్లో విమర్శించిన వారే, అదే పథకాన్ని ఆసరాగా తీసుకొని తరువాతి రోజుల్లో తమ రాజకీయ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకున్నారు. ఇక మండలాల రూపకల్పనకు దేశంలోనే ఆద్యుడు యన్టీఆర్. రాజకీయాల్లో తాను ప్రవేశపెట్టిన పలు సంస్కరణల వల్ల ఎదురుదెబ్బలు తగిలినా, వెనకాడకుండా ముందుకు వెళ్ళి, రాజకీయాల్లో తనదైన ముద్ర వేయడం యన్టీఆర్‌కే సాధ్యమైంది.

అందుకే అవసరం!

ఇలా చరిత మరవని ఘనతను సొంతం చేసుకున్నందు వల్లే యన్టీఆర్ జీవితగాథ నవతరాలకు, భావితరాలకు తెలిసేలా వెండితెరపై రావడం అత్యవసరం. నిజానికి యన్టీఆర్ జీవితగాథను తెరకెక్కించాలంటే కేవలం మూడు గంటల కాలవ్యవధి గల చిత్రం సరిపోదు. అయితే ముఖ్య సన్నివేశాలు, సంఘటనలు మాత్రం తీసుకొని, ఏర్చి కూర్చితే, యన్టీఆర్ బయోపిక్ మరింత జనరంజకమవుతుంది. ఏమైనా యన్టీఆర్ తెలుగువారి ఆస్తి. అందుకే, ఆ మహానటుడు, మహానాయకుడి జీవితగాథకు తెరరూపం ప్రపంచం నలుమూలల్లోని తెలుగువారు ఆనందించేలా, గర్వించేలా రూపొందాలి. యన్టీఆర్ జీవితగాథను తెరకెక్కించే ప్రయత్నంలో ఉన్న రూపశిల్పుల ప్రయాణం ఆ దిశలో సాగుతుందని ఆశించవచ్చు.

కర్టెసీ : **కొమ్మినేని వెంకటేశ్వరరావు**

మరిన్ని సినిమా వార్తలకు www.andhrajyothy.com చూడండి


ప్రజలే దేవుళ్ళు,
సమాజమే దేవాలయంగా జీవించిన
ఓ మహానుభావునికి ఇదే మా నివాళి...
NTR
ఎన్.టి.ఆర్
TEJA NANDAMURI BALAKRISHNA
SAI KORRAPATI VISHNU VARDHAN INDURI M.M. KEERAVANI

ఆంధ్రజ్యోతి
బిజినెస్
నిజామాబాద్ • గురువారం 18 జనవరి 2018
andhrajyothibusiness@gmail.com

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
310.77 ↑	88.10 ↑	15 ↑	330 ↑		
35081.82	10788.55	30225	39220	63.88	69.30

ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)

మార్కెట్ మరో చరిత్ర

35000 దాటిన సెన్సెక్స్.. నిఫ్టీ @ 10788



నిఫ్టీ టార్గెట్ 11800

ఎన్ఎస్ఇ ప్రధాన సూచీ నిఫ్టీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 2.15 శాతం ఆదాయాల వృద్ధితో 11800 పాయింట్లను చేరుతుందని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ అంచనా వేసింది. 2016-17లో నిఫ్టీ ఆదాయాల వృద్ధి 10.4 శాతం ఉండగా మార్చితో ముగియనున్న ఆర్థిక సంవత్సరంలో 13.5 శాతం ఉండవచ్చునని తెలిపింది. కొత్త ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధిరేటు 7.3 శాతం ఉండవచ్చని, తయారీ రంగం పికప్ పుంజుకోవడంతో ప్రైవేటు పెట్టుబడులు పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇవన్నీ స్టాక్ మార్కెట్ వృద్ధికి దోహదపడే అంశాలని ఆయన అన్నారు.

స్టాక్ మార్కెట్ సూచీలు కొత్త సంవత్సరంలో సరికొత్త శిఖరాలకు చేరాయి. కరెక్షన్ భయాల నడుమ కొనసాగుతున్న బుల్ స్వైర విహారంతో సెన్సెక్స్ బుధవారం 35000 మార్కును దాటి చరిత్ర సృష్టించింది. నిఫ్టీ ఆల్‌టైమ్ రికార్డు స్థాయి 10788 పాయింట్ల వద్ద ముగిసింది. బ్యాంకింగ్ షేర్లు దుమ్ము రేపాయి. ఎఫ్ఎంసిజి, ఐటి స్టాక్స్ చెలరేగిపోయాయి. మార్కెట్లో ఎటు చూసినా ఆశావాదమే తాండవిస్తోంది. బుల్‌రన్ పతాకస్థాయిలో ఉన్నట్టు మార్కెట్‌వర్గాలు చెబుతున్నాయి. గ్రెగ్జిట్, బ్రెగ్జిట్, నోట్ల రద్దు, జీఎస్‌టీ.. ప్రతికూలమని భావించిన ఏ పరిణామాన్నీ మార్కెట్ లెక్కలోకే తీసుకోవడం లేదు. 2018-19 వార్షిక బడ్జెట్ మరో రెండు వారాల్లో పార్లమెంట్ ముందుకు రానున్న నేపథ్యంలో ఈ ప్రీబడ్జెట్ జోష్ కొనసాగుతుందన్న ధీమా మార్కెట్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.



సెన్సెక్స్ చరిత్రలో మైలురాళ్లు

తేదీ	సెన్సెక్స్ ముగింపు
07-2-2006	10003
11-12-2007	20000
16-5-2014	25000
26-4-2015	30133
26-5-2017	31028
13-7-2017	32037
25-10-2017	33042
26-12-2017	34010
17-1-2018	35081

ముంబై : స్టాక్ మార్కెట్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నితాకాయి. కీలక సూచీలు బుధవారం రాకెట్‌లా దూసుకుపోయి సరికొత్త రికార్డు స్థాయిల్లో ముగిశాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 310 పాయింట్ల లాభంతో పాత రికార్డులను బద్దలు కొడుతూ కొత్త ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి 35081 పాయింట్ల వద్ద ముగిసింది. ద్రవ్యలోటుపై భయాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మార్కెట్ నిధుల సమీకరణ లక్ష్యాన్ని తగ్గించుకుంటున్నట్టుగా ప్రకటించడంతో మార్కెట్లో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి.

గతంలో 50 వేల కోట్ల రూపాయలు అదనపు నిధులను మార్కెట్ నుంచి సమీకరించనున్నట్టుగా ప్రకటించిన ప్రభుత్వం ఈ మొత్తాన్ని 20 వేల కోట్ల రూపాయలకు తగ్గించుకుంది. ఆర్థిక రంగం మెరుగ్గా ఉండటం వల్లనే ప్రభుత్వం అప్పు లక్ష్యాన్ని తగ్గించుకుంటున్న భావనతో మార్కెట్ ఉత్తేజపరిచింది. ఈ దెబ్బతో ఇన్వెస్టర్లు ఆపరేటర్లు ఎడాపెడా కొనుగోళ్లు జరిపారు. ప్రధానంగా బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్లు భారీ ఎత్తున జరిగాయి. గురువారం నాడు జరిగే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో మరికొన్ని సరుకులు సర్వీసులపై పన్ను రేట్లను తగ్గించవచ్చనే వార్తలు కూడా మార్కెట్‌ను ఉత్తేజపరిచాయి. ఈ పరిణామాలకు తోడుగా లిక్విడిటీ దండిగా ఉండటం, క్యూ 3 ఫలితాలు ఆశాజనకంగా ఉండటం కూడా మార్కెట్‌కు కలిసివచ్చాయి. ఇప్పుడందరూ 40 వేల టార్గెట్ గురించి మాట్లాడుతున్నారు.

- డిసెంబరు 26న 34000 మార్కును తాకిన సెన్సెక్స్ సరిగ్గా 17 ట్రేడింగ్ సెషన్స్‌లో 1000 పాయింట్ల లాభంతో 35000 పాయింట్ల స్థాయికి చేరింది. నిఫ్టీ ఇంట్రాడేలో కొత్త గరిష్ఠ స్థాయి 10803 పాయింట్లను తాకింది.
- ఎస్‌బిఐ, యాక్సిస్, ఐసిఐసిఐ బ్యాంక్, యస్ బ్యాంక్, బిఒబి మెరుపులు మెరిపించాయి. పిఎస్‌యు బ్యాంకుల సూచీ 4.2 శాతం పెరిగింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్ మాత్రం స్వల్పనష్టాలతో ముగిసాయి.
- ఎఫ్ఎంసిజి, క్యాపిటల్ గూడ్స్ షేర్లు భారీగా లాభపడ్డాయి. నిఫ్టీ 50 స్టాక్స్‌లో 38 లాభంతోనే క్లోజయ్యాయి.



స్టాక్ మార్కెట్ జోష్‌కు ఎనలిస్టులు చెబుతున్న కారణాలు..

- దేశ ఆర్థిక రంగంపై దేశ, విదేశీ ఇన్వెస్టర్లలో విశ్వాసం పాదుకోవడం
- గత నాలుగేళ్లలో ప్రభుత్వం తీసుకున్న కీలక సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఆర్థిక రంగంలో మళ్లీ పునరుత్తేజం మొదలైంది.
- ఇప్పటి వరకు వెలువడిన క్యూ3 ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. భవిష్యత్తులోనూ రాబడుల్లో వృద్ధి ఉంటుంది.
- ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ఆర్థిక రంగాన్ని మరింత బలోపేతం చేసే చర్యలు ఉంటాయి.

మార్కెట్లో ఎల్లెడలా ఆశావాదమే కనిపిస్తోంది. అందరూ కొత్త గరిష్ఠ స్థాయిల గురించే మాట్లాడుతున్నారు. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు భారీ ఎత్తున నిధులను మార్కెట్లోకి గుమ్మరిస్తున్నారు. అయితే వ్యక్తిగతంగా నేను మాత్రం, అప్రమత్తంగానే ఉండాలని భావిస్తున్నాను. ఈ దశలో కొత్త పొజిషన్స్ తీసుకోవాల్సిందిగా సిఫారసు చేయను

– నిఖిల్ కామత్, జిరోధా ఫౌండరల్ హెడ్

అంతర్లీన సెంటిమెంట్ ఆశాజనకంగానే ఉన్నప్పటికీ కీలకసూచీలు ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయిని చేరిన కారణంగా ఇప్పుడు జాగ్రత్తగానే వ్యవహరించాలి. క్యూ 3 ఫలితాలే కీలకం. విడిగా స్టాక్స్‌ను బట్టి మార్కెట్లో యాక్షన్ ఉంటుంది. మార్కెట్ భవిష్యత్ దిశను ఇదే నిర్ణయిస్తుంది.

జయంత్ మంగ్లిక్, రెలిగేర్ బ్రోకింగ్ ప్రెసిడెంట్

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,160	31,100	31,120	30,740	30,230
క్రితం ముగింపు	31,170	----	31,170	----	--
22 క్యారెట్లు	28,860	28,850	28,630	28,560	28,790
క్రితం ముగింపు	28,860	----	28,670	----	28,820
వెండి (కిలో)	40,200	40,400	40,200	40,200	42,400
క్రితం ముగింపు	40,500	----	40,100	----	42,400

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.60 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	402.00	చిత్తూరు	398.00
వరంగల్	404.00	చెన్నై	405.00
విజయవాడ	412.00	నమక్కల్	395.00
గోదావరి	412.00	బెంగళూరు	405.00
విశాఖపట్నం	412.00	ముంబై	447.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	85.00	విజయవాడ	85.00
కరీంనగర్	86.00	గుంటూరు	85.00
వరంగల్	85.00	ఒంగోలు	87.00
మహబూబ్‌నగర్	85.00	చిత్తూరు	77.00
కర్నూలు	85.00	నెల్లూరు	86.00
విశాఖపట్నం	77.00	అనంతపురం	82.00
గోదావరి	85.00		

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.29	67.59
పౌండ్	80.40	93.24
యూరో	71.50	82.92
ఆస్ట్రేలియా డాలర్	46.44	53.73
బహ్రెయిన్ దినార్	157.87	180.91
కువైట్ దినార్	176.16	219.52
ఒమని రియాల్	154.60	176.87
సౌదీ రియాల్	15.50	18.37
సింగపూర్ డాలర్	44.11	52.25
యుఎఇ దిరమ్	15.87	18.55

10800 పైన మరింత అప్‌ట్రెండ్

టెక్ వ్యూ

నిఫ్టీ మైనర్ కరెక్షన్‌లో ప్రారంభమై 10700 వరకు దిగజారినా ఈ స్థాయిలో రికవరీ సాధించి నిలకడగా పురోగమిస్తూ డే గరిష్ఠ స్థాయిలో క్లోజయింది. ట్రెండ్‌లో సానుకూలతకు ఇది సంకేతం. 10800 పాయింట్ల వద్ద మూడు రోజుల పాటు ఆటుపోట్లు, కన్సాలిడేషన్ అనంతరం మూడో ప్రయత్నంలో పటిష్ఠంగా ముగిసింది. టెక్నికల్‌గా ట్రెండ్ పాజిటివ్‌గానే ఉన్నా ఓవర్‌బాట్ స్థితిలోకి వచ్చింది.

గురువారం స్థాయిలివే...

నిరోధం : 10800 **మద్దతు :** 10700

- మరింత అప్‌ట్రెండ్ కోసం 10800 కన్నా పైన నిలదొక్కుకోవాలి. తదుపరి టార్గెట్ 11000.
- 10800 వద్ద విఫలమైతే మైనర్ అప్రమత్త సంకేతం ఇస్తుంది. స్వల్పకాలిక కన్సాలిడేషన్ ఏర్పడవచ్చు. కరెక్షన్‌లో పడితే ప్రధాన మద్దతు స్థాయి 10700 పాయింట్లు.
- బ్యాంక్ నిఫ్టీ మైనర్ పుల్‌బ్యాక్ రియాక్షన్‌లో 26000 వద్ద బ్రేకౌట్ సాధించింది. మానసిక అవధి 26500.

సూచన : గరిష్ఠ స్థాయిల్లో స్వల్పకాలిక ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలి.

■ వి.సుందర్ రాజా

ఆటుపోట్ల కదలికలు

ఆస్ట్రో వ్యూ

తిథి : మాఘ శుద్ధ విదియ **నక్షత్రం :** శ్రవణం

పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు, కుంభ, మిథున రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 10788.55 (+88.10) 10,788.55

ట్రెండ్ మార్పు వేళలు : 9.30, 11.40

ధోరణి : గ్రహగతులను బట్టి నిస్తేజంగా ప్రారంభమై 10.40 నుంచి 1.50 వరకు మెరుగ్గా ట్రేడవుతూ ఆ తర్వాత ముగింపు వరకు నిలకడ/నిస్తేజంగా మారే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం...

ఫ్యూచర్స్ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో షార్ట్ పొజిషన్లు తీసుకుని 10.40 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 10.45 తర్వాత ఎటిపి కన్నా పైకి వస్తే లాంగ్ పొజిషన్లు తీసుకుని 1.45 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయంలో క్లోజ్ చేసుకోవచ్చు.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు : 10830, 10865

మద్దతు స్థాయిలు : 10750, 10715

గమనిక: ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి www.thefinanciala strologer.blogspot.in

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు BSE

ADITYA SPIN. 10.01(10.5)362
AGRO TECH FO 720.6(761.6)11474
AISHWARYA TE 11.15(11.2)18883
ALPHAGEO (I) 926.3(942.9)6099
ALU FLUORIDE 132.7(132.55)10791
AMAR RAJA BA 850(854.85)29598
ANDHRA BANK 56.95(55.15)201808
ANDHRA CEMEN 13.99(13.77)219936
ANDHRA PETRO 63.1(60.1)85091
ANJANI PORTL 255.25(251.45)399
ASTRA MICRO 119.2(121.75)83074
AUROB.PHARMA 658.7(641.95)535100
AVANTEL LTD 526.05(526.5)12955
AVANTI FEEDS 2473.65(2506.95)10002
B.N.RATHI SE 46.95(48.75)16081
BALAJI AMINE 708(714.35)34169
BAMBINO AGRO 323(323.6)1125
BARTRONICSIN 14.93(14.93)20519
BHAGIRA.CHEM 336.55(345.05)1785
BHAGYA INL 47.45(47.55)8984
BHARATFIN 999.1(1003.65)13386
BNR UDYOG 30.7(31.2)1216
CAMBRIDGE 100.9(98.95)43582
CCHHL 17.45(17.25)57510
CCL PRODUCTS 293.35(297.35)11911
CELESTIAL 19.75(19.8)15518
CIL SECURITS 37(36.95)2149
COROM INTER 556.8(560.5)3999
CUBEX TUBING 28(28.2)4306
CYBERMATE 3.89(3.97)65392
CYIENT 589.5(582.35)5134
DANLAW TECH. 88.9(89.1)5817
DECAN CEMENT 623.2(619.7)230
DHAN ROTO SP 40.15(39.65)1767
DIAMONPOWER 20.45(20.75)92870
DIVI'S LAB. 1104.6(1093.55)31679
DIVYA.GRANIT 116(111.8)1503
DQ ENT 18.35(18.45)6813
DR.REDDY'S 2489.4(2461.7)47427
EMPEE SUGARS 5.06(5.28)14957
EVEREST ORG. 163.3(161.15)7192
FACOR ALLOYS 3.89(3.99)390480
FIRSTOBJ 15.5(15.7)1943
FOURTH GEN. 1.96(1.96)20
GATI LTD. 147.9(148.95)1554521
GAYATRI BIO 9.41(8.97)8995
GAYATRI PROJ 214.55(212.75)117595
GENNEX LAB 5.42(5.54)244346
GMR INFRASTR 24.1(22.5)16386853
GODAVARI DRU 39.5(40)2783
GOLDST INFRA 228.8(214)60572
GOLDSTONE EN 18.65(18.65)47646
GRANULES (I) 139.85(139.6)350947
GVK POWERINF 24.3(25.55)336623
HBL P SYS 67.85(68.45)227736
HERITGFOOD 808.55(821.85)4455
HIND.FLUROCA 14.75(14.05)7500
HINDUSTN BIO .52(.5)400
I.C.S.A. IND 6.11(6.43)40479
INCAP LTD. 116.9(113)4111
IPAPPM 381.1(375.65)40641
IVRCL LTD 6.3(6.44)421118
KAKATIYA CEM 404.55(401.95)13335
KALLAM SPG. 23.65(23.8)33234
KAVERI SEED 521.55(514.45)81991
KCP LTD 150.05(150.6)43400
KERNEX MICRO 63.2(60.2)172853
KNR CONST 310.7(313.2)8305
KREBS BIOCHM 152.2(147.3)2049
LANCO INFRA 2.23(2.34)13554803
LOKESH MACH 73.65(73.1)15924
LOTUS CHOC 38.1(34.65)4253
MADHUCON PRJ 34.75(35.5)44659
MOLD-TEK TEC 74.9(73.85)10931
MOSCHIP SEMI 42.55(41.25)193007
MSR INDIA 40.15(39.2)7621
N C L IND. 272.55(270)18740
NACLIND 59.8(58.1)76709
NATCO PHARM 1020.65(1018.1)23876
NCC 129.65(126.9)712903
NEHA INTER. 8.75(8.99)365013
NETTLINX LTD 91(96.25)29855
NEULAND LAB. 887.75(892.05)1945
NIHAR INFO 14.49(13.8)1513
NILE LTD. 961.4(948.7)5844
NTL 4.96(5.15)10926
OIL COUNTRY 57.75(58.75)35011
PADMALAYA TE 6.18(6.2)46266
PALRED 103.9(104)5626
PANYAM CEMEN 62.2(63.65)21222
PENNAR STEEL 66.95(68.35)241749
PFL INFOTECH 12.33(12.97)20752
PHYTOCHEM I. 74.15(72.35)23371
PITTI LAMIN. 98.35(99.6)25831
POKARNA LTD 230.6(231.4)18150
PRAJAY ENGS. 17.61(16.78)70053
PREMIER EXPL 454.85(450.75)4038
PRISM CEMENT 144.95(148.3)1108967
RAIN 440.95(419.85)947066
RAJ PACKAGIN 41.05(41.25)2482
REG.CERAMIC 8.4(8.45)6993
RESTILE CER. 8.87(8.94)10521
SAGAR CEM. 1044.2(1059.6)2353
SAMKRG PIST. 344.05(356.8)36895
SAMPRE NUTRI 84.4(82.45)6255
SANGHI IND. 129(130.15)65460
SATVAH.ISPAT 34.25(32.75)31700
SAVEN TECHNO 23.15(23.45)1071
SIBAR AUTO 13.28(12.65)2427
SMPL 1.74(1.83)89037
SMS PHARMACE 102.3(101.65)8753
SREE RAYALA 221.45(227.35)6566
STEEL EXCH 37.3(36.2)149695
SUJANA INDUS 1.22(1.27)855800
SURANATP 6.11(6.38)16420
SURYACHAKRA 1.7(1.68)304629
SURYAMBA SP 71.3(73)1128
SURYAVA SPIN 7.77(8.11)329
SURYLAK.COTT 101.05(102.1)23817
SUVEN LIFE S 204.15(199.35)64003
TAJ GVK HOTL 174.25(176.8)6811
TANLA 40.35(40.9)277715
TCI INDUS. 1004(1010)15
TRANSCORP IN 44.65(46.2)4161
TRANSGENE BI 2.62(2.6)12399
TRANSPORT CO 284(283.55)4705
USHER AGRO 8.74(8.7)22246
VICEROY HOTE 19.65(19.95)72893
VIJAY TEXTIL 57.4(55.15)48020
VIMTA LABS 176.3(174.65)11208
VIRAT CRANE 45.35(43.35)11213
VIRINCHI 135.25(136.65)125821
VISAKA IND. 795.55(788)18134
VISTA PHARMA 46.95(45.4)379458
VIVIMED LABS 101.75(101.9)132230
VST INDUS. 3126.7(3185)516
WATERBASE 334.9(342.55)294245
XLENERGY 4.69(4.93)16650
YBRANTDIGI 7.66(7.14)2241145
ZEN TECH 135.65(135.6)116498
ZENOTECH 48.85(49.7)18851

ఎన్ఎస్ఇ-500 NSE
షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 740.3(746.5)44036
AARTIIND 1112.4(1125.15)16516
ABAN 246(258.55)3753188
ABB 1548.5(1509.25)91330
ABFRL 167.7(169.2)413104
ABGSHIP 13.1(13.3)17881
ACC 1840.5(1850.25)179153
ADANIENT 204.55(194.6)9472531
ADANIPORTS 433.4(423.55)6715953
ADANIPOWER 40.75(42.25)28185993
ADANITRANS 231.1(223.9)1750126
AEGISCHEM 285.15(293.15)170709
AHLUCONT 385.1(386.85)7272
AIAENG 1582.15(1575.05)30441
AJANTPHARM 1530.7(1521.5)170156
AKZOINDIA 1883.5(1902.05)54280
ALBK 71.85(68.8)3438656
ALLCARGO 203.55(205.35)681399
ALOKTEXT 4.2(4.4)2222417
AMARAJABAT 850.6(856.85)393219
AMBUJACEM 277.15(277.85)2384660
AMTEKAUTO 27.95(28)233524
ANANTRAJ 75.85(77.5)2311693
ANDHRABANK 56.95(55.2)2749025
APARINDS 821.75(829.9)16885
APLLTD 549.25(539.3)50383
APOLLOHOSP 1125.7(1147.2)219833
APOLLOTYRE 273.85(271.7)2010538
ARVIND 458(460.15)1667369
ASHIANA 185.85(178.85)565627
ASHOKA 227.75(236)648335
ASHOKLEY 124.45(122.3)10469892
ASIANPAINT 1193.75(1188.75)506648
ASTRAL 841.35(830)29255
ASTRAZEN 1152.75(1168.15)9881
ATUL 2924.15(2988.7)13115
AUROPHARMA 657.25(641.1)2653386
AVANTIFEED 2478.85(2502.7)51485
AXISBANK 585.2(563.2)8453944
BAJAJ-AUTO 3194.15(3160.05)224799
BAJAJCORP 515.2(513.9)49999
BAJAJELEC 538.1(549.5)321299
BAJAJFINSV 4964.9(4956.8)140637
BAJAJHIND 15.25(15.4)4208801
BAJAJHLDNG 2770.55(2776.7)6300
BALKRISIND 1143.3(1154.65)167708
BALLARPUR 17.65(17.25)2707413
BALMLAWRIE 252.85(256.1)227477
BALRAMCHIN 131.25(130.55)1325436
BANKBARODA 165.2(156.95)17556659
BANKINDIA 164.7(156.9)5006454
BASF 2181.85(2207.95)9752
BATAINDIA 730.7(727.6)574960
BBTC 1636.9(1644)177340
BEML 1539.1(1531.75)300968
BERGEPAINT 257.95(260.95)648009
BFUTILITIE 536.6(523)1182586
BGRENERGY 142.85(143.55)128796
BHARATFIN 999(1003.4)360020
BHARATFORG 735.15(715.2)922960
BHARTIARTL 499.9(497.25)6150484
BHEL 99.9(99)12263755
BHUSANSTL 69.4(68.15)1635770
BIOCON 551.3(534.8)1362333
BIRLACORPN 1199.65(1183.8)26173
BLISSGVS 200.35(200.75)770462
BLUEDART 4735.8(4737.65)5997
BLUESTARCO 743.45(758.4)47184
BOMDYEING 267.35(266.1)6245524
BOSCHLTD 19954.25(19859)10905
BPCL 479.85(479.45)3397744
BRFL 90.2(92)287690
BRIGADE 304.4(309.5)37194
BRITANNIA 4749.8(4677.35)102842
CADILAHC 440.25(436.1)552311
CANBK 354.75(339.5)3628272
CAPF 789(785.2)3930323
CARERATING 1375.1(1391.1)61055
CASTEXTECH 6.55(6.55)448750
CASTROLIND 189.95(189.25)795601
CCL 293.95(298.2)125096
CEATLTD 1920.65(1905.4)389832
CENTRALBK 74.1(73.6)398230
CENTURYPLY 352.15(348.55)196527
CENTURYTEX 1416.45(1417.65)402964
CERA 3714.2(3734.6)2777
CESC 1137(1137.45)736224
CHAMBLFERT 155.55(152.6)399065
CHENNPETRO 446.65(453.1)704018
CHOLAFIN 1344.9(1332.8)145687
CIPLA 607.15(601.4)883340
CLNINDIA 638.75(617.75)193062
COALINDIA 290.95(291.6)4360706
COLPAL 1141.85(1131.15)216010
CONCOR 1429(1412.15)236691
COROMANDEL 555.2(563.05)124612
CORPBANK 40.05(39.4)259976
COX&KINGS 262.05(264)66800
CRISIL 1963.65(1956.65)15587
CUB 175.95(174.6)246275
CUMMINSIND 932.65(935.9)198038
CYIENT 590.2(582.6)116900
DABUR 358.9(358.4)1599096
DALMIABHA 3149.8(3123.15)53461
DBCORP 371.55(373)56895
DBREALTY 71.5(72.05)1269810
DCBBANK 193.35(193.85)1503055
DCMSHRIRAM 566.9(560)260038
DEEPAKFERT 395.3(401.9)198060
DELTACORP 332.15(328.6)4974738
DEN 133.45(131)3603562
DENABANK 25.6(25.4)2119431
DHANUKA 774.85(778.45)16673
DHFL 608.95(602.05)1950076
DISHTV 75.3(72.4)8255313
DIVISLAB 1107.55(1092.75)840913
DLF 262.6(257.55)7901148
DREDGECORP 771.25(783.5)455349
DRREDDY 2491.85(2468.7)381788
DYNAMATECH 2004.05(2012)3763
ECLERX 1525.3(1532.3)32822
EDELWEISS 274.4(273.9)6517688
EICHERMOT 28222.85(27891.2)47595
EIDPARRY 364.55(366.55)83715
EIHOTEL 205.55(216.15)379544
ELECTCAST 38.15(36.45)883960
ELGIEQUIP 298.65(298.1)31885
EMAMILTD 1236.65(1274.1)283175
ENGINERSIN 187.7(184.45)4800275
EROSMEDIA 233.55(229.7)1046230
ESCORTS 795.7(793.1)690471
ESSDEE 88.9(85.55)113501
ESSELPACK 296.4(294.45)23837
EVEREADY 449.1(447)248625
EXIDEIND 226.5(228.3)1962999
FCONSUMER 68.95(68.3)6536911
FDC 236.3(239.65)53015
FEDERALBNK 105.1(104.75)15158325
FINCABLES 717.85(713.1)25285
FINPIPE 645.3(654.4)51433
FLFL 369.15(369.15)53218
FORTIS 144.05(140.3)11180626
FSL 43.2(43.15)6335980
GAIL 480.55(478.4)3741888
GATI 147.55(149)11462254
GDL 244.4(241.75)99187
GEPIL 940.6(937.65)52502
GESHIP 438.55(438.15)76137
GET&D 419.3(426.2)38709
GILLETTE 6650.75(6683)4284
GLAXO 2486.35(2469.75)16956
GLENMARK 630.9(625.85)819868
GLOBOFFS 38.95(40.55)17108
GMDCLTD 157.15(158.3)257540
GMRINFRA 24.1(22.5)240175549
GODFRYPHLP 997.95(1014.4)150191
GODREJCP 999.35(1005.65)311895
GODREJIND 624.25(616.05)248152
GODREJPROP 831.5(786.25)239530
GPPL 154.7(158.65)1004310
GRANULES 140.35(139.6)2814920
GREAVESCOT 140.95(143.6)1130069
GREENPLY 379.75(379.9)47520
GRINDWELL 555.05(550.2)8842
GRUH 551.85(535.6)1762839
GSFC 158.6(155.5)3282097
GSKCONS 6523.25(6507.05)3651
GSPL 221.35(215.75)811230
GUJFLUORO 892.25(883.2)38566
GUJGASLTD 881.25(907.15)40026
GULFOILLUB 882.35(894.55)13853
GVKPIL 24.25(25.5)1667012
HATHWAY 43.8(45.7)6217343
HAVELLS 559.35(556.7)575557
HCC 38.15(39.1)23367127
HCL-INSYS 58.5(59.25)2881298
HCLTECH 952.85(949.25)2749461
HDFC 1858.35(1845.95)3622589
HDFCBANK 1890.5(1900.15)726374
HDIL 64.95(63.85)31707866
HEIDELBERG 170(173.2)522257
HEROMOTOCO 3566.85(3586.1)501484
HEXAWARE 357.75(357.75)1059478
HFCL 32.75(32.35)9623317
HIMATSEIDE 401.4(402)76483
HINDALCO 262.75(260.55)11037340
HINDCOPPER 91.55(90.55)3428566
HINDPETRO 420.3(410.4)3634549
HINDUNILVR 1371.2(1382)1409691
HINDZINC 323.15(315.45)933055
HMT 40.55(41.35)10612
HMVL 259.3(264.75)20457
HONAUT 17979.65(17944.15)643
HOTELEELA 22.3(22.35)452722
HSIL 491.25(474.4)226802
HTMEDIA 111.35(108)1183059
IBREALEST 240.75(241.85)8168833
IBULHSGFIN 1209.35(1204.9)2117550
ICICIBANK 343.25(334.1)43305353
ICRA 3980.1(3993.6)3225
IDBI 60.85(59.6)4145999
IDEA 103.5(102.8)10518549
IDFC 61.7(59.9)12312793
IFBIND 1430.6(1453.35)7505
IFCI 31.85(31.25)21432107
IGARASHI 854.6(860.25)6310
IIFL 701.15(710.05)84133
IL&FSTRANS 83.7(84.3)512629
INDHOTEL 148.65(144.55)2016950
INDIACEM 197.7(195.4)3763562
INDIANB 386.2(370)1240978
INDOCO 277.9(274.05)43562
INDUSINDBK 1657.45(1664.6)600044
INEOSSTYRO 1103.9(1088.55)8082
INFRATEL 366.1(367.95)2996802
INFY 1152.1(1122.85)13077044
INGERRAND 846.35(848.4)8039
INOXLEISUR 282.25(276.25)48702
INOXWIND 141.55(143.4)173073
INTELLECT 188.6(190)837345
IOB 23.15(22.95)666435
IOC 384.05(384.15)3946015
IPAPPM 380.85(375.35)125251
IPCALAB 584(574.15)244605
IRB 247.05(241.75)1629462
ITC 266.05(261.7)16375659
J&KBANK 77.75(78.05)1135027
JAGRAN 178.4(180.7)52229
JAICORPLTD 195.9(200.95)2279258
JBCHEPHARM 328.55(318.35)201834
JBFIND 209.35(217.65)103683
JCHAC 2652.2(2614.85)14975
JETAIRWAYS 821.3(790.35)3898154
JINDALPOLY 394.5(399.55)86999
JINDALSTEL 269.7(270.7)15100692
JISLJALEQS 141.3(138.5)11642978
JKCEMENT 1148.75(1139.35)13936
JKIL 335.05(326.5)75470
JKLAKSHMI 447.7(448.3)258630
JKTYRE 179.7(173.75)3086994
JMFINANCIL 165.8(163.7)911773
JPASSOCIAT 22.8(21.4)94244334
JPINFRATEC 17.4(18.3)12868147
JPPOWER 7.9(7.75)7135593
JSWENERGY 94.6(92)8938754
JSWHL 1795.15(1769.6)12422
JUBILANT 924.45(810.85)5468824
JUBLFOOD 1906.25(1899.55)657539
JUSTDIAL 635.45(637.7)4728910
JYOTHYLAB 362.45(369.35)808656
KALPATPOWR 485.35(495.45)98290
KANSAINER 542.9(551.3)243342
KEC 366.45(373.5)240556
KESORAMIND 157.25(157.6)754111
KIRLOSENG 377.15(375.1)84879
KITEX 304.45(301.6)104117
KOLTEPATIL 378.4(374.1)368883
KOTAKBANK 1027.1(1033.25)1603465
KPIT 201.35(201.65)2371745
KRBL 615.95(625.8)37038
KSCL 519.85(514.25)473542
KSK 17.3(18.2)111299
KTKBANK 162.25(153.45)8052335
KWALITY 104.05(103.95)874914
L&TFH 173.65(173.8)3828321
LAKSHVILAS 141.6(137.15)1685016
LAOPALA 664.6(674.6)56451
LAXMIMACH 6233.9(6288.35)3320
LICHSGFIN 558.1(553.7)1311018
LITL 2(1.95)4652066
LT 1353.35(1326.2)2724814
LUPIN 919.35(906.75)1479797
M&M 745.35(746.7)1940533
M&MFIN 485.3(480.75)929702
MAGMA 173.4(175)63843
MAHINDCIE 244.4(246.45)369559
MAHLIFE 526.1(526.05)96215
MANAPPURAM 119.5(118)6508060
MANPASAND 447.8(460.8)96961
MARICO 310.75(313.65)1510355
MARKSANS 45.55(45.4)6125852
MARUTI 9313.9(9322.05)390461
MAYURUNIQ 527.85(533.6)43837
MCDOWELL-N 3684.6(3693.5)838332
MCLEODRUSS 183.4(187.2)247513
MERCK 1534.55(1523.75)77211
MHRIL 374.55(377.5)39528
MINDACORP 214.8(208.5)662743
MINDTREE 624.85(619.75)686332
MMTC 66.4(66.05)1697650
MOIL 252.6(246.25)592301
MONSANTO 2569.75(2578.3)4069
MOTHERSUMI 384.1(377.8)1250957
MOTILALOFS 1468.55(1484.1)61141
MPHASIS 762.1(741.55)288810
MRF 70420.8(70284.55)4005
MRPL 128.55(129.95)1223608
MTNL 27.75(28.35)1903242
MUTHOOTFIN 432.25(438.6)992590
NATCOPHARM 1023.05(1024.6)251629
NATIONALUM 80.2(79.45)10540442
NAUKRI 1381.55(1404.75)27316
NAVKARCORP 201.15(203.55)528818
NCC 129.75(126.95)5419049
NETWORK18 57.5(56.85)1923392
NHPC 30.85(30.3)7243705
NIITTECH 706.05(708.85)759232
NITINFIRE 7.6(7.7)674904
NLCINDIA 107(106.1)790568
NMDC 149.45(148.35)4733945
NTPC 174.25(173.25)6330277
OBEROIRLTY 515(520.55)375437
OFSS 4096.2(4091.05)14596
OIL 380.2(378.6)452539
OMAXE 230.1(228.85)246989
ONGC 195.7(197.2)6306388
ORIENTBANK 123.4(117.15)3545315
ORIENTCEM 168.95(170.65)440586
ORISSAMINE 1970.25(1977.45)4083
PAGEIND 22222.65(22490.8)15498
PARSVNATH 27.5(27.85)197389
PCJEWELLER 587.05(576.9)5438361
PEL 2853.15(2799.25)512611
PERSISTENT 770.25(754.15)244373
PETRONET 234.6(238.65)4966807
PFC 122(121)4157893
PFIZER 2096.25(2028.5)40891
PFS 37.4(37.2)1248293
PGHH 9309.1(9374.3)1918
PHOENIXLTD 611.2(599.6)92290
PIDILITIND 896.5(900.25)549893
PIIND 987.5(993.95)78074
PNB 175.55(165.55)25299752
POLARIS 408.9(409.75)131087
POWERGRID 197.4(196.2)7319498
PRAJIND 117.1(117.55)1392269
PRESTIGE 320.7(337.75)352955
PRISMCEM 145.3(148.65)3967724
PTC 116.65(116.4)1205745
PUNJLLOYD 25(25.1)2516610
PURVA 156.4(156.8)657348
PVR 1474.3(1438.2)168643
RADICO 341.85(316.15)6013437
RAIN 441.3(419.45)6166140
RAJESHEXPO 848(852.15)429143
RALLIS 275.85(271.6)920711
RAMCOCEM 787.1(786)150117
RAMCOSYS 538.15(537.15)24692
RATNAMANI 1059.95(1063.6)11012
RAYMOND 1108.9(1092.85)331080
RCF 104.95(106.65)6096590
RCOM 32.35(31.2)111211776
RECLTD 155.45(153.95)3825383
REDINGTON 188.85(189.95)348412
RELAXO 650.55(664.3)12506
RELCAPITAL 566(578.15)7978743
RELIANCE 924.5(922.95)6036432
RELINFRA 543.95(536.5)3994984
RENUKA 16.1(16.15)2662629
REPCOHOME 672.75(665.5)100217
RIIL 583.2(587.95)626617
RKFORGE 825.25(832.1)7994
RNAVAL 54.15(53.35)10687524
ROLTA 74.35(75.3)1825080
RPOWER 52.3(51.2)27253834
RTNPOWER 7.85(7.65)14630358
RUCHISOYA 18.65(18.65)1204910
SADBHAV 416.35(413.5)182682
SADBHIN 146.2(141.6)413994
SAIL 96.5(94.3)11888951
SANOFI 4682.7(4710.25)2341
SBIN 307.1(296.15)26277307
SCHAEFFLER 5702.8(5700.6)936
SCHNEIDER 127.8(127.5)141724
SCI 92.95(93.15)666656
SHARDACROP 447.15(453.25)9446
SHILPAMED 585.95(594.05)47231
SHK 289.15(285.25)894037
SHOPERSTOP 522.55(525.55)94995
SHREECEM 18975(19104.25)13197
SHRIRAMCIT 2050.9(2068.45)9958
SIEMENS 1315.05(1291.55)233756
SIMPLEXINF 612(609.35)35260
SINTEX 24.25(24.65)4137751
SITINET 25.05(25)130053
SJVN 36.5(37.85)1191820
SKFINDIA 1850.15(1828)8819
SMLISUZU 885.6(888.35)16987
SNOWMAN 63.55(63.3)3199142
SOBHA 567.9(583)242467
SOMANYCERA 888.8(887.55)14467
SONATSOFTW 302.7(303.25)660268
SOUTHBANK 32.2(31.85)8950201
SPARC 508.8(507.65)240036
SREINFRA 102.55(101.25)2812828
SRF 1951.5(1959.15)268364
SRTRANSFIN 1505.1(1510.95)397757
STAR 802.4(806.9)269089
STCINDIA 169.95(170.2)10762
SUNDARMFIN 1987.85(1927.85)102018
SUNDRMFAST 556.8(561.6)96092
SUNPHARMA 583.75(577.7)4812606
SUNTV 1058.15(1079.15)986876
SUPREMEIND 1389.45(1338.95)81321
SUVEN 203.95(199.15)381455
SUZLON 15.35(15.25)47486615
SWANENERGY 221.45(211.75)1023214
SYMPHONY 1983.2(2004.7)76819
SYNDIBANK 79.95(74.8)8292433
SYNGENE 590.15(594.3)141053
TAKE 165.2(161.05)181227
TATACHEM 749.6(740.95)606200
TATACOFFEE 159.7(162.6)905470
TATACOMM 645.6(651.85)762166
TATAELXSI 1047.2(1045.75)531231
TATAGLOBAL 313.55(316.4)3742677
TATAMOTORS 422.95(421.9)10204447
TATAMTRDVR 245.05(243.7)3271455
TATAPOWER 93.2(93.65)11511446
TATASPONGE 1183.55(1175.6)770632
TATASTEEL 774(765.75)2988170
TBZ 140.05(144.05)754308
TCS 2888.95(2850.85)2140403
TECHM 554.9(557.65)1636201
TECHNO 397.65(394.45)39675
TEXRAIL 115.6(114.6)874159
THERMAX 1335.6(1304.35)164307
THOMASCOOK 254.1(263.55)603393
TIDEWATER 7269.3(7237.7)1571
TIMKEN 921.7(943.85)27006
TITAN 893.1(889.4)2553841
TNPL 461.3(455.25)67264
TORNTPHARM 1404.65(1400.8)41655
TORNTPOWER 291.45(281.55)1434468
TREEHOUSE 14.9(14.85)24897
TRIDENT 87.05(87.85)942175
TRITURBINE 134(134.1)162884
TTKPRESTIG 8522.2(7979.6)22380
TTML 7.55(7.85)1725866
TV18BRDCST 62.7(62.45)12365134
TVSMOTOR 730(722.55)578686
TVSSRICHAK 3613.65(3609.1)5278
TVTODAY 475.25(431.5)1522847
UBL 1131.15(1087.05)457964
UCOBANK 31.25(30.85)1226389
UFLEX 476.55(473.6)137284
ULTRACEMCO 4544.25(4545.1)325182
UNICHEMLAB 361.4(359.7)623536
UNIONBANK 140.5(136.35)4662669
UNITECH 9.4(8.55)92741552
UPL 780.75(766.85)1188663
VAIBHAVGBL 717.75(690)116376
VAKRANGEE 449.95(435.95)5094913
VEDL 334.9(330.15)9947827
VIDEOIND 23.5(23.8)2132514
VIJAYABANK 66.95(65.5)1745189
VINATIORGA 988.3(980.6)14745
VIPIND 375.55(360.75)667272
VOLTAS 628.25(623.05)1119332
VRLLOG 424.95(433.1)108776
VSTIND 3140(3169.5)23316
VTL 1407.9(1419.9)156033
WABAG 622.6(618.6)51629
WABCOINDIA 7337.55(7449.05)3556
WELCORP 185.15(172.5)1988863
WELSPUNIND 75.35(74.35)2953573
WHIRLPOOL 1496(1507.75)59767
WIPRO 325.7(331.95)3042506
WOCKPHARMA 931.55(903.85)2733610
WONDERLA 383.25(385.6)37497
ZEEL 593.1(613.4)8594970
ZEELEARN 46.85(46.5)1517035
ZENSARTECH 895.9(891.45)5691
ZYDUSWELL 1140.4(1105.85)9844

సాట్‌ను ఆశ్రయించిన ప్రైస్ వాటర్‌హౌస్

న్యూఢిల్లీ : సెబి నిషేధంపై అంతర్జాతీయ ఆడిటింగ్ సంస్థ ప్రైస్ వాటర్‌హౌస్ సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (సాట్)ను ఆశ్రయించింది. సత్యం అకౌంట్స్‌లో అవకతవకలపై ప్రైస్ వాటర్‌హౌస్ పాత్రను నిర్ధారిస్తూ సెబి ఇటీవల ఈ చర్య తీసుకుంది. ప్రైస్ వాటర్‌హౌస్‌తో పాటు దాని అనుబంధ సంస్థలలు కూడా దేశంలోని ఏ లిస్టెడ్ కంపెనీకి సంబంధించి ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకూడదని నిషేధం విధించింది. అంతేకాకుండా తప్పుడు ఆడిట్ ద్వారా పొందిన రూ.13 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. ఉద్దేశపూర్వకంగా చేయని పనికి సెబి తమపై నిషేధం వేటు వేసిందంటూ ప్రైస్ వాటర్‌హౌస్ సాట్‌ను ఆశ్రయించింది.

మార్కెట్లోకి సామ్‌సంగ్

గెలాక్సీ ఆన్7 ప్రైమ్

» ప్రారంభ ధర రూ.12,999



న్యూఢిల్లీ: దక్షిణ కొరియాకు చెందిన సామ్‌సంగ్.. దేశీయ మార్కెట్లోకి గెలాక్సీ ఆన్7 ప్రైమ్ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. ఇందులోని సామ్‌సంగ్ మాల్ ఫీచర్‌ను ఉయోగించుకొని యూజర్లు తమకు నచ్చిన వస్తువును ఫొటో తీసి దాని కోసం సామ్‌సంగ్ భాగస్వామ్య ఇ-కామర్స్ సైట్లలో సెర్చ్ చేయవచ్చు. ఇందుకోసం అమెజాన్, జబాంగ్, షాప్‌క్లూస్, టాటా క్లిక్‌తోపాటు పలు ఆన్‌లైన్ పోర్టళ్లతో సామ్‌సంగ్ జట్టుకట్టింది. ఎక్కువగా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే వినియోగదారులకు గెలాక్సీ ఆన్7 ప్రైమ్ సరైన ఫోన్ అని సామ్‌సంగ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సందీప్ సింగ్ అరోరా అన్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ అమెజాన్, సామ్‌సంగ్ వెబ్‌సైట్లలో మాత్రమే కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది. 5.5 అంగుళాల డిస్‌ప్లే, 1.6 గిగాహెర్జ్ ఎక్సినోస్ ఆక్టాకోర్ ప్రాసెసర్, 13 మెగాపిక్సెల్ రియర్, ఫ్రంట్ కెమెరాలు, 3,300ఎంఎహెచ్ బ్యాటరీతో ఈ మొబైల్‌ను తయారు చేశారు. 3జిబి ర్యామ్, 32జిబి అంతర్గత మెమరీతో కూడిన వేరియంట్ ధరను రూ.12,990గా నిర్ణయించారు. 4జిబి ర్యామ్, 64 జిబి అంతర్గత మెమరీ వేరియంట్ కోసం రూ.14,990 చెల్లించాల్సి ఉంటుంది.

రూ.2.5 కోట్ల త్రీడి ప్రింటర్

» భారత మార్కెట్లోకి ప్రవేశపెట్టిన హెచ్‌పి



న్యూఢిల్లీ: టెక్నాలజీ దిగ్గజం హెచ్‌పి.. భారత మార్కెట్లోకి త్రీడీ ప్రింటర్‌ను ప్రవేశపెట్టింది. ప్రి, పోస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, 3డి ప్రింటర్, తొలుత అవసరమైన ముడిసరుకులతోపాటుగా వచ్చే ఈ ప్రింటర్ ధర రూ.2.5 కోట్ల నుంచి మొదలవుతుందని సంస్థ తెలిపింది. మూడేళ్లపాటు ప్రింటర్ నిర్వహణ, సర్వీసింగ్ సేవలు కూడా ఈ ధరలో భాగమేనని హెచ్‌పి స్పష్టం చేసింది. ముఖ్యంగా వస్తు తయారీ, విద్య, రక్షణ రంగాలను లక్ష్యంగా చేసుకొని ఈ ప్రింటర్‌ను విడుదల చేసినట్టు హెచ్‌పి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సుమీర్ చంద్ర చెప్పారు. ప్రత్యేక భాగస్వాముల ద్వారా మల్టీ జెట్ ఫ్యూజన్ 3డి ప్రింటర్‌ను భారత్‌లో అందుబాటులోకి తెస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. అంతర్జాతీయ త్రీడీ ప్రింటింగ్ మార్కెట్ పరిమాణం 2023కల్లా 3,200 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకోవచ్చని పరిశ్రమ నివేదికలు అంచనా వేస్తున్నాయి.

మార్కెట్ బరిలో మిధాని, రైట్స్

పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యానికి మరింత చేరువ



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని మిశ్రధాతు నిగమ్ (మిధాని), భారతీయ రైల్వే అనుబంధ సంస్థ రైట్స్ పబ్లిక్ ఇష్యూ జారీకి అనుమతి కోరుతూ సెబికి దరఖాస్తులు చేశాయి. హైదరాబాద్ కేంద్రంగా పని చేసే రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని మిధాని దిగుమతి ప్రత్యామ్నాయ వ్యూహంలో భాగంగా ఆ రంగానికి అవసరం అయిన కీలకమైన లోహాలు ఉత్పత్తి చేస్తుంది. ఇటీవలే ఇరెడాలో వాటాల విక్రయం ముగించిన ప్రభుత్వం ఈ రెండు సంస్థల్లో వాటాల విక్రయాలను తెర పైకి తెచ్చింది. దీంతో ఈ ఏడాది పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం 72,500 కోట్ల రూపాయల సమీకరణకు ప్రభుత్వం మరింత చేరువవుతుందంటున్నారు. వీటిలో రైట్స్ సోమవారం, మిధాని మంగళవారం సెబికి దరఖాస్తులు అందించాయి. ఈ ఇష్యూల జారీతో రెండు సంస్థలు లిస్టింగ్ ప్రయోజనాలు పొందడంతో పాటు వాటి బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని, వాటాదారులకు లిక్విడిటీ ఏర్పడుతుందని అంటున్నారు.

- రైట్స్ సంస్థ ఇష్యూలో భాగంగా 2.4 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయిస్తుంది. కంపెనీలో 12 శాతం వాటాతో ఇది సమానం. ఈ ఇష్యూ ద్వారా 600 కోట్ల రూపాయలు సమకూరతాయని అంచనా. ఎలారా క్యాపిటల్ ఇండియా, ఐడిబిఐ క్యాపిటల్ మార్కెట్స్, ఐడిఎఫ్‌సి బ్యాంక్, ఎస్‌బిఐ క్యాపిటల్ మార్కెట్స్ ఇష్యూ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి.
- మిధాని ఇష్యూలో భాగంగా ప్రమోటర్లు 4,68,35,000 షేర్లను (25 శాతం వాటా) విక్రయిస్తారు. సెప్టెంబరు 30వ తేదీతో ముగిసిన అర్ధ సంవత్సరంలో మిధాని 220.66 కోట్ల రూపాయల ఆదాయంపై 27.3 కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించింది. ఎస్‌బిఐ క్యాపిటల్ మార్కెట్స్, ఐడిబిఐ క్యాపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్‌ను ఇష్యూ మేనేజర్లుగా నియమించారు.

పదేళ్లలో 10 లక్షల ఐటి ఉద్యోగాలు

ఐటికి అనుకూలంగా నవ్యాంధ్ర.. విశాఖ, అనంత, అమరావతి, తిరుపతిలో ఐటి కేంద్రాలు

» వచ్చే నెలలో

కొత్తగా స్టార్టప్ విధానం

» మంత్రి నారా లోకేశ్ ప్రకటన

అమరావతి(ఆంధ్రజ్యోతి): "హైటెక్ సిటీ నిర్మాణం తర్వాత దాని ప్రభావంతో పాతికేళ్లలో హైదరాబాద్‌లో ఆరు లక్షల ఉద్యోగాలు వచ్చాయి. నవ్యాంధ్రలో పదేళ్లలోనే పది లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం" అని ఆంధ్ర ప్రదేశ్ ఐటి శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. గుంటూరు జిల్లా మంగళగిరి ఎన్‌ఆర్‌టి ఐటి పార్కులో 13, పైకేర్ ఐటి కేంద్రంలో మూడు ఐటి కంపెనీలను ఆయన బుధవారం ప్రారంభించారు. అదే సమయంలో ఆన్‌లైన్ ద్వారా గుంటూరులో ఒక ఐటి కంపెనీ, గన్నవరం మేథా టవర్స్‌లో మరో ఐటి కంపెనీని ప్రారంభించారు. "హైదరాబాద్‌లో హైటెక్ సిటీని ఆనాడు రాళ్లురప్పల మధ్య ప్రారంభించారు. ఆ తర్వాత అదే సైబరాబాద్‌గా మారింది. ఇప్పుడు విశాఖపట్నం, అమరావతి, అనంతపురం జిల్లా, తిరుపతిల్లో... అలాంటి ఐటి కేంద్రాలు నాలుగింటిని ప్రారంభిస్తాం. ఒక్కో కేంద్రంలో 2.5 లక్షల చొప్పున పదేళ్లలో 10 లక్షల ఉద్యోగావకాశాలను కల్పిస్తాం" అని లోకేశ్ ప్రకటించారు. ఐటితోపాటు ఎలక్ట్రానిక్స్ రంగంలో కూడా ఎపి ముద్ర పడుతోందని లోకేశ్ తెలిపారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న ప్రతి పది సెల్‌ఫోన్లలో రెండు ఎపిలోనే తయారవుతున్నాయని చెప్పారు.



అమరావతి ఏంజెల్ నెట్‌వర్క్‌ను ప్రారంభిస్తున్న లోకేశ్

అమరావతికి ఇన్‌వెకాస్!

అమరావతిలో సెమీ కండక్టర్ల తయారీ సంస్థ ఇన్‌వెకాస్ ఏర్పాటు కానుంది. ప్రపంచంలోని సెమీ కండక్టర్ల తయారీ కంపెనీల్లో ఇన్‌వెకాస్ రెండో స్థానంలో ఉంది. ఈ కంపెనీలో మూడు వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఇన్‌వెకాస్‌కు అనుబంధంగా ఉండే వేద ఐఐటీ అమరావతిలో ఎంటెక్ కోర్సును ప్రారంభించనుంది. బాహుబలి చిత్రానికి గ్రాఫిక్స్‌ను అందించింది వేద ఐఐటీనే. బుధవారం మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఇన్‌వెకాస్ చైర్మన్ ఆంజనేయులు, ఎపిఎన్‌ఆర్‌టి సిఇఒ సాంబశివరావు మధ్య వేద ఐఐటీ ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందం కుదిరింది. ఇన్‌వెకాస్ చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ... భారత్‌కు సెమీ కండక్టర్ల తయారీ టెక్నాలజీ అవసరం అంటే హైదరాబాద్ వచ్చామన్నారు. ఆ తర్వాత లోకేశ్ ఫోన్ చేసి అమరావతికి రావాలని కోరడంతో ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు.

స్థానికంగానే శిక్షణ

అమరావతిలో ఇప్పటికి 15 శిక్షణ సంస్థలు ఏర్పాటయ్యాయి. ఐటీ కంపెనీల అవసరాల మేరకు ఉద్యోగార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఇవి తోడ్పడనున్నాయి. ఇక్కడ చదువుకున్న ఇంజనీరింగ్, ఇతర కోర్సుల విద్యార్థులు.. ఐటీ అంశాల్లో శిక్షణ కోసం అమీర్‌పేట వెళ్లడం అలవాటుగా మారిందని, ఇకపై ఆ అవసరం ఉండదని రాష్ట్ర ఐటీ శాఖ అధికారులు వ్యాఖ్యానించారు. అమీర్‌పేటలో శిక్షణ సంస్థలు పెట్టినవారిలో చాలామంది ఇక్కడివారేనని, అందులోని అత్యుత్తమ సంస్థలు, ఫ్యాకల్టీ ఇక్కడకు వచ్చేలా ఒప్పించామని ఆ వర్గాలు వివరించాయి.

స్టార్టప్‌ల కోసం రూ.100 కోట్ల నిధి

విజయవాడలో స్టార్టప్‌లకు సహాయ సహకారాలను అందించే టై- అమరావతి చాప్టర్, ఆంధ్రా ఏంజెల్స్‌ను మంత్రి లోకేశ్ బుధవారం విజయవాడలో ప్రారంభించారు. వచ్చేనెలలో స్టార్టప్ పాలసీని తీసుకొస్తామన్నారు. కొత్త ఆవిష్కరణలకు వేదికలైన స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.100 కోట్ల నిధిని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో కోటి మంది ఐటి వినియోగించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త లక్ష్యం నిర్దేశించారని తెలిపారు. కొత్త ఆవిష్కరణలు, కంపెనీలు వస్తే రాష్ట్రంలో మార్కెటింగ్‌కు ఎలాంటి ఢోకా ఉండదన్నారు. ఇందుకు టై-అమరావతి, ఆంధ్రా ఏంజెల్స్ సహకరిస్తాయని లోకేశ్ చెప్పారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

రూ.10 నాణేలన్నీ చెల్లుతాయ్: ఆర్‌బిఐ



ముంబై : మొత్తం 14 రకాల డిజైన్లతో కూడిన పది రూపాయల నాణేలు చెల్లుబాటు అవుతాయని, లావాదేవీల సందర్భంగా వీటిని అనుమతించవచ్చని భారత రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ) బుధవారంనాడు స్పష్టం చేసింది. కొంత మంది వ్యాపారులు పది రూపాయల నాణేలను అనుమతించడంలేదన్న వార్తల నేపథ్యంలో ఆర్‌బిఐ ఈ వివరణ ఇచ్చింది. పది రూపాయల నాణేలపై అనుమానంతో కొన్ని ప్రాంతాల్లో వ్యాపారులు, ప్రజలు వీటిని తీసుకోవడం లేదని తమ దృష్టికి వచ్చినట్టు ఆర్‌బిఐ పేర్కొంది. ఈ నాణేలపై అనుమానం అవసరంలేదని, విభిన్న రకాల డిజైన్లతో కూడిన నాణేలు చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. ఈ కాయిన్లు విలక్షమైన ఫీచర్లను కలిగి ఉన్నాయని, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే ఇతివృత్తాలతో ఈ నాణేలను ఎప్పటికప్పుడు చలామణిలోకి తెచ్చినట్టు తెలిపింది. 14 డిజైన్లతో కూడిన పది రూపాయల నాణేలను ప్రభుత్వ మిట్స్‌లోనే తయారు చేసినట్టు పేర్కొంది. లావాదేవీలు, ఎక్స్ఛేంజ్‌కు బ్యాంకులు ఈ నాణేలను అనుమతించాలని ఆర్‌బిఐ వెల్లడించింది.

గాయత్రి ప్రాజెక్ట్స్‌కు రూ.923 కోట్ల ఆర్డరు

GAYATRI

హైదరాబాద్: నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఎఐ) నుంచి రూ.923 కోట్ల విలువైన రెండు రోడ్డు ప్రాజెక్టులను దక్కించుకున్నట్లు గాయత్రి ప్రాజెక్ట్స్ ప్రకటించింది. ఒడిశాలో నిర్మించబోయే ఈ ప్రాజెక్టుల్లో ఒకటి రూ.529 కోట్ల విలువైనది కాగా.. మరొకటి రూ.394 కోట్లని సంస్థ పేర్కొంది. మొదటి ప్రాజెక్టులో భాగంగా కటక్-అంగుల్ మధ్య గల 42వ జాతీయ రహదారిలో 60.200 కిలోమీటరు నుంచి 112 కిలోమీటరు వరకు రోడ్డు పునరుద్ధరణ, ఆధునీకరణ కాంట్రాక్టు లభించిందని, రెండో ప్రాజెక్టులో భాగంగా రాజముండ-బార్కోట్ మధ్యగల 23వ జాతీయ రహదారిపై నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఇపిసి) పద్ధతిలో ఈ ప్రాజెక్టుల నిర్మాణం జరపనున్నట్లు సంస్థ తెలిపింది. బుధవారం నాడు బిఎస్ఇలో గాయత్రి ప్రాజెక్ట్స్ షేరు ధర 0.99 శాతం పెరిగి రూ.214.85కు చేరుకుంది.

ఇక టూవీలర్లలోనూ

డిజిటల్ నావిగేషన్ మ్యాప్

» టెక్నాలజీ సమాకూర్చనున్న మ్యాప్‌మైఇండియా

MapmyIndia

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఇప్పటివరకు నాలుగు చక్రాల వాహనాలకు మాత్రమే పరిమితమైన డిజిటల్ నావిగేషన్ మ్యాప్ ఫీచర్ త్వరలో టూవీలర్లలో సైతం అందుబాటులోకిరానుంది. లొకేషన్ టెక్నాలజీ కంపెనీ మ్యాప్‌మైఇండియాకు చెందిన నావిగేషన్ మ్యాప్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించుకొని ఓ టూవీలర్ కంపెనీ తన వాహనాల్లో ఈ ఫీచర్‌ను ప్రవేశపెట్టబోతున్నది. ఓ ద్విచక్ర వాహన సంస్థకు తమ నావిగేషన్ మ్యాప్ టెక్నాలజీని సమకూర్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు మ్యాప్‌మైఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ వర్మ వెల్లడించారు. అయితే, ఆ వాహన సంస్థ పేరును వెల్లడించేందుకు మాత్రం ఆయన నిరాకరించారు. త్వరలోనే ఆ టూవీలర్ కంపెనీ దేశంలో తొలిసారిగా డిజిటల్ మ్యాప్ ఫీచర్‌తో కూడిన బైక్‌ను లాంచ్ చేసేందుకు సిద్ధమవుతోందని చెప్పారు. ప్రస్తుతానికి మ్యాప్‌మైఇండియా.. బిఎండబ్ల్యూ, జాగ్వార్, ల్యాండ్‌రోవర్, రెనోతోపాటు పలు ఫోర్ వీలర్ కంపెనీలకు డిజిటల్ నావిగేషన్ మ్యాప్ సాఫ్ట్‌వేర్‌ను సమకూరుస్తున్నది. వీటితోపాటు ఇస్రో, ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు (సిబిడిటి)వంటి ప్రభుత్వ సంస్థలతోపాటు పలు కార్పొరేట్ కంపెనీలకు సేవలందిస్తోంది. ఇప్పటివరకు ఎంటర్‌ప్రైజ్ సేవలకు మాత్రమే పరిమితమైన మ్యాప్‌మైఇండియా.. త్వరలోనే ప్రజల కోసమూ నావిగేషన్ మ్యాప్‌లను అందుబాటులోకి తేవాలనుకుంటోందని రాకేష్ వర్మ వెల్లడించారు. గూగుల్ మ్యాప్‌కు ప్రత్యామ్నాయంగా మరింత మెరుగైన ఫీచర్లతో డిజిటల్ నావిగేషన్ సర్వీసులందించేందుకు ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు.

మ్యాప్ ఇంజిన్ ఆవిష్కరణ

స్మార్ట్ సిటీ సేవలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో మ్యాప్ మై ఇండియా సంస్థ మ్యాప్ ఇంజిన్ పరిష్కారాన్ని అందుబాటులోకి తెచ్చింది. అత్యంత వేగవంతమైన టర్న్ అరౌండ్ టైమ్‌తో కూడిన జియోగ్రాఫిక్ సమాచారం అందించేందుకు వీలుగా మొబైల్ అప్లికేషన్లు, పోర్టళ్లను అభివృద్ధి చేసేందుకు ఈ ఇంజిన్ తోడ్పడుతుంది. మ్యాప్‌మైఇండియా ఇప్పటికే సేకరించిన దేశవ్యాప్త మ్యాప్ డేటాతో కూడిన ఈ ఇంజిన్‌ను అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్‌ల (ఎపిఐ)ను వినియోగించగలిగే ఏ ప్లాట్‌ఫామ్‌తోనైనా అనుసంధానించవచ్చని రాకేష్ వర్మ తెలిపారు.

రూ. 30,000 కోట్లు

తగ్గనున్న అదనపు రుణ సేకరణ

» ఆర్‌బిఐ నుంచి మరిన్ని మిగులు నిధులపై ఆశలు



న్యూఢిల్లీ : ఈ ఆర్థిక సంవత్సరం అదనంగా మరో రూ.50,000 కోట్ల రుణాలు సేకరించాలనే యోచన నుంచి ప్రభుత్వం వెనక్కి తగ్గింది. రూ.50,000 కోట్లకు బదులు రూ.20,000 కోట్లతో సరిపెట్టుకోవాలని నిర్ణయించింది. ఆర్‌బిఐ నుంచి మరిన్ని మిగులు నిధులు ప్రభుత్వ ఖాతాకు బదిలీ అవుతాయనే నమ్మకంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. 'అదనపు రుణ సేకరణ యోచనను రూ.50,000 కోట్ల నుంచి రూ.20,000 కోట్లకు తగ్గించుకున్నాం' అని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ ట్వీట్ చేశారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ కూడా దీనిపై ఒక ప్రకటన విడుదల చేసింది. గత ఏడాది అక్టోబరు, నవంబరు నెలల్లో జిఎస్‌టి వసూళ్లు నీరసించాయి. దీంతో గత ఏడాది నవంబరు నాటికే ద్రవ్య లోటు బడ్జెట్‌లో పేర్కొన్న పరిమితి మించిపోయింది. మార్కెట్ నుంచి అదనంగా రూ.50,000 కోట్ల రుణాలు సేకరించి ఆ లోటు పూడ్చుకోవాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. ఈ అప్పులతో ద్రవ్య లోటు అదుపు తప్పుతుందని మార్కెట్ వర్గాలతోపాటు ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ఆర్థిక సంవత్సరం ఆర్‌బిఐ నుంచి డివిడెండ్ రూపంలో రూ.58,000 కోట్లు అందుతాయని ఆర్థిక మంత్రి జైట్లీ తన బడ్జెట్‌లో పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు ఇందులో రూ.30,659 కోట్లు మాత్రమే అందాయి. 2015-16లో అందిన రూ.65,876 కోట్ల కంటే ఇది చాలా తక్కువ. దీంతో రూ.13,000 కోట్ల మిగులు నిధులను తనకు బదిలీ చేయాలని ప్రభుత్వం గత ఏడాది అక్టోబరులో ఆర్‌బిఐని కోరింది. ఆర్‌బిఐ నుంచి దీనిపై పెద్దగా స్పందన లేకపోయినా ప్రభుత్వం అదనపు రుణ సమీకరణ లక్ష్యాన్ని 60 శాతం కుదించుకోవడం విశేషం.

ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.6.89 లక్షల కోట్లు

ఈ ఆర్థిక సంవత్సరం జనవరి 15 వరకు ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.6.89 లక్షల కోట్లకు చేరాయి. అంతకు ముందు ఏడాది ఇదేకాలంతో పోలిస్తే ఇది 18.7 శాతం ఎక్కువ. 2017-18 ఆర్థిక సంవత్సరానికి లక్ష్యంగా నిర్ణయించిన రూ.9.8 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్నుల వసూళ్లలో 70 శాతం గత తొమ్మిదిన్నర నెలల కాలంలోనే వసూలైనట్టు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) తెలిపింది.

హెచ్‌యుఎల్ లాభంలో 28 శాతం వృద్ధి

Hindustan Unilever Limited

న్యూఢిల్లీ: ఎఫ్ఎంసిజి దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ డిసెంబరు 31వ తేదీతో ముగిసిన త్రైమాసికంలో 27.74 శాతం వృద్ధితో 1,326 కోట్ల రూపాయల నికరలాభం ప్రకటించింది. గత ఏడాది ఇదే సమయంలో ప్రకటించిన లాభం 1,038 కోట్ల రూపాయలు. ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆదాయం నాలుగు శాతం పెరిగి 8,400 కోట్ల నుంచి 8,742 కోట్ల రూపాయలకు చేరింది. వ్యక్తిగత సౌందర్య సాధనాల విభాగం ఆదాయం 3,980 కోట్ల నుంచి 4,090 కోట్ల రూపాయలకు, గృహ సంరక్షణ విభాగం ఆదాయం 2,689 కోట్ల నుంచి 2,741 కోట్ల రూపాయలకు పెరిగాయి.

ఈ త్రైమాసికంలో వ్యక్తిగత పరిశుభ్రత విభాగం మంచి వృద్ధిని సాధించిందని, డవ్, పియర్స్, ఫెయిర్ అండ్ లవ్లీ బ్రాండ్‌లు మంచి అమ్మకాల వృద్ధిని నమోదు చేశాయని కంపెనీ తెలిపింది. ప్యూరిట్ బ్రాండ్‌లో ఎయిర్ ప్యూరిఫయర్లను ఈ ఈ త్రైమాసికంలోనే ప్రవేశపెట్టినట్టు పేర్కొంది. తాము బలమైన వృద్ధితో మరో త్రైమాసికాన్ని ముగించామని, అన్ని విభాగాల్లోనూ మంచి వృద్ధి నమోదు కావడంతోపాటు మార్జిన్లు గణనీయంగా పెరిగాయని హెచ్‌యుఎల్ చైర్మన్ హరీష్ మన్వాని అన్నారు. భవిష్యత్తులో కూడా తాము సరసమైన ధరలకు ఉత్పత్తులను అందించడానికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. కంపెనీ షేరు బుధవారం 0.68 శాతం పెరిగి 1,371.85 రూపాయల వద్ద క్లోజయింది.

Q3 ఆర్థిక ఫలితాలు

పెరిగిన అదానీ పవర్ నష్టం

అదానీ పవర్ నష్టాలు మూడో త్రైమాసికంలో గణనీయంగా పెరిగాయి. గత ఏడాది అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంతో పోల్చితే నష్టం రెట్టింపై 667.80 కోట్ల నుంచి 1,290.70 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆదాయం కూడా 5,491 కోట్ల నుంచి 4,916 కోట్ల రూపాయలకు క్షీణించింది. విద్యుత్ విక్రయాలు 1,489.7 కోట్ల యూనిట్ల నుంచి 1,263.3 కోట్ల యూనిట్లకు క్షీణించడం ఇందుకు కారణమయింది. అలాగే బొగ్గు లభ్యత తగ్గడం కూడా ప్లాంట్ల సగటు లోడ్ వినియోగం క్షీణించడానికి కారణమయినట్టు పేర్కొంది.

దూసుకుపోయిన జుబిలెంట్ లాభం

ఫార్మా రంగంలోని జుబిలెంట్ లైఫ్ సైన్సెస్ క్యూ3 లాభంలో మంచి వృద్ధిని సాధించింది. కన్సాలిడేటెడ్ లాభం 80.20 శాతం పెరిగి 118.11 కోట్ల నుంచి 212.84 కోట్ల రూపాయలకు చేరింది. స్పెషాలిటీ ఫార్మా ఉత్పత్తుల అమ్మకాలు గణనీయంగా పెరిగి లాభం దూసుకుపోవడానికి దోహదపడ్డాయి. ఇదే సమయంలో కంపెనీ ఆదాయం 1,491.64 కోట్ల నుంచి 2,067.76 కోట్ల రూపాయలకు చేరింది. అంతర్గత వనరులు పెంచుకోవడం ద్వారా రుణ భారాన్ని తగ్గించుకుంటామని కంపెనీ కో చైర్మన్ శ్యాం భాటియా అన్నారు. బిఎస్ఇలో కంపెనీ షేరు బుధవారం 13.64 శాతం పెరిగి 921.25 రూపాయల వద్ద ముగిసింది.

59 శాతం పెరిగిన జ్యోతి లాబ్స్ లాభం

ఎఫ్ఎంసిజి రంగంలోని జ్యోతి లాబ్స్ కన్సాలిడేటెడ్ నికరలాభం డిసెంబరు త్రైమాసికంలో 59.34 శాతం పెరిగి 32.92 కోట్ల రూపాయలకు చేరింది. ఇదేకాలంలో ఆదాయం 431.21 కోట్ల రూపాయలని కంపెనీ ప్రకటించింది. ఈ షేరు బిఎస్ఇలో 1.18 శాతం నష్టంతో 364 రూపాయల వద్ద ముగిసింది.

6 శాతం క్షీణించిన భారతి ఇన్‌ప్రాటెల్ లాభం

మొబైల్ టవర్ల విభాగంలోని భారతి ఇన్‌ఫ్రాటెల్ లాభం మూడో త్రైమాసికంలో ఆరు శాతం క్షీణించింది. గత ఏడాది అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో ఆర్జించిన లాభం 620 కోట్ల రూపాయలు కాగా ఈ త్రైమాసికంలో 585 కోట్లకు తగ్గింది. కంపెనీ ఆదాయం 7 శాతం పెరిగి 3655 కోట్ల రూపాయలకు చేరింది.

శ్రేయి ఇన్‌ఫ్రా లాభం 56 శాతం అప్

మౌలిక వసతుల కంపెనీలకు రుణ సదుపాయం కల్పించే శ్రేయిఇన్‌ఫ్రా క్యూ3లో 1411.95 కోట్ల రూపాయల కన్సాలిడేటెడ్ ఆదాయంపై 105.14 కోట్ల రూపాయల నికరలాభం ఆర్జించింది. గత ఏడాది ఆర్జించిన నికరలాభం 67.21 శాతంతో పోల్చితే ఇది 56 శాతం అధికం. బిఎస్ఇలో కంపెనీ షేరు 1.13 శాతం లాభంతో 102.65 రూపాయల వద్ద క్లోజయింది.

- ఐటి రంగంలోని మధ్యస్థాయి కంపెనీ మైండ్‌ట్రీ మూడో త్రైమాసికంలో లాభాల్లో 37.2 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాది ఆర్జించిన లాభం 103.1 కోట్ల రూపాయలు కాగా ఈ త్రైమాసికంలో అది 141.5 కోట్ల రూపాయలకు చేరింది.
- స్టెరిలైట్ టెక్నాలజీస్ లాభం మూడో త్రైమాసికంలో సుమారు రెట్టింపయింది. గత ఏడాది క్యూ3 లాభం 49.12 కోట్ల రూపాయలు కాగా ఈ త్రైమాసికంలో 90 కోట్ల లాభం ఆర్జించింది. ఆదాయం కూడా 14 శాతం పెరిగి 835.18 కోట్ల రూపాయలకు చేరింది.



ఎబిఎన్ ఆంధ్రజ్యోతి నాలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు ప్రధాన ప్రాయోజకత్వం వహించిన టాటా జెమిని టీ సంస్థ మార్కెటింగ్ మేనేజర్ క్రిష్ణదాస్‌కు బెంగళూరు ఆంధ్రజ్యోతి జనరల్ మేనేజర్ జివిశ్రీకాంత్ బుధవారం జ్ఞాపికను అందించారు. సంక్రాంతి సంస్కృతికి నిదర్శనమని నాలుగు రాష్ట్రాల్లో ముగ్గుల పోటీల ద్వారా ఎంతోమందికి స్ఫూర్తిని ఇవ్వడం సంతోషంగా ఉందని క్రిష్ణదాస్ పేర్కొన్నారు.

మూడు రోజులకో వీరుడి మరణం

శత్రువుల నుంచి దేశాన్ని రక్షించుకునేందుకు 3 రోజులకో సైనికుడు ప్రాణ త్యాగం చేస్తున్నాడు. ఈనెల 15న ఆర్మీ డే సందర్భంగా సైనికుల డేటాను భారత సైన్యం విడుదల చేసింది. దీని ప్రకారం 2005 నుంచి 2017 వరకు 13 ఏళ్లలో 1,684 మంది సైనికులు విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయారు. సగటున 3 రోజులకో సైనికుడు అమరుడయ్యాడు. అత్యధికంగా 2005లో 342 మంది విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయారు.





ప్రాణ మిత్రులే.. బద్ధ శత్రువులు

1980ల్లో ఒకే స్కూటర్‌పై తిరిగిన మోదీ, తొగాడియా

మోదీ సీఎం అయ్యాక మారిన సమీకరణాలు

పదిహేనేళ్లలో పెరుగుతూ వచ్చిన అంతరం

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు శత్రువులు ఉండరని నానుడి. ప్రధాని నరేంద్ర మోదీ, వీహెచ్‌పీ నేత ప్రవీణ్ తొగాడియాలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం!!

మోదీ, తొగాడియా ఒకప్పుడు మంచి స్నేహితులు. 1980ల్లో ఇద్దరూ కలిసి ఆర్సెస్సెస్ శాఖలకు హాజరయ్యేవారు. తొగాడియా స్కూటర్ నడుపుతుంటే.. మోదీ వెనక కూర్చుని కబుర్లు చెప్పేవారు. మణినగర్(గుజరాత్)లోని హెడ్గేవార్ భవన్‌లో ఎక్కువగా కలిసి కనిపించేవారు. కేన్సర్ సర్జన్ అయిన తొగాడియా 1983లో వీహెచ్‌పీలో చేరగా.. ఫుల్‌టైమ్ ప్రచారక్ అయిన మోదీ 1984లో బీజేపీలో చేరారు. ఆ తర్వాత కూడా ఇద్దరూ కలిసి గుజరాత్‌లో బీజేపీ అధికారంలోకి రావడానికి ఎంతగానో కృషి చేశారు. కేశూభాయ్ పటేల్ గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు.. వీరిద్దరూ కోర్ కమిటీలో ఉండి ప్రభుత్వ విధానాలకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునేవారు. కేశూభాయ్ ప్రభుత్వాన్ని శంకర్ సింగ్ వాఘేలా పడగొట్టినప్పుడు.. ఇద్దరూ కలిసే పోరాడారు. తొగాడియాను వాఘేలా జైల్లో పెట్టిస్తే.. తొగాడియా కోసం మోదీ వీధుల్లో నిరసనలకు దిగారు. అయితే, మోదీని గుజరాత్ నుంచి పంపించేసినప్పుడు.. తొగాడియా అధికారం కోసం కేశూభాయ్‌కు దగ్గరయ్యారని చెబుతారు. 1995 నుంచి 2001 దాకా గుజరాత్‌లో మోదీ అవాంఛనీయ వ్యక్తి! బీజేపీ నేతలెవరూ ఆయనతో మాట్లాడ్డానికి సైతం ఇష్టపడేవారు కాదు. అహ్మదాబాద్‌లోని బీజేపీ ఆఫీసులోకి మోదీ ప్రవేశాన్ని నిషేధించడంతో.. ఆయన ఎప్పుడైనా అహ్మదాబాద్‌కు వస్తే వీహెచ్‌పీ ఆఫీసులో కాలం గడిపేవారు. 2001 అక్టోబరులో.. మోదీని సీఎం చేయాలన్న ఆడ్వాణీ నిర్ణయాన్ని తొగాడియా సమర్థించారు. తన కుడిభుజం లాంటి గోర్ధాన్ జడాఫియాను మోదీ మంత్రివర్గంలో హోం శాఖ సహాయ మంత్రిగా నియమించుకోగలిగారు. 2002 డిసెంబరు దాకా వారిద్దరి సంబంధాలు బాగానే ఉన్నాయి. ఎన్నికల్లో మోదీ గెలిచాక సమీకరణాలు మారాయి. గెలవగానే మోదీ చేసిన మొదటిపని.. జడాఫియాను వదిలించుకోవడం. అప్పట్నుంచీ మోదీ క్రమంగా తొగాడియాతో మాటలు తగ్గించేశారు. తన విధానాలను నిరసించిన తొగాడియా సహాయకుడు అశ్విన్ పటేల్‌పై మోదీ కేసు పెట్టించారు. గోధ్రా అనంతర అల్లర్లకు సంబంధించి సుప్రీంకోర్టు నుంచి తీవ్ర ఒత్తిడి వస్తుండడంతో కేసులు మళ్లీ తెరిపించి వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నేతలను అరెస్టులు చేయించారు. జిన్నాను పొగుడుతూ పాకిస్థాన్‌లో ఆడ్వాణీ చేసిన వ్యాఖ్యలపై గుజరాత్‌లో నిరసన తలపెట్టిన వీహెచ్‌పీ కార్యకర్తలను.. మోదీ ఆదేశాలపై పోలీసులు చితకబాదారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. అభివృద్ధి పేరుతో గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో 200 ఆలయాలను కూల్చివేయడంపై వీహెచ్‌పీ తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయింది. వీహెచ్‌పీ దిగ్గజం అశోక్ సింఘాల్ మోదీని గజనీతో పోల్చారు. అయితే, కాలక్రమంలో సంఘ్ మోదీతో కలిసినా.. తొగాడియా మాత్రం పట్టుదలగా ఆయనను వ్యతిరేకిస్తున్నారు. వీహెచ్‌పీ ఇంటర్నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తొగాడియా పదవీకాలం, వీహెచ్‌పీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా రాఘవరెడ్డి పదవీకాలం 2017 డిసెంబరు 31తో ముగిసింది. రాఘవరెడ్డి స్థానంలో వి.కోక్జేను తేవాలని ఆరెస్సెస్ యత్నం. అందుకు తొగాడియా ససేమిరా అంటున్నారని.. రాఘవరెడ్డినే కొనసాగించాలని కోరుతున్నారని సమాచారం. ఇలా సంఘ్‌ను, మోదీని వ్యతిరేకిస్తున్నందునే ఆయనపై పాత కేసులు మళ్లీ జీవం పోసుకుని దర్యాప్తు సాగుతున్నదని రాజకీయ విశ్లేషకుల అంచనా.

బాబోయ్ కోతులు



ఇళ్లు, పొలాల మీద విరుచుకుపడి తీవ్ర నష్టం

మానవ తప్పిదాలతోనే వానరాలు జనావాసాల్లోకి.. సమస్యకు చాలా పరిష్కారాలున్నాయ్

జాగ్రత్త చర్యలతో పొలాలనూ రక్షించుకోవచ్చు.. శాస్త్రవేత్తల వెల్లడి

కోతుల చేష్టలు అన్నీఇన్నీ కావు! ఊరు మీద పడ్డాయో.. ఇంటి మీద పెంకులన్నీ తీసి పారేస్తాయ్.! వాటి ఆకలికి పెరట్లోని పళ్లే కావు.. గులాబీలు, చామంతులూ చాలవు, ఆరబోసిన పప్పులు, అప్పడాలు, వడియాలను చూశాయో అంతే సంగతులు. శివార్లలోని పంటల మీద పడితే మరింత నష్టం! కూరగాయ పంటలు, మొక్కజొన్న, పల్లీ, పొద్దు తిరుగుడు పంటలు ఇలా వేటినీ దక్కనీయవు. తెలుగు రాష్ట్రాల్లో ఈ కోతుల బెడద ఇప్పుడో సమస్యయి కూర్చుంది. తెలంగాణలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలు.. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు, గుంటూరు జిల్లాల్లో వానరాల బెడద చాలా ఎక్కువ! గ్రామస్థులు, రైతులకు కోతుల బెడద తప్పేందుకు శాస్త్రవేత్తలు పలు మార్గాలను సూచిస్తున్నారు. కోతుల స్వైరవిహారానికి మానవ తప్పిదాలే కారణమని, ప్రజలు వాటికి తిండి పెట్టడం వల్లే అవి జనావాసాల్లోకి మళ్లీ మళ్లీ వస్తున్నాయంటున్నారు. తెలంగాణలో మూడు రకాల కోతులు(రిసాస్, మెకాక్, లంగూర్స్) ఉన్నాయని.. చిన్న, పెద్ద అడవుల్లో పండ్లు, ఇతర రకాల చెట్లను విచ్చలవిడిగా నరకడంతో అవి జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. పంటలు చేతికొచ్చే కాలంలో కోతులు పొలాల్లోకి రావడం వెనుక.. వాటి ఆవాసాల్లో ఆహారం దొరకకపోవడమే ప్రధాన కారణమని విశ్లేషించారు.

-రాజేంద్రనగర్/హైదరాబాద్



కోతులు పట్టే ఇస్మాయిల్



అతడు సైకిల్ మెకానిక్. ఆటో కూడా నడుపుతాడు. ప్రవృత్తి మాత్రం కోతులు పట్టడం!! ఇప్పటిదాకా 600 కోతులను బోనుల్లో బంధించి అడవుల్లో వదిలిపెట్టాడు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన ఇస్మాయిల్ కథ ఇది. ఆ ఊర్లో కోతుల బెడదతో పంటలు నష్టపోయి రైతులు పడుతున్న ఇబ్బందిని ఇస్మాయిల్ గమనించాడు. "కోతులను పట్టి ఉపాధి పొందితే ఎలా ఉంటుంది?" అని ఆలోచించాడు. ఇస్మాయిల్ ఆసక్తిని గమనించి కోతుల బెడద తప్పిస్తే.. కోతికి రూ.250 చొప్పున ఇచ్చేందుకు సిద్ధపడ్డారు గ్రామస్థులు. కోతులను పట్టేందుకు ఒక పెద్దబోను, తరలించేందుకు చిన్నబోన్లను తయారు చేయించుకున్నాడు ఇస్మాయిల్. గ్రామంలోని ప్రధానవీధులు, వ్యవసాయబావుల వద్ద బోన్లను ఉంచి పల్లీలు, అరటిపండ్లు, మొక్కజొన్న కంకులతో వాటిని మచ్చిక చేసుకొని.. మందల కొద్దీ కోతులను పట్టేశాడు. ఇప్పుడు పొరుగు ఊరివాళ్లు కూడా ఇస్మాయిల్‌ను తమ గ్రామాల్లో కోతుల బెడద తీర్చాలంటూ తీసుకెళుతున్నారు. కాగా ఇస్మాయిల్ మాట్లాడుతూ.. తమ ఊళ్లో కోతులు పట్టినందుకు చందాలు పోగేసుకొని రూ.లక్ష దాకా ఇచ్చారన్నాడు. కోతుల బెడద ఉన్నవారు తనను పిలిస్తే.. ఏ ఊరికైనా వస్తానని చెప్పాడు. తనను 9963874078 నంబరులో సంప్రదించవచ్చని ఇస్మాయిల్ సూచించాడు.

-చేర్యాల

కోతుల నియంత్రణ ఇలా..

పొలాల చుట్టూ వాటికి నచ్చని పంటలు వేయాలి. పొలాల చుట్టూ.. నాగు బెండకాయ, ముండ్ల వంకాయలు, పందిరి చిక్కుడు, ఆనపకాయ వేస్తే కోతులు రావు. వానరాలు భయపడేలా అరుపుల రికార్డులను పొలాల్లో ప్లే చేయాలి. రైతులు వ్యక్తిగతంగా కాకుండా సామూహికంగా రక్షక దళాలుగా ఏర్పడి నివారణ చర్యలు చేపట్టాలి. గట్లు, చేలకు దగ్గర్లో ఎత్తయిన చెట్లు, పొదలు, రాళ్లు లేకుండా చూసుకోవాలి. పంట చేల చుట్టూ ముళ్లతో కూడుకున్న చెట్లను పెంచాలి.

పంటలు వేసిన తర్వాత పొలం చుట్టూ గట్లపై 9 మీటర్ల ఎత్తు ఉన్న వెదురు, సరుగుడు కర్రలను, ఇనుప చువ్వలను రక్షణగా ఉంచాలి. వీటికి జీఐ వైర్ గానీ, చైన్ లింక్ వైర్ గానీ, రేజర్ వైర్ గానీ, 8 మీటర్ల ఎత్తు వరకు గట్టిగా లాగి కట్టాలి. దీనికి సోలార్ కంచెను అనుసంధానించాలి.

పంట చుట్టూ నైలాన్ వలను ఎత్తుగా కడితే కోతులు దాన్ని చూసి భయపడి పొలాల్లోకి రావు.
కోతులు పంట పొలాలు, ఊర్లోకి వచ్చి దాడి చేయకుండా వేట కుక్కలను పెంచుకోవాలి.

జనావాసాల్లో కోతులు రాకుండా కొండ ముచ్చులను తిప్పాలి. వీటిని చూస్తే కోతులు మళ్లీ ఆ ప్రాంతంలో కనిపించవు.

పులులు, పాముల బొమ్మలను ఉంచొచ్చు. పాముల బొమ్మలను గీయడం ద్వారా కూడా కోతులు రాకుండా చేయొచ్చు.

నిరంతర పరిశోధనలు జరగాలి

"కోతుల నియంత్రణకు నిరంతర పరిశోధనలు జరగాలి. అందుకోసం రూ.2 కోట్లు కావాలని భారత వ్యవసాయ పరిశోధనా మండలికి లేఖ రాశాం. ఎన్ని రకాల కోతులున్నాయి, వాటి అభిరుచులేమిటి అనే వివరాలను సేకరించి వాటిపై పూర్తిగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. కోతుల వల్ల జరిగే నష్టాన్నీ అంచనా వేయాల్సి ఉంది"

- వి.వాసుదేవరావు, ప్రధాన శాస్త్రవేత్త, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, అఖిల భారత సకశేరుక చీడపీడల యాజమాన్య విభాగం



కేబుల్ వైర్లే స్కైవేలు

అడవిలో మాదిరి పట్నాల్లో విరివిగా చెట్లు ఉండవు! అయితేనేం.. ఒక చోటు నుంచి మరో చోటుకు వెళ్లేందుకు వానరాలకు ఎలాంటి ఇబ్బందీ ఉండట్లేదు. కేబుల్ వైర్లు వాటికి స్కైవేలుగా ఉపయోగపడుతున్నాయి. రోడ్ల మధ్యలో 15 అడుగుల ఎత్తులో ఉండే కేబుల్ వైర్లపై ఇదిగో కోతులు ఇలా విన్యాసాలు చేశాయి. సూర్యాపేట జిల్లా కేంద్రంలో కనిపించిందీ దృశ్యం.

-సూర్యాపేట

వైద్యుడిపై నమ్మకం లేదు!

ఆస్పత్రి, ఫార్మా, డయాగ్నస్టిక్ ల్యాబ్, ఇన్సూరెన్స్ కంపెనీలపై కూడా!.. అక్షయ్, రాందేవ్ అంటే విశ్వాసం

92.3% మంది భారతీయుల మనోగతమిది.. జీఓక్యూఐఐ ఇండియా ఫిట్ 2018 నివేదికలో వెల్లడి

'ఆ ఆస్పత్రి మంచిదేనా? అక్కడ వైద్యులు బాగా పరీక్షిస్తారా? మన బాధను సావధానంగా వింటారా? డాక్టర్లు రాసిచ్చే మందులు బాగా పనిచేస్తాయా? వైద్య పరీక్షలు ఎలా చేస్తారో? ఏమో?' రోగమొచ్చి వైద్యుడిని కలవాలంటే మన మెదడులో ఇన్ని ప్రశ్నలు పుట్టుకొస్తాయి. అంటే ఆరోగ్య వ్యవస్థ మీద మనకు అంత నమ్మకం లేదన్న మాట. మనలో ఒక్కరికో.. ఇద్దరికో.. కాదు దేశంలో ఉన్న 92.3% మందికి దేశంలో ఆరోగ్య వ్యవస్థ మీద నమ్మకం లేదట. ముఖ్యంగా డాక్టర్లు అంటే అసలే విశ్వాసం లేదట. ఆ తర్వాతి స్థానాల్లో ఫార్మా, డయాగ్నస్టిక్ ల్యాబ్‌లు, ఇన్సూరెన్స్ కంపెనీలు ఉన్నాయట... ఫిట్‌నెస్ పరికరాలు తయారుచేసే 'జీవోక్యూఐఐ' ఇండియా ఫిట్-2018 సర్వేలో వెల్లడైన నిజాలివీ. 2లక్షల మంది వినియోగదారులను సర్వే చేయగా పలు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. నివేదిక ప్రకారం.. 74% మందికి ఆస్పత్రులు అంటే నమ్మకం లేదు. ఫార్మా, ఇన్సూరెన్స్ కంపెనీలు అంటే 62.8 శాతం, క్లినిక్‌లు అంటే 52.6 శాతం, వైద్యులు, డయాగ్నస్టిక్ ల్యాబ్‌లు అంటే 46.1 శాతం మందికి విశ్వాసం లేదు. ఆరోగ్య వ్యవస్థపై ప్రజలు నమ్మకం కోల్పోవడానికి ఆస్పత్రుల నిర్లక్ష్యం, వైద్యుల్లో పారదర్శకత లోపం ఉండటమే కారణం. ఆశ్చర్యకర విశేషమేమిటంటే.. బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్, యోగా గురు బాబా రాందేవ్ ఏవైనా ఆరోగ్య సూత్రాలు చెబితే కచ్చితంగా పాటిస్తారట. వారి మీద ఉన్న విశ్వాసమే దీనికి కారణం. 'ఆస్పత్రి యాజమాన్యాలు, వైద్యుల నుంచి భారతీయులు గౌరవాన్ని, పారదర్శకతను కోరుకుంటున్నారు. ఏది చెబితే అది వినడానికి సిద్ధంగా లేరు. ఆరోగ్యంపై పూర్తి సమాచారం కావాలనుకుంటున్నారు.' అని జీఓక్యూఐఐ వ్యవస్థాపకుడు, సీఈవో విశాల్ గొండాల్ తెలిపారు.







మోనోసోడియం గ్లూటామేట్(ఎమ్‌సీజీ) ఉందని మ్యాగీని నిషేధించిన విషయం గుర్తుందా..! దానికే మరో పేరు అజినోమోటో. మన భాషలో చెప్పాలంటే చైనా ఉప్పు. చైనీస్ ఆహార పదార్థాల్లో ఎక్కువగా వాడే ఈ ఉప్పు.. రుచి కోసం మన కిచెన్‌లోకి కూడా చేరిపోయింది. అయితే, చైనా

అజినోమోటో ఉప్పు మహా డేంజర్!

ఉప్పుతో మనం ఊహించినదానికంటే ప్రమాదం ఎక్కువని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఫ్రైడ్ రైస్ తయారీలో వాడే ఈ ఉప్పుతో తలనొప్పి, గుండె సంబంధిత వ్యాధులు, శారీరక అస్వస్థత వచ్చే ప్రమాదం ఉందట. అది నాడులను అవసరానికి మించి ప్రేరేపించడం వల్ల మానసిక రుగ్మతలకు దారి తీస్తుందట. ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణులు దీనికి దూరంగా ఉంటేనే మంచిది. అజినోమోటో క్లోమాన్ని అతిగా ఉత్తేజపరిచి ఇన్సులిన్ ఎక్కువ ఉత్పత్తి అయ్యేలా చేసి మధుమేహం వచ్చేలా చేస్తుందట. ఈ ఉప్పు ఎక్కువగా రెడీ టూ ఈట్ ఫుడ్, డీ హైడ్రేటెడ్ సూప్ ప్యాకెట్లు, ఇన్‌స్టంట్ నూడుల్స్, అన్ని రకాల సాస్‌లు, టమాట కెచప్‌లో ఉంటుంది. చైనా ఉప్పులో దుష్ప్రభావాలున్నాయని గుర్తించిన పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం అజినోమోటోను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

అజినోమోటోతో దుష్ఫలితాలు:

- తలనొప్పి, నాడులు అతిగా ఉత్తేజితం అవుతాయి
- గుండె సంబంధిత వ్యాధులు, ముఖంపై మంట
- రక్తపోటు, థైరాయిడ్, మధుమేహం, ఆస్తమా
- కంటి రెటీనాను దెబ్బ తీస్తుంది, కేన్సర్ ముప్పు

అక్రమ సంతానానికీ సక్రమ హక్కులు

హిందూ దత్తత, మనోవర్తి చట్టం రీత్యా.. 'అక్రమ సంతానమైన కుమార్తెకు మనోవర్తితో పాటు పెళ్లిఖర్చులు కూడా తండ్రిగా గుర్తించబడిన వ్యక్తి చెల్లించాలనీ, మేజరు అయినా, కుమార్తె ఉద్యోగి అయినా పెళ్లి ఖర్చుల బాధ్యత తండ్రిదేననీ 2017 డిసెంబర్‌లో అంబిక కేసులో కేరళ హైకోర్టు తీర్పు చెప్పింది. అక్రమ సంతానానికి సక్రమంగా హక్కులు పంచేందుకు మార్గాన్ని సుగమం చేసింది.



లా-లోచనం
Law lochanam

యూనిసెఫ్ రిపోర్టు ప్రకారం 2007 నాటికి భారత్‌లో రెండున్నర కోట్ల మంది అనాథబాలలున్నారు. టాటా మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం ప్రకారం, వారిలో తొమ్మిది శాతం తండ్రెవరో తెలియని దురదృష్టవంతులున్నారు. 2007-12 మధ్యకాలంలో సగటున ఏటా 40 వేల మంది బాలలు 'చట్టంతో వైరుధ్యమున్న' వారిగా ముద్రపడి 'జువైనల్ హోమ్స్'లో సంస్కరించబడుతున్నారు. ఈ అనాథ జీవుల్లో అధిక శాతం తండ్రి ఎవరో తెలియనివారు కావడం విచారకరం. 'అక్రమ సంతతి'గా ముద్ర వేయబడ్డ బాలల భవిష్యత్తుకు అమెరికా వంటి దేశాల్లో ప్రభుత్వమే పూచీపడుతుంది. మన దేశంలో కంటితుడుపు చట్టాలు చేసి సర్కారు చేతులు దులిపేసుకుంటున్నది. మన చట్టాలు వివాహ బంధానికి పుట్టిన బిడ్డలనే 'సక్రమ సంతతి' (లెజిటిమేట్)గా గుర్తించి వారికి హక్కులను కల్పించగా, 'అక్రమ సంతానం'గా మిగిలిన బాధిత బాలలకు చట్టం రక్షణ లేక, సమాజపు ఛీత్కారాలు మిగులుతున్నాయి. కోర్టు ద్వారా వివాహం రద్దు అయిన తర్వాత 280 రోజుల్లోగా జన్మించిన బిడ్డకు 'లెజిటిమసీ' భావనను ఎవిడెన్స్ చట్టం ఆపాదించింది. బిడ్డకు తండ్రిని తానేనని తలూపినా, బిడ్డ జన్మకు 'సక్రమత్వం' చేకూరదని, 'లెజిటిమైజేషన్' ప్రక్రియకు ముస్లిం ధర్మశాస్త్రం అంగీకరించదనీ 1916లోనే ప్రివీ కౌన్సిల్ (సాదిక్ హుస్సేన్‌ఖాన్ కేసు) ప్రకటించింది. దేశంలో ఏ మతమూ 'సక్రమతా ప్రక్రియ'ను గుర్తించనప్పటికీ పోర్చుగీస్ సివిల్ కోడ్‌ను ఇంకా పాటిస్తున్న గోవా, డామన్, డయ్యూలలో మాత్రం వ్యక్తి అంగీకారంతో అక్రమ జన్మ పొందిన శిశువును 'లెజిటిమైజ్' చేయటం జరుగుతోంది. విశ్వజనీన మానవ హక్కుల ప్రకటన సారాంశం ప్రపంచ మానవులందరూ ఒకే రకమైన గౌరవాన్నీ, సమస్థాయి జీవన విలువలనూ అనుభవించాలి. కానీ, కొందరు బిడ్డలను 'అక్రమ' శిశువులుగా తీర్మానించి వారి సామాజిక హక్కులను హరించటం సమంజసమేనా?




హిందూ వివాహ చట్టంలోని 16వ సెక్షన్, ప్రత్యేక వివాదాల చట్టంలోని 26వ సెక్షన్.. రద్దయిన పెళ్లికి పుట్టిన బాలలు సక్రమ సంతానమనీ, వారికి కేవలం తల్లిదండ్రుల స్వార్జితపు ఆస్తిలో మాత్రమే 'వారసత్వ' హక్కులు సంక్రమిస్తాయనీ చెప్పింది. రేవణా సిద్దప్ప కేసు(2011)లో సుప్రీంకోర్టు, ఈ సెక్షన్ల ప్రయోజనాన్ని 'అక్రమ' సంతానానికి వర్తింపజేసి తండ్రి పిత్రార్జితపు ఆస్తిలో కూడా వాటా కోరే హక్కునివ్వాలనీ, ఈ దిశలో చట్ట సవరణలు చేయాలనీ సూచించింది. బిడ్డ 'పితృత్వం' కోర్టులో సవాలు చేసినప్పుడు పితృత్వ పరీక్షలూ, ఇతర సాక్ష్యాలతో రుజువు చేయవచ్చని కోర్టు 'ఉదయ్‌గుప్తా' కేసు (2014) లో అభిప్రాయపడింది. హిందూ దత్తత, మనోవర్తి చట్టం రీత్యా 'అక్రమ సంతానమైన కుమార్తెకు మనోవర్తితో పాటు పెళ్లిఖర్చులు కూడా తండ్రిగా గుర్తించబడిన వ్యక్తి చెల్లించాలనీ, మేజరు అయినా, కుమార్తె ఉద్యోగి అయినా పెళ్లి ఖర్చుల బాధ్యత తండ్రిదేననీ ఇటీవల తీర్పు చెప్పిన కేరళ హైకోర్టు (అంబిక కేసు 2017) తద్వారా అక్రమ సంతానానికి సక్రమంగా హక్కులు పంచేందుకు మార్గాన్ని సుగమం చేసింది.

- వేదాంతం సీతారామావధాని, సుప్రీంకోర్టు మాజీ సెక్రటరీ జనరల్, సెల్ : 70421 40099

చదువు + ఉద్యోగానికి రక్షణ

కెరీర్ గైడ్

భిన్నంగా ఆలోచించే మనస్తత్వం, దేశానికి సేవ చేయాలనే ఆసక్తి ఉన్న వారికి చక్కని అవకాశం కల్పిస్తోంది ఎన్‌డిఏ అండ్ ఎన్ఏ ఎగ్జామ్ (నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నేవల్ అకాడమీ ఎగ్జామినేషన్). ఈ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసిన వారికి ఒక చేత్తో డిగ్రీ, మరో చేత్తో క్లాస్-1 ఆఫీసర్‌గా త్రివిధ దళాల్లో కెరీర్ ప్రారంభించే చక్కని అవకాశం సొంతమవుతుంది. ఎన్‌డిఏ అండ్ ఎన్ఏ ఎగ్జామ్ (I) - 2018 నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో సంబంధిత వివరాలు..



- మొత్తం ఖాళీలు: 415 (అభ్యర్థులు ఏ విభాగానికి ప్రాధాన్యం ఇస్తున్నారో ముందే తెలియజేయాలి).
- నేషనల్ డిఫెన్స్ అకాడమీ: 360 (ఆర్మీ-208, నేవీ-60, ఎయిర్‌ఫోర్స్ - 92)
- నేవల్ అకాడమీ (10 + 2 కేడెట్ ఎంట్రీ స్కీమ్): 55
- అర్హత: ఆర్మీ వింగ్ - 12వ తరగతి / తత్సమానం.
- ఎయిర్‌ఫోర్స్, నేవల్ వింగ్ - 10 + 2 విధానంలో మేథమెటిక్స్, ఫిజిక్స్‌లతో 12వ తరగతి /తత్సమానం.
- చివరి సంవత్సరం విద్యార్థులు కూడా అర్హులే.
- అవివాహిత పురుషులు మాత్రమే అర్హులు.
- వయసు: 16 నుంచి 18 ఏళ్లు (జూలై 2, 1999 - జూలై 1, 2002 మధ్య జన్మించి ఉండాలి).

ఎంపిక ఇలా: ఎంపిక విధానంలో రెండు దశలు ఉంటాయి. మొదటి దశలో రాత పరీక్ష, రెండో దశలో ఇంటర్వ్యూ ఉంటుంది. ఈ రెండు దశలకు కలిపి మొత్తం మార్కులు 1800.

రాత పరీక్షలో రెండు పేపర్లు

ఎంపిక ప్రక్రియలో నిర్వహించే రాత పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. అవి.. పేపర్ - 1, పేపర్ - 2. ఈ రెండు పేపర్లకు కలిపి కేటాయించిన మొత్తం మార్కులు 900. నెగిటివ్ మార్కులు ఉన్నాయి.

- పేపర్ - 1: ఇందులో మేథమెటిక్స్ నుంచి 120 ప్రశ్నలు ఇస్తారు. వీటికి 150 నిమిషాల్లో సమాధానాలను గుర్తించాలి. కేటాయించిన మార్కులు 300. అంటే ప్రతి ప్రశ్నకు 2.5 మార్కులు. ఇందులో అల్జీబ్రా, ట్రిగ్నోమెట్రీ, మాత్రికలు, అనలిటికల్ జ్యామెట్రీ, డిఫరెన్షియల్ కాలిక్యులస్, ఇంటిగ్రల్ కాలిక్యులస్, డిఫరెన్షియల్ ఈక్వేషన్స్, వెక్టర్ అల్జీబ్రా, స్టాటిస్టిక్స్, ప్రొబబిలిటీ నుంచి ప్రశ్నలు ఉంటాయి.
- పేపర్ - 2: ఇది జనరల్ ఎబిలిటీ టెస్ట్. ఇందులోని 150 ప్రశ్నలకు 150 నిమిషాల్లో సమాధానాలను గుర్తించాలి. కేటాయించిన మార్కులు 600. అంటే ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. జనరల్ ఎబిలిటీ టెస్ట్‌ను రెండు విభాగాలుగా విభజించారు. మొదటి విభాగంలో ఇంగ్లీష్ నుంచి 50 ప్రశ్నలు ఇస్తారు. దీనికి కేటాయించిన మార్కులు 200. ఇందులో గ్రామర్, వొకాబులరీ, కాంప్రెహెన్షన్, యూజ్ ఆఫ్ వర్డ్స్ తదితర అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి. రెండో విభాగంలో జనరల్ నాలెడ్జ్ ఉంటుంది. ఇందులో 100 ప్రశ్నలు ఇస్తారు. వీటికి కేటాయించిన మార్కులు 400. ఇందులో సెక్షన్-ఎ ఫిజిక్స్, సెక్షన్-బి కెమిస్ట్రీ, సెక్షన్-సి జనరల్ సైన్స్, సెక్షన్-డి హిస్టరీ, భారత స్వాతంత్రోద్యమం, సెక్షన్-ఇ జాగ్రఫీ, సెక్షన్-ఎఫ్ కరెంట్ అఫైర్స్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. మొత్తంగా చూస్తే ప్రశ్నలలో సెక్షన్ల వారీగా ఎ-25 శాతం (100 మార్కులు), బి-15 శాతం (60 మార్కులు), సి-10 శాతం (40 మార్కులు), డి-20 శాతం (80 మార్కులు), ఇ-20 శాతం (80 మార్కులు), ఎఫ్-10 శాతం (40 మార్కులు) వెయిటేజీని కలిగి ఉంటాయి.

ప్రిపరేషన్

మేథమెటిక్స్ కోసం 6 - 10వ తరగతి మేథ్స్ పుస్తకాల్లోని అన్ని అంశాలపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకోవాలి. అందులోని సూత్రాలను, ప్రాథమిక భావనలను అర్థం చేసుకోవడానికి ప్రాధాన్యమివ్వాలి. వీలైనంత ఎక్కువగా మోడల్ ప్రశ్నలను ప్రాక్టీస్ చేయాలి. ఇదే క్రమంలో షార్ట్‌కట్ మెథడ్స్ నేర్చుకోవాలి.

- జనరల్ ఎబిలిటీ విభాగం కోసం రోజూ తెలుగు, ఆంగ్ల దినపత్రికలను చదవాలి.
- ఫిజిక్స్, కెమిస్ట్రీ, జనరల్ సైన్స్, హిస్టరీ, భారత స్వాతంత్ర్యోద్యమం, జాగ్రఫీ కోసం ఆయా సబ్జెక్టుల వారీగా ఎన్‌సిఈఆర్‌టి 11, 12వ తరగతి పుస్తకాలను చదవాలి.
- ఇంగ్లీష్‌లో గ్రామర్‌పై ఎక్కువగా దృష్టి సారించాలి.
- మోడల్ ప్రశ్నపత్రాలను సాధన చేయాలి.

ఎస్ఎస్‌బి ఇంటర్వ్యూ

రాత పరీక్షలో మెరిట్ ఆధారంగా ఎంపికైన వారికి రెండో దశలో ఎస్ఎస్‌బి (సర్వీస్ సెలెక్షన్ బోర్డ్) ఇంటర్వ్యూ ఐదు రోజులపాటు ఉంటుంది. ఈ దశకు కేటాయించిన మార్కులు 900. ఇందులో ఇంటెలిజెన్స్, పర్సనాలిటీ టెస్ట్ నిర్వహిస్తారు. ఎయిర్‌ఫోర్స్‌కు ఎంపికైన వారికి ఇంటెలిజెన్స్, పర్సనాలిటీతోపాటు పైలట్ ఆప్టిట్యూడ్ బ్యాటరీ టెస్ట్ (పిఎబిటి) ఉంటుంది. ఎస్ఎస్‌బి ఇంటర్వ్యూలో మొదటి దశలో ఆఫీసర్ ఇంటెలిజెన్స్ రేటింగ్ టెస్ట్‌లో భాగంగా వెర్బల్ - నాన్ వెర్బల్ టెస్ట్, పిక్చర్ పర్సెప్షన్ అండ్ డిస్క్రిప్టివ్ టెస్ట్ ఉంటాయి. రెండో దశలో సైకలాజికల్ టెస్ట్‌లు, గ్రూప్ ఆఫీసర్ టాస్క్‌లు, ఇంటర్వ్యూ, కాన్ఫరెన్స్ ఉంటాయి. సైకలాజికల్ టెస్ట్‌లో థిమాటిక్ అప్రిసియేషన్ టెస్ట్, వర్డ్ అసోసియేషన్ టెస్ట్, సిచ్యూవేషన్ రియాక్షన్ టెస్ట్, సెల్ఫ్ డిస్క్రిప్షన్ టెస్ట్‌లు నిర్వహిస్తారు. గ్రూప్ ఆఫీసర్ టాస్క్‌లో గ్రూప్ డిస్కషన్, గ్రూప్ ప్లానింగ్ ఎక్సైజ్, హాఫ్ గ్రూప్ టాస్క్, ఇండివ్యూడ్వల్ అబ్‌స్టకల్, కమాండ్ టాస్క్, స్నేక్ రేస్/ గ్రూప్ అబ్‌స్టకల్ రేస్, ఇండివిడ్యువల్ లెక్చర్, ఫైనల్ గ్రూప్ టాస్క్ ఉంటాయి. తరవాత ఇంటర్వ్యూ, అటుపై కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. చివరగా మెడికల్ టెస్ట్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత సాధిస్తే వారు ఎంపిక చేసుకున్న విభాగాన్ని కేటాయిస్తారు.

శిక్షణ ఇలా

ఎంపికైన అభ్యర్థులకు నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ)లో వారు ఎంచుకున్న ప్రాధాన్యం మేరకు ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు సంబంధించిన ప్రాథమిక శిక్షణనిస్తారు. ఇది మూడేళ్లు ఉంటుంది. ఇందులో రెండున్నరేళ్లు అందరికీ కామన్. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ - న్యూఢిల్లీ బ్యాచిలర్ డిగ్రీని ప్రదానం చేస్తుంది.

ఎన్‌డీఏ తరవాత

- ఎన్‌డీఏ శిక్షణ తరవాత ఆర్మీ క్యాడెట్‌లను డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలటరీ అకాడమీకి పంపిస్తారు. అక్కడ వారికి సంవత్సరంపాటు శిక్షణ ఉంటుంది. ఈ సమయంలో వీరికి నెలకు రూ.21,000 స్టయిఫండ్‌గా చెల్లిస్తారు. శిక్షణను విజయవంతంగా పూర్తిచేస్తే లెఫ్టినెంట్ హోదాలో పర్మనెంట్ కమిషన్ కింద తీసుకుంటారు. రూ. 60 వేల వేతనంతో కెరీర్ ప్రారంభమవుతుంది.
- నావెల్ క్యాడెట్‌లను కేరళ ఎజిమలాలోని నావెల్ అకాడమీకి పంపుతారు. ఇక్కడ సంవత్సరంపాటు శిక్షణ ఇస్తారు. ఈ సమయంలో వీరికి నెలకు రూ.21,000 స్టయిఫండ్‌గా చెల్లిస్తారు. శిక్షణను విజయవంతంగా పూర్తిచేస్తే సబ్ - లెఫ్టినెంట్ హోదాలో నియమిస్తారు. రూ. 60 వేల వేతనంతో కెరీర్ ప్రారంభమవుతుంది.
- ఎయిర్ ఫోర్స్ క్యాడెట్‌లను హైదరాబాద్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీకి పంపుతారు. ఇక్కడ వీరికి ఏడాదిన్నరపాటు ఫ్లయింగ్ ట్రెయినింగ్ ఇస్తారు. ఈ సమయంలో నెలకు రూ.21,000 స్టయిఫండ్‌గా చెల్లిస్తారు. తర్వాత వీరిని ఫ్లయింగ్ ఆఫీసర్ ర్యాంక్ హోదాతో సర్వీసులోకి తీసుకుంటారు. ఎయిర్‌ఫోర్స్‌కు ఎంపికైనవాళ్లు పైలట్‌గా విధులు నిర్వర్తిస్తారు. రూ. 60 వేల వేతనంతో కెరీర్ ప్రారంభమవుతుంది.

గత ఐదు పరీక్షల కటాఫ్ మార్కులు

సంవత్సరం	రాత పరీక్ష	రాత పరీక్ష + ఎస్ఎస్‌బి ఇంటర్వ్యూ
2015 (1)	306	674
2015 (2)	269	637
2016 (1)	288	656
2016 (2)	229	602
2017 (1)	342	708

ఉపయోగపడే పుస్తకాలు

- NDA / NA Topic wise Solved Papers - Disha Publications.
- Pathfinder for NDA & NA Entrance Examination.
- Manorama Yearbook 2018.
- NCERT 11, 12th Class Books.
- Objective General English for Competitive Exams by S.P. Bakshi.
- Objective General Knowlegde & Current Affairs (Level 1, Level 2) - Disha Publications.

ముఖ్య సమాచారం

- దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 5, 2018.
- పరీక్ష తేదీ: ఏప్రిల్ 22, 2018.
- వెబ్‌సైట్: upsc.gov.in

జాబ్ కార్నర్

ఎలక్ట్రోకెమికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని సెంట్రల్ ఎలక్ట్రో కెమికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సిఇసిఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **20**
- పోస్టులు: సైంటిస్ట్ 11, సీనియర్ సైంటిస్ట్ 2, సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ 1, టెక్నికల్ అసిస్టెంట్ 5, ఫిమేల్ మెడికల్ ఆఫీసర్ 1
- వయసు: పోస్టును అనుసరించి 28 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 12
- వెబ్‌సైట్: www.cecri.res.in

సెయిల్

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) - ఇస్పాత్ జనరల్ హాస్పిటల్ కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

- ఖాళీలు: **9**
- పోస్టులు: సీనియర్ రిజిస్ట్రార్, రిజిస్ట్రార్, రెసిడెంట్ హౌస్ ఆఫీసర్
- విభాగాలు: జనరల్ సర్జరీ, పాథాలజీ, జనరల్ మెడిసిన్, రెస్పిరేటరీ డిసీజెస్, అనెస్థీషియాలజీ, ఒ&జి, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, డెంటల్
- కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
- అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు సీనియర్ రిజిస్ట్రార్‌కు పీజీ డిగ్రీ, రిజిస్ట్రార్‌కు రెండేళ్ల డిప్లొమా, ఆర్‌హెచ్ఒకు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
- వయసు: 2016 అక్టోబరు 1 నాటికి ఆర్‌హెచ్ఒలకు 30 ఏళ్లు, మిగిలినవారికి 35 ఏళ్లు మించరాదు
- ఇంటర్వ్యూ: జనవరి 29న
- వేదిక: New Conference Hall, Ispat General Hospital, Sector 19, Rourkela- 769005
- వెబ్‌సైట్: www.sail.co.in

ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని బాలాసోర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటిఆర్)- తాత్కాలిక ప్రాతిపదికన గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

- మొత్తం ఖాళీలు: **20**
- విభాగాలవారీ ఖాళీలు: లైబ్రరీ సైన్స్ 4, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్ 4, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ 3, ఎలక్ట్రికల్ 3, మెకానికల్ 2, సివిల్ 2, ఏరోస్పేస్ 2
- అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. లైబ్రరీ సైన్స్ విభాగానికి అందులో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- స్టయిపెండ్: నెలకు రూ.4984
- ట్రైనింగ్: ఏడాది
- ఇంటర్వ్యూ: జనవరి 27
- వేదిక: Integrated Test Range, Chandipur - 756025, Balasore(Odisha)

కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ (ఐసిహెచ్ఆర్) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **21**
- పోస్టులు: ఎడిటోరియల్ అసిస్టెంట్ 2, అసిస్టెంట్ 1, జిరాక్స్ ఆపరేటర్ 1, కాపీ హోల్డర్ 1, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ 1, అకౌంట్స్ క్లర్క్ 1, లోయర్ డివిజన్ క్లర్క్ 13, కార్ డ్రైవర్ 1
- వయసు: పోస్టును అనుసరించి 28 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: 2018 జనవరి 21
- వెబ్‌సైట్: www.ichr.ac.in

న్యూస్ బాక్స్

ఎస్సీ /ఎస్టీ విద్యార్థులకు ఇగ్నో పూర్తి ఫీజు రాయితీ

మనదేశంలో దూర విద్యను అందించడంలో ఇగ్నో (ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ)ది ప్రముఖ పాత్ర. నిరంతరం కరిక్యులంలో మార్పులు చేస్తూ నూతన కోర్సులను ప్రవేశపెట్టడంలో ముందుండే ఇగ్నో ప్రస్తుతం విద్యార్థులకు మరో కానుకను అందించడానికి సిద్ధమైంది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇగ్నో కోర్సులలో పూర్తి ఫీజు రాయితీని కల్పించనుంది. జనవరి 2018 సెషన్‌లో సర్టిఫికెట్, డిగ్రీ, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం పొందే వారికి మాత్రమే ఈ సదుపాయం వర్తిస్తుంది.

- గతంలోని ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానానికి కొనసాగింపుగా ఈ పథకాన్ని ప్రకటించారు. ఫీజు రాయితీ పొందాలనుకునే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఇగ్నో ప్రాంతీయ కేంద్రాలు లేదా అధ్యయన కేంద్రాలలో దరఖాస్తును స్వయంగా అందజేయవచ్చు. దరఖాస్తును ఇగ్నో వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తిగా నింపి, అవసరమైన ధ్రువపత్రాలతోపాటు కుల ధృవీకరణ సర్టిఫికెట్‌ను కూడా తప్పనిసరిగా జతచేయాలి. ఆఫ్‌లైన్ ద్వారా నేరుగా దరఖాస్తు సమర్పించాలనుకునే వారు ఎలాంటి ఫీజును చెల్లించాల్సిన అవసరం లేదు.
- ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తును సమర్పించే వారు మాత్రం ఆన్‌లైన్ ద్వారా ఫీజును చెల్లించాలి. వీరికి ప్రవేశ ప్రక్రియ పూర్తయిన తరవాత ఫీజును వాపసు చేస్తారు. ఇగ్నో ప్రస్తుతం సర్టిఫికెట్, డిప్లొమా, డిగ్రీ, డాక్టోరల్, తదితరాలకు సంబంధించి 228 రకాల కోర్సులను ఆఫర్ చేస్తోంది. డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ వంటి కోర్సులు చేస్తున్న విద్యార్థులు తమ నైపుణ్యాలు మెరుగుపరుచుకొనేందుకు సర్టిఫికెట్ స్థాయిలో కొన్ని కోర్సులను ఇగ్నో అందిస్తోంది. వాటిల్లో ముఖ్యమైనవి.. సర్టిఫికెట్ ఇన్ ఫంక్షనల్ ఇంగ్లీష్, సర్టిఫికెట్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సర్టిఫికెట్ ఇన్ కమ్యూనికేషన్, ఐటీ స్కిల్స్. వీటి వ్యవధి ఆరు నెలలు. చదువు పూర్తయిన తరవాత ఉద్యోగాన్వేషణలో ఈ కోర్సులు ఎంతో ఉపకరిస్తాయి.

- జనవరి సెషన్ అడ్మిషన్లకు చివరి తేదీ: జనవరి 31, 2018
- మరిన్ని వివరాల కోసం: ఇగ్నో ప్రాంతీయ కేంద్రాలు లేదా అధ్యయన కేంద్రాలను సంప్రదించవచ్చు.
- వెబ్‌సైట్: www.ignou.ac.in

మరాఠాల చరిత్రలో పీష్వాల యుగం



బాలాజీ విశ్వనాథ్ మొదటి పీష్వా. ఈ పదవిని సాహు చేత వంశపారంపర్యం చేయించాడు. బాలాజీ విశ్వనాథ్‌కు 'సేనాకర్తె' అనే బిరుదు ఉంది. ఇతడు మహారాష్ట్రుల ప్రభావాన్ని దక్కన్‌కు వ్యాపింపజేశాడు.

పోటీ పరీక్షల ప్రత్యేకం
హిస్టరీ

మొదటి బాజీరావ్ (1720 - 1740)

మొదటి బాజీరావ్ పీష్వాల్లోకెల్లా గొప్పవాడు. హిందూ పద్ పద్ షాహీ సిద్ధాంతాన్ని పేర్కొన్నాడు. నైజాం నవాబును పాల్ఖేడ్ యుద్ధంలో ఓడించి ముంషిగావ్ ఒప్పందం చేసుకొన్నాడు. చౌత్, సర్దేశ్‌ముఖ్ పన్నులు వసూలు చేశాడు. కాండాన్ని నరికేస్తే కొమ్మలు వాటంతట అవే పడిపోతాయనేది ఇతని సిద్ధాంతం. ఇతన్ని రణ వీరుడైన పీష్వా, మూర్తీభవించిన హిందూశక్తిగా భావిస్తారు.

బాలాజీ బాజీరావ్ (1740 - 61)

బాలాజీ బాజీరావ్‌ను నానా సాహెబ్ అని కూడా పిలుస్తారు. ఇతని కాలంలో ఆఫ్ఘన్ పాలకుడైన అహమ్మద్ షా అబ్దాలీతో మహారాష్ట్రులు క్రీ.శ.1761లో చేసిన మూడో పానిపట్టు యుద్ధంలో ఓడిపోయారు.

మాధవరావు -1 (1761 - 1773)

అలహాబాద్‌లో బంధీగా ఉన్న మొగల్ చక్రవర్తి రెండో షా ఆలంను ఢిల్లీకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాడు.

నారాయణరావు (1773 - 74)

నారాయణరావును తన పిన తండ్రి కుమారుడైన రఘునాథరావు హత్య చేశాడు.

రఘునాథరావు (రఘోబా) (1774 - 75)

ఇతడు పీష్వాగా ఉన్న సమయంలోనే ఆంగ్లో - మరాఠా యుద్ధం ప్రారంభమైంది.

ఆంగ్లో - మరాఠా యుద్ధాలు (1775 - 1819)

మొదటి ఆంగ్లో - మహారాష్ట్ర యుద్ధం (1775 - 82)

మొదటి ఆంగ్లో - మహారాష్ట్ర యుద్ధ కాలంలో వారన్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్. పీష్వాగా ఉన్న నారాయణరావును 1773 ఆగస్టు 30న హత్య చేయించి తనను తాను పీష్వాగా ప్రకటించుకొన్నాడు. నారాయణ రావు మరణానంతరం అతని భార్య గంగాబాయి, మాధవరావ్-IIకు జన్మనిచ్చింది. మరాఠా మేధావులు అయిన నానాఫడ్నవీస్ (బాలాజీ పండిట్), మహదాజి సింధియాలు మాధవరావ్ - IIను పీష్వాగా ప్రకటించారు. దీంతో రఘోబా ఆంగ్లేయుల సహాయాన్ని కోరాడు.

సూరత్ ఒప్పందం

క్రీ.శ. 1775లో రఘోబా బొంబాయి ప్రభుత్వ సహాయాన్ని అర్థిస్తూ సూరత్ ఒప్పందాన్ని చేసుకొన్నాడు. దీని ప్రకారం సాల్సెట్టి, బేసిన్, బ్రోచ్‌లోని కొంత ఆదాయాన్ని కంపెనీకి ఇవ్వాలి. వారన్ హేస్టింగ్స్ దాన్ని తిరస్కరించి నానా ఫడ్నవీస్‌తో పురంధర్ ఒప్పందాన్ని కుదుర్చుకొన్నారు. దీని ప్రకారం బ్రిటిష్ వారు రఘోబాకు సహాయం చేయకూడదు. అయినప్పటికీ బొంబాయి ప్రభుత్వం రఘోబాకు ఆశ్రయం కల్పించింది. దీంతో నానా ఫడ్నవీస్ పశ్చిమ భారత్‌లో ఫ్రెంచి వారికి ఒక ఓడరేవు ఇస్తానంటూ సెయింట్ లూబిన్ (ఫ్రాన్స్)ను ఆహ్వానించాడు. దీన్ని అవమానంగా భావించిన ఆంగ్లేయులు పురంధర్ సంధి ద్వారా ఆగిన యుద్ధాన్ని తిరిగి కొనసాగించారు.

వడగాం, సాల్బే సంధులు

క్రీ.శ. 1779లో కాక్ బర్న్ నాయకత్వంలోని ఆంగ్లేయులు మహారాష్ట్రులతో తెలగాం యుద్ధం చేసి ఓడిపోయి వడగాం సంధి చేసుకొన్నారు. కానీ వారన్ హేస్టింగ్స్ దీన్ని తిరస్కరించి జనరల్ గొగార్డ్‌ను మరాఠాల మీదికి పంపాడు. ఇతడు అహ్మదాబాద్‌ను, బసేన్‌ను ఆక్రమించాడు. క్రీ.శ. 1782లో బ్రిటిషర్లు, మహారాష్ట్రులు సాల్బే సంధి చేసుకొన్నారు. దీని ద్వారా 'సాల్సెట్టి' అనే ప్రాంతాన్ని కంపెనీకి ఇచ్చారు. మాధవరావు-IIను పీష్వాగా గుర్తించారు. రఘోబాకు భరణం ఇప్పించారు.

రెండో ఆంగ్లో - మరాఠా యుద్ధం (1803 - 05)

రెండో ఆంగ్లో మరాఠా యుద్ధ సమయంలో బ్రిటిష్ గవర్నర్ జనరల్ వెల్లస్లీ. బాజీరావు - I కాలం నుంచి మరాఠాలు అనేక సర్దారులుగా విడిపోయారు. పుణేలో పీష్వాలు, నాగపూర్‌లో బోంస్లేలు, గ్వాలియర్‌లో సింధియాలు, ఇండోర్‌లో హోల్కర్‌లు, బరోడాలో గైక్వాడ్‌లుగా పేరు పొందారు.

బస్సెన్ సంధి

ఇండోర్ పాలకుడు జస్వంత్ రావ్ హోల్కర్‌కు 2వ బాజీరావుకు వ్యక్తిగత విభేదాలు ఏర్పడ్డాయి. దీంతో 1802లో పుణే వద్ద జరిగిన యుద్ధంలో 2వ బాజీ రావు ఓడిపోయాడు. దీనికి ప్రతీకారంగా పీష్వా బాజీరావు- II బ్రిటిష్ సహాయాన్ని అర్థిస్తూ బస్సెన్ సంధి చేసుకొన్నాడు. ఈ సంధి ప్రకారం 2వ బాజీరావు, వెల్లస్లీ మధ్య సైన్య సహకార ఒడంబడిక జరిగింది. దీని ప్రకారం.. ఐరోపా సేనలు శాశ్వతంగా పీష్వా వద్ద ఉండాలి. వాటి ఖర్చుల నిమిత్తం రూ.26 లక్షల శిస్తు నిచ్చే భూమిని కంపెనీకి ఇవ్వాలి. ఆంగ్లేయులతో తప్ప ఇతర ఐరోపావారితో ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదు. రెండో బాజీరావు రక్షణ పేరుతో మహారాష్ట్రుల రాజకీయ అస్థిత్వం నాశనమయింది.

బస్సెన్ సంధి పరిణామాలు: ఈ సంధి తరవాత మహారాష్ట్రులందరూ కలుస్తారని ఇక వారితో యుద్ధమే ఉండదని వెల్లస్లీ తలిచాడు. కానీ బోంస్లేలు, సింధియాలు, గైక్వాడ్‌లు బ్రిటిష్ వారితో కలవలేదు. యుద్ధం అనివార్యమని భావించిన వెల్లస్లీ ఇద్దరు జనరల్స్‌ను మరాఠాలపై దాడికి పంపాడు. వారిలో ఆర్థర్ వెల్లస్లీ, బోంస్లే (నాగపూర్)లపై దాడి చేసి వారిని ఓడించి దేవ్‌గాం సంధి చేసుకొన్నాడు. ఈ సంధి ప్రకారం బోంస్లేలు కటక్, బాలాసోర్, వార్దానది పశ్చిమాన ఉన్న భూభాగాన్ని ఆంగ్లేయులకు ఇచ్చారు. లేక్, గ్వాలియర్‌పై దాడి చేసి సింధియాలను ఓడించి 'సుర్జీ అర్జున్‌గాం' ఒప్పందాన్ని చేసుకొన్నాడు. ఈ ఒప్పందం ప్రకారం సింధియాలు జైపూర్, జోథ్‌పూర్, గీహత్ కోటలను, గంగా యమున నదుల మధ్య ఉన్న భూభాగాన్ని బ్రిటిషర్లకు ఇచ్చారు. జాన్ మాల్కోను గ్వాలియర్ అధివాసిగా బ్రిటిషర్లు నియమించారు. క్రీ.శ.1805 నాటికి ఎవరూ గెలిచే స్థితిలో లేకపోవడంతో రాజ్‌ఘాట్ ఒప్పందం కుదిరింది. దీంతో రెండో మహారాష్ట్ర యుద్ధం ముగిసింది.

మూడో ఆంగ్లో-మరాఠా యుద్ధం (1817 - 19)

మూడో ఆంగ్లో మరాఠా యుద్ధ సమయంలో అప్పటి బ్రిటిష్ గవర్నర్ జనరల్ మార్క్వెస్ హేస్టింగ్స్. బస్సెన్ ఒప్పందం తర్వాత పీష్వా 2వ బాజీరావు పూర్తిగా తన అధికారాలను కోల్పోయి బ్రిటిషర్ల చేతిలో కీలు బొమ్మగా మారాడు. తాను పోగొట్టుకొన్న ప్రతిష్ఠను తిరిగి పొందాలని భావించి పుణేలోని బ్రిటిష్ రెసిడెంట్ కార్యాలయంపై దాడి చేసి ఆంగ్లేయులను తరిమివేశాడు. దాంతో మార్క్వెస్ హేస్టింగ్, జనరల్ ముల్కోస్‌ను మరాఠాలపైకి పంపాడు.

ముల్కోస్ చేసిన యుద్ధాలు

- కిర్కి, కోరిగారి యుద్ధాల్లో పీష్వాలను ఓడించాడు
- సీతల్ బల్ది యుద్ధంలో బోంస్లేలను, మహదీపూర్ యుద్ధంలో హోల్కర్లను ఓడించాడు.

బ్రిటిషర్లు మహారాష్ట్రులతో చేసుకొన్న సంధులు

- పీష్వాలతో - పుణే ఒప్పందం - 1817
- సింధియాలతో - గ్వాలియర్ ఒప్పందం - 1817
- బోంస్లేలతో - నాగపూర్ ఒప్పందం - 1817
- హోల్కర్‌లతో - మాండసోర్ ఒప్పందం - 1818

మరాఠాల పతనం

మాండసోర్ సంధితోనే మూడో ఆంగ్లో మరాఠా యుద్ధం ముగిసింది. ఈ సంధి తరవాత మరాఠా రాజ్యం పూర్తిగా బ్రిటిష్ వారి ఆధీనంలోకి వచ్చింది.

బి.వి. నారాయణరెడ్డి




న్యూజిలాండ్ X పాకిస్థాన్
ఐదో వన్డే (శుక్రవారం)
తెల్లవారుజామున
3.30 నుంచి
స్టార్‌స్పోర్ట్స్ సెలెక్ట్ 1 లో...

అండర్-19 వరల్డ్‌కప్
బంగ్లాదేశ్ x ఇంగ్లండ్
తెల్లవారుజామున 2.45 నుంచి
స్టార్‌స్పోర్ట్స్ 1 లో...

ఆస్ట్రేలియన్ ఓపెన్
ఉదయం
5.30 నుంచి
సోనీ సిక్స్‌లో...





6/39
రెండో ఇన్నింగ్స్‌లో ఎంగిడి ప్రదర్శన ఇది. అరంగేట్ర టెస్టులోనే ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన సౌతాఫ్రికా ఆరో పేసర్ ఎంగిడి.

లుంగి ఎంగిడి
12.2-3-39-6

లక్ష్యం 287.. చేసింది 35 పరుగులే.. చేజార్చుకుంది మూడు వికెట్లు.. ఉన్నవి ఏడు వికెట్లు.. మిగిలింది మరో రోజు ఆట.. గెలవాలంటే ఇంకో 252 పరుగులు కావాలి. డ్రా చేసుకోవాలన్నా రోజంతా పోరాడాలి...! ఇలాంటి పరిస్థితుల్లో ఎంతో జాగ్రత్తగా బ్యాటింగ్ చేయాలి..! కానీ, నయా వాల్ పుజారా ఒకే టెస్టులో రెండు సార్లు రనౌటయ్యాడు..! మరో కపిల్‌గా భావిస్తున్న హార్దిక్ దూరంగా వెళ్తున్న బంతిని వెంటాడి మరీ పెవిలియన్ చేరాడు..! రెగ్యులర్ ఆటగాళ్ల వల్లే కాలేదు తనతో ఏమవుతుందనుకున్నాడో ఏమో పార్థివ్ కాడి వదిలేశాడు..! అశ్విను వారిని అనుసరించాడు..! రోహిత్ ఆఖర్లో బ్యాటు ఝుళిపించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది..! మొత్తంగా ఉపఖండంలో టన్నుల కొద్దీ పరుగులు చేసే మన వీరులు ప్రత్యర్థి అరంగేట్రం పేసర్ లుంగి ఎంగిడి పేస్ దెబ్బకు మూకుమ్మడిగా బ్యాట్లెత్తేశారు..! తొలి టెస్టులోనే అతణ్ణి హీరోని చేస్తూ జీరోలయ్యారు..!

ఫలితం.. మరో దారుణమైన పరాజయం..! విదేశీ గడ్డపై మరో సిరీస్ పరాభవం..! గతంలో ఎప్పుడూ లేని విధంగా బౌలర్లు గొప్పగా రాణించినా.. ఎన్నో అవకాశాలను సృష్టించినా.. వాటిని బ్యాట్స్‌మెన్ ఏ మాత్రం సద్వినియోగం చేసుకోలేకపోయారు. దీంతో రెండో టెస్టులో భారత్ చిత్తుగా ఓడిపోయింది..! మూడు టెస్టుల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 0-2తో సఫారీలకు అప్పగించింది..! వరుసగా తొమ్మిది సిరీస్‌ల టీమిండియా విజయయాత్రకు సఫారీ గడ్డపై అత్యంత అవమానకర పరిస్థితుల్లో అడ్డుకట్ట పడింది..! విదేశీ గడ్డపై మనకు ఓటమి కొత్తేం కాకపోయినా.. నెంబర్ వన్ స్థానంలో ఉన్న కోహ్లీసేన ఆడిన.. ఓడిన తీరే బాధిస్తోంది..!



చిత్తుగా.. చెత్తగా..

- రెండో టెస్టులో భారత్ ఘోర పరాజయం
- ఎంగిడి దెబ్బకు 151కే ఆలౌట్
- 0-2తో సిరీస్ కోల్పోయిన కోహ్లీసేన
- 9 వరుస సిరీస్ విజయాలకు బ్రేక్

సెంచూరియన్: ఫలితం ఊహించినదే. కానీ, కనీస పోరాటాన్ని కూడా చూపని టీమిండియా... సౌతాఫ్రికా గడ్డపై దారుణ ఓటమిని మూటగట్టుకుంది. స్వదేశంలో ఎవ్వరికీ లొంగని భారత బ్యాట్స్‌మెన్.. సఫారీల పేస్ దెబ్బకు మళ్లీ దాసోహమన్నారు. సిరీస్ ఆశలు నిలుపుకోవాలంటే కచ్చితంగా నెగ్గాల్సిన రెండోటెస్టులో కోహ్లీసేన 135 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. కుర్ర పేసర్ లుంగి ఎంగిడి (6/39) ధాటికి నిలువలేక ఒక్క సెషన్‌లోనే పోరాటాన్ని ముగించింది. 287 పరుగుల లక్ష్య ఛేదనలో చివరిరోజైన బుధవారం భారత్ 151 రన్స్‌కే కుప్పకూలింది. రోహిత్ (47), షమి (28) మినహా ఎవ్వరూ క్రీజులో నిలువలేకపోయారు. పుజారా (19), పార్థివ్ పటేల్ (19), హార్దిక్ పాండ్యా (6), అశ్విన్ (3) విఫలమయ్యారు. 6వికెట్లు తీసిన ఎంగిడి 'మ్యాన్ ఆఫ్ మ్యాచ్'గా నిలిచాడు. రబాడ 3 వికెట్లతో సత్తా చాటాడు. సఫారీలు ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకున్నారు.

పుజారా మళ్లీ రనౌట్.. భారత్ అవుట్..


సెంచూరియన్‌లో 250 పైచిలుకు లక్ష్యాన్ని ఇప్పటిదాకా ఏ జట్టూ ఛేదించింది లేదు. పైగా, ప్రత్యర్థి పేస్ చతుష్టయం దెబ్బకు ఓపెనర్లతో పాటు తొలి ఇన్నింగ్స్ శతక హీరో కోహ్లీ కూడా నాలుగోరోజే పెవిలియన్ చేరాడు. అయినా ఎక్కడో చిన్న ఆశ..! కారణం క్రీజులో ఉన్న పుజారానే. మిగతా బ్యాట్స్‌మెన్ సహకారంతో చటేశ్వర్ క్రీజులో నిలిస్తే జట్టుకు అవకాశాలు లేకపోలేదు. కానీ, తనపై ఉంచిన నమ్మకాన్ని పుజారా వమ్ము చేశాడు. ఓవర్‌నైట్ స్కోరు 35/3తో ఛేదన కొనసాగించిన భారత్‌కు తొలి గంట ప్రాణ సంకటంగా మారగా.. 19వ బంతికే పుజారా పేలవంగా రనౌటయ్యాడు. ఫిలాండర్ వేసిన ఆ బంతిని పార్థివ్ ఫైన్ లెగ్ వైపు ఆడి డబుల్ తీశాడు. ఈ లోపు బౌండ్రీలైన్ వద్ద డైవ్ చేస్తూ ఎంగిడి బంతిని ఆపగా.. డివిల్లీర్స్ దాన్ని కీపర్ వైపు విసిరాడు. ఇదంతా గమనిస్తున్నా గుడ్డిగా మూడో పరుగు కోసం ప్రయత్నించిన పుజారా క్రీజులోకి వచ్చే లోపు డికాక్ వికెట్లను గిరాటేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో మొదటి బంతికే రనౌటైన పుజారా.. మరోసారి నిరాశగా పెవిలియన్ చేరాడు. ఇక్కడినుంచే భారత పతనం మొదలైంది. మూడు ఓవర్ల తర్వాత రబాడ బౌలింగ్‌లో పార్థివ్.. మోర్నీ మోర్కెల్‌కు చిక్కాడు. మరో ఎండ్‌లో నిలకడగా ఆడుతున్న రోహిత్‌తో ఆరో వికెట్‌కు 18 రన్స్ జోడించిన హార్దిక్ పాండ్యా... ఎంగిడి బౌలింగ్‌లో కీపర్‌కు క్యాచ్ ఇచ్చాడు. అప్పటికే భారత ఆశలు అడుగంటాయి. పది బంతుల తర్వాత అశ్విన్‌ను కూడా ఎంగిడి బుట్టలో వేసుకున్నాడు. అప్పటికి 87/7తో నిలిచిన కోహ్లీసేన వందలోపే ఆలౌటయ్యేలా కనిపించింది. ఈ దశలో రోహిత్‌తో కలిసి టెయిలెండర్ షమి కాసేపు ప్రతిఘటించాడు. ఈ ఇద్దరూ ఎనిమిదో వికెట్‌కు 61 బంతుల్లోనే 54 పరుగులు జోడించడంతో ఆట మరో సెషన్‌కు వెళ్లేలా కనిపించింది. కానీ, రోహిత్ లంచ్‌కు ముందు రబాడ బౌలింగ్‌లో డీప్‌లో కేశవ్‌కు చిక్కాడు. మ్యాచ్ ఫలితం వచ్చే చాన్సుండడంతో ఉదయం సెషన్‌ను కొనసాగించగా.. 6బంతుల తర్వాత షమిని ఎంగిడి పెవిలియన్ చేర్చి ఐదో వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. రెండు ఓవర్ల తర్వాత బుమ్రా (2)ను కూడా అవుట్ చేసి భారత్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. మొత్తంగా చివరి రోజు 6.2 ఓవర్లలోనే 6 వికెట్లు తీసిన ఎంగిడి భారత్‌ను దెబ్బకొట్టాడు.

స్కోరు బోర్డు

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 335; భారత్ తొలి ఇన్నింగ్స్: 307; దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్: 258; భారత్ రెండో ఇన్నింగ్స్ (లక్ష్యం 287): విజయ్ (బి) రబాడ 9, రాహుల్ (సి) కేశవ్ (బి) ఎంగిడి 4, పుజారా (రనౌట్) 19, కోహ్లీ (ఎల్బీ) ఎంగిడి 5, పార్థివ్ (సి) మోర్కెల్ (బి) రబాడ 19, రోహిత్ (సి) డివిల్లీర్స్ (బి) రబాడ 47, హార్దిక్ (సి) డికాక్ (బి) ఎంగిడి 6, అశ్విన్ (సి) డికాక్ (బి) ఎంగిడి 3, షమి (సి) మోర్కెల్ (బి) ఎంగిడి 28, ఇషాంత్ (నాటౌట్) 4, బుమ్రా (సి) ఫిలాండర్ (బి) ఎంగిడి 2; **ఎక్స్‌ట్రాలు: 5, మొత్తం: 50.2 ఓవర్లలో 151 ఆలౌట్; వికెట్ల పతనం:** 1-11, 2-16, 3-26, 4-49, 5-65, 6-83, 7-87, 8-141, 9-145; **బౌలింగ్:** ఫిలాండర్ 10-3-25-0, రబాడ 14-3-47-3, ఎంగిడి 12.2-3-39-6, మోర్కెల్ 8-3-10-0, కేశవ్ 6-1-26-0.

1
రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ రనౌటైన భారత తొలి బ్యాట్స్‌మన్ పుజారా. ఓవరాల్‌గా 23వ ప్లేయర్.





కోహ్లీ గరం గరం..

రెండోటెస్టు ఓటమి బాధలో ఉన్న కెప్టెన్ విరాట్.. హాట్‌హాట్‌గా నడిచిన మీడియా సమావేశంలో సహనం కోల్పోయాడు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా ఎదురుప్రశ్నలు వేశాడు. ఉపఖండ పిచ్‌ను పోలిన సెంచూరియన్‌లో భారత్ ఉత్తమ కూర్పుతో బరిలోకి దిగితే బాగుండేది అన్నప్పుడు.. 'బెస్ట్ లెవెన్ (ఉత్తమ జట్టు) ఏది?' అని ఎదురు ప్రశ్నించాడు. 'ఒకవేళ మేం ఈ మ్యాచ్ నెగ్గితే అప్పుడిది బెస్ట్ లెవెన్ అయి ఉండేదా? ఫలితాల ఆధారంగా జట్టును ఎంచుకోం. బెస్ట్ లెవెన్‌తో ఆడాల్సిందని మీరంటున్నారు. అప్పుడు బెస్ట్ లెవెన్ ఏదో మీరే చెప్పండి. దానితోనే ఆడతాం' అని ఘాటుగా బదులిచ్చాడు. ఈ మ్యాచ్‌లో ఎంచుకున్న తుదిజట్టును కోహ్లీ సమర్థించాడు. 'ఓటమి కచ్చితంగా బాధిస్తుంది. కానీ, మనం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడాలి. నువ్వు ఈ మ్యాచ్‌లో విఫలమైతే..ఆడడానికి పనికిరావని ఒక ఆటగాడికి చెప్పలేం కదా! మేం బెస్ట్ లెవెన్‌తో బరిలోకి దిగినప్పుడు భారత్‌లో ఓడిపోలేదా? ఎవరు ఎంపికైనా జట్టు అవసరాలకు తగ్గట్టుగా ఆడాలి. అందువల్లే మాకు ఇంత పెద్ద కోర్ టీమ్ ఉన్నది. గతంలోనూ మెరుగ్గా కనిపించిన జట్టుతో ఆడినా ఓడిపోయాం' అని విరాట్ అన్నాడు.

హాకీలో బోణీ అదిరింది!

టౌరంగ (న్యూజిలాండ్): నాలుగు దేశాల ఇన్విటేషనల్ టోర్నీలో భారత్ శుభారంభం చేసింది. దిల్‌ప్రీత్ సింగ్, అరంగేట్రం ప్లేయర్ వివేక్ సాగర్ ప్రసాద్ డబుల్ ధమాకాతో చెలరేగడంతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 6-0తో జపాన్‌ను చిత్తు చేసింది. దిల్‌ప్రీత్ (35వ, 45వ), వివేక్ (12వ, 28వ), రూపీందర్ (7వ), హర్మన్‌ప్రీత్ (41వ) గోల్స్ చేశారు. గురువారం జరిగే మ్యాచ్‌లో బెల్జియంతో భారత్ తలపడనుంది.

అండర్-19 క్రికెటర్ల సందడి



అండర్-19 వరల్డ్‌కప్‌లో క్వార్టర్స్‌కు చేరిన యువ భారత ఆటగాళ్లు.. క్రికెట్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్నారు. భారత్-జపాన్ హాకీ మ్యాచ్ వీక్షణకు కోచ్ రాహుల్ ద్రావిడ్‌తో కలిసి వచ్చారు. స్టాండ్స్‌లో నుంచి భారత హాకీ జట్టును ఉత్సాహపరిచారు.

షూటర్ అనీష్ రికార్డు స్కోరు!



పుణె: భారత యువ షూటర్ అనీష్ భన్‌వాలా జాతీయ చాంపియన్‌షిప్ ట్రయల్స్‌లో ప్రపంచ రికార్డు స్కోరు నమోదుచేసి ఔరా అనిపించాడు. ఇక్కడి కర్నీసింగ్ షూటింగ్ రేంజ్‌లో బుధవారం జరిగిన రెండో ట్రయల్స్‌లో 15ఏళ్ల అనీష్ 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ ఈవెంట్‌లో ఏకంగా 37 పాయింట్లు స్కోరు చేసి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. అనీష్ తాజా ప్రదర్శనతో 2014లో బీజింగ్ ప్రపంచ కప్‌లో ఇటలీ షూటర్ రికియార్డో నమోదుచేసిన 35 పాయింట్ల స్కోరు బద్ధలైంది. అయితే, అంతర్జాతీయ షూటింగ్ సమాఖ్య నిబంధనల ప్రకారం ఈ ట్రయల్స్ ప్రపంచస్థాయి లేదా అంతర్జాతీయ లేదా ఖండాంతర టోర్నీ కాకపోవడంతో అనీష్ నమోదుచేసిన స్కోరుకు ప్రపంచరికార్డుగా గుర్తింపు ఉండదు.

లంకకు జింబాబ్వే షాక్


జింబాబ్వే ఆటగాళ్ల ఆనందం

ఢాకా: బంగ్లాదేశ్‌లో జరుగుతున్న ముక్కోణపు సిరీస్‌లో శ్రీలంకపై జింబాబ్వే 12 పరుగుల తేడాతో నెగ్గింది. బుధవారం జరిగిన వన్డే మ్యాచ్‌లో సికిందర్ రజా (81 నాటౌట్), మసకద్జ (73) అర్ధ శతకాలతో చెలరేగడంతో తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 290 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో చతార (4/33) విజృంభించడంతో లంక 48.1 ఓవర్లలో 278 ప రుగులకే కుప్పకూలింది. కుశాల్ పెరీర (80), తిసార పెరీర (64) పోరాడినా ఫలితం లేకపోయింది.

మారడోనా కుటుంబంలో కలహాలు


భార్యతో మారడోనా

బ్యూనస్ ఎయిర్స్: అర్జెంటీనా సాకర్ దిగ్గజం డిగో మారడోనా కూతురి వివాహం కుటుంబంలో కలహాలకు కారణమవుతోంది. మారడోనా కుమార్తె డల్మా వచ్చే ఏప్రిల్‌లో పెళ్లి చేసుకోబోతోంది. అయితే తన వివాహానికి సవతి తల్లి (రికో)ని డల్మా ఇంకా ఆహ్వానించకపోవడంతో.. మారడోనా కూతురి పెళ్లికి వెళతాడా లేదా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 'నా భార్య రికోను ఆహ్వానించక పోతే నేను కూడా వెళ్లను' అని మారడోనా మీడియాతో అన్నాడు. క్లాడియా విల్లాఫనే-మారడోనా దంపతులకు ఇద్దరు కుమార్తెలు డల్మా, గియన్నియా జన్మించారు. తర్వాత వీరు విడిపోయారు.

ఫుట్‌బాల్‌కు రొనాల్డినో గుడ్‌బై

సావో పౌలో: బ్రెజిల్ ఫుట్‌బాల్ ప్లేయర్ రొనాల్డినో.. తన కెరీర్‌కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించాడు. దాదాపు రెండేళ్లుగా అతడు కాంపిటీటివ్ ఫుట్‌బాల్‌కు దూరంగా ఉంటున్నాడు. 2002 సాకర్ ప్రపంచ కప్ నెగ్గిన బ్రెజిల్ జట్టులో రొనాల్డిన్హో కీలక సభ్యుడు.

ఫైనల్లో భారత్

20న పాక్‌తో అమీతుమీ ▸ అంధుల క్రికెట్ ప్రపంచకప్



అజ్మన్ (యూఏఈ): అంధుల క్రికెట్ ప్రపంచకప్‌లో ఫేవరెట్ భారత్ జోరు కొనసాగుతోంది. టోర్నీలో ఓటమన్నదే లేని భారత్ అదే జోష్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌పై ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. శనివారం జరిగే టైటిల్‌ఫైట్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. సెమీస్‌లో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లా 38.5 ఓవర్లలో 256 పరుగులకు ఆలౌటైంది. బంగ్లా బ్యాట్స్‌మన్ అబ్దుల్ మాలిక్ (108) అజేయ సెంచరీ సాధించాడు. భారత బౌలర్లలో తెలుగు క్రికెటర్ దుర్గారావు 20 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. దీపక్, ప్రకాశ్ చెరో రెండు వికెట్లు తీశారు. లక్ష్యఛేదనలో భారత్ తరపున గణేశ్‌భాయ్ ముహుద్కార్ (69 బంతుల్లో 112) అద్భుత సెంచరీతో అదరగొట్టాడు. ఫలితంగా భారత్ 23 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 259 పరుగులు చేసి గెలుపొందింది. మిగతా బ్యాట్స్‌మెన్‌లో దీపక్ (43 బంతు ల్లో 53) అర్ధసెంచరీ చేయగా, నరేశ్ 18 బంతుల్లోనే 40 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. గణేశ్‌భాయ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

నడాల్ ముందంజ

▸ మూడో రౌండ్‌లో వోజ్నియాకి, స్విటోలినా, వోస్తపెంకో



మెల్‌బోర్న్: టాప్‌సీడ్ రఫెల్ నడాల్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మరో సునాయాస విజయంతో ముందంజ వేశాడు. ఇక టైటిల్ ఫేవరెట్, మూడో సీడ్ గ్రిగర్ దిమిత్రోవ్ రెండోరౌండ్ గట్టేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. పురుషుల విభాగంలో ఇతర సీడెడ్‌లు మారిన్ సిలిచ్, నిక్ కిరియోస్ అలవోకగా మూడో రౌం డ్‌లోకి ప్రవేశించారు. మహిళల్లో రెండోసీడ్ వోజ్నియాకి, నాలుగోసీడ్ స్విటోలినా, ఏడోసీడ్ జెలెనా వోస్తపెంకో రెండోరౌండ్ విజయానికి శ్రమించాల్సి వచ్చింది.

నడాల్ వరుస సెట్ల విజయం

వరల్డ్ నెంబర్ వన్ రఫెల్ నడాల్ అలవోకగా మూడో రౌండ్‌లోకి అడుగుపెట్టాడు. స్పెయిన్‌కు చెందిన రఫా..6-3, 6-4, 7-6 (4) స్కోరుతో 52వ ర్యాంకర్ లియోనార్డో మేయర్ (అర్జెంటీనా)ను రెండో రౌండ్‌లో చిత్తు చేశాడు. రెండు గంటలా 38 నిమిషాల ఈ మ్యాచ్‌లో నడాల్ కేవలం ఒకసారే సర్వీస్ కోల్పోవడం గమనార్హం. నిరుటి రన్నరప్ నడాల్ తదుపరి రౌండ్‌లో బోస్నియా హెర్జగోవినాకు చెందిన 28వ సీడ్ డమిర్ జుమ్హూర్‌తో తలపడతాడు. మేయర్‌తో పోటీలో కేవలం 10 అనవసర తప్పిదాలే చేసిన స్పెయిన్ బుల్ నడాల్..40 విన్నర్లు సంధించాడు. టైబ్రేకర్‌కు దారితీసిన మూడో సెట్‌లో మాత్రమే రఫెల్ సర్వీస్‌ను ఒకేఒకసారి మేయర్ బ్రేక్ చేయగలిగాడు.

దిమిత్రోవ్‌కు ముచ్చెమటలు..

బల్గేరియాకు చెందిన దిమిత్రోవ్‌కు అమెరికన్ క్వాలిఫయర్ మెకెంజీ మెక్‌డొనాల్డ్ ముచ్చెమటలు పట్టించాడు. అయితే మూడున్నర గంటల ఈ పోరులో గ్రిగర్ 4-6, 6-2, 6-4, 0-6, 8-6 స్కోరుతో మెక్‌డొనాల్డ్‌పై నెగ్గి ఊపిరి పీల్చుకున్నాడు. మరో మ్యాచ్‌లో ఆరో సీడ్ మారిన్ సిలిచ్ (క్రొయేషియా) 6-1, 7-5, 6-2 స్కోరుతో జొ సౌసా (పోర్చుగల్)పై గెలుపొందాడు. ఇతర మ్యాచ్‌ల్లో స్థానిక ఆటగాడు, 17వ సీడ్ కిరియోస్ 7-5, 6-4, 7-6 (2) స్కోరుతో విక్టర్ ట్రోయ్‌కీ (సెర్బియా)పై నెగ్గాడు.

మూడో రౌండ్‌లో వోజ్నియాకి

డెన్మార్క్‌కు చెందిన కరోలిన్ వోజ్నియాకి తొలి సెట్ కోల్పోయినా పుంజుకొని 3-6, 6-2, 7-5 స్కోరుతో జానా ఫెట్ (క్రొయేషియా)పై విజయంతో మూడో రౌండ్‌లో ప్రవేశించింది. అలాగే నాలుగో సీడ్ ఎలీనా స్విటోలినా (ఉక్రెయిన్) 4-6, 6-2, 6-1 స్కోరుతో సినియా కోవా (చెక్ రిపబ్లిక్)పై, ఏడోసీడ్ వోస్తపెంకో (లాత్వియా) 6-3, 3-6, 6-4 స్కోరుతో డువాన్ (చైనా)పై గెలుపొంది మూడో రౌండ్‌లో అడుగుపెట్టారు.

రెప్పలు గడ్డకట్టేస్తాయ్!

సైబీరియాలో చలి పులి తీవ్రత.. మైనస్ 67 డిగ్రీలుగా నమోదు.. కార్గిల్‌లో మైనస్ 19



బయటికొచ్చి చూస్తే టైమేమో.. మధ్యాహ్నం ఒంటిగంట! థర్మామీటర్‌లో ఉష్ణోగ్రత చూస్తే.. మైనస్ 56 డిగ్రీలు!! అదే పొద్దున్నే అయితే మైనస్ 67 డిగ్రీలు! చలి.. మామూలు చలి కాదు! సాధారణ దుస్తులు ధరించి బయటికెళ్తే మనిషి ప్రాణాలు పోయేంత చలి! రెండు నిమిషాలు బయటనిలబడితే చాలు.. కనురెప్పలు సైతం గడ్డకట్టిపోయేంత చలి. ఇక్కడ కనిపిస్తున్న అమ్మాయి పరిస్థితి అదే. రష్యా ఆర్థిక రాజధాని మాస్కోకు 5300 కిలోమీటర్ల దూరాన ఉన్న సైబీరియా మంచు ఎడారిలోని యకూషియా ప్రాంతంలో పరిస్థితి ఇది! కనుచూపు మేరా కప్పేసిన మంచులో అక్కడి ఓమియకాన్ గ్రామం గజగజ వణికిపోతోంది.. కాదుకాదు.. గడ్డకట్టిపోతోంది! అయితే ఇలా గడ్డకట్టడం ఆ ప్రాంత ప్రజలకు కొత్త కాదు. మైనస్ 40 డిగ్రీలు అక్కడ మామూలు సంగతి. ఆ చలిలో(?)నే అక్కడ వ్యాపారాలు, స్కూళ్లు అన్నీ నడుస్తాయి. కానీ, మంగళవారం మరీ మైనస్ 67కు పడిపోవడంతో స్కూళ్లు మూసేశారు. కాగా, ఓమియకాన్‌లో ఇది రికార్డు ఉష్ణోగ్రత కాదు. 2013లో మైనస్ 71 డిగ్రీలు నమోదైంది. అదే ఇప్పటిదాకా రికార్డు. ఇక మనదేశం విషయానికి వస్తే.. కార్గిల్‌లో మైనస్ 19 డిగ్రీల చలి వణికిస్తోంది. లెహ్‌లో మైనస్ 13.6 డిగ్రీలు, శ్రీనగర్‌లో మైనస్ 3.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

అమెరికాలో మంచు తుఫాను



న్యూయార్క్, జనవరి 17: అమెరికాను మంచు తుఫాను, ఈదురు గాలులతో కూడిన చలి వణికొస్తోంది. మంచు తుపాను కారణంగా ఆగ్నేయ టెక్సస్ నుంచి పశ్చిమ మాసాచుసెట్స్ మార్గంలో రోడ్లపై గుట్టలు గుట్టలుగా మంచు పేరుకుపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మిసిసిపీ, ఉత్తర కరోలినాలో రోడ్లపై 4-8 అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అనేక ప్రాంతాల్లో మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జాక్సన్, మిస్ ప్రాంతాల్లో గత 21 ఏళ్లలో తొలిసారి సాధారణం కన్నా 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. హూస్టన్‌లో సాధారణం కన్నా 20 డిగ్రీలు, డలాస్‌లో 15 డిగ్రీలు, బర్మింగ్‌హామ్‌లో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. పొగమంచు వల్ల అమెరికా ఎయిర్‌లైన్స్, డెల్టా ఎయిర్‌లైన్స్ ఉమ్మడిగా 1200 విమానాలను రద్దు చేశాయి. 650 విమానాలు ఆలస్యంగా నడిచాయి. కాగా మంచు ప్రభావం న్యూయార్క్‌నూ తాకొచ్చని వాతావరణ నిపుణులు అంటున్నారు.

పౌరహక్కుల్ని ఆధార్ కాలరాస్తోంది

- కీలక కేసుల విచారణ ఆరంభించిన రాజ్యాంగ ధర్మాసనం

న్యూఢిల్లీ, జనవరి 17: ఆధార్ చట్టం పౌరుల ప్రాథమిక హక్కుల్ని హరిస్తోందనీ, ప్రజల గోప్యతను కాలరాస్తోందనీ - ఆరోపించారు దీన్ని సవాల్ చేసిన పలువురు పిటిషనర్లు. ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం బుధవారం ఆధార్ చట్టబద్ధతపై కీలక విచారణ ఆరంభించింది. "ఓ రకంగా ఆధార్ చట్టం దేశప్రజల హక్కుల్ని చంపేస్తుంది. ఇన్నాళ్ళూ ఉన్న ప్రజల రాజ్యాంగం కాస్తా రాజ్యం తాలూకు రాజ్యాంగంగా మారిపోతుంది. దీన్ని డిస్మిస్ చేయాలి" అని పిటిషనర్ల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ లాయర్ శ్యామ్ దివాన్ పేర్కొన్నారు. "ఇది ఒక ఎలక్ట్రానిక్ వల.. 12 డిజిట్ల ఆధార్ నంబర్‌తో ప్రజల పై పూర్తి నిఘా ఉంటుంది. ఇది నియంతృత్వానికి దారితీస్తుంది" అని వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన జడ్జి జస్టిస్ డీవై చంద్రచూడ్-"ప్రజాహితం కోసం ఓ చర్య తీసుకున్నారు. ఒక ప్రభుత్వం తన పౌరులను- ఆధార్ కార్డు తీసుకోండి అని బలవంతంగానైనా ఒప్పించలేకపోయిననాడు, ఆ సమాజమే నిరర్థకంగా, అనవసరంగా మారదా?" అని ప్రశ్నించారు. దీనికి బదులిచ్చిన శ్యామ్ దివాన్- మనమంతా చట్టానికి లోబడి ఉన్నాం. ఇందులో మినహాయింపులు ఉండరాదు. ప్రజలను బలవంతపెట్టి చేస్తే అది నిఘాకు దారితీస్తుంది" అని వ్యాఖ్యానించారు.

జైరామ్ రమేష్ పిటిషన్

ఆధార్ కు సంబంధించిన పిటిషన్లలో ఒకటి రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు జైరామ్ రమేష్ దాఖలు చేసినది. కేంద్రం ఆధార్‌ను మనీ బిల్లుగా పేర్కొనడాన్ని ఆయన తన పిటిషన్లో సవాల్ చేశారు. దీన్ని పరిశీలించిన సీజే దీపక్ మిశ్రా- స్పీకర్ నిర్ణయాన్ని కోర్టులు ప్రశ్నించవచ్చా అని జైరామ్ తరపు న్యాయవాది, కేంద్ర మాజీ హోంమంత్రి చిదంబరాన్ని ప్రశ్నించారు. స్పీకర్ నిర్ణయాన్ని కోర్టు వెలుపల ప్రశ్నించడం కుదరదేమో గానీ ఆ నిర్ణయం ఎంతవరకూ చెల్లుతుందనేది పరిశీలించవచ్చని ఆయన చెప్పారు.

విందు కుదిరింది.. సంధి కుదరలేదు

కొనసాగుతున్న సుప్రీం ప్రతిష్టంభన.. పరిష్కారం కోసం ఇరువర్గాల ప్రయత్నాలు

- న్యాయమూర్తులకు జస్టిస్ రమణ ఆంధ్రా విందు
- అస్వస్థత వల్ల హాజరు కాని జస్టిస్ చలమేశ్వర్

న్యూఢిల్లీ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాపై నలుగురు సీనియర్ న్యాయమూర్తుల తిరుగుబాటుతో తలెత్తిన సంక్షోభం ఇంకా సమసిపోలేదు. సంధి కోసం ఇరు వర్గాల్లో అంతర్మథనం ప్రారంభమైంది. మంగళవారం నలుగురు న్యాయమూర్తులు జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ మదన్ బి. లోకూర్, జస్టిస్ కురియన్ జోసెఫ్‌లతో సీజే జరిపిన భేటీలో ఏమీ తేలనప్పటికీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది. బుధవారం సమావేశంలో మరికొంత స్పష్టత ఏర్పడుతుందని న్యాయ వర్గాలు భావించాయి. బుధవారం జస్టిస్ చలమేశ్వర్ అస్వస్థత వల్ల సుప్రీంకోర్టుకు రాలేదు. గురువారం మళ్లీ సీజేతో న్యాయమూర్తుల సమావేశం జరగవచ్చని భావిస్తున్నారు. సుప్రీంకోర్టు లో మరో తెలుగు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ బుధవారం కోర్టు లాంజ్‌లో న్యాయమూర్తులకు విందు ఇచ్చారు. విందు సుహృద్భావ వాతావరణంలో జరిగింది. వారానికి ఒకరు "ఫ్రెటర్నిటీ లంచ్" ఇస్తారు. బుధవారం జస్టిస్ ఎన్‌వి రమణ ఇచ్చారు. సీజే సహా న్యాయమూర్తులంతా హాజరయ్యారు. తిరుగుబాటు చేసిన న్యాయమూర్తుల్లో జస్టిస్ చలమేశ్వర్ ఒక్కరే హాజరు కాలేదు. జస్టిస్ రమణ తన స్వగ్రామమైన పొన్నవరం నుంచి ప్రత్యేకంగా అరిసెలు, జున్ను తెప్పించారు. పెరుగు, దొండకాయ వేపుడు, టమాటా పచ్చడి, వంకాయకూర, పులిహోర మొదలైనవి స్పెషల్ డిషెస్‌లో కొన్ని. పూర్తి శాకాహార వంటకాలు, హైదరాబాద్ ఖుర్బానీకా మీఠా ఆరగించి కొత్త సంవత్సరంలో చక్కటి భోజనం పెట్టినందుకు న్యాయమూర్తులు జస్టిస్ రమణను అభినందించారు. విందు ఆహ్లాదకర వాతావరణంలో జరగడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. జస్టిస్ ఎ.కె.సిక్రీ పరిస్థితుల్లో మార్పు తెచ్చేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. సిబిఐ జడ్జి బి.హెచ్.లోయా మరణానికి సంబంధించిన కేసునుంచి జస్టిస్ అరుణ్ మిశ్రా తప్పుకోవడం ఇందుకు సంకేతంగా పరిశీలకులు భావిస్తున్నారు. సున్నితమైన కేసులను జూనియర్ న్యాయమూర్తులకు కేటాయించే విషయంలో వచ్చిన భేదాభిప్రాయాలు సమసిపోయే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. ప్రజాప్రయోజన వ్యాజ్యాలను కేటాయించే విషయంలో కూడా ఒక అవగాహనకు వచ్చే అవకాశం ఉన్నదని తెలుస్తోంది.



జస్టిస్ జాస్తి చలమేశ్వర్



జస్టిస్ ఎన్వీ రమణ

చలమేశ్వర్ ఇంటికి రాయబారాలు

సీబీఐ జడ్జి లోయా అనుమానాస్పద మృతి కేసును విచారిస్తున్న ధర్మాసనం నుంచి జస్టిస్ అరుణ్ మిశ్రా వైదొలిగే సూచనలు కనిపిస్తున్నాయి. జస్టిస్ మిశ్రా బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తారంటూ దుష్యంత్ దవే అనే సీనియర్ న్యాయవాది బహిరంగంగా ఆరోపణలు చేశారు. దాంతో ఆయన ఈ కేసు నుంచి తనకు తానుగా తప్పుకుంటున్నారు. సొహ్రాబుద్దీన్ షేక్ బూటకపు ఎన్‌కౌంటర్ కేసును విచారిస్తున్న సమయంలో బీహెచ్ లోయా 2014 డిసెంబరు 1న నాగ్‌పూర్‌లో గుండెపోటుతో మరణించారు. ఆ ఎన్‌కౌంటర్ కేసులో బీజేపీ ఛీఫ్ అమిత్ షా ప్రధాన నిందితుడు. లోయా మరణంపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ తెహసీన్ పూనావాలా అనే కాంగ్రెస్ నేత సుప్రీంకోర్టులో కేసు వేశారు. కేసును జస్టిస్ అమిత్ మిశ్రా, జస్టిస్ ఎం శంతనగౌదారమ్ లతో కూడిన బెంచ్‌కు లిస్ట్ చేశారు. ఇదే వివాదం రేపింది. కీలక కేసులు జూనియర్ జడ్జీల బెంచ్‌కు అప్పగించడమేంటని జస్టిస్ జాస్తి చలమేశ్వర్ సహా నలుగురు సీనియర్లు ప్రశ్నించి మీడియాకెక్కారు. ఈలోగా కేసు వేసిన పూనావాలా - దుష్యంత్ దవేతో గొడవపడడం, ఆయన- జస్టిస్ అరుణ్ మిశ్రా పై తీవ్ర వ్యాఖ్యలు చేయడం లాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఛీఫ్ జస్టిస్ కూడా అరుణ్ మిశ్రా నుంచి లోయా కేసును తప్పించడం మంచిదన్న ఆలోచనలో ఉన్నారు. దుష్యంత్ దవే వ్యాఖ్యలను ఓ సాకుగా తీసుకుని -అరుణ్ మిశ్రాయే ఈ కేసు నుంచి తప్పుకోవాలనే నిర్ణయం తీసుకుంటే అది కొంత గౌరవప్రదంగా ఉంటుందన్న అభిప్రాయానికి ఛీఫ్ జస్టిస్ వచ్చినట్లు సమాచారం. నలుగురు రెబెల్ జడ్జీలు మౌలికమైన సంస్థాగతాంశాలు లేవనెత్తారని, వాటికి ఛీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా ఎలా బదులిస్తారన్నదానిపైనే పరిష్కారం ఆధారపడి ఉంటుందని తెలుస్తోంది. జస్టిస్ చలమేశ్వర్ బుధవారం ఒంట్లో బాగులేక పోవడం వల్లే కోర్టుకు రాలేదని అభిజ్ఞ వర్గాలు తెలిపాయి. రేపు వస్తారా రారా అన్నది ఇంకా స్పష్టత లేదు. నిజానికి ఆయన ఇవాళ కోర్టుకు రారని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ కూడా తెలియపర్చలేదు. ఆయనతో పాటు ఉండాల్సిన జస్టిస్ గోయల్ కూడా సెలవు పెట్టారు. చలమేశ్వర్ వద్దకు రాయబారాలు కొనసాగుతున్నట్లు సమాచారం. మంగళవారం రాత్రి చలమేశ్వర్- తనతో పాటు తిరుగుబాటులో పాల్గొన్న ముగ్గురు సీనియర్లు- కురియన్ జోసెఫ్, రంజన్ గొగోయ్, మదన్ లోకూర్ లతో తన నివాసంలో సమావేశమయ్యారు. ఆ తరువాత కొంత సేపటికి డీవై చంద్రచూడ్, మరికాసేపటికి యూయూ లలిత్ వచ్చారు. వారితో అరగంటసేపు మంతనాలు సాగాయి. వీరిలో డీవై చంద్రచూడ్ - దీపక్ మిశ్రా వర్గంగా న్యాయవాదులు పేర్కొంటూంటారు. ఛీఫ్ జస్టిస్ డీల్ చేసే అన్ని కేసుల బెంచ్‌ల్లో చంద్రచూడ్ ఉంటారు. లక్నో మెడికల్ కాలేజీ స్కాం నిందితుడైన ఒడిషా హైకోర్టు మాజీ జడ్జి ఏఎం ఖుదూసీ- ఢిల్లీలోని ఓ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసుకు సంబంధించి- గతంలో -తాను ఇద్దరు మధ్యవర్తులతో మాట్లాడిన ఆడియో టేపులు బహిర్గతం కావడం, ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్యమాల్లో ప్రసారంకావడం- తన హక్కులకు భంగకరమని పేర్కొంటూ- సీబీఐ దే దీనికి బాధ్యత అని అంటూ ఓ పిటిషన్ వేశారు.

గుండెపోటు వల్లే లోయా మృతి

ఆయనకు తక్షణ వైద్యం అందింది: దర్యాప్తు అధికారి

నాగ్‌పూర్, జనవరి 17: సీబీఐ జడ్జి బీహెచ్ లోయా గుండెపోటు వల్లే చనిపోయారు తప్ప వేరే కారణాలేవీ లేవని ఆ సమయంలో ఆ కేసును పర్యవేక్షించిన దర్యాప్తు అధికారి ఒకరు ధ్రువీకరించారు. "జడ్జి లోయా గుండె కవాటాల్లో ఒకదానికి రక్తప్రసరణ మందగించింది. దాంతో ఆయనకు ఛాతీ నొప్పి క్రమేణా ఎక్కువైంది. ఇది ఖచ్చితంగా కరోనరీ ఆర్టరీ ఇన్‌సఫిషియన్సీయే. ఈ విషయం పోస్ట్ మార్టం నివేదికలోనూ ఉంది. లోయా హిస్టో ఫాథాలజీ రిపోర్టులో అనుమానాస్పద అంశాలేవీ లేవు. ఆయన శరీరంలో ఎలాంటి విషపదార్థాలూ లేవు. గుండెపోటు మాత్రమేనని డాక్టర్లు తేల్చిచెప్పారు. ఆయన మరణంపై సెక్షన్ 174 కింద కేసు బుక్ చేశాం. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం జరిపారు. గుండెపోటు అని తేలాక కేసు క్లోజ్ చేశాం" అని పేరు చెప్పడానికి నిరాకరించిన నాటి అధికారి వివరించారు. జడ్జి మరణించిన వెంటనే ఆయనతో ఉన్న మరో ఇద్దరు జడ్జిలు- ఔరంగాబాద్‌లో ఉన్న లోయా బంధువు రుక్మేష్ పన్నాలాల్ జఖోటియాకు ఫోన్‌లో విషయం తెలిపారు. ఆయన నాగ్‌పూర్‌లోనే ఉన్న తనకు తెలిసిన డాక్టరు ప్రశాంత్ రథికి ఫోన్ చేసి తక్షణం ఆసుపత్రికి వెళ్ళమన్నారు. ఉదయం ఆరుగంటలకు డాక్టర్ రథి మెడిట్రినా వచ్చారు. ఆయనే లోయా పార్థివదేహాన్ని స్వీకరించారు. తదనంతరం లాతూర్ తీసికెళ్లారు" అని ఆ అధికారి వివరించారు.



క్యాచ్ మిస్సయితే లైఫ్ మిస్సయినట్టే! మంటలు చుట్టుముడుతున్నా ప్రాణాలకు తెగించి మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడి భళా అని ప్రశంసలు అందుకున్నారు జార్జియా అగ్నిమాపకసిబ్బంది. భవనాన్ని అగ్నికీలలు చుట్టుముట్టగా పై అంతస్తులో ఉన్న వారు నిచ్చెన మీదుగా కిందకు దిగుతున్నారు. ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో ఓ వ్యక్తి తన చేతిలో ఉన్న చిన్నారిని కిందకు విసిరేశాడు. అక్కడే ఉన్న కెప్టెన్ స్కాట్ స్ట్రాప్ ఆ చిన్నారిని ఒడుపుగా పట్టుకుని ప్రాణాలు కాపాడారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఆయనతో పాటు ఆ చిన్నారీ మంటలకు ఆహుతి అయ్యేవారు! ఈ వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది.

ట్రంప్ ఆరోగ్యం భేష్!

గుండె గుండ్రాయిలా ఉంది.. కొలెస్ట్రాలే కొద్దిగా అదనం: వైట్‌హౌస్ వైద్యుడి

వాషింగ్టన్, జనవరి 17: అమెరికా అధ్యక్షుడు ఆరోగ్యం బ్రహ్మాండంగా ఉందంట. సాధారణ పరిజ్ఞాన పరీక్షలోనూ 30/30 మార్కులు వచ్చాయట. వార్షిక ఆరోగ్య పరీక్షల అనంతరం వైట్‌హౌస్ వైద్యుడు చేసిన ప్రకటన ఇది. ట్రంప్ మానసిక ఆరోగ్యం మీద ఆయన సహాయకులకే సందేహాలు ఉన్నాయంటూ ఇటీవల విడుదలైన పుస్తకం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దానిపై 71 ఏళ్ల ట్రంప్ వివరణ ఇస్తూ "నేను సుస్థిరమైన మేధావిని" అని చెప్పుకున్నారు. ఇలాంటి తరుణంలో శ్వేతసౌధం వైద్యుడి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. అధ్యక్షుడిగా వచ్చే మూడేళ్లపాటు ఆయన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎలాంటి ఢోకా లేదని వైద్యుడు తెలిపారు. సైన్యానికి సంబంధించిన వైద్యులు ట్రంప్‌ను మూడు గంటలపాటు పరీక్షించి నివేదిక ఇచ్చారు. ఆరడుగుల మూడు అంగుళాల ఎత్తున్న ట్రంప్ 108 కిలోల బరువున్నారని, వ్యాయామం, ఆహారపు అలవాట్ల నియంత్రణ ద్వారా ఏడాదిలోగా ఐదు నుంచి ఏడు కిలోల బరువు తగ్గేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పొగాకు, మద్యం వాడకపోవడం వల్ల ఆయన గుండె పనితీరు బ్రహ్మాండంగా ఉందని వెల్లడించారు. ట్రంప్‌కు కొలెస్ట్రాల్ సమస్య ఉందని, క్రెస్టర్ మాత్రలు వాడుతున్నారని చెప్పారు. ట్రంప్ జంక్ ఫుడ్ బాగా తింటూ, డైట్ కోక్ తాగుతూ ఉన్నా ఆరోగ్యంగా ఎలా ఉండగలిగారని విలేకరులు ప్రశ్నించగా, అది జీన్స్ ప్రభావమని వివరణ ఇచ్చారు. సాధారణ పరిజ్ఞాన పరీక్షలో జంతువుల బొమ్మల పేర్లు చెప్పడం, కూడికలు తీసివేతలు లాంటివి ఉంటాయి. ట్రంప్ ఎత్తుపై చెప్పినవన్నీ దొంగలెక్కలని ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఆయన గతంలో 6.2 అడుగుల ఎత్తున్నట్లు చెప్పుకున్న విషయం బయటకు వచ్చింది. ఒక్క అంగుళం ఎత్తు పెంచి చూపడంతో బీఎంఐలో స్థూలకాయుడిని కూడా కాస్త బరువున్న వాడిగా చూపించవచ్చు.





గాలిపటాన్ని ఎలా ఎగరేయాలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, సారాకు వివరిస్తున్న ప్రధాని మోదీ. అనంతరం నెతన్యాహు దంపతులు సరదాగా గాలిపటం ఎగరేశారు

ఆవిష్కరణల నుంచే నవ భారత్: మోదీ

నెతన్యాహుతో కలిసి ఐక్రియేట్ ప్రారంభించిన ప్రధాని

అహ్మదాబాద్, జనవరి 17: విప్లవాత్మక నవ భారత్ రూపకల్పనకు ఆవిష్కరణలకు అనుకూలమైన వ్యవస్థలను తమ ప్రభుత్వం సృష్టిస్తోందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. అహ్మదాబాద్ సమీపంలోని డియో ఢోలెరా గ్రామంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో కలిసి ఆంత్రప్రెన్యూర్‌షిప్, టెక్నాలజీ కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. దీనినే ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ అండ్ టెక్నాలజీ (ఐక్రియేట్) అని పిలుస్తున్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నిధులు, స్థలం, మెంటార్లు, ఇతర సౌకర్యాలను కల్పించేందుకు దీనిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడారు. "ఐక్రియేట్ ఏర్పాటు ద్వారా ఇజ్రాయెల్‌తో సంబంధాలు మరింత బలపడాలని గత ఏడాది నేను ఇజ్రాయెల్ వెళ్లినప్పుడు భావించాను. మన దేశంలోని వ్యవస్థ అంతా ఆవిష్కరణలకు అనుకూలంగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. దాంతో, సంకల్పం నుంచి ఆలోచనలు పుడతాయి. ఆలోచనల నుంచి ఆవిష్కరణలు వస్తాయి. ఆవిష్కరణల నుంచి నవ భారత్ ఆవిర్భవిస్తుంది" అని వ్యాఖ్యానించారు. కాగా, ప్రపంచానికి ఐపాడ్స్, ఐప్యాడ్స్ ఇప్పటికే తెలుసని, ప్రపంచం తెలుసుకోవాల్సిన ఐ మరొకటి ఉందని, అదే ఐక్రియేట్ అని నెతన్యాహు చెప్పారు. అంతకుముందు, మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో నెతన్యాహు దంపతులకు అపూర్వ స్వాగతం లభించింది. ఇరు దేశాల ప్రధానులు అహ్మదాబాద్‌లో విమానాశ్రయం నుంచి సబర్మతి ఆశ్రమం వరకూ దాదాపు ఎనిమిది కిలోమీటర్లు భారీ రోడ్ షో నిర్వహించారు. ఆశ్రమంలో గాంధీ గదిని, ఆయన ఉపయోగించిన వస్తువులను నెతన్యాహు దంపతులకు మోదీ చూపించారు. గాంధీ ఉపయోగించిన చరకాతో వారు కొద్దిసేపు నూలు వడికారు. నెతన్యాహు దంపతులకు మోదీ గాలిపటాలను కూడా చూపించారు. ఆశ్రమంలోనే గాలిపటాలను ఎగరేయడానికి వారు కూడా ప్రయత్నించారు. కాగా, ప్రధాని మోదీకి నెతన్యాహు ప్రత్యేక బహుమతి అందజేశారు. ఇజ్రాయెల్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ఉప్పునీటిని మంచినీటిగా మార్చే గాల్ మొబైల్ జీపును బుధవారం అందజేశారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా రె'ఢీ'

- కమల్‌తో కలయికపై నిర్ణయం కాలానిదే : రజనీ
- ఫిబ్రవరి 21న పార్టీ పేరు ఖరారు : కమల్

చెన్నై, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు సూపర్‌స్టార్ రజనీకాంత్ చెప్పారు. ఆయన బుధవారం చెన్నైలో విలేకరులతో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎంజీఆర్ సిద్ధాంతాలను ఇప్పటి రాజకీయపార్టీలు పాటించడం లేదన్నారు. కమల్‌తో కలిసి సాగే అవకాశముందా అన్న ప్రశ్నకు కాలమే నిర్ణయించాలన్నారు. కాగా మరో సినీ నటుడు కమల్‌హాసన్.. ఫిబ్రవరి 21న తన రాజకీయ పార్టీ పేరును స్వస్థలమైన రామనాథపురంలో ప్రకటించనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. అదే రోజు రాష్ట్రవ్యాప్త పర్యటనను అక్కడి నుంచే ప్రారంభిస్తానన్నారు. కాగా, అగ్రనటుల రాజకీయ రంగప్రవేశంపై చర్చలు సాగుతున్న నేపథ్యంలో చెన్నైలో ఓ కార్యక్రమంలో రజనీకాంత్, కమల్‌హాసన్ ఒకే వేదికను పంచుకోవడం విశేషం. ఓ తమిళ సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి వీరిద్దరూ హాజరయ్యారు.

సుఖోయ్‌లో నిర్మల

- 45 నిమిషాల పాటు విహరించిన రక్షణ మంత్రి
- రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ తర్వాత రెండో మహిళా నేతగా రికార్డు

న్యూఢిల్లీ, ఆల్వాల్, హైదరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): శత్రుదేశ భూభాగంలోకి చొచ్చుకెళ్లి.. క్షణాల్లో అక్కడి స్థావరాలను సమూలంగా నిర్మూలించగల సుఖోయ్-30 జెట్ యుద్ధవిమానం అది! బుధవారం జోధ్‌పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి ఈ యుద్ధ విమానం రివ్వున నింగికెగసింది. మామూలు విమాన వేగం కన్నా నాలుగు రెట్ల వేగం.. గంటకు 2100 కిలోమీటర్ల స్పీడుతో పల్టీలు కొడుతూ ల్యాండయింది. ఈ ఉద్విగ్న క్షణాలను స్వయంగా అనుభూతి చెందితే ఎలా ఉంటుంది? రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ ఇదే అనుభూతికి లోనయ్యారు. దేశంలో తొలి మహిళా రక్షణ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి రికార్డు సృష్టించిన నిర్మల బుధవారం సుఖోయ్-30 జెట్ యుద్ధ విమానంలో విహరించి మరో చరిత్ర సృష్టించారు. రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ తర్వాత ఈ విమానంలో ప్రయాణించిన రెండో మహిళా నేత అయ్యారు. సుఖోయ్-30లో నిర్మల 45 నిమిషాల పాటు ప్రయాణించారు. అచ్చంగా యుద్ధం సమయంలో మాదిరిగానే విమానం పల్టీలు కొడుతూ దూసుకెళ్లినా ఆమె తొణకలేదు. కాగా సుఖోయ్-30లో ప్రయాణం తనకు గొప్ప అనుభూతిని మిగిల్చిందని విమానంలో నుంచి దిగిన అనంతరం నిర్మల చెప్పారు. కాగా నిర్మల సుఖోయ్‌లో ప్రయాణించిన రెండో రక్షణ మంత్రి. 2003లో అప్పటి రక్షణ మంత్రి జార్జి ఫెర్నాండెజ్ సుఖోయ్‌లో ప్రయాణించారు.





వంద కోట్ల పాత నోట్లు

యూపీ బిల్డర్ పూర్వీకుల ఇంట్లో డంప్

16 మంది అరెస్టు... మరిన్ని డంప్‌లు?

న్యూఢిల్లీ, జనవరి 17: ఉత్తరప్రదేశ్ పోలీసులు కాన్పూరులోని ఒక నివాసంలో ఏకంగా వంద కోట్ల రూపాయల విలువైన రద్దయిన నోట్లను పట్టుకున్నారు. 16 మందిని అరెస్టు చేశారు. జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ ఇచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు దాడి జరిపారు. పాత నోట్లను కొత్త నోట్లతో మార్చేందుకు ఇక్కడ దాచి ఉంచారని పోలీసులు తెలిపారు. ఆనంద్ ఖత్రీ అనే బిల్డర్ ఇచ్చిన సమాచారం మేరకు ఆయన పూర్వీకుల ఇంట్లో సోదాలు చేసిన పోలీసులు షాక్‌కు గురయ్యారు. రాజ్ రత్న గ్రూప్ వ్యాపారాలు చూస్తున్న ఖత్రీ కుటుంబం 500, 1000 రూపాయల నోట్లను గోనె సంచుల్లో కుక్కి, పరుపులా నేల మీద పేర్చింది. లెక్క పెట్టిన వరకు 97 కోట్లు వచ్చాయని పోలీసులు తెలిపారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.